


సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

'అవినీతి, అసత్య వార్తలు క్యాన్సర్ కన్నా ప్రమాదకరం'

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 | సంచిక: 184

SUNDAY Special | ఆదివారం 24-9-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



ఉవ్వెత్తున ఎగసిన 'ఆసియా' ఉత్సవం

- ఘనంగా ప్రారంభమైన 19వ ఆసియా క్రీడలు

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్.. డిజిటల్ టార్చ్ రిలే టెక్నాలజీ.. స్టేడియంలోనే ఉవ్వెత్తున ఎగసి ప్రేక్షకుల మీదికే దూసుకొచ్చినట్లు కనిపించిన అలలు.. టపాకాయలు లేకుండానే అందరి చుట్టూ బాణాసంచా పేలినట్లుగా అనుభూతి.. ఒక్కటేమిటి, ఇలా ప్రతీది అత్యుత్తమ స్థాయి సాంకేతిక నైపుణ్యంతో కూడిన ప్రదర్శన.. అంతా అచ్చెరువొందేలా చైనాలోని హాంగ్జౌలో ఆసియా క్రీడల ప్రారంభోత్సవం జరిగింది. - 14లో



భారతీయ భాషల్లో చట్టాలు

చట్టాలు అందరికీ సులభంగా అర్థమయ్యేలా భారతీయ భాషల్లో రచించడానికి కృషి చేస్తున్నామని ప్రధాని మోదీ చెప్పారు. వివరాలు 6లో ▸



'జమిలి'పై అభిప్రాయాల సేకరణ

'ఒకే దేశం ఒకే ఎన్నికలు' సాధ్యాసాధ్యాలపై భేటీ అయిన కమిటీ.. దీనిపై అభిప్రాయాలను సేకరించాలని నిర్ణయించింది. వివరాలు 6లో ▸



భారత్‌కు పక్కా ఆధారాలిచ్చాం

ఖలిస్తానీ ఉగ్రవాది నిజ్జర్ హత్యలో భారతీయ ఏజెంట్ల ప్రమేయంపై ఆధారాలను భారత్‌కు ఇచ్చినట్లు కెనడా ప్రధాని ట్రూడో తెలిపారు. వివరాలు 6లో ▸



పీఓకేని ఖాళీ చేయండి

ఆక్రమించుకున్న భారత్ భూభాగాలను ఖాళీ చేసి వెళ్లిపోవాలని ఐరాస వేదికగా పాకిస్తాన్‌కు భారత్ హెచ్చరికలు జారీ చేసింది. వివరాలు 6లో ▸

అంతా కనికట్టు..

మఖిలో పుట్టి పుబ్బలో మాయమైన డొల్ల కంపెనీలు

కేవలం స్కిల్ స్కాం డబ్బులు తరలించడానికే ఏర్పాటు

- స్కిల్ ఒప్పందం కుదిరిన నాలుగు రోజుల్లోనే రూ.లక్ష మూల ధనంతో పీవీఎస్‌పీ-స్కిలర్ కంపెనీ ఏర్పాటు
- ఆర్వోసీ బ్యాలెన్స్ షీట్లలో బయటపడ్డ స్కిలర్ బాగోతం
- ఏ అనుభవం లేని ఆ కంపెనీకి రూ.241.49 కోట్లు బదిలీ
- విలువైన పరికరాలు సరఫరా చేసినట్లు దొంగ ఇన్వాయిస్‌ల సృష్టి
- 2014లో ఏర్పాటైన ఇన్‌వెబ్, పాట్రిక్ ఇన్ఫో, భారతీయ గ్లోబల్ కంపెనీలు 2018 తర్వాత మూత
- ఆర్వోసీలో నమోదు కాని కంపెనీల పేరిటా బిల్లులు చెల్లింపు
- దొంగ ఇన్వాయిస్‌లతో నగదు తరలింపులో అల్లైయిడ్ కంప్యూటర్స్ ఇంటర్నేషనల్ (ఏసీఐ)దిట్ట
- బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదైన ఈ కంపెనీ లావాదేవీలపై పలు ఆరోపణలు.. ఈ కుంభకోణానికి ముందు, తర్వాత ఏసీఐ ఆదాయం కేవలం రూ.లక్షల్లోనే
- 2015-16, 2016-17లో మాత్రం రూ.30 కోట్లకు పైగా ఆదాయం చూపిన వైనం
- అక్రమ సొమ్ము తరలింపు తర్వాత ఆదాయం రూ.2 లక్షలే
- సెబీ విచారణలో నేరం ఒప్పుకోలు.. రంగంలోకి డైరెక్టర్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్



సాక్షి, అమరావతి: నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ పేరుతో డబ్బులు కొట్టేయడానికి టీడీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పక్కా ప్రణాళికతో అడుగులు వేశారు. స్కిల్ సెంటర్స్ పేరుతో డొల్ల కంపెనీల ద్వారా డబ్బు ఎలా తరలించాలో ముందుగా ప్రణాళిక సిద్ధం చేసుకున్న తర్వాతే ఏపీఎస్ఎస్‌డీసీని తెరపైకి తెచ్చి.. సీమెన్స్ ముసుగులో ఒప్పందం చేసుకున్నారు. ఎటువంటి పరికరాలు సరఫరా చేయకుండానే చేసినట్లు దొంగ ఇన్వాయిస్‌లను సృష్టించి రూ.241 కోట్లు కాజేశారు. ఈ బాగోతమంతా

మిగతా 2వ పేజీలో ▶

'స్కిల్' స్కామ్ మీ బాబు నిర్వాకమే

- నకిలీ ఒప్పందంతో రూ.371 కోట్లు కొల్లగొట్టడం నిజం కాదా రామోజీ?
- ఆ ఒప్పందంతో సంబంధం లేదని సీమెన్స్ స్పష్టం చేయడం తెలీదా?

10లో

తెలీదు.. గుర్తులేదు

తొలిరోజు సీఐడీ సూటి ప్రశ్నలు.. సహకరించని చంద్రబాబు

- సమాధానాల దాటవేతకే ప్రాధాన్యం
- రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో బాబును విచారించిన సీఐడీ
- పత్రాల పరిశీలన నెపంతో చంద్రబాబు కాలహరణం.. అయినా సంయమనంతో సిట్ బృందం విచారణ
- తొలిరోజు 30 శాతం ప్రశ్నావళి పూర్తి
- నేడూ కొనసాగనున్న విచారణ



రాజమండ్రి సెంట్రల్ జైల్లో చంద్రబాబును విచారించి తిరిగి వెళ్తున్న సీఐడీ సిబ్బంది

సాక్షి, అమరావతి/రాజమహేంద్రవరం: టీడీపీ ప్రభుత్వంలో జరిగిన ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ) కుంభకోణం కేసులో ప్రధాన ముద్దాయి చంద్రబాబును సీఐడీ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు తొలిరోజు శనివారం విచారించారు. రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆయన్ని రెండ్రోజుల సీఐడీ కస్టడీ విచారణకు న్యాయస్థానం అనుమతించిన విషయం తెలిసిందే. దీంతో దర్యాప్తు అధికారి ధనుంజయ నేతృత్వంలో సిట్ బృందం చంద్రబాబును సెంట్రల్ జైలులోనే కస్టడీలోకి తీసుకుని విచారించింది. న్యాయస్థానం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ఆయన్ను విచారించింది. విశ్వసనీయ సమాచారం మేరకు.. గతంలో సిట్ కార్యాలయంలో జరిగిన విచారణలో చెప్పినట్లుగానే 'నాకు తెలీదు.. గుర్తులేదు'.. అంటూ సమాధానాలు దాటవేసేందుకే చంద్రబాబు ప్రయత్నించినట్లు తెలిసింది. పక్కా పన్నాగంతో తొలి రోజు విచారణలో ఆయన దాదాపు సగం సమయం వృథా అయ్యేటట్లు చేయగలిగారు. దాంతోపాటు సిట్ అధికారుల

మిగతా 2వ పేజీలో ▶

హైకోర్టులో చంద్రబాబు మరోసారి క్వాష్ పిటిషన్

లంచ్ మోషన్ రూపంలో అత్యవసర విచారణ సాధ్యం కాదన్న న్యాయమూర్తి

- సాధారణ పద్ధతిలో విచారిస్తామని స్పష్టీకరణ
- ఆదివారంతో ముగియనున్న కస్టడీ
- సోమవారం ఈ వ్యాజ్యం నిరర్థకం
- ఈ విషయం తెలిసీ పిటిషన్ వేసిన చంద్రబాబు

3లో

న్యూస్‌రీల్

విశాఖ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్



నీతి ఆయోగ్ గ్రోత్ హబ్స్ జాబితాలో చోటు దక్కించుకున్న విశాఖపట్నం అభివృద్ధికి అవసరమైన భవిష్యత్ ప్రణాళికల్ని రూపొందిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి చెప్పారు. వివరాలు 2లో ▸

మావోయిస్టు డిప్యూటీ కమాండర్ అరెస్టు



మావోయిస్టు పార్టీకి చెందిన ప్లాటూన్-8 డిప్యూటీ కమాండర్ మడకం ఉంగ అలియాస్ ఉంగాల్‌ను అరెస్టు చేసినట్లు ఎస్పీ తుహిన్‌సిన్హా తెలిపారు. అతని నుంచి రెండు డిటోనేటర్లు, రెండు గ్రనేడ్లు, కార్డెక్స్ వైరు, తదితరాలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వివరాలు 15లో ▸

నేడు విజయవాడ-చెన్నై వందేభారత్ రైలు



విజయవాడ-చెన్నై వందేభారత్ రైలు ఆదివారం నుంచి పట్టాలు ఎక్కనుంది. ఢిల్లీ నుంచి ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా జెండా ఊపి ఈ రైలును ప్రారంభిస్తారు. వివరాలు 5లో ▸

మద్యం విక్రయాలపై దుష్ప్రచారం



నరసాపురంలో మద్యం విక్రయాల్లో అక్రమాలు అంటూ.. విశాఖ కేజీహెచ్‌లో మద్యం బాధితులు ఎక్కువగా ఉన్నారంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి దుష్ప్రచారం చేశారు. ఆమె తీరుపై సొంత పార్టీ నేతలు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నారు. వివరాలు 10లో ▸

ఇదండీ సంగతి



ఆయన్నలా వదిలేసి మీరు జాగ్రత్తగా ఢిల్లీలో ఉండటం ఏం బాగోలేద్సార్!

తెలంగాణ గ్రూప్-1

ప్రిలిమ్స్ మళ్లీ రద్దు

అన్ని జాగ్రత్తలతో మళ్లీ నిర్వహించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు

- పరీక్ష నిర్వహణలో టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్యం చూపిందని స్పష్టీకరణ
- దీనివల్ల మెరిట్ అభ్యర్థులు మెయిన్స్ అర్హత కోల్పోయే అవకాశం ఉందని వెల్లడి
- దీనిపై వచ్చే వారం అప్పీలు చేస్తామని టీఎస్‌పీఎస్సీ ప్రకటన



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఈ ఏడాది జూన్ 11న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను తెలంగాణ హైకోర్టు రద్దు చేసింది. అభ్యర్థుల నుంచి బయోమెట్రిక్ తీసుకోకపోవడం, ఫొటో లేకుండానే ఓఎంఆర్ షీట్లు ఇవ్వడం సరికాదని స్పష్టం చేసింది. అంతేకాదు పరీక్షకు హాజరైన అభ్యర్థుల సంఖ్యను వేర్వేరుగా వెల్లడించడం టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్యాన్ని తెలియజేస్తోందని పేర్కొంది. అభ్యర్థుల సంతకాలు మారినా ఇన్విజిలేటర్లు గుర్తించకపోవడాన్ని తప్పుబట్టింది. ప్రిలిమ్స్‌లో టీఎస్‌పీఎస్సీ లోపాల కారణంగా కొందరు మెరిట్ అభ్యర్థులు మెయిన్స్‌కు ఎంపిక కాకుండా పోయే అవకాశం ఉందని తెలిపింది. ఈ పరీక్ష లక్షల మంది భవిష్యత్‌ను నిర్ణయించేదని

మిగతా 3వ పేజీలో ▶

ప్రజాధనం లూటీ చేస్తే క్షమించి వదిలేయాలా?

- ఇలాంటి తప్పు మీ రాష్ట్రంలో జరిగితే కేసీఆర్ వదిలేస్తారా?
- తెలంగాణ స్పీకర్ పోచారంపై మంత్రి బొత్స ధ్వజం



3లో

అక్రమార్కుడిని అరెస్టు చేస్తే తప్పేంటి?

- చంద్రబాబు పీఎస్ శ్రీనివాస్ ఎందుకు పారిపోయాడు?
- ఎల్లో మీడియా, టీడీపీని నిలదీసిన మంత్రి కారుమూరి



3లో

అవినీతిపరుడు చంద్రబాబుకు అంత భజనెందుకు..?

- బీజేపీ నేత పురందేశ్వరిపై మండిపడ్డ పోసాని
- మీ పార్టీ విధానాలను పక్కన పెట్టి బాబుకు వంతపాడటం సరికాదు
- బీజేపీ ఓడిపోతే మళ్లీ కాంగ్రెస్‌లో చేరిపోవడం ఖాయం



10లో


ఓపీఎస్‌తో అధోగతే..

రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలపై పెనుభారం

ఆర్‌బీఐ అధ్యయన నివేదిక వెల్లడి..

- మొత్తం రాష్ట్రాల సగటు పెన్షన్ భారం 4.5 రెట్లు పెరుగుతుంది
- ఆంధ్రప్రదేశ్‌లో ఇది 4.3 రెట్లు పెరుగుతుంది
- ఇప్పటికే ఏపీ సొంత రెవెన్యూలో పెన్షన్లకు 24% ఖర్చు

2లో



క్లుప్తంగా...

నౌకాదళ అమ్ములపొదిలో మరో బార్జ్



సాక్షి, విశాఖపట్నం: భారత నౌకాదళ అమ్ములపొదిలో క్షిపణులు, మందుగుండు సామాగ్రి, ఆయుధాలు భద్రపరిచే బార్జ్ (ఎంసీఏ) యార్డ్–77 చేరింది. ఎనిమిది బార్జ్‌లని తయారు చేయాలని భారత నౌకాదళం 2001లో విశాఖపట్నానికి చెందిన సీకాన్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా సిద్ధం చేసిన మూడో బార్జ్‌ని తూర్పు గోదావరి జిల్లా గుత్తెనదీవిలో ఉన్న సీకాన్ ప్రాజెక్టు లాంచ్ సైట్ వద్ద వార్‌షిప్ ప్రొడక్షన్ సూపరింటెండెంట్ కమాండర్ రవి శనివారం ప్రారంభించారు. మేకిన్ ఇండియాలో భాగంగా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఈ బార్జ్‌ని తయారు చేశారు. ఇది నౌకా దళంలో 30 ఏళ్లపాటు సేవలందించేలా సిద్ధంచేశారు. యుద్ధ నౌకలకు అవసరమైన మిసైల్స్, మందుగుండు సామాగ్రిని బార్జ్‌ల ద్వారా సరఫరా చేయనున్నారు. యుద్ధ నౌకలకు సహాయకారిగా బార్జ్‌లని వినియోగించనున్నారు.

ప్రకృతి వ్యవసాయ పంటలకు మార్కెటింగ్

ఆర్‌వైఎస్‌ఎస్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్

కొరిటెపాడు (గుంటూరు): రాష్ట్రంలోని ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఉత్పత్తులకు మార్క్‌ఫెడ్ ద్వారా టీటీడీ, ఇతర ప్రైవేట్ కంపెనీలకు ఇస్తున్నామని, దీంతో రైతులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడంతో పాటు తన పంటను ప్రభుత్వ సహకారంతో రైతు నేరుగా అమ్ముకునే అవకాశం కల్పిస్తున్నట్లు రైతు సాధికార సంస్థ(ఆర్‌వైఎస్‌ఎస్) ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మార్కెటింగ్ నేచురల్ ఫార్మింగ్ ఎంటర్‌ప్రెన్యూర్స్, ఆర్గానిక్ స్టోర్స్ ఓనర్స్‌కు ఆర్‌వైఎస్‌ఎస్ ఆధ్వర్యంలో గుంటూరులో శనివారం వర్క్‌షాప్ నిర్వహించారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ఆర్గానిక్ సర్టిఫికెట్ అందించి వాటి ద్వారా మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తామన్నారు. గతేడాది రాయలసీమ జిల్లాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన రైతుల నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా 1,306 టన్నుల శనగలు టీటీడీకి సరఫరా చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది బాపట్ల, ప్రకాశం, పల్నాడు జిల్లాల నుంచి 1,500 టన్నుల శనగలు, తిరుపతి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుంచి 17 టన్నుల బెల్లం టీటీడీకి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లిలోని శ్రీ కార్తికేయ ఆర్గానిక్ దాల్‌మిల్‌లో ప్రాసెసింగ్ చేసిన శనగను టీటీడీకి సరఫరా చేస్తున్నామన్నారు. రైతులకు వ్యక్తిగతంగా, సామూహికంగా మార్కెటింగ్ లింకేజ్, ఫైనాన్షియల్ లింకేజ్ సపోర్టు పై ఉచితంగా శిక్షణ ఇస్తామని తెలిపారు.

వైద్య రంగానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం

వైద్యశాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు



ఫిజీషియన్ల స్వర్ణోత్సవ సమావేశాల సావనీర్ ఆవిష్కరిస్తున్న ఎంటీ కృష్ణబాబు

లబ్బీపేట(విజయవాడతూర్పు): వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని వైద్య, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు అన్నారు. అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ చాప్టర్ స్వర్ణోత్సవ సమావేశాలు ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో శనివారం ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణబాబు మాట్లాడుతూ సమాజంలో వైద్య వృత్తి ఎంతో బాధ్యతతో కూడుకున్నదన్నారు. కరోనా ప్రపంచాన్ని అతలాకుతలం చేసినా, వైద్యులు వెనకడుగు వేయకుండా తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలందించారని కొనియాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా ప్రజా సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. వైద్యరంగంపై సీఎం జగన్‌కు ఉన్న ప్రత్యేక ఆసక్తి కారణంగా ప్రజల కోసం వినూత్న పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. రాష్ట్రంలో ఫ్యామిలీ ఫిజీషియన్ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దే వైద్యసేవలు అందిస్తున్నట్లు చెప్పారు. వైద్యులు సహకరించడం వల్లే తమ బాధ్యతలు సులువుగా చేయగలుగుతున్నామని కృష్ణబాబు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా ఫిజీషియన్లు నుంచి సహకారం అవసరమన్నారు. ఈ సదస్సులో ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కంచర్ల సుధాకర్, సదస్సు ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ జి.ఈశ్వర్, కార్యదర్శి డాక్టర్ సీహెచ్ మనోజ్‌కుమార్, చీఫ్ ప్యాట్రన్ డాక్టర్ ఐవీ రావు, ఏపీఐ చైర్‌పర్సన్ డాక్టర్ కృష్ణప్రశాంతి, పాస్ట్ చైర్మన్ డాక్టర్ ఎ.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఓపీఎస్‌తో అధోగతే..

పైగా రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలపై పెనుభారం.. ఆర్‌బీఐ అధ్యయన నివేదిక వెల్లడి

సాక్షి, అమరావతి: దేశంలో ప్రస్తుతం అమల్లో ఉన్న జాతీయ పెన్షన్ స్కీం (ఎన్‌పీఎస్) నుంచి ప్రభుత్వోద్యోగులు పాత పెన్షన్ స్కీముకు (ఓపీఎస్) మారితే రాష్ట్రాలు అథోగతి పాలవుతాయని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) అధ్యయన నివేదిక ఆందోళన వ్యక్తంచేసింది. ఇదే జరిగితే భవిష్యత్తు తరాల ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగుతుందని.. వారి ప్రయోజనాల విషయంలో రాజీ పడటమేనని ఆర్బీఐ నివేదిక హెచ్చరించింది. ఇటీవల కొన్ని రాష్ట్రాలు ఎన్‌పీఎస్ నుంచి ఓపీఎస్‌కు మారుతామని చెబుతున్న నేపథ్యంలో.. వివిధ రాష్ట్రాల్లో ఆర్థిక పరిస్థితులు, ప్రస్తుత ఉద్యోగుల పెన్షన్ భారం, ఓపీఎస్‌కు మారితే భవిష్యత్‌లో పెరిగే పెన్షన్ల వ్యయం, తద్వారా రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులను బేరీజు వేస్తూ ఆర్బీఐ తన అధ్యయన నివేదికను విడుదల చేసింది. ఓపీఎస్‌కు వెళ్లడమంటే ఆర్థిక సంస్కరణల్లో వెనుకడుగు వేయడమేనని తేల్చిచెప్పింది. అలాగే, ఓపీఎస్‌కు మారడంవల్ల రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలపై పెనుభారం పడుతుందని పేర్కొంది. అదే జరిగితే రాష్ట్రాల మొత్తం పెన్షన్ భారం 2023 మార్చి చివరి నుంచి 2084 మార్చి చివరి వరకు సగటున 4.5 రెట్లు పెరుగుతుందని ఆర్బీఐ నివేదిక స్పష్టంచేసింది. ఆంధ్రప్రదేశ్‌లో ఇది 4.3 రెట్లు ఉంటుందని తెలిపింది.



ఎన్‌పీఎస్ నుంచి ఓపీఎస్‌కు మారితే రాష్ట్రాలపై 2023 నుంచి 2084 వరకు పెరగనున్న పెన్షన్ల ఆర్థిక భారం ఇలా..

రాష్ట్రం	పెన్షన్ వ్యయం సగటు పెరుగుదల				
		గుజరాత్	4.5 రెట్లు	మిజోరాం	4.6 రెట్లు
		హరియాణ	4.4 రెట్లు	నాగాలాండ్	4.5 రెట్లు
		హిమాచల్‌ప్రదేశ్	4.8 రెట్లు	ఒడిశా	4.8 రెట్లు
మొత్తం రాష్ట్రాలపై..	4.5 రెట్లు	జార్ఖండ్	4.4 రెట్లు	పంజాబ్	4.4 రెట్లు
ఆంధ్రప్రదేశ్	4.3 రెట్లు	కర్ణాటక	4.0 రెట్లు	రాజస్థాన్	4.2 రెట్లు
అరుణాచల్ ప్రదేశ్	4.5 రెట్లు	కేరళ	4.7 రెట్లు	సిక్కిం	4.6 రెట్లు
అసోం	4.9 రెట్లు	మధ్యప్రదేశ్	4.8 రెట్లు	తెలంగాణ	4.4 రెట్లు
బిహార్	4.6 రెట్లు	మహారాష్ట్ర	4.3 రెట్లు	త్రిపుర	4.3 రెట్లు
ఛత్తీస్‌గఢ్	4.6 రెట్లు	మణిపూర్	4.1 రెట్లు	ఉత్తరప్రదేశ్	4.5 రెట్లు
గోవా	4.3 రెట్లు	మేఘాలయ	4.3 రెట్లు	ఉత్తరాఖండ్	4.5 రెట్లు

దీర్ఘకాలిక వృద్ధిపై తీవ్ర ప్రభావం..

మరోవైపు.. 2022 నవంబర్ నాటికి దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కలిపి ఎన్‌పీఎస్ ఉద్యోగుల సంఖ్య 50 లక్షలు ఉందని, వీరి ఎన్‌పీఎస్ కంట్రిబ్యూషన్ కార్పస్ ఫండ్ రూ.2.5 లక్షల కోట్లు ఉందని ఆ నివేదిక వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌లో వీరి సంఖ్య రెండున్నర లక్షలు ఉందని.. ఇప్పటికే ఏపీ సొంత రెవెన్యూ రాబడిలో పెన్షన్లకు 24 శాతం వ్యయమవుతోందని, ఓపీఎస్‌కు మారితే పెన్షన్ల వ్యయం భారీగా పెరుగుతుందని నివేదిక వెల్లడించింది. ఇది మూలధన వ్యయాన్ని తగ్గిస్తూ దీర్ఘకాలిక వృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని.. భవిష్యత్తు తరాల ప్రయోజనాలకు తీరని నష్టం కలిగిస్తుందని కూడా ఆర్బీఐ హెచ్చరించింది. ప్రస్తుతం ఎన్‌పీఎస్ విధానంలో ఉద్యోగులు రిటైరయ్యాక చివరిగా తీసుకున్న జీతంలో 50 శాతం పెన్షన్ పొందుతారని, డియర్‌నెస్ రిలీఫ్ రివిజన్‌ల ప్రయోజనాన్ని కూడా పొందుతారని తెలిపింది. అయితే, ఉద్యోగులకు ఓపీఎస్ విధానం ఆకర్షణీయంగా ఉండవచ్చుగానీ ప్రభుత్వాల మీద అపారమైన ఆర్థిక భారాన్ని కలిగిస్తుందని, తద్వారా భవిష్యత్ సంవత్సరాల్లో ప్రభుత్వ పెన్షన్ బాధ్యతలను మరింత పెంచుతుందని నివేదిక స్పష్టంచేసింది. ఓపీఎస్‌కు మారితే మొత్తం రాష్ట్రాల పెన్షన్ భారం 2040 నుంచి 2060 వరకు భారీగా పెరుగుతుందని, ఇది దేశ జీడీపీలో 0.9 శాతానికి చేరుకుంటుందని ఆర్బీఐ నివేదిక పేర్కొంది.

భవిష్యత్తులో పెన్షన్లు చెల్లించడమే కష్టం..

ఇక ఎన్‌పీఎస్ నుంచి ఓపీఎస్‌కు మారితే మొత్తం రాష్ట్రాల పెన్షన్ల వ్యయం 2023 నుంచి పెరగడం ప్రారంభమై 2045 నాటికి లక్ష కోట్లకు చేరుతుందని, 2057 సంవత్సరం నాటికి రూ.1.80 లక్షల కోట్లకు పెరుగుతుందని.. ఇది రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలకు పెనుభారం కానుందని ఆ నివేదిక తెలిపింది. భవిష్యత్‌లో పెన్షన్లను చెల్లించడమే చాలా కష్టతరం కావచ్చునని వ్యాఖ్యానించింది. అంతే కాక.. ఓపీఎస్‌కు వెళ్తే భవిష్యత్ తరాల ప్రయోజనాల విషయంలో రాజీపడటమే అవుతుందని, ఇది రాష్ట్రాలకు మంచిది కాదని ఆర్బీఐ అభిప్రాయపడింది. కేంద్ర ప్రభుత్వం 2019 ఏప్రిల్ 1 నుంచి ఎన్‌పీఎస్ ఉద్యోగుల పెన్షన్ కంట్రిబ్యూషన్‌ను 14 శాతానికి పెంచిందని, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా 14 శాతానికి పెంచాల్సి ఉందని తెలిపింది.

తెలీదు.. గుర్తులేదు

▶ మొదటి పేజీ తరువాయి

ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పకుండా తప్పించుకునేందుకే ఆయన ప్రాధాన్యమిచ్చారు. రెండ్రోజుల కస్టడీ సమయాన్ని వీలైనంత వరకు వృథా చేయాలన్నదే చంద్రబాబు ఉద్దేశమని స్పష్టంగా తెలుస్తున్నప్పటికీ సిట్ అధికారులు పూర్తి సంయమనం, ఓపికతో వ్యవహరించి తొలిరోజు విచారణ ప్రక్రియను పూర్తిచేశారు. సమీపం నుంచి పరిశీలించేందుకు చంద్రబాబు న్యాయవాదులను అనుమతించారు. విచారణ ప్రక్రియను మొత్తం వీడియో రికార్డింగ్ చేశారు.



బాబును విచారించేందుకు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులోకి వెళ్తున్న సీఐడీ బృందం

ఉద్దేశపూర్వకంగా చంద్రబాబు కాలహరణం..

రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులోని స్నేహ బ్లాక్‌కు సమీపంలోని కాన్ఫరెన్స్ హాలులో సిట్ అధికారులు చంద్రబాబును విచారించారు. అందుకోసం ముగ్గురు డీఎస్పీలు, నలుగురు సీఐలతో పాటు మొత్తం 12 మందితో కూడిన సిట్ బృందం శనివారం ఉ.9.30 గంటలకు సెంట్రల్ జైలుకు చేరుకుంది. చంద్రబాబుకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం నిర్ణీత షెడ్యూల్ ప్రకారం విచారణ ప్రక్రియను ప్రారంభించారు. అంతకుముందు.. తనను కస్టడీకి అనుమతిస్తూ న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వుల కాపీ కావాలని చంద్రబాబు అడిగారు. 20 పేజీల ఆ కాపీని అధికారులు ఆయనకిచ్చారు. దానిని చదివే నెపంతో చంద్రబాబు చాలాసేపు కాలహరణం చేశారు. అయినప్పటికీ సిట్ అధికారులు ఓపిగ్గా వేచి చూసి ఆయన సరే అన్నాకే విచారణ ప్రక్రియను ప్రారంభించారు.

ప్రశ్నావళిలో 30 శాతమే తొలిరోజు..

ఏపీఎస్ఎస్‌డీసీ కుంభకోణానికి సంబంధించి దర్యాప్తులో వెల్లడైన కీలక ఆధారాల ప్రాతిపదికగా రూపొందించిన ప్రశ్నావళిని అనుసరించి సీఐడీ అధికారులు చంద్రబాబును ప్రశ్నించినట్లు సమాచారం. గతంలో సిట్ కార్యాలయంలో జరిగిన విచారణలో చెప్పినట్టుగానే 'నాకు తెలీదు.. గుర్తులేదు'.. అంటూ సమాధానాలు దాటవేసేందుకే చంద్రబాబు ప్రయత్నించారు. కొన్ని ప్రశ్నలకు అవి సంబంధిత అధికారులను అడగాలిగానీ తనను కాదని వ్యాఖ్యానించారని సమాచారం. కీలక పత్రాలను ఆయన ముందుంచి మరీ వాటిపై ప్రశ్నించినా సరే ఆయన సూటిగా సమాధానం చెప్పలేదని తెలిసింది. విచారణకు చంద్రబాబు ఏమాత్రం సహకరించకపోవడంతో ప్రశ్నావళిలోని 30 శాతం ప్రశ్నలను కూడా సీఐడీ అధికారులు అడగలేకపోయారు. రెండ్రోజుల కస్టడీ సమయాన్ని వీలైనంత వరకు వృథా చేయాలన్నది చంద్రబాబు ఉద్దేశమన్నది స్పష్టమైంది. అయినప్పటికీ అధికారులు పూర్తి సహనంతో వ్యవహరించి తమ ప్రశ్నలను కొనసాగించారు. ప్రతి గంటకూ ఐదు నిముషాల పాటు విరామం ఇవ్వడంతోపాటు చంద్రబాబు కోరిన అదనపు సమయాల్లోనూ విచారణ ప్రక్రియను నిలుపుదల చేశారు. గంటసేపు మధ్యాహ్న భోజన విరామం ఇచ్చారు. అలా తొలిరోజు నాలుగు దశల్లో విచారించారు. అనంతరం.. చంద్రబాబు న్యాయవాదులు దమ్మాలపాటి శ్రీనివాస్, సుబ్బారావుల సమక్షంలో ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేశారు. అనంతరం చంద్రబాబుకు మరోసారి వైద్య పరీక్షలు నిర్వహించి ఆయన్ని స్నేహబ్లాక్‌కు తరలించారు.

మీడియాపై బాలకృష్ణ చిందులు..

మరోవైపు.. నందమూరి బాలకృష్ణ తన నైజాన్ని ప్రదర్శించారు. మీడియా ప్రతినిధులు, ఫొటోగ్రాఫర్లపై చిందులు తొక్కారు. రాజమహేంద్రవరం విద్యానగర్‌లోని లోకేశ్ క్యాంప్ ఆఫీసు వద్ద శనివారం పార్టీ నేతలతో మంతనాలు సాగించారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న విలేకరులు, ఫొటోగ్రాఫర్లపై ఆయన మండిపడ్డారు. క్యాంప్ వద్ద ఉన్న ఈనాడు ఫొటోగ్రాఫర్‌పై ఆయన తీవ్రస్థాయిలో చిందులు తొక్కారు. తాను ఈనాడు ఫొటోగ్రాఫర్‌నని ఆయన చెబితే.. 'అయితే ఏంటి బొక్కా..' అంటూ బాలకృష్ణ అసభ్యకరంగా మాట్లాడటం అందరినీ విస్మయపరిచింది.

కట్టుదిట్టమైన భద్రత..

చంద్రబాబు కస్టడీ విచారణ సందర్భంగా సెంట్రల్ జైలు వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లుచేశారు. జైలు లోపల, బయట ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 300 మంది ఆక్టోపస్, సివిల్ పోలీసు బృందాలను మోహరించారు. తొలిరోజు విచారణ ముగిసిన అనంతరం సిట్ బృందం ఫైళ్లు, వీడియో రికార్డింగ్ సామగ్రి మొత్తం తీసుకుని ఆర్ అండ్ బీ అతిథి గృహానికి చేరుకుంది.

అంతా కనికట్టు

▶ మొదటి పేజీ తరువాయి

ఎన్‌ఫోర్స్‌మెంట్, జీఎస్టీ ఇంటెలిజెన్స్, సెబీ, ఫోరెన్సిక్ ఆడిట్స్‌లో పక్కా ఆధారాలతో బయటపడింది. ఇందుకోసం అప్పటికప్పుడు కొన్ని షెల్ కంపెనీలను పుట్టించగా, హవాలా మార్గంలో నగదును సరఫరా చేసే కొన్ని షెల్ కంపెనీలను ఎంచుకున్నారు. మొత్తం ఈ కుంభకోణంలో సీమెన్స్ ముసుగులో డిజైన్‌టెక్ కీలకంగా వ్యవహరించింది. డిజైన్ టెక్ నుంచి రెండు షెల్ కంపెనీలకు మొత్తం నగదును పంపించి, అక్కడ నుంచి అనేక షెల్ కంపెనీల ద్వారా తిరిగి ఆ నగదు చంద్రబాబు సూచించిన వ్యక్తులకు చేరినట్లు దర్యాప్తులో షెల్ కంపెనీల ప్రతినిధులు అంగీకరించారు.

రూ.లక్షతో రూ.241 కోట్లు

నగదును తరలించడం కోసం స్కిలర్ ఎంటర్‌ప్రైజెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (గతంలో పీవీఎస్‌పీ ఐటీ స్కిల్స్ ప్రాజెక్ట్‌గా పిలిచేవారు) పేరుతో ఒక డొల్ల కంపెనీని అప్పటికప్పుడు ఏర్పాటు చేశారు. ఏపీఎస్ఎస్‌డీసీతో ఒప్పందం కుదిరిన కొద్ది రోజులకే 2015 మార్చి30న స్కిలర్ కంపెనీని ఏర్పాటు చేసినట్లు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (ఆర్వోసీ) డేటా స్పష్టం చేస్తోంది. న్యూఢిల్లీ కేంద్రంగా ప్రతీక్ రమన్‌భాయ్ పటేల్, అబ్దుల్ రవుల్ హాయ్ కేవలం లక్ష రూపాయల మూల ధనంతో స్కిలర్ ఎంటర్‌ప్రైజెస్‌ను ఏర్పాటు చేశారు. అప్పటి వరకు ఎటువంటి అనుభవం లేని ఈ కంపెనీకి ఏకంగా రూ.241.49 కోట్ల విలువైన హార్డ్‌వేర్ పరికరాలను సరఫరా చేసే కాంట్రాక్టును అప్పగించారు. 717 దొంగ ఇన్వాయిస్‌లను సృష్టించి వాటి ద్వారా డబ్బులు కొట్టేశారు. స్కిలర్ కంపెనీ 2016–17 ఆర్థిక సంవత్సరంలో ఈ స్కిల్ ల్యాబ్స్‌కు రూ.241.49 కోట్ల విలువైన హార్డ్‌వేర్ పరికరాలను సరఫరా చేసి డబ్బులు తీసుకున్నట్లు దొంగ రికార్డులు సృష్టించారు. కానీ ఆ వివరాలను ఎక్కడా ఆ కంపెనీ అకౌంట్స్‌లో చూపించలేదు. 2016–17 సంవత్సరానికి స్కిలర్ కంపెనీ ఆర్‌వోసీకి సమర్పించిన ఆర్థిక స్టేట్‌మెంట్ ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఆ సంవత్సరంలో కేవలం రూ.99.03 కోట్ల విలువైన పరికరాలు మాత్రమే సరఫరా చేసినట్లు దొంగ లెక్కలు చూపించారు. వాస్తవానికి ఒక్క రూపాయి విలువైన పరికరాలు కూడా సరఫరా చేయలేదు. స్కిల్ కుంభకోణంపై సీఐడీ విచారణ ప్రారంభించిన తర్వాత స్కిలర్ తన దుకాణం మూసేసినట్లు ఆర్వోసీ రికార్డులు సూచిస్తున్నాయి. 2021లో చివరిసారిగా బ్యాలెన్స్ షీట్లు సమర్పించిన స్కిలర్ గత రెండేళ్ల నుంచి ఎటువంటి సమాచారాన్ని ఆర్వోసీకి ఇవ్వడం లేదు.



2018 తర్వాత నుంచి భారతీయ గ్లోబల్ ఇన్ఫో మీడియా లిమిటెడ్‌లో ఎటువంటి కార్యకలాపాలు జరగడం లేదన్న విషయాన్ని స్పష్టం చేస్తున్న ఆర్వోసీ రికార్డులు

హవాలా నగదు తరలింపులో ఏసీఐ దిట్ట

అల్లైయిడ్ కంప్యూటర్స్ ఇంటర్నేషనల్ (ఆసియా) లిమిటెడ్ (ఏసీఐ) నకిలీ ఇన్వాయిస్‌లతో నగదును తరలించడంలో దిట్ట. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదైన ఈ కంపెనీకి ఈ విషయంలో పెద్ద రికార్డే ఉంది. 2013–14 నుంచి 2019–20 వరకు ఈ కంపెనీ బ్యాలెన్స్‌షీట్‌ను పరిశీలిస్తే స్కిల్ కుంభకోణం సమయంలో ఏసీఐ ద్వారా ఎంత నగదు తరలించారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. కుంభకోణం ముందు, తర్వాత ఏడాదికి రూ.లక్షల్లో మాత్రమే ఆదాయాన్ని చూపిన ఈ కంపెనీ.. కుంభకోణం సమయంలో రూ.కోట్లలో ఆదాయం చూపించడం గమనార్హం. ఒప్పందం కుదిరిన మొదటి సంవత్సరం అంటే 2015–16లో రూ.30.52 కోట్లు, 2016–17లో రూ.35.77 కోట్లు, 2018–19లో రూ.9.77 కోట్లు ఆదాయాన్ని చూపించిన ఈ కంపెనీ 2019–20కి వచ్చే సరికి కేవలం రూ.2 లక్షల ఆదాయాన్ని మాత్రమే చూపించింది. ఈ కంపెనీ లావాదేవీలపై అనుమానం వచ్చిన సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా 2017లో రంగంలోకి దిగి విచారణ ప్రారంభించింది. ఈ విచారణలో సేకరించిన సమాచారం ఆధారంగా సెబీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ జీఎస్టీ వారికి సమాచారమిస్తే వారు ఆయా కంపెనీలకు నోటీసులు జారీ చేశారు. ఫోరెన్సిక్ ఆడిట్ సందర్భంగా కంపెనీకి, కంపెనీ డైరెక్టర్లకు నోటీసులు జారీ చేయగా, వారు నిజాలను ఒప్పేసుకున్నారు. ఎటువంటి వస్తువులు సరఫరా చేయకుండానే చేసినట్లు ఇన్వాయిస్‌లు సృష్టించి డిజైన్ టెక్ నుంచి నగదును తీసుకొని వాటిని వివిధ రూపాల్లో తిరిగి వారికే ఇచ్చినట్లు ఒప్పుకున్నారు. ఈ మేరకు ఏసీఐ ఎండీ స్టేట్‌మెంట్‌ను కూడా రికార్డు చేశారు. వేల కోట్ల రూపాయల ప్రాజెక్టు పేరుతో రూ.241 కోట్లు డొల్ల కంపెనీల ద్వారా కొట్టేస్తూ సాక్ష్యాలతో బయటపడినా టీడీపీ మీడియా మా బాబు నిప్పు అంటూ అడ్డగోలుగా వాదనలు చేయడం వారికే చెల్లింది.

డబ్బులు వచ్చాక దుకాణం బంద్

స్కిలర్ చేతికి వచ్చిన రూ.241.49 కోట్లను పాట్రిక్ ఇన్ఫో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఇన్‌వెబ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, భారతీయ గ్లోబల్ ఇన్ఫో మీడియా లిమిటెడ్, ఐటీ స్మిత్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి అనేక డొల్ల కంపెనీల ద్వారా చంద్రబాబు గూటికి తరలించేశారు. ఈ కంపెనీలు కేవలం స్కిల్ కుంభకోణం సమయంలో మాత్రమే కార్యకలాపాలు నిర్వహించాయని, ఆ తర్వాత పని చేయలేదని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. రూ.లక్ష మూలధనంతో 2012లో న్యూఢిల్లీ కేంద్రంగా ఏర్పాటైన ఇన్‌వెబ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే డొల్ల కంపెనీని 2016లో నగదు తరలించిన తర్వాత మూసేశారు. 2016లో చివరిసారిగా బ్యాలెన్స్ షీట్ సమర్పించిన ఈ కంపెనీ ఆ తర్వాత నుంచి ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించడం లేదని, ప్రస్తుతం ఇది మూతపడిన కంపెనీగా ఆర్వోసీ రికార్డుల్లో పేర్కొన్నారు. మరో డొల్ల కంపెనీ పాట్రిక్ ఇన్ఫో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కూడా న్యూఢిల్లీ కేంద్రంగా రూ.లక్షతో మొదలైంది. స్కిల్ కుంభకోణం నిధుల తరలింపు పూర్తయిన తర్వాత 2018లో ఈ కంపెనీ మూతపడింది. 2018 తర్వాత ఈ కంపెనీ ఎటువంటి బ్యాలెన్స్ షీట్లను సమర్పించలేదని, ప్రస్తుతం ఈ కంపెనీ మూసివేసిన కంపెనీగా ఆర్వోసీ రికార్డుల్లో చూపిస్తోంది. రూ.లక్షతో న్యూఢిల్లీ కేంద్రంగా ప్రారంభమైన భారతీయ గ్లోబల్ ఇన్ఫో మీడియా లిమిటెడ్ 2018 డిసెంబర్ 10 తర్వాత నుంచి ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించడం లేదని ఆర్వోసీ రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. అంటే ఈ డొల్ల కంపెనీలన్నీ నగదు తరలించాక కనుమరుగయ్యాయని స్పష్టమవుతోంది. ఇలా దొంగ ఇన్వాయిస్‌లతో నగదును తరలించడమే కాకుండా, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను కోరుతూ దరఖాస్తు చేయడంతో పూణేలోని జీఎస్టీ ఇంటెలిజెన్స్ రంగంలోకి దిగి తీగ లాగితే మొత్తం డొంకంతా బయట పడింది.

ఆ జీవోలపై హైకోర్టు పునర్విచారణ

- కౌంటర్లు దాఖలు చేయాలని కేంద్రానికి ఆదేశం
- తదుపరి విచారణ అక్టోబరు 20కి వాయిదా
- చంద్రబాబు ప్రభుత్వ కుంభకోణాలపై రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘం, సిట్ ఏర్పాటు
- ఈ జీఓలను సవాలుచేస్తూ హైకోర్టులో టీడీపీ నేతల పిటిషన్లు
- గత ప్రభుత్వ నిర్ణయాలను సమీక్షించే అధికారం ప్రస్తుత ప్రభుత్వానికి లేదన్న సింగిల్ జడ్జి
- సింగిల్ జడ్జి ఉత్తర్వులపై 'సుప్రీం'కు రాష్ట్ర ప్రభుత్వం
- సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేసిన సుప్రీంకోర్టు
- కేంద్రాన్ని ప్రతివాదిగా చేర్చి మూణ్ణెల్లలో వ్యాజ్యాలు పరిష్కరించాలని ఆదేశం



సాక్షి, అమరావతి: అమరావతి భూ కుంభకోణం, ఏపీ ఫైబర్‌నెట్ స్కాంలతో పాటు గత చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు, చేపట్టిన ప్రాజెక్టులు తదితరాలపై సమీక్ష జరిపేందుకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీఓ 1411.. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక ఆధారంగా ఆ అక్రమాలపై దర్యాప్తు చేసేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటుచేస్తూ జారీచేసిన జీఓ 344ను సవాలుచేస్తూ తెలుగుదేశం పార్టీ నేతలు వర్ల రామయ్య, ఆలపాటి రాజేంద్రప్రసాద్‌లు వేర్వేరుగా దాఖలు చేసిన వ్యాజ్యాలపై హైకోర్టు శనివారం తిరిగి విచారణ జరిపింది. ఈ వ్యాజ్యాల్లో పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే, కేంద్రం దాఖలు చేసే కౌంటర్లకు సమాధానం దాఖలు చేయాలని పిటిషనర్లయిన రామయ్య, రాజేంద్రప్రసాద్‌లను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను అక్టోబర్ 20కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు.

రాష్ట్ర ప్రభుత్వ వాదనను పట్టించుకోని సింగిల్ జడ్జి..

మంత్రివర్గ ఉప సంఘం, సిట్ ఏర్పాటు జీఓలను సవాలుచేస్తూ టీడీపీ నేతలు వర్ల రామయ్య, రాజేంద్రప్రసాద్‌లు 2020లో వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలుచేశారు. వీటిపై విచారణ జరిపిన నాటి న్యాయమూర్తి జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు, ఆ జీఓల్లో తదుపరి చర్యలన్నింటినీ నిలిపేస్తూ 2020 సెప్టెంబర్ 16న మధ్యంతర ఉత్తర్వులు జారీచేశారు. గత ప్రభుత్వ నిర్ణయాలను సమీక్షించే సంపూర్ణాధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వ నిర్ణయాలను ఆ తరువాత ప్రభుత్వాలు తప్పనిసరిగా కొనసాగించాలన్నారు. ఈ వ్యాజ్యంలో కేంద్ర ప్రభుత్వం, ఈడీలను ప్రతివాదులుగా చేర్చుకుని వారి వాదనలు వినాలన్న రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనను సైతం న్యాయమూర్తి తోసిపుచ్చారు. ఈ జీఓలవల్ల వర్ల రామయ్య, రాజేంద్రప్రసాద్‌లు బాధిత వ్యక్తులు కాదని, వారి వ్యాజ్యాలకు విచారణార్హతే లేదన్న రాష్ట్ర ప్రభుత్వ వాదనను సైతం జస్టిస్ సోమయాజులు పరిగణనలోకి తీసుకోలేదు.

హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు రద్దు..

దీంతో.. జస్టిస్ సోమయాజులు ఇచ్చిన ఉత్తర్వులను సవాలుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు ఉత్తర్వులను రద్దుచేయాలని కోరింది. రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను తప్పుపట్టి వాటిని రద్దుచేసింది. హైకోర్టు ఆ మధ్యంతర ఉత్తర్వులిచ్చి ఉండాల్సింది కాదని, కేసు ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని గుర్తుచేసింది. రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన రెండు జీఓలను పరిశీలిస్తే, గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను సమీక్షించేందుకు ఆ జీఓ జారీ అయినట్లు భావించడానికి వీల్లేదంది. కేంద్రాన్ని సైతం ఈ వ్యాజ్యాల్లో ప్రతివాదిగా చేర్చుకోవాలని హైకోర్టును ఆదేశించింది. కేంద్రం అభిప్రాయం కూడా తెలుసుకోవాలంది. కేసు పూర్వాపరాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ఈ వ్యాజ్యాలను మూడునెలల్లో పరిష్కరించాలని సుప్రీంకోర్టు ఈ ఏడాది మేలో హైకోర్టుకు స్పష్టం చేసింది.

'సుప్రీం' ఆదేశాలతో తిరిగి విచారణ..

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు టీడీపీ నేతలు దాఖలు చేసిన వ్యాజ్యాలపై హైకోర్టు తిరిగి ఈ ఏడాది జూన్‌లో విచారణ మొదలుపెట్టింది. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రతివాదిగా చేర్చింది. అటు తరువాత పలుమార్లు ఈ వ్యాజ్యాలపై విచారణ జరిపింది. తాజాగా.. శనివారం ఈ వ్యాజ్యాలపై జస్టిస్ రామకృష్ణప్రసాద్ మరోసారి విచారణ జరిపారు. కౌంటర్ల దాఖలుకు కేంద్ర ప్రభుత్వం తరఫున డిప్యూటీ సొలిసిటర్ జనరల్ (డీఎస్‌జీ) ఎన్.హరినాథ్ తరఫు న్యాయవాది వరుణ్ బైరెడ్డి గడువు కోరారు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎస్. శ్రీరామ్ స్పందిస్తూ.. సిట్ పరిధిలో ఉన్న స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణాన్ని సీబీఐకి అప్పగించాలంటూ తాజాగా పిల్ దాఖలైందని న్యాయమూర్తి దృష్టికి తీసుకొచ్చారు. ఆ వ్యాజ్యం విచారణకు వస్తే అందులోనూ కేంద్రం తన వైఖరిని తెలియజేయాల్సి ఉంటుందని వివరించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి కౌంటర్ దాఖలు చేసేందుకు కేంద్రానికి గడువునిచ్చారు. తదుపరి విచారణను అక్టోబరు 20కి వాయిదా వేశారు. అప్పటికల్లా ఇరుపక్షాలు కౌంటర్లు, వాటికి రిప్లైలు దాఖలు చేయడం పూర్తిచేయాలని న్యాయమూర్తి జస్టిస్ రామకృష్ణప్రసాద్ స్పష్టంచేశారు.

విశాఖ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

సీఎస్ కేఎస్ జవహర్‌రెడ్డి వెల్లడి

సాక్షి, విశాఖపట్నం : నీతి ఆయోగ్ గ్రోత్ హబ్స్ జాబితాలో విశాఖ ఎంపికైన నేపథ్యంలో అభివృద్ధికి అవసరమైన భవిష్యత్ ప్రణాళికల్ని రూపొందిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కేఎస్ జవహర్ రెడ్డి తెలిపారు. వీఎంఆర్‌డీఏ సమావేశ మందిరంలో శనివారం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్, వీఎంఆర్‌డీఏ కమిషనర్ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ, టూరిజం ఆర్‌డీ శ్రీనివాస్‌పాణి, మెట్రోరైల్ ఎండీ యూజేఎం రావు తదితరులతో మాట్లాడారు. విశాఖ అభివృద్ధికి సంబంధించిన భవిష్యత్ ప్రణాళికలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని చెప్పారు. మెట్రో రైలు ప్రాజెక్టు నాలుగు విభాగాలుగా రూపొందుతోందని మెట్రో ఎండీ యూజేఎంరావు తెలిపారు. లైట్ కారిడార్, మోడరన్ కారిడార్ పేర్లతో రూపొందుతున్న మెట్రో రైలు ప్రాజెక్టును వీలైనంత త్వరగా ప్రారంభించాలని జవహర్‌రెడ్డి సూచించారు. జవహర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ అర్బన్ గ్రోత్ హబ్ సిటీస్ జాబితాలో విశాఖ చోటు దక్కించుకోవడం గర్వకారణమన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్‌గా వెలుగొందాలంటే అర్బన్ సిటీస్ గ్రోత్ సెంటర్స్ ముఖ్యమని నీతి ఆయోగ్ గుర్తించిందని తెలిపారు. ఇందుకోసం నీతి ఆయోగ్ బృందం టోక్యో, న్యూయార్క్ వంటి 20 ప్రపంచస్థాయి నగరాల్ని అధ్యయనం చేసి రోడ్ మ్యాప్ సిద్ధం చేసిందని, ఇందులో భాగంగా విశాఖని ఎంపిక చేసిందని వివరించారు. విశాఖ నుంచి సీఎం పరిపాలనపై త్వరలోనే సమీక్ష నిర్వహిస్తామన్నారు.

క్లుప్తంగా...

'స్కిల్' కేసులో సుప్రీంకోర్టును ఆశ్రయించిన చంద్రబాబు

హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ పిటిషన్

సాక్షి, న్యూఢిల్లీ: స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో ఏపీ హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు చంద్రబాబు తరఫు న్యాయవాదులు స్పెషల్ లీవ్ పిటిషన్ (క్రిమినల్) దాఖలు చేశారు. ఏపీ సీఐడీ, ఏపీ స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌ను ప్రతివాదులుగా చేస్తూ శనివారం ఉదయం 11.35 గంటలకు పిటిషన్ దాఖలు చేశారు. ఏసీబీ కోర్టు రిమాండ్‌ను కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. పిటిషన్ దాఖలు అంశాన్ని సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ముందు ప్రస్తావించి, వీలైనంత త్వరగా విచారణ జరపాలని చంద్రబాబు న్యాయవాదులు కోరనున్నట్లు సమాచారం. స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే.

స్కిల్ స్కామ్‌పై చర్చకు సహకరించరెందుకు?

శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం



ద్వారకా తిరుమల: స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌పై సభలో చర్చించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చినా, టీడీపీ ఎమ్మెల్యేలు ఎందుకు సహకరించడం లేదో అర్థం కావట్లేదని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. సభలో గందరగోళం సృష్టించి బయటకు వెళ్లిపోయి ఆరోపణలు చేయడం సరికాదని టీడీపీ సభ్యులకు సూచించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. శనివారం ఏలూరు జిల్లాలోని ద్వారకా తిరుమలలో శ్రీ వేంకటేశ్వరస్వామిని ఆయన కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. అనంతరం ఆకాశరాజు అతిథి గృహంలో గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావుతో కలసి స్పీకర్ తమ్మినేని మీడియాతో మాట్లాడారు. టీడీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నియమాలను ఉల్లంఘించి సమాజానికి ఏం సంకేతం ఇస్తున్నారో తెలియడం లేదన్నారు.

విజిల్ వేయడం సభా సంప్రదాయమా?

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



విజయనగరం: ప్రజల సమస్యలపై అర్థవంతమైన చర్చ జరగాల్సిన శాసనసభలో మీసం తిప్పడం, విజిల్ వేయడం ద్వారా టీడీపీ సభ్యులు సభా సంప్రదాయాలను అగౌరవ పరిచారని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మండిపడ్డారు. ఆయన శనివారం విజయనగరంలో మీడియాతో మాట్లాడారు. ఆనాడు ఓటుకు కోట్లు కేసులో అడ్డంగా దొరికిపోయి రాష్ట్ర హక్కులను చంద్రబాబు తాకట్టు పెట్టారని విమర్శించారు. అవినీతి, అక్రమాలకు పాల్పడటం వల్లే ఇప్పుడు చంద్రబాబు జైలుకెళ్లారని చెప్పారు. టీడీపీ ఎమ్మెల్యేలు సస్పెండ్ అవ్వడం కోసమే సభలో యాక్షన్ చేశారని మండిపడ్డారు.

బహుజనుల ద్రోహి బాబుకు తగిన శాస్తి

1,091వ రోజు రిలే దీక్షలో బహుజన నేతలు



రిలే దీక్షలో బహుజన నాయకులు

తాడికొండ: కులవాదంతో బహుజనుల రక్తాన్ని పీల్చి పిప్పి చేసి.. తాత్కాలిక రాజధాని పేరిట గ్రాఫిక్స్‌తో భ్రమలు కల్పించి 29 గ్రామాల ప్రజలను సర్వస్వం దోచుకున్న చంద్రబాబుకు తగిన శాస్తి జరిగిందని బహుజన పరిరక్షణ సమితి నాయకులు అన్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 1,091వ రోజుకు చేరాయి. నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు అక్రమమంటూ కులవాదులు గగ్గోలు పెట్టడం న్యాయస్థానాలను తప్పు పట్టడమేనన్నారు. నాయకులు పులి దాసు, మాదిగాని గురునాథం, ఈపూరి ఆదాం, కారుమూరి పుష్పరాజ్, బొలిమేర శ్యామ్యూల్, బేతపూడి సాంబయ్య, పెరికే వరప్రసాద్, నూతక్కి జోషి పాల్గొన్నారు.

అసెంబ్లీ అనేది ఫ్యాక్షన్ సినిమా కాదు

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ఒంగోలు టౌన్: అసెంబ్లీ అనేది ఫ్యాక్షన్ సినిమా కాదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. సీపీఎం చేపట్టిన 'పోరుబాట-పాదయాత్ర' ముగింపు కార్యక్రమం శనివారం ప్రకాశం జిల్లా ఒంగోలులో జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ ప్రజా సమస్యలను చర్చించాల్సిన అసెంబ్లీలో మీసాలు తిప్పడం, తొడలు కొట్టడం ఏమిటని అభ్యంతరం వ్యక్తం చేశారు. తాను హైదరాబాద్‌ను అభివృద్ధి చేశానని చంద్రబాబు పదేపదే చెప్పుకుంటున్నారని, ఇతర ప్రాంతాలను ఆయన పట్టించుకోలేదన్నారు. బీజేపీకి పవన్ కళ్యాణ్ ఒక తోక అని అభివర్ణించారు. బీజేపీపై పోరాటం చేయకుండా జనసేన, టీడీపీ కలిసినా వైఎస్సార్‌సీపీని ఓడించడం సాధ్యం కాదని చెప్పారు.

హైకోర్టులో చంద్రబాబు మరోసారి క్వాష్ పిటిషన్

విచారణలో జోక్యం చేసుకోలేమని ఇప్పటికే స్పష్టీకరణ

- ఏసీబీ కోర్టు ఇచ్చిన సీఐడీ కస్టడీ ఉత్తర్వులను కొట్టేయండి
- అప్పటి వరకు ఏసీబీ కోర్టులో తదుపరి చర్యలన్నీ నిలిపేయండి
- ఇవే అభ్యర్థనలతో మొన్న వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసిన జస్టిస్ శ్రీనివాసరెడ్డి
- శనివారం ఆయన సెలవులో ఉండటంతో అదే అభ్యర్థనతో మరో పిటిషన్
- జస్టిస్ సురేష్‌రెడ్డి ముందు ప్రస్తావించిన బాబు న్యాయవాది
- లంచ్ మోషన్ రూపంలో అత్యవసర విచారణ సాధ్యం కాదన్న న్యాయమూర్తి
- సాధారణ పద్ధతిలో విచారిస్తామని స్పష్టీకరణ
- ఆదివారంతో ముగియనున్న కస్టడీ.. సోమవారం ఈ వ్యాజ్యం నిరర్థకం
- ఈ విషయం తెలిసీ క్వాష్ పిటిషన్ వేసిన చంద్రబాబు



సాక్షి, అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న టీడీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. ఇంకోసారి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. తనను రెండు రోజుల పాటు సీఐడీ కస్టడీకి అప్పగిస్తూ ఏసీబీ కోర్టు శుక్రవారం ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ శనివారం ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ ఉత్తర్వులను కొట్టేయాలని తన క్వాష్ పిటిషన్‌లో కోర్టును కోరారు. ఈ వ్యాజ్యం తేలేంత వరకు ఏసీబీ కోర్టులో విచారణ నిలిపేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని అభ్యర్థించారు. 45 ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉన్న తనను అవమానించేందుకే సీఐడీ కస్టడీ కోరిందన్న విషయాన్ని ఏసీబీ కోర్టు పరిగణనలోకి తీసుకోలేకపోయిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. జస్టిస్ శ్రీనివాసరెడ్డి సెలవులో ఉండటంతో ఈ క్వాష్ పిటిషన్ గురించి చంద్రబాబు న్యాయవాది ఎస్.ప్రణతి మరో న్యాయమూర్తి జస్టిస్ కంచిరెడ్డి సురేష్ రెడ్డి ముందు ప్రస్తావించారు. లంచ్‌మోషన్ రూపంలో శనివారం మధ్యాహ్నం అత్యవసరంగా విచారణ జరపాలని కోరారు. అత్యవసర విచారణకు న్యాయమూర్తి నిరాకరించారు. సాధారణ పద్ధతిలో తమ ముందు విచారణకు వచ్చినప్పుడే ఈ వ్యాజ్యాన్ని విచారిస్తామని న్యాయమూర్తి జస్టిస్ సురేష్‌రెడ్డి స్పష్టం చేశారు.

పారని పాచిక!

పోలీసు కస్టడీ ఉత్తర్వులను అడ్డం పెట్టుకుని, స్కిల్ కుంభకోణంపై సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌కు సంబంధించి ఏసీబీ కోర్టులో జరుగుతున్న విచారణ తాలూకు తదుపరి చర్యలన్నీ నిలిపేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని చంద్రబాబు తన పిటిషన్‌లో కోరారు. వాస్తవానికి పోలీసు కస్టడీని అడ్డుకోవడం ఇక్కడ చంద్రబాబు వ్యూహం కాదు. ఎందుకంటే పోలీసు కస్టడీ ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలు చేసిన వ్యాజ్యంపై హైకోర్టు ఒకవేళ లంచ్‌మోషన్ రూపంలో అత్యవసరంగా విచారణ జరిపి ఉన్నా, విచారణ పూర్తయి కోర్టు ఉత్తర్వులు జారీ చేసే సమయానికి ఒక రోజు కస్టడీ ముగుస్తుంది. మరో రోజు కస్టడీ మాత్రమే మిగిలి ఉంటుంది. సాధారణంగా క్రిమినల్ కేసుల్లో హైకోర్టు తమ ముందు దాఖలయ్యే ప్రతి కొత్త పిటిషన్‌పై వెంటనే పూర్తి స్థాయి విచారణ జరపదు. కేసుకు సంబంధించిన వివరాలను కోర్టుకు సమర్పించేందుకు పోలీసులకు వారం గడువునిస్తుంది. ప్రతి కేసులోనూ హైకోర్టు ఇదే వైఖరి అవలంభిస్తుంది. ఒకవేళ ఇలానే తమ పిటిషన్‌ను వివరాల సమర్పణ నిమిత్తం ఓ వారానికి వాయిదా వేస్తే, కనీసం అప్పటి వరకైనా ఏసీబీ కోర్టులో జరుగుతున్న విచారణను నిలుపుదల చేయిస్తూ మధ్యంతర ఉత్తర్వుల కోసం కోర్టును గట్టిగా కోరవచ్చన్నది చంద్రబాబు ఎత్తుగడ. ఇక్కడ చంద్రబాబు తన అదృష్టాన్ని పరీక్షించుకోదలిచారు. అయితే ఆయన ఎత్తుగడ పారలేదు.

ఎప్పుడైతే న్యాయమూర్తి అత్యవసర విచారణకు నిరాకరించారో అప్పుడే చంద్రబాబు ఆశలు ఆవిరైపోయాయి. పోలీసు కస్టడీపై తాజాగా దాఖలు చేసిన వ్యాజ్యం సోమవారం విచారణకు వచ్చి, దానిపై కోర్టు విచారణ జరిపినా ప్రయోజనం ఉండదు. ఎందుకంటే ఆదివారం సాయంత్రానికల్లా ఏసీబీ కోర్టు ఇచ్చిన రెండు రోజుల కస్టడీ ముగుస్తుంది. దీంతో సోమవారం విచారణకు వచ్చినా ఆ వ్యాజ్యం నిరర్థకం అవుతుంది. ప్రధాన అభ్యర్థనే నిరర్థకం అయినప్పుడు కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉండదు. వాస్తవానికి ఇంతకు ముందు తనపై సీఐడీ నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరుతూ క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన చంద్రబాబు, ఆ పిటిషన్‌లో సైతం ఏసీబీ కోర్టులో జరుగుతున్న విచారణకు సంబంధించిన తదుపరి చర్యలన్నీ నిలిపేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. అయితే ఆ క్వాష్ పిటిషన్‌ను విచారించిన న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాస్‌రెడ్డి మధ్యంతర ఉత్తర్వులు కాకుండా ప్రధాన వ్యాజ్యంలోనే తుది తీర్పునిస్తానంటూ, ఆమేరకు చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను కొట్టేస్తూ శుక్రవారం తీర్పునిచ్చారు. ఏసీబీ కోర్టులో జరుగుతున్న విచారణలో ఏ రకంగానూ జోక్యం చేసుకోవడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. శనివారం జస్టిస్ శ్రీనివాసరెడ్డి సెలవులో ఉండగా, చంద్రబాబు మరో క్వాష్ పిటిషన్ దాఖలు చేయడం విశేషం.

తెలంగాణ గ్రూప్-1 ప్రిలిమ్స్ మళ్లీ రద్దు

▶ మొదటి పేజీ తరువాయి

ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదనే జూన్ 11న నిర్వహించిన ప్రిలిమ్స్‌ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తున్నామని స్పష్టంచేసింది. అన్ని జాగ్రత్తలు తీసుకుని తిరిగి పరీక్ష నిర్వహించాలని ఆదేశించింది. ఈమేరకు జస్టిస్ మాధవీదేవి శనివారం తీర్పు ఇచ్చారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలో అభ్యర్థుల బయోమెట్రిక్ తీసుకోలేదని పరీక్ష రద్దు చేసి, మళ్లీ నిర్వహించేలా ప్రభుత్వాన్ని, టీఎస్‌పీఎస్సీని ఆదేశించాలని కోరుతూ ముగ్గురు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది గిరిధర్‌రావు వాదనలు వినిపించారు. ఒకసారి లీక్ అయి ఆ పరీక్ష రద్దు చేశారని, మళ్లీ పరీక్ష నిర్వహిస్తున్న సమయంలో పకడ్బందీగా వ్యవహరించాల్సిన టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్యంగా వ్యవహరించిందని చెప్పారు. ఓఎంఆర్ షీట్‌పై, హాల్‌టికెట్‌పై నందిని అనే అభ్యర్థిని సంతకం సరిపోకున్నా పరీక్షకు అనుమతించారన్నారు. భరత్ అనే అభ్యర్థి విషయంలోనూ ఇలాగే జరిగిందని చెప్పారు. టీఎస్‌పీఎస్సీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ప్రిలిమ్స్‌లో ఎలాంటి మాల్‌ప్రాక్టిస్ జరగకుండా కమిషన్ అన్ని పకడ్బందీ చర్యలు తీసుకుందని చెప్పారు. ఆధార్, పాన్, ఎన్నికల కార్డు వంటి ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డులతో హాల్‌టికెట్లను సరిపోల్చాకే అభ్యర్థులను పరీక్షకు అనుమతించామన్నారు. ఒక అమ్మాయికి పెళ్లికాక ముందు ఇంటిపేరుకు, పెళ్లి తర్వాత ఇంటి పేరు మారడంతో సంతకంలో తేడా వచ్చిందని చెప్పారు. పిటిషన్ వేసిన ముగ్గురి కోసం లక్షల మందిని ఇబ్బంది పెట్టడం సముచితం కాదని అన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ మాధవీదేవి ఆగస్టు 3న తీర్పును రిజర్వు చేశారు. శనివారం తీర్పు వెలువరించారు. ఈ తీర్పుపై వచ్చే వారం డివిజన్ బెంచ్ వద్ద అప్పీల్ చేయనున్నట్లు టీఎస్‌పీఎస్సీ వెల్లడించింది.

ప్రజాధనం లూటీ చేస్తే క్షమించి వదిలేయాలా?

తెలంగాణ శాసన సభ స్పీకర్ పోచారంపై మంత్రి బొత్స ధ్వజం

- చంద్రబాబు చేసింది చిన్న తప్పు కాదు
- సీమెన్స్ పేరుతో బిల్లులు లేకుండా రూ.371 కోట్ల అవినీతికి పాల్పడ్డారు
- ఈ డబ్బు ఏ కంపెనీలకు చెల్లించారో కూడా చెప్పడంలేదు
- ఇలాంటి తప్పు మీ రాష్ట్రంలో జరిగితే కేసీఆర్ వదిలేస్తారా?
- చంద్రబాబు ఇలాంటి తప్పులు ఎన్నో చేశారు



సాక్షి, అమరావతి: ప్రజా ధనం లూటీ చేసిన మాజీ సీఎం చంద్రబాబునాయుడిని క్షమించి వదిలేయాలా అంటూ తెలంగాణ శాసన సభ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిపై మంత్రి బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు చేసింది చిన్న తప్పు కాదని తెలిపారు. మంత్రి బొత్స శనివారం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 'ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్నవారు తీసుకునే నిర్ణయాలు, చేసే పనులు ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతాయి. అధికారం ఉందని తప్పులు చేస్తే క్షమించరాని నేరమవుతుంది. ఇలాంటి తప్పులు చేసిన వారిని క్షమించి వదిలేయాలని తెలంగాణ శాసన సభ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి చెప్పడం విచిత్రంగా ఉంది' అని బొత్స మండిపడ్డారు. 'గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేసిన అక్రమాలపై ప్రస్తుత ప్రభుత్వ చర్యలు, న్యాయస్థానం తీర్పు ప్రజలకు తెలిసిన విషయమే. చంద్రబాబు ఒప్పందం రద్దు చేసుకున్న సీమెన్స్ కంపెనీ పేరుతో ఎలాంటి బిల్లులు లేకుండా రూ.371 కోట్ల అవినీతికి పాల్పడ్డారు. సీమెన్స్‌తో ఎప్పుడు ఒప్పందం చేసుకున్నారో, ఏయే తేదీల్లో డబ్బులు ఆ కంపెనీకి చెల్లించారో చంద్రబాబు చెప్పడంలేదు. ఇంత మొత్తం డబ్బును ఏ కంపెనీలకు చెల్లించారో కూడా వెల్లడించడంలేదు. ఇలాంటి అవినీతిపరుడికి తెలంగాణ శాసన సభ స్పీకర్ పోచారం వత్తాసు పలకడం శోచనీయం. బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి పదవిలో ఉండి ఉద్దేశపూర్వంగా అక్రమాలు చేస్తే చూసీ చూడనట్టు వదిలేయాలనడం దారుణం. ఇలాంటి తప్పు తెలంగాణలో జరిగితే అక్కడి సీఎం కేసీఆర్ చూసీచూడనట్టు వదిలేస్తారా' అని మంత్రి బొత్స ప్రశ్నించారు. చంద్రబాబు అవినీతి కేసులో తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని, ఆధారాలతో సహా నిరూపిస్తామని అన్నారు. చంద్రబాబు ఇలాంటి తప్పులు ఎన్నో చేశారని చెప్పారు.

ఆ పత్రికలు సొంత భాష్యం చెబుతున్నాయి

ప్రభుత్వంలో ప్రతి ఫైల్‌కు, ప్రతి సంతకానికి ఎంతో విలువ ఉంటుందని, కానీ చంద్రబాబు మాత్రం ప్రభుత్వ ప్రొసీడింగ్స్‌కు, రూల్స్‌కు విరుద్ధంగా సంతకాలు చేసి ప్రజాధనం దారిమళ్లించారని చెప్పారు. సాక్ష్యాత్తు ఈడీ, ఇన్‌కంట్యాక్స్ విభాగాలు దీనిని తేల్చి చెప్పాయన్నారు. ఈ విషయం రాష్ట్ర ప్రజలకు తెలిసినా ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు అసత్యాలు రాస్తున్నాయన్నారు. చంద్రబాబు ఫైళ్లపై చేసిన సంతకాలు, కంపెనీ పేర్లు లేకుండా నిధులు విడుదల చేసిన ఆదేశాలు స్పష్టంగా కనిపిస్తున్నా ఓ వర్గం మీడియా మాత్రం బాబును భుజానకెత్తుకుని చట్టాలకు, రూల్స్‌కు అతీతంగా సొంత భాష్యం చెప్పడం విచారకరమన్నారు. నిధుల మళ్లింపు రూల్స్ విరుద్ధంగా చేశారా లేదా అని చంద్రబాబునే అడిగితే సమాధానం వస్తుందన్నారు. రూల్స్ పాటించే చేశానని చెప్పే ధైర్యం ఆయన చేయరని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు గత ప్రభుత్వంలో ఎలా పనిచేశాయి, ప్రస్తుతం ఎలా పనిచేస్తున్నాయో స్వయంగా పరిశీలించి చెప్పాలని ఆయన అన్నారు.

అక్రమార్కుడు చంద్రబాబుకు తెలంగాణ స్పీకర్ మద్దతెలా ఇస్తారు?

ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



పెంటపాడు: స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో అరెస్టయిన మాజీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి మద్దతివ్వడంపై ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మండిపడ్డారు. ఆయన శనివారం పశ్చిమ గోదావరి జిల్లా రావిపాడులో విలేకరులతో మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న తెలంగాణ స్పీకర్ శ్రీనివాసరెడ్డి అక్రమాలకు పాల్పడిన చంద్రబాబుకు మద్దతివ్వడం శోచనీయమన్నారు. రాజకీయ లబ్ధి కోసం ఏదైనా మాట్లాడవచ్చు కానీ, వ్యవస్థలను తాకట్టు పెట్టేలా వ్యవహరించకూడదని తెలిపారు. స్కిల్ కుంభకోణంలో పాత్ర ఉన్న వారందరినీ నిందితులుగా చేర్చే విషయం సీఐడీ చూసుకుంటుందన్నారు. కేబినెట్ నిర్ణయం తీసుకున్న తర్వాత చంద్రబాబు పాత్ర లేదని ఎలా చెబుతారని ప్రశ్నించారు.

టీడీపీ ఐటీ కార్ ర్యాలీకి అనుమతి లేదు

- ర్యాలీ చేస్తే చర్యలు తప్పవని పోలీసుల స్పష్టీకరణ
- ఏపీ, తెలంగాణ సరిహద్దులో పోలీసు పికెట్ ఏర్పాటు



గరికపాడు చెక్‌పోస్ట్ వద్ద పోలీసు బందోబస్తు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం)/గరికపాడు (జగ్గయ్యపేట): స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో అరెస్టయి, రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు సంఘీభావంగా టీడీపీ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి ఐటీ ఉద్యోగులు చేపట్టిన కార్ ర్యాలీకి అనుమతి లేదని రాష్ట్ర పోలీసులు స్పష్టం చేశారు. చలో రాజమండ్రి పేరుతో ఆదివారం హైదరాబాద్ నుంచి రాజమండ్రి వరకు చేపట్టిన ర్యాలీ చట్టవిరుద్ధమని హెచ్చరించారు. ఈ ర్యాలీ నిర్వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాల యజమానులు, డ్రైవర్లపైన కూడా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా తెలంగాణ, ఏపీ సరిహద్దుల్లో ఎన్టీఆర్ జిల్లా గరికపాడు వద్ద శనివారం రాత్రి పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ డీసీపీ ఎ.అజిత పర్యవేక్షణలో నందిగామ డీఎస్పీ జనార్దన్ నాయుడు, సీఐ జానకిరామ్ ఆధ్వర్యంలో పికెట్ ఏర్పాటు చేశారు. అనుమతులు లేకుండా ర్యాలీ చేస్తే చర్యలు తీసుకుంటామని డీసీపీ హెచ్చరించారు.

ర్యాలీ చేస్తే నిర్వాహకులపై చర్యలు: తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ జగదీష్

తూర్పు గోదావరి జిల్లాలో ఈ నెల 30వ తేదీ వరకు సెక్షన్-144, పోలీస్ యాక్ట్-30 అమలులో ఉన్నందున ఎటువంటి ర్యాలీలు, యాత్రలు, ధర్నాలు, నిరసనలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ పి.జగదీష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీ ప్రొఫెషనల్స్ పేరుతో చేపట్టిన కారు సంఘీభావ యాత్రకు ఎటువంటి అనుమతి లేదని, జిల్లాలోకి ఈ యాత్ర ప్రవేశిస్తే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కారు యజమాని, డ్రైవర్ల లైసెన్సులు రద్దు చేస్తామని స్పష్టంచేశారు. రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేసి వాహన చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేస్తారని చెప్పారు. ఈమేరకు ఆర్టీవోకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. జిల్లా ప్రజల ప్రశాంత జీవనానికి ఆటంకం లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతలను కాపాడాలని పోలీస్ అధికారులను ఆదేశించామని చెప్పారు.

స్కిల్ స్కామ్ నిజమన్నది టీడీపీకి తెలుసు

- అందుకే అసెంబ్లీలో కవ్వింపు చర్యలు
- చట్టం ముందు అందరూ సమానమే
- ఎవ్వరికీ మినహాయింపులుండవు
- వైఎస్సార్‌సీపీ నేత వేణుంబాక విజయసాయిరెడ్డి



సాక్షి, అమరావతి: స్కిల్ కుంభకోణం నిజమన్నది తెలుగుదేశం పార్టీకి కూడా తెలుసని, అందుకే అసెంబ్లీలో చర్చ జరిగితే నిజాలు బయటపడతాయని కవ్వింపు చర్యలకు పాల్పడుతోందని వైఎస్సార్‌సీపీ నేత, వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో చెప్పారు. చట్టం ముందు అందరూ సమానమేనని, ఎవ్వరికీ మినహాయింపులు ఉండవని అన్నారు. 74 ఏళ్ల వృద్ధుడిని ఎలా అరెస్ట్ చేస్తారని, ప్రభుత్వంలో ఏదో జరిగితే ఆయనకేం సంబంధమనే వింత వాదనలతో కొందరు న్యాయస్థానం నిర్ణయాన్ని తప్పుబట్టే సాహసం చేస్తున్నారని మండిపడ్డారు. ఏ నేరం చేయకపోతే నిర్దోషిగా బయటికొస్తారు కదా అని అన్నారు. చంద్రబాబు కేసును తప్పుదోవ పట్టించబోయి మరింత జటిలం చేసుకున్నారని చెప్పారు. ప్రాథమిక ఆధారాలు ఉన్నందునే సీఐడీ కోర్టు రిమాండు విధించిందన్న విషయాన్ని లెక్క చేయకుండా మెయింటెయినబుల్ కాని క్వాష్ పిటిషన్‌తో హైకోర్టులో అక్షింతలు వేయించుకున్నారని తెలిపారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో దోమల బెడద లేదని, లార్వా ఆనవాళ్లే లేవని స్వయంగా జైళ్ల డీఐజీనే చెప్పారని తెలిపారు. బహుశా చంద్రబాబు సీఎంగా ఉండగా దోమలపై దండయాత్ర పేరుతో నిధులు మింగేశారన్న కోపంతో దోమలే బయట నుంచి వచ్చి కుట్టేసి పోతున్నాయేమోనని వ్యాఖ్యానించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడి బెయిల్ పిటిషన్ రద్దయితే లోపలకు వెళ్లి ఇద్దరూ కలిసి జైలులో దోమలపై దండయాత్రలు కొనసాగించవచ్చని ఎద్దేవా చేశారు. సీమెన్స్ కంపెనీ ఒప్పందం ప్రకారం పెట్టుబడి ఎందుకు పెట్టలేదని, ఏ కార్యకలాపాలూ నిర్వహించకపోయినా నిధులెందుకు విడుదల చేశారని ఎల్లో మీడియా చంద్రబాబునే అడగాలన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎక్కడా అవినీతికి తావు లేకుండా పని చేస్తోందన్నారు. ఎక్కడ అవకతవకలు జరిగినట్లు తెలిసినా, ఏమాత్రం నిర్లక్ష్యం చూపకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

అక్రమార్కుడిని అరెస్టు చేస్తే తప్పేంటి?

- చంద్రబాబు నీతిమంతుడైతే పీఎస్ శ్రీనివాస్‌ను అమెరికాకు పారిపోయేలా ఎందుకు చేశాడు?
- బాబు ప్రజాధనాన్ని దోచేశారన్న విషయం యనమలకు తెలుసు
- మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

సాక్షి, అమరావతి: స్కిల్ కుంభకోణంలో రూ.371 కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేసిన టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబును అరెస్టు చేస్తే తప్పేమిటని పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు ప్రశ్నించారు. అక్రమార్కుడిని అరెస్టు చేస్తే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్లు ఎలా అవుతుందని టీడీపీలో ఓ సామాజిక వర్గం, ఎల్లో మీడియాను నిలదీశారు. ఆయన శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రజాధనాన్ని నొక్కేసి సాక్ష్యాధారాలతో సహా పట్టుబడి, అరెస్టయిన చంద్రబాబు రాజమండ్రిలో జైలులో ఉన్నాడన్నారు. టీడీపీకి చెందిన ఒక సామాజికవర్గం వాళ్లు చంద్రబాబు అరెస్టు అన్యాయం, అక్రమం, సేవ్ డెమొక్రసీ అంటూ కృత్రిమ ఉద్యమాలు చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు ప్రభుత్వ ఖజానాను దోచేశారన్న విషయం అప్పటి ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడుకు తెలుసు కాబట్టే ఇప్పుడు ఆయన నోరు మెదపడం లేదని చెప్పారు. స్కిల్ స్కామ్‌పై శాసన సభ, మండలిలో చర్చిద్దామంటే పారిపోయిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పారిపోయారని, బయట మాత్రం కక్ష సాధిస్తున్నారంటూ సానుభూతి కోసం డ్రామాలాడుతున్నారని అన్నారు. చంద్రబాబు నిప్పు, నీతిమంతుడైతే ఆయన పీఎస్ పెండ్యాల శ్రీనివాస్‌ను అమెరికాకు పారిపోయేలా ఎందుకు చేశారని నిలదీశారు. స్కాముల్లో కొట్టేసిన ప్రజాధనాన్ని షెల్ కంపెనీల ద్వారా చంద్రబాబు బంగ్లాలకు చేర్చిన మనోజ్ వాసుదేవ్ పార్థసానిని దుబాయ్‌కి పారిపోయేలా సహకరించింది ఎవరని ప్రశ్నించారు. తండ్రి చంద్రబాబు జైల్లో ఉంటే బాలకృష్ణతో కలిసి లోకేశ్ పార్టీని లాక్కోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎన్టీఆర్‌కు చంద్రబాబు పొడిచినట్లే.. రివర్స్‌లో ఆయనకు వెన్నుపోటు పొడిచేందుకు మామా అల్లుళ్లు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆ క్రమంలోనే టీడీపీ ఆఫీసులో, శాసన సభలో చంద్రబాబు కుర్చీలో బాలకృష్ణ కూర్చున్నారని అన్నారు. ఎన్టీఆర్ ఆత్మ శాంతించాలంటే చంద్రబాబుకు తగిన శాస్తి జరగాల్సిందేనని మంత్రి కారుమూరి చెప్పారు.

టీడీపీ వారంతా మన కింద పనిచేయాల్సిందే

చంద్రబాబు అరెస్టుతో టీడీపీకి పవనే దిక్కు

పవన్ కళ్యాణే సీఎం అభ్యర్థి..	ఈ సదవకాశాన్ని ఉపయోగించుకుందాం
	పవన్ తిరుపతి నుంచి పోటీ చేసే అవకాశం ఉంది
	జనసేన కార్యకర్తలతో కె.నాగబాబు
టీడీపీ నేతలూ ఇదే చెబుతున్నారు	టీడీపీ ఎంతో టార్చర్ పెట్టిందన్న జనసేన కార్యకర్తలు
	వారితో కలిసి పనిచేసినా మన అజెండా మనదేనన్న నాగబాబు



సాక్షి, తిరుపతి: 'ఇప్పుడున్న పరిస్థితుల్లో టీడీపీ వారంతా మనకింద పనిచేయాల్సిందే. ఈ సదవకాశాన్ని ఉపయోగించుకుందాం. చంద్రబాబు అరెస్టుతో టీడీపీకి పవనే దిక్కు. పవన్ కళ్యాణే సీఎం అభ్యర్థి. టీడీపీ అధికారికంగా ప్రకటించకపోయినా సీఎం అభ్యర్థి పవనే అని ఆ పార్టీ నాయకులు అనధికారికంగా ప్రకటించారు' అని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబు ప్రకటించారు. పవన్ తిరుపతి నుంచి పోటీ చేసే అవకాశం ఉందని కూడా చెప్పారు. తిరుపతి సమీపంలో శనివారం జనసేన పార్టీ తిరుపతి, శ్రీకాళహస్తి, నగరి, సత్యవేడు, గంగాధర నెల్లూరు, చంద్రగిరి, పీలేరు నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తల అంతర్గత సమావేశంలో నాగబాబు మాట్లాడారు. పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో టీడీపీ అయోమయంలో ఉందని, ఈ అవకాశాన్ని జనసేన శ్రేణులు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. నాగబాబు వ్యాఖ్యలను జనసేన కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు జనసేన కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని, వారు పెట్టిన వేధింపులు ఎప్పటికీ మరచిపోలేమని ఆగ్రహంతో చెప్పారు. కార్యకర్తల ఆగ్రహావేశాలు, అరుపులతో సమావేశంలో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. నాగబాబు కలగజేసుకుని నిశ్శబ్దంగా ఉంటే కొన్ని విషయాలు చెబుతానని అన్నారు. దీంతో పరిస్థితి సద్దుమణిగింది. స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు అరెస్టు అవడంతో ఇప్పుడు టీడీపీకి దిక్కులేదని, ఆ పార్టీకి పవన్ కళ్యాణే దిక్కని, తమ్ముడే సీఎం అవుతాడని నాగబాబు చెప్పారు. గతంలో జరిగింది వదిలేయాలని, ఇప్పుడు పరిస్థితి మన ఆధీనంలో ఉందని తెలిపారు. టీడీపీ వారంతా మనకింద పనిచేయాల్సిందేనని, ఈ విషయం వారికి కూడా అర్థమైందని అన్నారు. తిరుపతిలో అన్న చిరంజీవిని ఆదరించారని, పవన్ కూడా తిరుపతి నుంచి పోటీ చేసే అవకాశాలున్నాయని చెప్పారు. బలిజలు ఎప్పటికీ జనసేన పార్టీనే అని జన సైనికులంతా ప్రచారం చేయాలని కోరారు. టీడీపీతో పనిచేసినా మన అజెండా మనదేనని తేల్చిచెప్పారు. జనసేన పార్టీ సిద్ధాంతాలనే హైలైట్ చేయాలని సూచించారు.



సంతోషముగా నుండుటకంటెను, తమ బ్రదుకును సుఖముగా వెళ్లబుచ్చుట కంటెను, శ్రేష్ఠమైనదేదియు నరులకు లేదని నేను తెలిసి కొంటిని. (ప్రసంగి ఉవాచ)

– క్రైస్తవ ధర్మం

వికసించిన విద్వత్తేజం!



జనతంత్రం

వర్ధెల్లి మురళి



మూడు దశాబ్దాల అమానవీయ రాజకీయ వ్యవస్థ తన మరణ వాఙ్మూలాన్ని లిఖించవలసిన పరిస్థితులు పొడసూపుతున్నాయి. సమతామమతలతో కూడిన ఒక సరికొత్త సామాజిక పొందిక తన జనన నమోదుకు గుర్తుగా జేగంట మోగిస్తున్నది. ఎట్టకేలకు మన కపట రాజనీతి సామ్రాట్టు చట్టం చేతికి చిక్కి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఆయన పెత్తందారీ పరిపాలన పాపాలు ఒక్కొక్కటిగా బోనెక్కే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. సరిగ్గా ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో మరో కొత్తకోణం ఆవిష్కృతమవుతున్నది.

తనను అన్యాయంగా కేసులో ఇరికించారని మనకాలపు మాకియవెలీ న్యాయాధికారి ఎదుట బుకాయిస్తున్న సమయంలోనే రాష్ట్రంలో ఒక అబ్బురం చోటుచేసుకున్నది. పెత్తందారీ పాలనలో అణగారిపోయిన పేదవర్గాల్లో మొగ్గతొడిగిన బాల్యం అంతర్జాతీయ వేదిక మీద గొంతు సవరించుకున్నది. ప్రభుత్వ బడుల్లో చదువుకుంటున్న పదిమంది బాలలు ఐక్యరాజ్యసమితి వేదికలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై ఎలుగెత్తారు. విఖ్యాత కొలంబియా విశ్వవిద్యాలయంలో ధైర్యంగా మాట్లాడారు. విద్య, వైద్య రంగాల్లో తమ కళ్లెదుటనే విప్పారుతున్న మరో ప్రపంచపు కాంతి కిరణాలను గురించి వివరంగా చెప్పారు.

యాదృచ్ఛికమే కావచ్చు కానీ, సరిగ్గా అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఇంటర్నేషనల్ బకలోరియేట్ (ఐబీ) సంస్థతో ఒక ఒప్పందాన్ని చేసుకున్నది. ఈ ఒప్పందం ప్రకారం ఆ రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో క్రమానుగతంగా ఐబీ సిలబస్‌ను ప్రవేశపెడతారు. ప్రపంచంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పరిగణించే పాఠశాల విద్యా సిలబస్ ఇది. ఈ విధానంలో చదువుకునే పిల్లలపై మానసిక ఒత్తిడి ఉండదు. వారిలోని సృజనశీలతను వెలికితీసే విధంగా ఉంటుంది. హేతుబద్ధమైన స్వతంత్ర ఆలోచనా ధోరణి అలవడుతుంది. తార్కిక వివేచన అబ్బుతుంది. క్లిష్టమైన విషయాలను కూడా సులభగ్రాహ్యం చేసుకోగల నైపుణ్యం ఒంటబడుతుంది.

ప్రపంచం మొత్తం మీద మూడు వేల స్కూళ్లలో, భారతదేశంలో రెండొందల కార్పొరేట్ స్కూళ్లలో మాత్రమే ఈ సిలబస్ అందుబాటులో ఉన్నది. చదివే క్లాసును బట్టి, స్కూల్ స్థాయిని బట్టి ఏటా ఆరు లక్షల రూపాయల నుంచి ఇరవై లక్షల రూపాయల వరకు ఫీజు వసూలు చేస్తున్నారు. అంటే పట్టణ ప్రాంతాల్లోని అత్యంత సంపన్నులైన వారి పిల్లలకు మాత్రమే ఐబీ సిలబస్ అందుబాటులో ఉన్నది. వైఎస్ జగన్ ప్రభుత్వం అంత ఖరీదైన విద్యను ప్రభుత్వ బడుల్లో చదివే పేద పిల్లలందరికీ ఉచితంగా అందుబాటులోకి తేబోతున్నది. మొదటి సంవత్సరం ఒకటో క్లాసుతో ప్రారంభించి ఏటా ఒక క్లాసును పెంచుకుంటూ వెళ్తారని సమాచారం.

ఇదొక నిశ్శబ్ద విప్లవం. వచ్చే పన్నెండేళ్లలో ఏపీలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరూ ప్రతిష్ఠాత్మకమైన ఐబీ గొడుగు కిందకు వస్తారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సుమారు ఇరవై లక్షలమందిని ఐబీ విద్యావిధానం తీర్చిదిద్దుతున్నది. ఏపీ ప్రభుత్వ బడుల్లో ఇప్పుడే యాభై లక్షల మంది చదువుతున్నారు. ఇంకో పన్నెండేళ్ల తరువాత ఎంత మంది ఉంటారో అంచనా వేయగలిగితే ఇప్పుడు పడిన అడుగు ఎంత విప్లవాత్మకమైనదో అర్థమవుతుంది. అప్పటికి ప్రపంచవ్యాప్తంగా ఐబీ విద్యార్థుల సంఖ్య ఇంకా పెరుగుతుందనుకున్నా కూడా బహుశా సగంమంది ఏపీలోనే ఉంటారు.

వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య – వైద్యరంగాలకు తొలి ప్రాధాన్యతనిస్తూ 'నాడు – నేడు' కార్యక్రమాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే.

ప్రపంచం మొత్తం మీద మూడు వేల స్కూళ్లలో, భారతదేశంలో రెండొందల కార్పొరేట్ స్కూళ్లలో మాత్రమే ఈ ఇంటర్నేషనల్ బకలోరియేట్ (ఐబీ) సిలబస్ అందుబాటులో ఉన్నది. చదివే క్లాసును బట్టి, స్కూల్ స్థాయిని బట్టి ఏటా ఆరు లక్షల రూపాయల నుంచి ఇరవై లక్షల రూపాయల వరకు ఫీజు వసూలు చేస్తున్నారు. అంటే పట్టణ ప్రాంతాల్లోని అత్యంత సంపన్నులైన వారి పిల్లలకు మాత్రమే ఐబీ సిలబస్ అందుబాటులో ఉన్నది. జగన్ ప్రభుత్వం అంత ఖరీదైన విద్యను ప్రభుత్వ బడుల్లో చదివే పేద పిల్లలందరికీ ఉచితంగా అందుబాటులోకి తేబోతున్నది. మొదటి సంవత్సరం ఒకటో క్లాసుతో ప్రారంభించి ఏటా ఒక క్లాసును పెంచుకుంటూ వెళ్తారని సమాచారం.

ఇదొక నిశ్శబ్ద విప్లవం. వచ్చే పన్నెండేళ్లలో ఏపీలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరూ ప్రతిష్ఠాత్మకమైన ఐబీ గొడుగు కిందకు వస్తారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సుమారు ఇరవై లక్షల మందిని ఐబీ విద్యావిధానం తీర్చిదిద్దుతున్నది. ఏపీ ప్రభుత్వ బడుల్లో ఇప్పుడే యాభై లక్షల మంది చదువుతున్నారు. ఇంకో పన్నెండేళ్ల తరువాత ఎంత మంది ఉంటారో అంచనా వేయగలిగితే ఇప్పుడు పడిన అడుగు ఎంత విప్లవాత్మకమైనదో అర్థమవుతుంది. అప్పటికి ప్రపంచవ్యాప్తంగా ఐబీ విద్యార్థుల సంఖ్య ఇంకా పెరుగుతుందనుకున్నా కూడా బహుశా సగంమంది ఆంధ్రప్రదేశ్‌లోనే ఉంటారు.

ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు తొమ్మిదేళ్ల పనిచేసిన కాలంలోనే ప్రభుత్వ స్కూళ్లను నిర్వీర్యం చేయడం ప్రారంభమైంది. విభజిత రాష్ట్రంలోనూ అదే పంథా కొనసాగింది. ఫలితంగా పేదపిల్లలకు నాణ్యమైన చదువు లభించక ఉన్నత స్థానాలకు చేరుకోలేకపోయారు. చాలామంది డ్రాపవుట్లుగా మిగిలి పోయారు. మధ్యతరగతి ప్రజలు పిల్లల చదువుల కోసం రుణభారంలో కూరుకుపోవడం సర్వసాధారణమై పోయింది. ఆ పరిస్థితిని 'నాడు–నేడు' కార్యక్రమం చక్కదిద్దిందనేది మన కళ్లముందటే కదలాడుతున్న చరిత్ర.

పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించడంతోనే ఆగిపోలేదు. పోటీ ప్రపంచాన్ని దృష్టిలో పెట్టుకొని ఇంగ్లిషు మీడియంతోపాటు సీబీఎస్‌ఇ సిలబస్‌ను కూడా ప్రవేశపెట్టారు. పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి చదువేనని ప్రకటించిన జగన్‌మోహన్‌రెడ్డి ఆ ఆస్తి విలువను అనేక రెట్లు పెంచడానికి అవసరమైన అన్ని చర్యలను చేపట్టారు. అప్పటికే కనాకష్టం మీద ప్రైవేట్ స్కూళ్లలో పిల్లల్ని చదివిస్తున్న తల్లులను నిరుత్సాహపరచకుండా 'అమ్మ ఒడి' పథకాన్ని వారికి కూడా వర్తింపజేశారు. ఇంగ్లిషు మీడియంలోకి పిల్లలు సులభంగా ప్రవేశించడానికి వీలుగా ఒకటి నుంచి పదో క్లాసు వరకు ద్విభాషా పాఠ్యపుస్తకాలను అందరికీ అందజేస్తున్నారు. 'విద్యాకానుక' కింద పాఠ్య పుస్తకాలతోపాటు మూడు జతల యూనిఫాం, నోట్‌బుక్కులు, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ, బూట్లు, బెల్టును కూడా స్కూళ్లు తెరిచే తొలిరోజు నాటికే ఉచితంగా అందజేస్తున్నారు.

పేదలు, మధ్యతరగతి ప్రజల మీది నుంచి పిల్లల చదువు భారాన్ని పూర్తిగా తొలగించి జగన్ ప్రభుత్వం తన భుజాలపైకి ఎత్తుకున్నది. ఇంగ్లిష్ మీడియంతోపాటు మారుతున్న కాలానికి అనుగుణంగా పిల్లలు ముందడుగు వేయడం కోసం డిజిటల్ బోధనా విధానాన్ని ప్రభుత్వ స్కూళ్లలో విస్తృతంగా ప్రవేశపెట్టిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 8వ తరగతి నుంచి ఆపైన చదివే విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేసింది. పాఠ్యాంశాల్లో తమ ప్రావీణ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవడం కోసం ట్యాబ్‌ల ద్వారా ఖరీదైన 'బైజూస్' కంటెంట్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఆరు నుంచి పదో క్లాస్ వరకు అన్ని తరగతి గదుల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెళ్లు, ఒకటి నుంచి ఐదో తరగతి వరకు స్మార్ట్ టీవీలను ఏర్పాటు చేసింది.

ఒక్క ఉదాహరణ చాలు – చంద్రబాబు పరిపాలనా కాలంలో మొత్తం పాఠశాల విద్యార్థుల్లో ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థుల సంఖ్య 50 శాతానికి పడిపోయింది. ఆ యాభై శాతం మంది కూడా మరో గత్యంతరం లేక మిగిలిపోయినవారే! నాలుగేళ్లలో అది 60 శాతానికి పెరిగింది. 'అమ్మ ఒడి' కూడా అందుతున్న నేపథ్యంలో పెద్దక్లాసు పిల్లలు మధ్యలో స్కూల్ మారడం ఇష్టంలేక ఉండిపోతున్నారు. లేకుంటే ఈ శాతం మరింత పెరిగేది. ఒకటి నుంచి ఎనిమిదో క్లాస్ వరకు లెక్కిస్తే చేరికలు చంద్రబాబు హయాంలో 75 శాతం గరిష్ఠంగా ఉండగా ఇప్పుడది 100 శాతాన్ని దాటింది. అంటే హౌస్‌ఫుల్, ఎక్స్‌ట్రా బెంచ్ అన్నమాట! జగనన్న విద్యాదీవెన, వసతి దీవెనలు ఉన్నత విద్యారంగాన్ని ఉద్దీపనం చేశాయి. ఎంతగా అంటే జాతీయ స్థాయిలో ఉన్నత విద్యారంగం చేరికల్లో 3.8 శాతం పెరుగుదల ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో 14.81 శాతం నమోదైంది. ఇది చాలు పరిస్థితిని అర్థం చేసుకోవడానికి! 2018–19లో క్యాంపస్ ప్లేస్‌మెంట్ ద్వారా 37 వేలమందికి ఉద్యోగాలు లభిస్తే 2022–23లో ఒక లక్షా 20 వేలమందికి ఉద్యోగాలు లభించాయి. చేరికల్లోనూ, నియామకాల్లోనూ నాలుగేళ్లలో నాలుగు రెట్లు ప్రగతి.

'మేం బాలికలం, ఈ ప్రపంచాన్ని ఏలడానికి సిద్ధంగా ఉన్నామ'ని ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో జరిగిన యువజన సదస్సులో ఏపీ బాలిక రాజేశ్వరి సభావేదిక మీది నుంచి ప్రకటించింది. ఈ ప్రకటన హాజరైన సభికులను ముగ్ధుల్ని చేసింది. రాజేశ్వరి ఏపీలోని నంద్యాల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని. ఆంగ్లభాషలో అనర్గళంగా, నిర్భయంగా అంతర్జాతీయ వేదికపై మాట్లాడటం చాలామంది గమనించి ఉండవచ్చు. మరో ఏపీ బాలిక షేక్ అమ్మాజాన్ కూడా అంతే ధాటిగా మాట్లాడి ఆకట్టుకున్నది. ఆంధ్రప్రదేశ్‌లో ఈ నాలుగేళ్లలో ప్రారంభమైన విద్యా విప్లవం రాజేశ్వరి, అమ్మాజాన్ వంటి వందలాదిమంది పేదింటి బిడ్డల్ని నాయకత్వ శ్రేణుల్లో నిలబెట్టింది.

ఆధిపత్య శక్తులు లేదా పెత్తందారీ వర్గాలు ఏరకమైన విప్లవాన్నీ సహించవు. విద్యావిప్లవాన్ని కూడా సహించలేదు. ఇంగ్లిషు మీడియం ప్రవేశపెట్టినప్పుడే సాంస్కృతిక దాడికి పూనుకున్నారు. దీన్ని తెలుగు భాషపై జరుగుతున్న దాడిగా చిత్రించేందుకు చంద్రబాబు – యెల్లో మీడియా తెగ ప్రయాసపడ్డారు. తమ పిల్లల్ని ఇంగ్లిష్ మీడియంలో చదివిస్తూ పేదల పిల్లల్ని మాత్రం తెలుగు మీడియంలోనే చదవాలని శాసిస్తున్న పెత్తందారీ శక్తుల అంతరంగాన్ని జనం గమనించారు. ప్రభుత్వ బడుల్లో ఐబీ సిలబస్‌ను ప్రవేశపెట్టే ప్రయత్నాలపై కూడా యెల్లో మీడియా అవాకులు చెవాకులు పేలడం తాజా ఉదాహరణ.

ఇప్పుడు సర్వహంగులతో తీర్చిదిద్దిన ప్రభుత్వ స్కూళ్లపై పెత్తందారుల కన్ను పడింది. పొరపాటున అధికారంలోకి వస్తే ఈ స్కూళ్ల నిర్వహణను నారాయణ సంస్థలకు అప్పగించే ప్రణాళికను కూడా సిద్ధం చేసుకున్నారు. అప్పుడిక నారాయణకు ఫీజులు చెల్లించి చదువుకోవలసిన దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడతాయి. అధికారంలో ఉన్నప్పుడే ప్రభుత్వ స్కూల్ భవనాలనూ, స్థలాలనూ నారాయణకు అప్పగించే ప్రయత్నం జరిగింది. మరోసారి చంద్రబాబు గెలిచి ఉంటే పేద పిల్లలకు చెట్టుకింది చదువులే మిగిలి ఉండేవి.

ఈ పరిస్థితి ఒక్క విద్యారంగానికే పరిమితమైనది కాదు. విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టుకున్న వైద్యం, వ్యవసాయ రంగాలపై కూడా పెత్తందారీ శక్తులు కన్నేస్తాయి. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఇప్పుడు భిన్న ప్రయోజనాల పట్ల వైరుధ్యంగా, ఆ వైరుధ్యం పోరాటంగా రూపుదిద్దుకున్నాయి. పేదల సంక్షేమాన్ని గాలికొదిలేసి పెత్తందార్లను మేపే విధానం చంద్రబాబు పార్టీది. ఆయన పద్నాలుగేళ్ల పాలనలో అనేకమార్లు రుజువైన నగ్నసత్యమిది. పెత్తందారీ శక్తుల కరదీపికగా యెల్లో మీడియా పనిచేస్తున్నదని కూడా

ఇప్పుడు సర్వహంగులతో తీర్చిదిద్దిన ప్రభుత్వ స్కూళ్లపై పెత్తందారుల కన్ను పడింది. పొరపాటున అధికారంలోకి వస్తే ఈ స్కూళ్ల నిర్వహణను నారాయణ సంస్థలకు అప్పగించే ప్రణాళికను కూడా సిద్ధం చేసుకున్నారు. అప్పుడిక నారాయణకు ఫీజులు చెల్లించి చదువుకోవలసిన దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడతాయి. అధికారంలో ఉన్నప్పుడే ప్రభుత్వ స్కూల్ భవనాలనూ, స్థలాలనూ నారాయణకు అప్పగించే ప్రయత్నం జరిగింది. మరోసారి చంద్రబాబు గెలిచి ఉంటే పేద పిల్లలకు చెట్టుకింది చదువులే మిగిలి ఉండేవి.

ఈ పరిస్థితి ఒక్క విద్యారంగానికే పరిమితమైనది కాదు. విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టుకున్న వైద్యం, వ్యవసాయ రంగాలపై కూడా పెత్తందారీ శక్తులు కన్నేస్తాయి. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఇప్పుడు భిన్న ప్రయోజనాల పట్ల వైరుధ్యంగా, ఆ వైరుధ్యం పోరాటంగా రూపుదిద్దుకున్నాయి. పేదల సంక్షేమాన్ని గాలికొదిలేసి పెత్తందార్లను మేపే విధానం చంద్రబాబు పార్టీది. ఆయన పద్నాలుగేళ్ల పాలనలో అనేకమార్లు రుజువైన నగ్నసత్యమిది. పెత్తందారీ శక్తుల కరదీపికగా యెల్లో మీడియా పనిచేస్తున్నదని కూడా పలుమార్లు రుజువైంది. బలహీనవర్గాల నుంచి ఎదిగిన నాయకులపై హీనంగా, అవమానకరంగా బ్యానర్ వార్తలు వండి వార్చిన నేపథ్యం ఈ మీడియాది. కనుక పేద ప్రజలు, బలహీనవర్గాలు, మహిళల సాధికారత లక్ష్యంగా ప్రత్యామ్నాయ ఎజెండాను భుజాన వేసుకున్న జగన్‌మోహన్‌రెడ్డిని ఏ మాత్రం సహించే స్థితిలో రాష్ట్రంలోని పెత్తందార్ల పార్టీ, వారి మీడియా లేదన్నది ఒక బహిరంగ రహస్యం.

పలుమార్లు రుజువైంది. బలహీనవర్గాల నుంచి ఎదిగిన నాయకులపై హీనంగా, అవమానకరంగా బ్యానర్ వార్తలు వండి వార్చిన నేపథ్యం ఈ మీడియాది. కనుక పేద ప్రజలు, బలహీనవర్గాలు, మహిళల సాధికారత లక్ష్యంగా ప్రత్యామ్నాయ ఎజెండాను భుజాన వేసుకున్న జగన్‌మోహన్‌రెడ్డిని ఏమాత్రం సహించే స్థితిలో రాష్ట్రంలోని పెత్తందార్ల పార్టీ, వారి మీడియా లేదన్నది ఒక బహిరంగ రహస్యం.

రాష్ట్ర రాజకీయ పోరాటాల అంతస్సారం ఇదే. పెత్తందారీ వర్గాలు, పేదల ప్రయోజనాలకు మధ్య వైరుధ్యం, పోరాటం. ఈ సారాన్ని పేదలు, బలహీనవర్గాల ప్రజలు గ్రహించారు గనుకనే చంద్రబాబు కూటమికి భవిష్యత్తుపై బెంగ పట్టుకున్నది. అన్నిరకాల అవకాశవాద పొత్తుల కోసం అర్రులు చాస్తున్నది ఈ బెంగతోనే! ఈ నేపథ్యంలో వచ్చిన అవినీతి కేసును సానుభూతి కోసం ఉపయోగించుకునేందుకు ఆ కూటమి పడరాని పాట్లు పడుతున్నది. కానీ, జనస్పందన శూన్యం. అవినీతిలో చంద్రబాబు పాత్రపై ప్రాథమిక ఆధారాలున్నాయని న్యాయస్థానాలు కూడా భావించడంతో వారు ఆశించిన సానుభూతి రావడం లేదు. కనీసం తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యులు సైతం వీధుల్లోకి రాని దైన్యం ఆ పార్టీని వెన్నాడుతున్నది. కేవలం చంద్రబాబు సొంత సామాజికవర్గం యువతీ యువకుల్ని రెచ్చగొట్టడం ద్వారా అక్కడక్కడా ప్రదర్శనలు చేసి మమ అనిపిస్తున్నారు. నిజానికి యాభయ్యేళ్లకు పూర్వం వరకు ప్రగతిశీల భావాలతో పరుగుతీసిన సామాజిక వర్గమే అది. కానీ చంద్రబాబు బ్రాండ్ స్వార్థ సంకుచిత రాజకీయాలు, యెల్లో మీడియా పెద్దల అవసరాల కోసం జనజీవన స్రవంతి నుంచి ఆ పాయను వేరుచేసి ఇప్పుడు ఫలితం అనుభవిస్తున్నారు.

vardhelli1959@gmail.com

అక్షరాల... టైమ్ ట్రావెల్!

ఒక జాతి, ఒక భాష, ఒక సంస్కృతి... చిరంతనంగా నిలవాలంటే సాహిత్యం సుసంపన్నంగా వెలగాలి. ముద్రణ లేని రోజుల్లో మౌఖికం, తాళపత్ర బంధితంగానే మిగిలిన అపారమైన, అపురూప సాహిత్యాన్ని ఆ తర్వాత పుస్తక రూపంలో అందరికీ దగ్గర చేసి, అక్షరాస్యతా ఉద్యమంలో భాగమైన పుణ్యమూర్తులైన ప్రచురణకర్తలు ఎందరెందరో! ఆధ్యాత్మిక సాహిత్యానికి సంబంధించి ఇవాళ వందేళ్ళ గోరఖ్‌పూర్ గీతాప్రెస్ గురించి ఎంతో వింటుంటాం, చూస్తుంటాం. కానీ, అంత కన్నా కొన్ని దశాబ్దాల ముందే ఒక తెలుగు ప్రచురణ సంస్థ అంతకు మించిన భాషా, సాహిత్య, సాంస్కృతిక, ఆధ్యాత్మిక సేవ చేసిందని ఈ తరంలో ఎంత మందికి తెలుసు? తెలుగు ప్రచురణల ద్వారా అక్షర యాగం చేసి, మన జాతి సాహితీ సంస్కృతులకు ఎనలేని సేవ చేసిన సంస్థ – వావిళ్ళ సంస్థ. ఇప్పటికి దాదాపు 170 ఏళ్ళ క్రితం... 1854లోనే పుస్తక ప్రచురణ రంగంలో ప్రవేశించి, అఖండ విజయం సాధించిన మహనీయులు వావిళ్ళ వారు. పురాణాలు, ప్రబంధాలు, స్తోత్రాలు, వేదాంత శాస్త్రాలు, శతకాలు, వ్రతకల్పాలు, వ్యాకరణాలు, నిఘంటువులు... ఇలా వారు ప్రచురించనిది లేదు. అనేక తాళపత్ర గ్రంథాలనూ, చేతిరాతలనూ, ప్రాచీన కావ్యాలనూ పండితులతో పరిష్కరింపజేసి, సవివరమైన పీఠికలతో సప్రామాణికంగా అందించిన ప్రచురణకర్తలు, కవిపండిత పోషకులు, దేశభక్తులు వారు.



సంస్థాపకులు వావిళ్ళ రామస్వామి శాస్త్రి సంస్కృతాంధ్ర భాషా సాహిత్యాలకు చేసిన సేవ అనుపమానం. ఆరుపదులైనా నిండక ముందే ఆయన పరమపదిస్తే, అనంతరం ఆయన కుమారుడు వావిళ్ళ వేంకటేశ్వర శాస్త్రులు ఆ కృషిని కొనసాగించారు. తండ్రి నాటిన మొక్కను మహావృక్షంగా పెంచారు. తెలుగుకే కాదు... సంస్కృత, తమిళ, కన్నడ భాషా రచనల్ని కూడా ప్రచురించి, ఆ సాహిత్యాలకు విశేష సేవలందించారు. తెలుగులో 'త్రిలిఙ్గ', ఇంగ్లీషులో 'ఫెడరేటెడ్ ఇండియా', తమిళంలో మహాకవి సుబ్రహ్మణ్య భారతి సహకారంతో 'బాల వినోదిని' మాసపత్రిక... ఇలా పలు పత్రికలూ నడిపారు. ఇవాళ్టికీ వావిళ్ళ వారి ప్రచురణ అంటే ప్రామాణికతకూ, సాధికారికతకూ, సాహితీ విలువలకూ ఐఎస్ఐ మార్క్. ముద్రణ దశలోని ప్రూఫ్ గ్యాలీలను తమ ప్రెస్ బయట అంటించి, ప్రచురిస్తున్న పుస్తకంలో అక్షర దోషం పట్టుకుంటే తప్పుకు ఇంత చొప్పున డబ్బులిస్తామని వావిళ్ళ వారు ధైర్యంగా ప్రకటించేవారని పాత తరంవారు చెప్పేవారు. అందుకే, ప్రస్తుతం పలు సంస్థలు చలామణీలోకి తెస్తున్న అనేక పాత పుస్తకాల కొత్త ప్రింట్లు వావిళ్ళ ప్రతులకు సింపుల్ జిరాక్స్ కాపీలే! ఈ తరం పాఠకులకు వావిళ్ళ సంస్థ కృషిని పరిచయం చేయాల్సిన పరిస్థితుల్లో, అదే లక్ష్యంగా వచ్చిన పుస్తకం–'వావిళ్ళ సాహితీ వికాసం.'

సాంకేతిక విద్యానైపుణ్యం పుష్కలంగా ఉండి, కేంద్ర ప్రభుత్వ అధికారిగా సేవలందించి పదవీ విరమణ చేసిన డాక్టర్ వి.వి. వేంకటరమణ ఈ పుస్తక రచయిత. కంప్యూటర్ విజ్ఞానం నుంచి కావ్యకంఠ వాశిష్ఠ గణపతిముని రచనల దాకా వివిధ అంశాలపై ఇప్పటికే 15 ప్రామాణిక రచనలు చేసిన నిరంతర జిజ్ఞాసి. ఆయన పుష్కర కాలం శ్రమించి, పరిశోధించి మరీ చేసిన రచన ఇది. దాదాపు 700 పేజీల పుస్తకంలో ఎన్నో తెలియని విషయాలనూ, ఇంతకు ముందెన్నడూ చూడని చిత్రాలనూ అందించారు. వెయ్యికి పైగా వావిళ్ళ ప్రచురణల్ని పట్టికలు, తేదీలతో సహా పాఠక లోకం ముందుంచారు. ప్రపంచంలో ముద్రణారంభం, బ్రిటీషు కాలంలో మన దేశంలో ముద్రణ, మద్రాసులో ముద్రణ తొలినాళ్ళు, పుదూరు ద్రావిడులైన వావిళ్ళవారు ముద్రణా రంగంలోకొచ్చిన తీరు, వారు నడిపిన పత్రికలు, చేసిన సాహిత్య సేవ, అప్పట్లో జరిగిన వాదవివాదాలు, వావిళ్ళపై వచ్చిన ప్రత్యేక సంపుటాల విశేషాలు... ఇలా ఈ పుస్తకం ఓ సమాచార గని. 'కన్యాశుల్కం' రచన గురజాడదా? గోమఠం శ్రీనివాసాచార్యులదా? అంటూ అప్పట్లో వావిళ్ళ చుట్టూ నడిచిన వివాదం ఆసక్తిగా చదివిస్తుంది. తండ్రి ఆరంభించిన 'ఆది సరస్వతీ నిలయం' నుంచి కుమారుడు నడిపిన వావిళ్ళ ప్రెస్ దాకా, ఆ తర్వాత జరిగిన చరిత్రకు అద్దం ఈ రచన. అలా ఇది వావిళ్ళ వారు చేసిన బృహత్తర యజ్ఞంపై ఓ అరుదైన లోచూపు. బోలెడుశ్రమతో ఈ రచనలో పునర్ముద్రించిన వావిళ్ళ వారి ప్రచురణల ముఖచిత్రాలు, ఫోటోలు, వార్తల్ని చూస్తూ పేజీలు తిప్పినా ఇది అక్షరాలా 170 ఏళ్ళ టైమ్ ట్రావెల్!

– రెంటాల జయదేవ

(నేడు నెల్లూరులో 'వావిళ్ళ సాహితీ వికాసం' ఆవిష్కరణ)


ఆ కాలమానం కొలతలెలా?

విశ్లేషణ



కె.బి. గోపాలం

చంద్రయాన్ –3 విజయవంతం కావడంతో చందమామపై మానవాళి పరిశోధనలో మరో ముందడుగు పడినట్లయింది. 2025 సంవత్సరం నాటికి మళ్ళీ మనుషులు చంద్రుని మీద దిగే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అక్కడ పరిశోధన కేంద్రాలను స్థాపించాలని కూడా ప్రణాళికలు తయారవుతున్నాయి. వాటిలో నేరుగా మనుషులు ఉండకపోవచ్చు. కానీ మరమనుషులు తప్పకుండా ఉంటారు. ఆ యంత్రాలు అక్కడ బయట తిరిగి ఖనిజ వనరులను గురించి పరిశీలనలు, పరిశోధనలు కొనసాగిస్తాయి. వాటి కొరకు మనుషులు కూడా అప్పుడప్పుడు అక్కడికి వెళ్లి వస్తుంటారు. అంటే, భూమి మీద లాగే అక్కడ కూడా కార్యక్రమాలన్నీ ఒక కాల మానం ప్రకారం పద్ధతిగా జరగవలసిన అవసరం వస్తుందన్నమాట! అందుకే చంద్రుని మీద కాలాన్ని లెక్కించడం ఎలా అనేది ఇప్పుడు మానవాళి ముందున్న ముఖ్యమైన ప్రశ్నగా నిలిచింది.



అపోలో వ్యోమగాములు చంద్రగోళం మీద దిగారు. తమ పని తాము ముగించి తిరిగి వచ్చేశారు. అక్కడ వారికి కాలం కొలతలతో అవసరం రాలేదు. కానీ శాశ్వతంగా అక్కడి కేంద్రాలు ఉంటాయంటే మాత్రం, తప్పకుండా కాలం లెక్కలు అవసరం అవుతాయి. భూమి మీద ఏదో ఒక ప్రాంతంలో ఉన్న పద్ధతిలోనే సమయాన్ని లెక్కించే పద్ధతిని అక్కడ కూడా అనుసరించవలసి ఉంది. ఈ మాట అనడానికి సులభంగానే ఉన్నా... అటు సాంకేతిక పరంగానూ, ఇటు రాజకీయపరంగానూ ఇది గొప్ప సమస్యగా ఉంది. అసలు చంద్రుని మీద కాలం లెక్కకు ఆధారం ఏమిటి?

భూమి మీద ఒక సెకండ్ అంటే ఎంతో తెలుసు. అందరూ తెలుసు అనుకుంటున్నారు కానీ అసలు లెక్క ఒకటి ఉంది. అది అంత సులభంగా తలకెక్కదు. ఎక్కినా మన దినసరి జీవితంలో దాన్ని వాడే అవకాశం ఉండదు. ఒక గడియారాన్ని సరైన సమయానికి మార్చాలన్నా, అంటే సెట్ చేయాలన్నా మరి ఏ పని చేయాలన్నా ఒక పద్ధతి అవసరం. భూమి మీద మనకు ఆ పద్ధతి అలవాటయింది. మానవుల శరీరాలు కూడా ఆ పద్ధతి ప్రకారమే పనిచేస్తున్నాయి.

భూమి తన చుట్టు తాను తిరిగే కాలం మనకు తెలుసు. అది సూర్యుని చుట్టూ తిరిగే సమయం కూడా తెలుసు. వీటి ఆధారంగానే మన కాలం కొలతలు కొనసాగుతున్నాయి. చంద్రగోళం మాత్రం తన చుట్టూ తాను, భూమితో పోలిస్తే, చాలా నెమ్మదిగా తిరుగుతుంది. ఆ గోళం మీద కొంత ప్రాంతం వెలుగు లేకుండానే ఎక్కువ కాలం ఉండిపోతుంది. చంద్రగోళం ఒకసారి తాను తన చుట్టూ తిరగడానికి 29.5 భూమి దినాలు పడుతుంది. చంద్రగోళం తిరుగుతున్నట్టు భూమి మీద మనకు కనిపించదు. మనకు ఎప్పుడూ చంద్రుని మీది ఒక దిక్కు మాత్రమే కనపడుతుంది. ఇది ముఖ్యంగా గమనించవలసిన విషయం. చంద్రగోళం తను తిరుగుతున్న వేగంతోనే భూమి చుట్టూ కూడా తిరుగుతుంది. కనుక ఎప్పుడూ ఆ గోళం మీద ఒక భాగం మాత్రమే మనకు కనబడుతుంది. ఇది అర్థం చేసుకోవడానికి కొంత ప్రయత్నం అవసరం.

మనకు భూమి మీద సూర్యోదయం, అస్తమయం లాంటి కొలతలు ఉన్నాయి. చంద్రుని మీద ఈ కొలతలు వేరుగా ఉంటాయి. అంటే చంద్రగోళం మీద కాలం కొలతలు అంత సులభంగా కుదరవు అని అర్థం. కనుకనే వాటి గురించి పరిశోధకులు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.

చంద్రగోళం మీదకి బహుశా మన దేశం వాళ్లు కూడా వెళతారు. మరెన్నో దేశాల వాళ్ళు వెళతారు. కనుక అందరికీ అంగీకారమయ్యే లెక్కలు రావాలి. అక్కడికి వెళ్లిన అంతరిక్ష యాత్రికులు, తాము ఏ సమయంలో, ఏ ప్రదేశంలో, ఎంతకాలం పాటు ఉన్నాము అన్న సంగతులను లెక్క వేసుకోగలగాలి. భూమి మీద ఇటువంటి ఏర్పాట్లు ఇప్పటికే ఉన్నాయి. కొత్త కదలిక వేగాల ఆధారంగా చంద్రుని మీద కూడా ఇటువంటి కొలతలు రావాలి. ఇందుకు కావలసిన సాంకేతిక సదుపాయాలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి అంటున్నారు పరిశోధకులు.

మొత్తం మీద కొత్త రకం కాలం కొలతలు వచ్చేస్తున్నాయి అని మాత్రం అర్థం చేసుకోక తప్పదు. మానవ చరిత్ర మొత్తం మీద ఒక పద్ధతి కొనసాగింది. ఇప్పుడు మరో మరో పద్ధతీ వస్తున్నదని అంటున్నారు పరిశోధకులు.

వ్యాసకర్త ప్రముఖ సైన్స్ రచయిత । 98490 62055

సుఖ జీవన చిత్రం

జన జీవనం ప్రధానంగా వ్యవసాయాధారితమై సాగే ప్రాంతంలో, నిత్యం నీటితో కళకళలాడుతూ ప్రవహిస్తూండే నది ఉండడాన్ని మించిన సౌభాగ్యం కర్షకుడికి వేరే ఏదీ ఉండదు. ఒక్క కర్షకుడనే కాకుండా, వ్యవసాయేతర వృత్తిని నమ్ముకుని జీవించే ఇతర వృత్తుల వారికి కూడా చెంతనే 'నిత్యము యెడతెగక పారుయేరు' లేని ఊరిలో నివసించడం కుదరని పని అని శతాబ్దాల క్రితమే చెప్పాడు 'సుమతి శతక' కర్తయైన బద్దెన. అదలా ఉండగా, ఊరిలోని సకల జనానికీ అన్నప్రదాత కర్షకుడే కాబట్టి, నిత్యం నీటితో కళకళలాడుతూ పారే ఏరూ, కంఠం చుట్టూ పట్టెడ నుండి గంటల శబ్దాన్ని గణగణలాడించుకుంటూ నాగలిని లాగే ఎద్దులూ ఏ ఆటంకమూ లేకుండా సాగుతున్నంత కాలం ఊరిలో జనుల సౌభాగ్యానికి లోటు ఉండదన్నది పరమ సత్యం. ఈ ఆహ్లాదకరమైన, అభిలషణీయమైన స్థితినే క్రీ.శ. 16వ శతాబ్దానికి చెందిన తెనాలి అన్నయ అనే కవి 'ఏరెద్దు సాగడం' అనే అందమైన, భావగర్భితమైన పదబంధంలో ఇమిడ్చి చెప్పాడు తన రచనయైన 'సుదక్షిణా పరిణయము' అనే కావ్యం ద్వితీయాశ్వాసంలోని ఈ క్రింది కందపద్యంలో.



ఏరెద్దు సాగి ముడిపడి
కోరం దగి కొడుకు లనగ గూతు లనంగా
దోరం బగు సంసారము
సారము గాకున్న గడు నసారము గాదే!

ఏటి ప్రవాహం, ఎద్దుల కష్టం ఏ అడ్డంకీ లేకుండా ఏటిల్లకాలం సజావుగా కొనసాగుతూ, కొడుకులు కూతుళ్ళతో ఇల్లు కళకళలాడుతూ ఉండేదే సంసారం అనబడుతుంది కాని అలా లేనిది సంసారమెలా గవుతుంది? 'అసారము' అనగా ఏ ముద్దూ ముచ్చటలకు నోచుకోని స్థితిలో రోజులు గడుస్తూ, సారహీనమైనదిగా మిగిలిపోతుంది కదా! అని పై పద్యం భావం. సులభంగా అర్థమయ్యే మాటలతో ఒక ఆహ్లాదకరమైన తెలుగింటి గ్రామీణ ఉమ్మడి కుటుంబపు సుఖ సంసార చిత్రాన్ని కళ్ళ ముందు మెదిలేలా చేసే పద్యం ఇది అనడంలో సందేహించాల్సింది లేదు కదా!

– భట్టు వెంకటరావు

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు, భాద్రపద మాసం, తిథి: శు.నవమి ఉ.5.56 వరకు, తదుపరి దశమి రా.3.51 వరకు, నక్షత్రం: పూర్వాషాఢ ఉ.10.36 వరకు, తదుపరి ఉత్తరాషాఢ, వర్జ్యం: సా.6.11 నుండి 7.42 వరకు, దుర్ముహూర్తం: సా.4.16 నుండి 5.06 వరకు, అమృతఘడియలు: రా.3.11 నుండి 4.44 వరకు; రాహుకాలం: సా.4.30 నుండి 6.00 వరకు· యమగండం: ప.12.00 నుండి 1.30 వరకు· సూర్యోదయం: 5.52· సూర్యాస్తమయం: 5.54·

ఎన్టీపీసీ సింహాద్రికి పీఆర్‌సీఐ ఎక్స్‌లెన్స్ అవార్డులు



అవార్డు అందుకున్న ఎన్టీపీసీ ప్రతినిధి అఖిలేష్ త్రిపాఠి

పరవాడ (పెందుర్తి): అనకాపల్లి జిల్లా పరవాడ సమీపంలోని సింహాద్రి ఎన్టీపీసీ సంస్థకు పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 13వ పీఆర్‌సీఐ ఎక్స్‌లెన్స్ అవార్డు–2023ను రెండు విభాగాల్లో ప్రదానం చేసింది. సింహాద్రి ప్రాజెక్టుకు బంగారంతో హౌస్ జర్నల్ ప్రింట్, శిశు సంరక్షణ కోసం సీఎస్సార్ ప్రాజెక్టుకు సంబంధించి ఉత్తమ వినియోగంలో అవార్డులను అందించింది. ఈ నెల 22న న్యూఢిల్లీలో జరిగిన పీఆర్‌సీఐ 17వ గ్లోబల్ కమ్యూనికేషన్ ప్రత్యేక సమావేశంలో సింహాద్రి ఎన్టీపీసీ తరపున కార్పొరేట్ కమ్యూనికేషన్ ఎగ్జిక్యూటివ్ అఖిలేష్ త్రిపాఠి ఈ అవార్డులు అందుకున్నారు.

జోరుగా ఇంటింటి సర్వే

ప్రతిష్టాత్మకంగా 'జగనన్న ఆరోగ్య సురక్ష'

- ఇప్పటికే 28.87 లక్షల మందికి ఆరోగ్య పరీక్షలు
- 9.73 లక్షల మందికి బీపీ, 7.32 లక్షల మందికి షుగర్ పరీక్షలు
- 10.17 లక్షల మందికి హిమోగ్లోబిన్ పరీక్షలు
- 19వ తేదీ నాటికి మొత్తం 37.81 లక్షల ఇళ్లలో సర్వే
- ఇందులో గ్రామాల్లో 18.52 లక్షలు, పట్టణాల్లో 19.28 లక్షల ఇళ్లు
- సర్వే తీరు, ఆరోగ్య శిబిరాల ఏర్పాట్లపై కలెక్టర్లతో సీఎస్ సమీక్ష
- ఇంటింటి సర్వే, పరీక్షలపై పటిష్టంగా పర్యవేక్షణ
- 30వ తేదీకి ముందే స్పెషలిస్ట్ డాక్టర్ల మ్యాపింగ్
- ఏర్పాట్లపై రేపు మాక్ డ్రిల్

సాక్షి, అమరావతి: జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వే ద్వారా పౌరులకు ఆరోగ్య పరీక్షలు జోరుగా సాగుతున్నాయి. కేవలం నాలుగు రోజుల్లోనే 28.87 లక్షల మంది పౌరులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ నెల 16వ తేదీన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఏఎన్ఎంలు ఇంటింటికి వెళ్లి ఆ ఇంట్లో వారికి ఆరోగ్య పరీక్షలు చేయడం ప్రారంభించారు. కేవలం నాలుగు రోజుల్లోనే అంటే ఈ నెల 19వ తేదీ నాటికి రాష్ట్రంలో మొత్తం 37,81,418 ఇళ్లలో సర్వే నిర్వహించారు. ఇందులో గ్రామాల్లో 18.28 లక్షల ఇళ్లు, పట్టణాల్లో 19.28 లక్షల ఇళ్లలో సర్వేను పూర్తి చేసి రికార్డు సృష్టించారు. ఈ నేపథ్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వే, ఆరోగ్య పరీక్షల పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. సర్వేను రోజు వారీగా పర్యవేక్షించడం ద్వారా మొత్తం కుటుంబాల్లో సర్వే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పౌరులకు ఆరోగ్య పరీక్షల తీరును రోజువారీ పర్యవేక్షించాలని సూచించారు. ఈ నెల 30వ తేదీ నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్న నేపథ్యంలో స్పెషలిస్ట్ డాక్టర్ల మ్యాపింగ్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో సీఎస్ దిశా నిర్దేశం చేసిన అంశాలు ఇలా ఉన్నాయి.

ఏర్పాట్లు బాగుండాలి

- ఆరోగ్య శిబిరాల వద్ద ఏర్పాట్లు సరిగా ఉన్నాయా లేదా అనే విషయాలను నిర్ధారించుకోవడానికి ఈ నెల 25న మాక్ డ్రిల్ నిర్వహించాలి. ఇంటింటి సర్వేపై వలంటీర్లు ఈ నెల 27వ తేదీన రెండవసారి సందర్శించేలా చర్యలు తీసుకోవాలి.
- ఇంటింటి సర్వే నాణ్యతతో నిర్వహించడంపై పర్యవేక్షణకు తగిన సిబ్బందిని నియమించాలి. గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కో పీహెచ్‌సీ పరిధిలో నలుగురు పర్యవేక్షణ సిబ్బందిని అందుబాటులో ఉంచాలి. మూడు, నాలుగు విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు ఒక్కో పర్యవేక్షకున్ని, పట్టణ పరిధిలో నాలుగైదు పీహెచ్‌సీలకు ఒక పర్యవేక్షకుడిని నియమించాలి. ఇందుకోసం మల్టీపర్పస్ హెల్త్ సూపర్ వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, రెవెన్యూ అసిస్టెంట్లను వినియోగించుకోవాలి.
- ఈ నెల 30న ఆరోగ్య శిబిరాల్లో అవసరమైన చికిత్సలు, మందులు అందించేందుకు అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలి. ఆరోగ్య శిబిరాల్లో 162 రకాల మందులు, 18 శస్త్రచికిత్స వినియోగ వస్తువులు, 14 రకాల ఎమర్జెన్సీ కిట్స్ అందుబాటులో ఉంచుతారు. ఆరోగ్య శిబిరాలకు పీహెచ్‌సీలోని ఇద్దరు డాక్టర్లు, ఫ్యామిలీ డాక్టర్, ఇతర సిబ్బందితో పాటు స్పెషలిస్ట్ డాక్టర్లు హాజరు కానున్నారు.



ఈ నెల 16-19 మధ్య నిర్వహించిన ఆరోగ్య పరీక్షల వివరాలు

రక్తపోటు (బీపీ) పరీక్షలు	9,73,672
మధుమేహం (షుగర్) పరీక్షలు	7,32,173
మూత్ర (యూరిన్) పరీక్షలు	34,058
హిమోగ్లోబిన్ పరీక్షలు	10,17,750
మలేరియా పరీక్షలు	49,499
డెంగ్యూ పరీక్షలు	32,790
కఫం పరీక్షలు	23,784
ఇప్పటికే చేసిన కఫం పరీక్ష ఫలితాలు	23,663
మొత్తం ఆరోగ్య పరీక్షలు	28,87,389

స్వర్ణ రథంపై శ్రీనివాసుడు

హనుమంత, గజ వాహనాలపై సాక్షాత్కరించిన కోనేటిరాయుడు

తిరుమల: శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజైన శనివారం నాడు స్వర్ణరథోత్సవం వైభవంగా సాగింది. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామి స్వర్ణరథంపై ఊరేగుతూ భక్తకోటికి సాక్షాత్కరించారు. సాయంత్రం 4–6 గంటల వరకు స్వర్ణరథోత్సవం అశేష భక్త జన గోవింద నామ స్మరణల నడుమ వేడుకగా సాగింది. మంగళ వాయిద్యాలు, వేద పండితుల గోష్టి, జానపద కళా బృందాల సంగీత, గాన కచేరీల మధ్య ఉత్సవం ఆద్యంతం కనులపండువగా సాగింది. శ్రీవారి స్వర్ణరథం 32 అడుగుల ఎత్తు, 30 టన్నుల బరువు ఉంటుంది. అతిపెద్దదైన ఇటువంటి స్వర్ణరథం మన దేశంలో మరెక్కడా లేకపోవడం విశేషం. 74 కిలోల మేలిమి బంగారంతో 18 అంగుళాల మందంతో కూడిన 2,900 కిలోల రాగిపై 9 సార్లు తాపడం చేశారు. అంతకుముందు ఉదయం శ్రీరామచంద్రుని రూపంలో హనుమంతుడిని వాహనంగా మలుచుకుని శ్రీవారు ఊరేగారు. రాత్రి గజ వాహనంపై ఆశీనుడై రాజసంగా మాడ వీధుల్లో భక్తులను కనువిందు చేశారు.



స్వర్ణరథంపై విహరిస్తున్న శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి

విద్యుదాఘాతంతో ముగ్గురు దుర్మరణం

బోరు బాగుచేస్తుండగా ఘటన



పామాయిల్ తోటలో పడి ఉన్న మృతదేహాలు

జగ్గంపేట: కాకినాడ జిల్లా గండేపల్లి మండలం, ఉప్పలపాడు గ్రామ శివార్లలో పామాయిల్ తోటలో వ్యవసాయ బోరు మరమ్మతు చేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి శనివారం ఉదయం ముగ్గురు మృతి చెందారు. జగ్గంపేట సీఐ సూర్యఅప్పారావు తెలిపిన వివరాల ప్రకారం.. జగ్గంపేట మండలం రాజపూడి శివారు సీతారాంపురం గ్రామానికి చెందిన గల్లా నాగరాజుకు గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామ పరిధిలో పామాయిల్ తోట ఉంది. ఇటీవల తోటలోని వ్యవసాయ బోరు సరిగ్గా పనిచేయడం లేదు. దీంతో జగ్గంపేటకు చెందిన కిల్లి నాగేశ్వరరావు (41), కిర్లంపూడి మండలం బూరుగుపూడి చెందిన బొదిరెడ్డి సూరిబాబు (40), పొలం యజమాని గల్లా నాగరాజుతో పాటు బోరు మరమ్మతు చేస్తున్నారు. ఇందులో భాగంగా మూడు ఇనుప గొట్టాల స్టాండ్‌ను పట్టుకుని అమరుస్తున్నారు. దీంతో పైన ఉన్న 11కె విద్యుత్ తీగలు స్టాండ్‌కు తగిలాయి. దీంతో తీవ్ర విద్యుదాఘాతానికి గురై ముగ్గురూ అక్కడికి అక్కడే కుప్పకూలిపోయి మృతి చెందారు. ఘటన మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. గండేపల్లి ఎస్ఐ గణేష్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీసిటీలో జేఎస్‌డబ్ల్యూ అకడమిక్ బ్లాక్ ప్రారంభం

వరదయ్యపాళెం/ఏర్పేడు (తిరుపతి జిల్లా)



జేఎస్‌డబ్ల్యూ అకడమిక్ బిల్డింగ్ ప్రారంభోత్సవంలో సజ్జన్ జిందాల్, సంగీత జిందాల్ తదితరులు

శ్రీసిటీలోని క్రియా యూనివర్సిటీ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ సీఎండీ సజ్జన్ జిందాల్, జేఎస్‌డబ్ల్యూ ఫౌండేషన్ చైర్‌పర్సన్ సంగీత జిందాల్ శనివారం పర్యటించారు. వీరికి వర్సిటీ చాన్స్‌లర్ ఎస్. వాఘుల్, వీసీ ప్రొఫెసర్ నిర్మలరావు, శ్రీసిటీ ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి స్వాగతం పలికారు. వర్సిటీ ఆవరణలో నిర్మించిన జేఎస్‌డబ్ల్యూ అకడమిక్ బ్లాక్‌ను జిందాల్ దంపతులు ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. వాఘుల్ మాట్లాడుతూ..వర్సిటీ క్యాంపస్ కోసం పరిశ్రమల మధ్య పర్యావరణ అనుకూల వాతావరణంలో విశాలమైన స్థలాన్ని శ్రీసిటీ యాజమాన్యం ఉదారంగా కేటాయించిందని కొనియాడారు. జిందాల్ తరహా దాతల నిరంతర సహకారంతో ఈ సంస్థ దేశంలోని అగ్రశ్రేణి వర్సిటీల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. సజ్జన్ జిందాల్ ప్రసంగిస్తూ.. పారిశ్రామికవేత్తల సహకారంతో లిబరల్ ఆర్ట్స్ సంస్థను నెలకొల్పాలనే ఆలోచన వచ్చిన సందర్భంగా వాఘుల్‌తో తాను చేపట్టిన మొదటి సమావేశాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ ఆలోచన తనను ఎంతగానో ఆకట్టుకుందని, వెంటనే తన సహకారం ఇవ్వడానికి అంగీకరించానని చెప్పారు.

తిరుపతి ఐఐటీలో నాణ్యమైన విద్య

తిరుపతి ఐఐటీలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశోధనలు అందించడం ప్రశంసనీయమని సజ్జన్ జిందాల్ అన్నారు. శనివారం మండలంలోని మేర్లపాక సమీపంలో ఉన్న ఐఐటీ తిరుపతి ప్రాంగణాన్ని సంగీత జిందాల్‌తో కలిసి ఆయన సందర్శించి ఐఐటీ ప్రాంగణంలో మొక్కను నాటారు. అనంతరం ఐఐటీ అధికారులతో సమావేశమయ్యారు. ఐఐటీ తిరుపతి 2015 ప్రారంభమైనప్పటి నుంచి ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించడంలో ఇన్‌స్టిట్యూట్ చేస్తోన్న కృషి చాలా బాగుందన్నారు. ఐఐటీ మాస్టర్ ప్లాన్, పరిపాలనా భవనాలు, విద్యార్థుల తరగతి గదులు, ల్యాబ్‌లను పరిశీలించారు. ఐఐటీ తిరుపతి డైరెక్టర్ కేఎన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొలంబియాలో తెలుగు విద్యార్థి అనుమానాస్పద మృతి

- 2018లో ఎంఎస్ చేసేందుకు వెళ్లిన బేతపూడి సుధీర్‌కుమార్
- స్నేహితురాలి పుట్టినరోజు వేడుకకు హాజరైనట్లు తల్లిదండ్రులకు చివరి ఫోన్‌కాల్
- ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు స్వగ్రామం



సుధీర్‌కుమార్ (ఫైల్)

జి.కొండూరు(మైలవరం): కొలంబియాలో స్నేహితురాలి జన్మదిన వేడుకలకు హాజరైన తెలుగు విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు గ్రామానికి చెందిన బేతపూడి సుధీర్‌కుమార్ అలియాస్ జోషి (34) టెలీ కమ్యూనికేషన్‌లో ఎంఎస్ చేసేందుకు 2018లో స్పెయిన్ వెళ్లాడు. అక్కడ యూనివర్సిటీ ఆఫ్ లే డే జైన్‌లో ఎంఎస్‌లో చేరాడు. కరోనా కారణంగా చదువు పూర్తి కాకపోవడం, సబ్జెక్టులు మిగిలిపోవడంతో అక్కడే ఉండి పార్ట్‌టైమ్ ఉద్యోగం చేసుకుంటూ ఎంఎస్ పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నాడు. తనతోపాటు అదే యూనివర్సిటీలో చదువుతున్న కొలంబియాకు చెందిన యువతి జెస్సికాతో సుధీర్‌కుమార్‌కు పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో ఈ నెల 15వ తేదీన తన స్నేహితురాలి జన్మదిన వేడుకల నిమిత్తం సుధీర్‌కుమార్ స్పెయిన్ నుంచి కొలంబియా రాజధాని బోగోటో వెళ్లాడు. అక్కడి నుంచి రియో బ్లాంకోలోని స్నేహితురాలి నివాసానికి చేరుకున్నాడు. అక్కడ జన్మదిన వేడుకల అనంతరం ఏం జరిగిందో ఏమో కానీ ఈ నెల 19వ తేదీన మంగళవారం తెల్లవారుజామున కొలంబియాలోని జెస్సికా నుంచి జి.కొండూరులోని సుధీర్‌కుమార్ తల్లిదండ్రులు బేతపూడి కేథరీన్, దేవదాసుకు సుధీర్‌కుమార్ మరణ వార్త అందింది. తన ఇంట్లోనే సుధీర్‌కుమార్ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని జెస్సికా తెలిపినట్లు కేథరీన్, దేవదాసు చెబుతున్నారు. స్నేహితురాలి జన్మదిన వేడుకలకు సంబంధించిన వీడియోలు, ఫొటోలను సైతం తమతో వాట్సాప్‌లో పంచుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జన్మదిన వేడుకలలో భాగంగా తాగిన డ్రింక్ వల్ల మత్తుగా ఉందని, తర్వాత మాట్లాడతానని తమతో చివరిగా ఫోన్‌లో మాట్లాడినట్లు చెబుతున్నారు. తమ కుమారుడిని జన్మదిన వేడుకల పేరుతో రప్పించి కావాలని హత్య చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికే తాము ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని తమ కుమారుడి భౌతికకాయం తమకు అప్పగించేలా చూడాలని మృతుడి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



మృతి చెందడానికి కొన్ని గంటల ముందు కొలంబియాలో స్నేహితురాలి జన్మదిన వేడుకలో పాల్గొన్న సుధీర్‌కుమార్(ఆకుపచ్చ టీషర్టు)

నేడు పట్టాలెక్కనున్న విజయవాడ–చెన్నై వందేభారత్ రైలు



విజయవాడ–చెన్నై వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు

సాక్షి, అమరావతి/రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ): విజయవాడ–చెన్నై వందేభారత్ రైలు ఆదివారం నుంచి పట్టాలు ఎక్కనుంది. దేశ రాజధాని ఢిల్లీ నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్‌గా జెండా ఊపి ఈ రైలును ఆదివారం ప్రారంభిస్తారు. విజయవాడ నుంచి తమిళనాడు రాజధానితోపాటు తిరుపతి ప్రయాణికులకు సౌలభ్యంగా ఉండేందుకు రేణిగుంట మీదుగా చెన్నై చేరుకుంటుంది. అదే మార్గంలో చెన్నై నుంచి విజయవాడకు వస్తుంది. విజయవాడలో సాయంత్రం 3.20 గంటలకు బయలుదేరి రాత్రి 10 గంటలకు చెన్నై చేరుకుంటుంది. చెన్నై సెంట్రల్ స్టేషన్‌లో ఉదయం 5.30 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 12.10కి విజయవాడ చేరుకుంటుంది. మధ్యలో తెనాలి, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట రైల్వే స్టేషన్లలో హాల్ట్ ఉండేలా ఈ రైలు రూట్ మ్యాప్ ఖరారు చేశారు. మంగళవారం మినహా మిగిలిన ఆరు రోజులు ఈ వందేభారత్ రైలు సర్వీసును నిర్వహిస్తారు. ఒక ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ కోచ్‌తోపాటు మొత్తం 8 కోచ్‌లు, 530 సీట్లతో ఈ రైలును రూపొందించారు. ఈ రైలు టికెట్ల బుకింగ్‌ను రైల్వే శాఖ అందుబాటులోకి తెచ్చింది.

టైమింగ్స్ ఇలా..

రోజూ ఉదయం 5.30 గంటలకు చెన్నైలో బయలుదేరి రేణిగుంట జంక్షన్‌కు 7.05, నెల్లూరుకు 8.39, ఒంగోలుకు 10.09, తెనాలి జంక్షన్‌కు 11.21, విజయవాడకు మధ్యాహ్నం 12.10 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు మధ్యాహ్నం 3.20 గంటలకు విజయవాడలో బయలుదేరి తెనాలి 3.49, ఒంగోలు 5.03, నెల్లూరు 6.19, రేణిగుంట రాత్రి 8.05, చెన్నై సెంట్రల్‌కు 10 గంటలకు చేరుకుంటుంది.

టికెట్ ధరలు ఇలా..

విజయవాడ నుంచి చెన్నై సెంట్రల్‌కు కేటరింగ్ చార్జీలతో..
ఏసీ చైర్ కార్: రూ.1,420
ఎగ్జిక్యూటివ్ క్లాస్ చైర్ కార్: రూ. 2,630

కేటరింగ్ చార్జీ లేకుండా..
ఏసీ చైర్ కార్: రూ.1,135
ఎగ్జిక్యూటివ్ చైర్ కార్: రూ. 2,280

చెన్నై సెంట్రల్ నుంచి విజయవాడకు కేటరింగ్ చార్జీలతో..
ఏసీ చైర్ కార్: రూ.1,320
ఎగ్జిక్యూటివ్ క్లాస్: రూ.2,540

కేటరింగ్ చార్జీ లేకుండా..
ఏసీ చైర్ కార్: రూ.1,135
ఎగ్జిక్యూటివ్ క్లాస్ చైర్ కార్: రూ.2,280

కాపులను టీడీపీకి తాకట్టు పెడుతున్న పవన్

- వైఎస్ కుటుంబం వల్లే కాపులకు మేలు
- సీఎం జగన్ వెన్నంటే ఉండండి.. మరింత మంచి జరుగుతుంది
- మంత్రి జోగి రమేశ్



మాట్లాడుతున్న మంత్రి జోగి రమేశ్

పెడన: కాపులను పవన్‌కళ్యాణ్ టీడీపీకి తాకట్టు పెడుతున్నారని.. ఈ విషయాన్ని కాపు నాయకులు గమనించి నడుచుకోవాలని గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేశ్ విజ్ఞప్తి చేశారు. శనివారం కృష్ణా జిల్లా పెనుమల్లిలో జరిగిన పెడన నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నేతల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైఎస్ కుటుంబం వల్లే కాపులకు మేలు జరుగుతోందనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని కోరారు. 2004, 2009లో దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి కాపులకు మేలు చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నారని వివరించారు. అనంతరం 2014లో పవన్‌కళ్యాణ్‌ను నమ్మి కాపు నాయకులు చాలా మంది మోసపోయారని చెప్పారు. ఇప్పుడు మళ్లీ చంద్రబాబునే ముఖ్యమంత్రిని చేస్తానంటూ పవన్‌కళ్యాణ్ ప్రకటించారని.. ఇప్పటికైనా కాపు నాయకులు పవన్ మోసాలను గుర్తెరిగి నడుచుకోవాలని కోరారు. కాపుల సంక్షేమం కోసం కాపు నేస్తం పథకాన్ని ప్రవేశపెట్టడమే కాకుండా పార్టీలకు అతీతంగా పింఛన్లు, ఇళ్ల స్థలాలు, రైతు భరోసా, అమ్మ ఒడి, చేయూత తదితర అనేక సంక్షేమ పథకాలను వైఎస్ జగన్ ప్రభుత్వం అందజేస్తోందని వివరించారు. సీఎం వైఎస్ జగన్ కాపులకు చేస్తున్న మేలు వెలకట్టలేనిదన్నారు. తనకు మంత్రి వర్గంలో స్థానం కల్పించడంతో పాటు అనేక మంది కాపులకు పదవులిచ్చారని చెప్పారు. కాపులంతా వైఎస్సార్‌సీపీ వెన్నంటే ఉండి మళ్లీ ఆశీర్వదించాలని, మరింత మంచి జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. సమావేశంలో నాయకులు చారుమతి, మధుసూదనరావు, సురేష్‌రంగబాబు, పర్లం పెదబాబు, అచ్యుతరావు, రత్నారావు, తలుపుల కృష్ణారావు, కొండవీటి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ

అధికార లాంఛనాలతో హరీశ్వర్‌రెడ్డి అంత్యక్రియలు

పరిగి: ఉమ్మడి రాష్ట్ర ఉప సభాపతి, మాజీ ఎమ్మెల్యే కొప్పుల హరీశ్వర్‌రెడ్డి అంత్యక్రియలు శనివారం పరిగిలో అధికార లాంఛనాలతో నిర్వహించారు. శుక్రవారం రాత్రి ఆయన గుండెపోటుతో కన్నుమూసిన విషయం తెలిసిందే. హరీశ్వర్‌రెడ్డి భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం పట్టణంలోని ఆయన నివాసంలో ఉంచారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రముఖులు, అభిమానులు వేలాదిగా తరలి వచ్చి నివాళులర్పించారు. అనంతరం పల్లవి డిగ్రీ కళాశాలలోని మైదానంలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఆయన పెద్ద కుమారుడు, ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి.. తండ్రి చితికి నిప్పంటించారు. తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, సబితారెడ్డి, మహేందర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు పలువురు, మాజీ ఎమ్మెల్యేలు, తదితరులు హరీశ్వర్‌రెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పించారు. కాగా, హరీశ్వర్‌రెడ్డి మరణ వార్త తెలుసుకున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ శనివారం ఒక ప్రకటనలో తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

క్లుప్తంగా...

పార్లమెంట్ కొత్త భవనం.. మోదీ మల్టీప్లెక్స్

కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ ఎద్దేవా

న్యూఢిల్లీ: పార్లమెంట్ నూతన భవనం సౌకర్యవంతంగా లేదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నూతన భవన నిర్మాణ శైలి ప్రజాస్వామ్యాన్ని హత్య చేసినట్లుగా ఉందని ఆరోపించారు. ఈ భవనాన్ని 'మోదీ మల్టీప్లెక్స్' లేదా 'మోదీ మారియెట్' అని పిలిస్తే బాగుంటుందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ నూతన భవనం పట్ల జైరామ్ రమేశ్ అభ్యంతరాలను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఖండించారు. 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను జైరామ్ రమేశ్ కించపర్చారని మండిపడ్డారు. పార్లమెంట్‌ను కాంగ్రెస్ వ్యతిరేకించడం ఇదే మొదటిసారి కాదని అన్నారు.

అవయవదాతలకు అధికారిక అంత్యక్రియలు

చెన్నై: అవయవదాతలు చనిపోతే వారి అంత్యక్రియలను అధికార లాంఛనాలతో జరుపుతామని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ చెప్పారు. రాష్ట్ర అవయవదాన దినోత్సవం సందర్భంగా శనివారం ఆయన మాట్లాడారు. బ్రెయిన్ డెత్ అయిన పేషెంట్ల కుటుంబసభ్యులు, బంధువులు దుఃఖంలో ఉండి కూడా అవయవదానమనే త్యాగానికి అంగీకరిస్తున్నారన్నారు. అందుకే, బ్రెయిన్ డెత్ అయి అవయవదానం చేసిన పేషెంట్లకు ఈ గౌరవం కల్పిస్తామని స్పష్టత ఇచ్చారు.

వివేక్‌తో విందుకు ఫీజు 50 వేల డాలర్లు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష రేసులో ఉన్న భారత సంతతి వ్యాపారవేత్త వివేక్ రామస్వామితో కలిసి మాట్లాడుకుంటూ విందారగించాలనుకుంటున్నారా? అలాగైతే సుమారు రూ.42 లక్షలు చెల్లిస్తే చాలు..! సిలికాన్ వ్యాలీకి చెందిన పలు బడా సంస్థలు కొన్ని వివేక్‌కి ఎన్నికల ప్రచార నిధులను సేకరించి పెట్టేందుకు ఈ నెల 29వ తేదీన విందు ఏర్పాటు చేశాయి. ఇందులో వివేక్‌తోపాటు పాల్గొనాలనుకునే వారు చెల్లించాల్సిన ఫీజు మొత్తాన్ని రూ.41.47 లక్షలు (50 వేల డాలర్లు)గా ఖరారు చేశారు. విందు ద్వారా మొత్తం 10 లక్షల డాలర్లను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. శాన్‌ఫ్రాన్సిస్కో బే ఏరియాలోని ఇన్వెస్టర్, సోషల్ కేపిటల్ సంస్థ సీఈవో చమత్ నివాసంలో ఈ విందు జరగనుంది. రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష బరిలో అగ్రస్థానంలో మాజీ అధ్యక్షుడు ట్రంప్ కొనసాగుతుండగా, రెండో స్థానంలో వివేక్ రామస్వామి నిలిచిన విషయం తెలిసిందే.

పీఓకేను ఖాళీ చేయండి

ఐక్యరాజ్య సమితి వేదికగా పాకిస్తాన్‌కు భారత్ అల్టిమేటమ్

ఐక్యరాజ్యసమితి: ఐక్యరాజ్యసమితి వేదికగా మరోసారి పాకిస్తాన్‌కు భారత్ ఘాటైన హెచ్చరికలు జారీ చేసింది. పాక్ దురాక్రమణలో ఉన్న కశ్మీర్‌లో భూభాగాలను ఖాళీ చేయాలని, పాక్ గడ్డపైనున్న ఉగ్రవాదుల శిబిరాలను ధ్వంసం చేయాలని, సీమాంతర ఉగ్రవాదాన్ని నిలిపివేయాలని గట్టిగా చెప్పింది. అమెరికాలోని న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి 78వ సర్వప్రతినిధి సమావేశాల్లో పాకిస్తాన్ ఆపద్ధర్మ ప్రధానమంత్రి అన్వర్ ఉల్ హక్ కాకర్ కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించడంతో భారత్ గట్టిగా కౌంటర్ ఇచ్చింది. భారత్‌తో పాకిస్తాన్ శాంతిని కోరుకుంటోందని, రెండు దేశాల మధ్య శాంతి స్థాపన జరగాలంటే కశ్మీర్ అంశమే కీలకమని కాకర్ వ్యాఖ్యానించారు. ఐక్యరాజ్యసమితిలో భారత ఫస్ట్ సెక్రటరీ అయిన పెటల్ గెహ్లోత్ ఈ సమావేశంలో మాట్లాడారు. కాకర్ వ్యాఖ్యల్ని తిప్పికొట్టారు. భారత్‌పై నిరాధార ఆరోపణలు, తప్పుడు ప్రచారంతో అంతర్జాతీయ వేదికలను దుర్వినియోగం చేయడం పాక్‌కు ఒక అలవాటుగా మారిందని ఆమె అన్నారు. పాకిస్తాన్‌లో మానవ హక్కుల హననం నుంచి అంతర్జాతీయ సమాజం దృష్టిని మరల్చడానికే కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారని మండిపడ్డారు. ''జమ్మూ కశ్మీర్, లద్దాఖ్‌లు భారత్‌లో అంతర్భాగమని మేము పదే పదే చెబుతున్నాం. మా అంతర్గత వ్యవహారాలపై వ్యాఖ్యానించే హక్కు పాక్‌కు లేదు''అని ఆమె గట్టిగా చెప్పారు. దక్షిణాసియాలో శాంతి నెలకొనాలంటే పాకిస్తాన్ మూడు పనులు చేయాలని ఆమె సూచించారు. ''మొదటిది సీమాంతర ఉగ్రవాదాన్ని అరికట్టాలి, ఉగ్రవాద శిబిరాలను వెంటనే ధ్వంసం చేయాలి. రెండోది చట్టవిరుద్ధంగా, దురాక్రమణ చేసి ఆక్రమించుకున్న భారత్ భూభాగాలను (పాక్ ఆక్రమిత కశ్మీర్)ను ఖాళీ చేసి వెళ్లిపోవాలి. ఇక మూడోది. పాకిస్తాన్‌లో మైనార్టీలైన హిందువుల హక్కుల ఉల్లంఘనను అరికట్టాలి.''అని గెహ్లోత్ తీవ్ర స్వరంతో చెప్పారు. భారత్‌ను వేలెత్తి చూపించడానికి ముందు పాక్ తన దేశంలో మైనార్టీ, మహిళల హక్కులకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని హితవు పలికారు.



సర్వప్రతినిధి సమావేశంలో భారత్ తరఫున మాట్లాడుతున్న పెటల్ గెహ్లోత్


శనివారం ఢిల్లీలో కమిటీ భేటీలో కోవింద్, అమిత్ షా, ఆజాద్ తదితరులు

జమిలిపై పార్టీల అభిప్రాయాల సేకరణ

లా కమిషన్ అభిప్రాయం కోరతాం • కమిటీ ఎజెండాను వెల్లడించిన కోవింద్

న్యూఢిల్లీ: ఒకే దేశం ఒకే ఎన్నికలు నిర్వహణ సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీ శనివారం నాడు తొలిసారిగా భేటీ అయింది. జమిలి ఎన్నికలపై న్యాయ కమిషన్, గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర పార్టీల నుంచి సూచనలు, అభిప్రాయాలను సేకరించాలని నిర్ణయించింది. సమావేశానంతరం కమిటీ విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, మున్సిపాలిటీలు, పంచాయితీలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేసి వీలైనంత త్వరగా మార్గదర్శకాలను రూపొందించడం కోసం కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఈ నెల 2న ఎనిమిది మంది సభ్యులతో ఒక అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కమిటీ సమావేశం కాగానే చైర్మన్ రామనాథ్ కోవింద్ సభ్యులకు ఎజెండాను వివరించారు. జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై వివిధ పక్షాల అభిప్రాయాలు కూడా కీలకమని సభ్యులు భావించారు. 'గుర్తింపు పొందిన జాతీయ పార్టీలు, వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలు, పార్లమెంటు సభ్యులు కలిగిన పార్టీలు, రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన ఇతర పార్టీల అభిప్రాయాలు తెలుసుకుంటాం. అదే విధంగా లా కమిషన్ అభిప్రాయాన్ని కోరనున్నాం' అని ఆ ప్రకటన వెల్లడించింది. ఈ ప్రక్రియను ఎలా ముందుకు తీసుకువెళ్లాలన్న దానిపైనా చర్చించారు. రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో జరిగిన తొలి భేటీకి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్, రాజ్యసభలో మాజీ ప్రతిపక్ష నాయకుడు గులామ్ నబీ ఆజాద్, ఫైనాన్స్ కమిషన్ మాజీ చైర్మన్ ఎన్.కె. సింగ్, లోక్‌సభ మాజీ ప్రధాన కార్యదర్శి సుభాష్ సి కశ్యప్, విజిలెన్స్ కమిషనర్ మాజీ చీఫ్ సంజయ్ కొఠారి హాజరయ్యారు. లాయర్ హరీశ్ సాల్వే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో పాల్గొన్నారు. లోక్‌సభలో కాంగ్రెస్ నాయకుడు అధిర్ రంజన్ చౌధరిని ఈ కమిటీలో వేసినప్పటికీ తాను అందులో కొనసాగనని ఆయన తిరస్కరించారు. అందుకే ఆయన ఈ సమావేశానికి హాజరు కాలేదు.

నిజ్జర్ హత్యపై ఆధారాలిచ్చాం

- ట్రూడో నోట మళ్లీ అదే మాట
- అలాంటిదేమీ లేదని భారత్ స్పష్టీకరణ



టొరంటో/న్యూఢిల్లీ: కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో మరోసారి భారత్‌పై విమర్శలు చేశారు. ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారతీయ ఏజెంట్ల ప్రమేయంపై తమ వద్ద ఉన్న పక్కా ఆధారాలను భారత ప్రభుత్వానికి చాలా వారాల క్రితమే అందజేసినట్లు ట్రూడో తెలిపారు. తీవ్రమైన ఈ అంశంలో వాస్తవాలను ధ్రువీకరించే విషయంలో నిర్మాణాత్మకంగా భారత్ వ్యవహరించాలని తాము కోరుకుంటున్నామన్నారు. భారత్ స్పందన కోసం ఎదురుచూస్తున్నామన్నారు. కెనడాతో భారత్ సహకరిస్తుందని ఆశిస్తున్నామన్నారు. దీనివల్ల సమస్య మూలాల్ని తెలుసుకునేందుకు వీలుంటుందన్నారు. అయితే, అది ఎలాంటి సమాచారమో ఆయన వెల్లడించలేదు. కెనడా ప్రధాని ట్రూడో వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. ఆ శాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చి మీడియాతో మాట్లాడుతూ.. 'కెనడా ప్రధాని చెబుతున్నట్లుగా గతంలో గానీ, ఇప్పుడు గానీ అటువంటి సమాచారం భారత ప్రభుత్వానికి అందనేలేదు. అటువంటిదేమైనా ఉంటే భారత ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుంది. ఇదే విషయాన్ని కెనడా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం'అని స్పష్టం చేశారు. గతంలో కెనడా గడ్డపై భారత వ్యతిరేక హింసాత్మక చర్యలకు సంబంధించిన సమాచారం అందజేసినప్పుడు అటువైపు నుంచి స్పందన రాలేదని గుర్తు చేశారు. జూన్ 18న బ్రిటిష్ కొలంబియాలో ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యతో భారత ప్రభుత్వ ఏజెంట్లకు దగ్గరి సంబంధం ఉందనే విషయంలో కెనడా నిఘా సంస్థలు చురుగ్గా దర్యాప్తు చేపట్టాయంటూ గత వారం ట్రూడో కెనడా పార్లమెంట్‌లో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. వీటిని భారత్ తీవ్రంగా ఖండించింది. అప్పటినుంచి రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.

ఆ ఆరోపణలు ఆందోళనకరం: అమెరికా

ఖలిస్తానీ వేర్పాటువాది హత్యకు సంబంధించి భారత్‌పై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ వ్యాఖ్యానించారు. బ్లింకెన్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. 'భారత్‌నుద్దేశించి ప్రధానమంత్రి ట్రూడో చేసిన ఆరోపణలపై తీవ్రంగా ఆందోళన చెందుతున్నాం. దీనిపై కెనడా ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నాం. భారత ప్రభుత్వంతో కూడా ప్రస్తావించాం. దర్యాప్తులో భారత్ సహకరించడం ఎంతో కీలకం. నిష్పాక్షికంగా దర్యాప్తు జరిపి బాధ్యులను తేల్చాల్సిన అవసరం ఉంది'అని ఆయన అన్నారు. భారత్‌పై ప్రధాని ట్రూడో చేసిన ఆరోపణల వెనుక ఫైవ్ ఐస్ నుంచి అందిన నిఘా సమాచారమే ఆధారమని కెనడాలో అమెరికా రాయబారి డేవిడ్ కోహెన్ చెప్పారు.

మత పెద్ద కాదు.. ఉగ్రవాదే: భారత్

నిజ్జర్ ఉగ్రవాదేనని భారత్ స్పష్టం చేసింది. ఉగ్ర శిక్షణ శిబిరాల నిర్వహణ, ఉగ్ర కార్యకలాపాలకు నిధులు సేకరించడం వంటి వాటితో అతడికి సంబంధాలున్నాయంది. అతడు ప్రముఖుడు కాదని పేర్కొంది. నిషేధిత ఖలిస్తాన్ కమాండో ఫోర్స్(కేసీఎఫ్)కు చెందిన గుర్దీప్ సింగ్ అలియాస్ హెరాన్‌వాలాకు అతడు సన్నిహితుడని తెలిపింది. 1980–90 మధ్య కాలంలో పంజాబ్‌లో గుర్దీప్ సింగ్200 వరకు హత్యలకు పాల్పడినట్లు గుర్తు చేసింది. బలవంతపు వసూళ్లు, డ్రగ్స్ స్మగ్లింగ్ కేసుల్లో ఉన్న నిజ్జర్ పోలీసుల అరెస్టు భయంతో 1996లో నకిలీ ధ్రువపత్రాలతో భారత్ నుంచి కెనడాకు పరారయ్యాడని అధికార వర్గాలు తెలిపాయి.

ఇంటర్నెట్‌లో చూసే తెలుసుకున్నా

ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య విషయం తాను ఇంటర్నెట్‌లోనే చూశానని బ్రిటిష్ కొలంబియా ప్రీమియర్ డేవిడ్ ఈబీ చెప్పారు. తనకీ విషయాలను దర్యాప్తు అధికారులెవరూ తెలపకపోవడం నిరుత్సాహం కలిగించిందన్నారు. ఫెడరల్ ప్రభుత్వం కీలకమైన సమాచారాన్ని అందించకపోవడంతో స్థానికంగా పౌరులకు భద్రత కల్పించే చర్యలపై తమ వంతుగా స్పందించలేకపోయామన్నారు.

ఖలిస్తానీ ఉగ్రవాది పన్ను ఆస్తులు జప్తు

కెనడా కేంద్రంగా పనిచేస్తున్న ఖలిస్తానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్ను ఆస్తుల్ని జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) స్వాధీనం చేసుకుంది. 2020లో చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణ చట్టం(యూఏపీఏ)కింద నమోదైన కేసుకు సంబంధించి మొహాలిలో ఉన్న ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. నిషేధిత సిఖ్స్ ఫర్ జస్టిస్(ఎస్ఎఫ్‌జే) జనరల్ కౌన్సిల్‌గా చెప్పుకునే పన్నుకు చెందిన అమృత్‌సర్‌లోని ఖాన్‌కోట్ గ్రామంలో ఉన్న 5.7 ఎకరాల వ్యవసాయ భూమి, చండీగఢ్‌లోని సెక్టార్ 15/సి ప్రాంతంలోని ఇంటిలో కొంతభాగం ఉన్నాయన్నారు.

భారతీయ భాషల్లో భారత చట్టాలు

- అందరికీ అర్థమయ్యేలా సులభతరంగా మార్చే ప్రక్రియ ప్రారంభించాం
- ప్రధాని మోదీ వెల్లడి
- అంతర్జాతీయ న్యాయవాదుల సదస్సు ప్రారంభం



న్యాయవాదుల సదస్సులో సీజేఐ చంద్రచూడ్, ప్రధాని మోదీ

న్యాయవాదుల పాత్ర మారాలి: జస్టిస్ చంద్రచూడ్

నేటి ప్రపంచీకరణ శకంలో అంతర్జాతీయంగా న్యాయరంగంలో సవాళ్లను ఎదుర్కొనే దిశగా న్యాయవాదుల పాత్ర మార్పు చెందాలని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ సూచించారు. ఆధునిక పరిజ్ఞానాన్ని లాయర్లు అందిపుచ్చుకోవాలన్నారు. ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ వంటి అంశాల్లో సాంకేతికపరమైన మార్పులను కక్షిదారులు, ప్రభుత్వాలు అందిపుచ్చుకొనేలా లాయర్లు కృషి చేయాలని సీజేఐ తెలిపారు.

న్యూఢిల్లీ: దేశంలో అమల్లో ఉన్న చట్టాలను అందరికీ సులభంగా అర్థమయ్యే రీతిలో భారతీయ భాషల్లో రచించడానికి కేంద్ర ప్రభుత్వం నిజాయితీగా కృషి చేస్తోందని ప్రధాని మోదీ చెప్పారు. ఆయన శనివారం ఢిల్లీలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ న్యాయవాదుల సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా సైబర్ ఉగ్రవాదం, మనీ లాండరింగ్ నేరాలు విపరీతంగా పెరిగిపోతుండడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. విధ్వంసకర కార్యకలాపాల కోసం అరాచక శక్తులు కృత్రిమ మేధ(ఏఐ)ను వాడుతున్నాయని చెప్పారు. ముష్కరుల కార్యకలాపాలకు, సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయడానికి దేశాలన్నీ చట్టాలకు లోబడి కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. దేశాల మధ్య అమల్లో ఉన్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థల తరహాలోనే సైబర్ ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి గ్లోబల్ ఫ్రేమ్‌వర్క్ రూపొందించుకోవాలని చెప్పారు. 2047 నాటికి దేశం పూర్తిగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో భారత్ కృషి చేస్తోందని, ఇందుకోసం బలమైన, నిష్పక్షపాతంతో కూడిన న్యాయ వ్యవస్థ కావాలని చెప్పారు.

రెండు రూపాల్లో చట్టాలు

కక్షిదారులకు న్యాయం చేకూర్చడంలో న్యాయ ప్రక్రియ, చట్టాలను రాసేందుకు ఉపయోగించిన భాష కీలక పాత్ర పోషిస్తాయని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. చట్టాలు రెండు రూపాల్లో ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు. న్యాయ నిపుణులు ఉపయోగించే భాషలో, సామాన్య ప్రజలు ఉపయోగించే భాషలో చట్టాలు ఉండాలన్నారు. ప్రజల భాషలో చట్టాలు ఉన్నప్పుడు వారు వాటిని సొంతం చేసుకుంటారని తెలిపారు. చట్టాలను సామాన్య ప్రజలకు అర్థమయ్యేలా సులభతరంగా మార్చే ప్రక్రియ కొనసాగుతోందని వివరించారు. అది పూర్తి కావడానికి సమయం పడుతుందన్నారు. డేటా ప్రొటెక్షన్ చట్టంతో ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టామని వివరించారు. కక్షిదారులకు తీర్పు కాపీలను వారి మాతృభాషలో అందజేయాలన్న సుప్రీంకోర్టు నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. భారత న్యాయ వ్యవస్థను కాపాడడంలో జ్యుడీషియరీ, బార్ కౌన్సిల్ సాగిస్తున్న కృషి ప్రశంసనీయమని చెప్పారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఎంతోమంది న్యాయవాదులు ముందంజలో నిలిచారని గుర్తుచేశారు. అంతర్జాతీయ న్యాయవాదుల సదస్సులో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, యూకే న్యాయ సహాయ శాఖ మంత్రి అలెక్స్ చాక్ కె.సి., భారత అటార్నీ జనరల్ ఆర్.వెంటకరమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, బార్ కౌన్సిల్ చైర్మన్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తే బిల్లును సవరిస్తాం: ఖర్గే

జైపూర్: 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత తమ పార్టీ అధికారంలోకి వస్తే మహిళా రిజర్వేషన్ బిల్లును సవరిస్తామని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఈ బిల్లు అమలుకు ప్రస్తుతానికి ఎటువంటి ప్రధాన అవరోధాలు లేకున్నా మోదీ ప్రభుత్వం 10 ఏళ్ల వరకు పక్కనబెడుతోందని ఆయన ఆరోపించారు. జైపూర్‌లో శనివారం జరిగిన పార్టీ ర్యాలీలో ఖర్గే ప్రసంగించారు.

రమేశ్ బిధూరీపై సస్పెన్షన్ వేటు వేయాలి

న్యూఢిల్లీ: లోక్‌సభలో బీఎస్పీ ఎంపీ డానిష్ అలీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ రమేశ్ బిధూరీపై కఠిన చర్యలు తీసుకోవాలని వివిధ ప్రతిపక్ష పార్టీల నేతలు శనివారం డిమాండ్ చేశారు. బిధూరీపై సస్పెన్షన్ వేటు వేయాలని, సభ నుంచి బహిష్కరించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. కొందరు స్పీకర్‌కు లేఖ రాశారు. కాగా, రమేశ్ బిధూరీ వ్యాఖ్యల్లో నిజానిజాలు నిగ్గుతేల్చడానికి విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని బీజేపీ ఎంపీ నిశికాంత్ పేర్కొన్నారు.


ఆపరేషన్ విజయవంతమయ్యాక భార్యతో లారెన్స్

అమెరికాలో మనిషికి పంది గుండె

రెండో శస్త్రచికిత్స విజయవంతం

వాషింగ్టన్: అమెరికాలోని మేరీలాండ్‌లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ వ్యక్తికి డాక్టర్లు పంది గుండె అమర్చారు. అతడి ప్రాణం కాపాడారు. ఇలాంటి అరుదైన చికిత్స జరగడం అమెరికాలో ఇది రెండోసారి కావడం విశేషం. బాధితుడు లారెన్స్ ఫాసెట్ నావికాదళంలో పనిచేసి పదవీ విరమణ పొందాడు. అతడి వయసు ప్రస్తుతం 58 ఏళ్లు. గుండె వైఫల్యంతో బాధపడుతున్నాడు. మరణానికి దగ్గరయ్యాడు. ఇతర వ్యాధులు కూడా ఉండడంతో సంప్రదాయ గుండె మార్పిడికి అవకాశం లేకుండాపోయింది. దాంతో 'యూనివర్సిటీ ఆఫ్ మేరీలాండ్ మెడిసిన్' డాక్టర్లు కష్టతరమైన ప్రయోగానికి సిద్ధమయ్యారు. లారెన్స్ ఫాసెట్‌కు ఇటీవలే పంది గుండెను అమర్చారు. ఈ చికిత్స విజయవంతమైంది. రెండు రోజుల విశ్రాంతి తర్వాత అతడి ఆరోగ్యం మెరుగైంది. ఇదే 'యూనివర్సిటీ ఆఫ్ మేరీలాండ్ మెడిసిన్' వైద్యులు గత ఏడాది పంది గుండెను డేవిట్ బెనెట్ అనే వ్యక్తికి అమర్చారు. కానీ, అతడు రెండు నెలలు మాత్రమే జీవించాడు. ఈ విషయం తెలిసి కూడా లారెన్స్ ఫాసెట్ శస్త్రచికిత్సకు సిద్ధపడ్డాడు. తాను నిండు నూరేళ్లు జీవిస్తానని ఆశాభావం వ్యక్తం చేశాడు. అమెరికాలో మానవ అవయవాలకు కొరత ఏర్పడింది. దేశంలో గత ఏడాది కేవలం 4,100 గుండె మార్పిడి చికిత్సలు చేశారు. గుండెతోపాటు ఇతర అవయవాల కోసం పెద్ద సంఖ్యలో బాధితులు ఎదురు చూస్తున్నారు.


మహారాణి కాలేజీ విద్యార్థులతో మాటామంతీ తర్వాత ఆ కాలేజీ విద్యార్థిని ద్విచక్రవాహనంపై వెళ్తున్న రాహుల్

కులగణన అంటే మోదీకి భయమెందుకు?

నిలదీసిన రాహుల్ గాంధీ

జైపూర్: దేశంలో కులాల వారీగా జనాభా లెక్కలు సేకరించాలని కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. కుల గణనకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎందుకు భయపడుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు. అలాగే మహిళా రిజర్వేషన్లను వెంటనే అమల్లోకి తీసుకురావాలని పునరుద్ఘాటించారు. మహిళా రిజర్వేషన్లలో ఓబీసీలకు కోటా కల్పించాలని అన్నారు. రాహుల్ శనివారం రాజస్తాన్‌లో పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలపై చర్చించారు. మహిళా రిజర్వేషన్లను ఇప్పటికిప్పుడు అమలు చేయడం సాధ్యమేనని రాహుల్ స్పష్టం చేశారు. జనగణన, నియోజకవర్గాల పునర్విభజన ముసుగులో ఈ రిజర్వేషన్లను వాయిదా వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని మండిపడ్డారు. ఓబీసీల గురించి నిత్యం మాట్లాడే ప్రధానమంత్రి కుల గణనను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో తెలియడం లేదని చెప్పారు. దయచేసి ఓబీసీలను మోసం చేయకండి అని కోరారు. కుల గణన గురించి పార్లమెంట్‌లో మాట్లాడేందుకు ప్రయత్నిస్తే బీజేపీ సభ్యులు తన గొంతుకను అణచివేశారని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలను రాహుల్ బబ్బర్ షేర్స్ (సింహాలు)గా అభివర్ణించారు. అదానీతో ప్రధాని మోదీ సంబంధాలను రాహుల్ మరోసారి ప్రస్తావించారు.

తప్పిపోయినా.. శునకం వద్ద క్షేమం..!

మిషిగన్: రాత్రి వేళ రెండు పెంపుడు కుక్కలతోపాటు కనిపించకుండా పోయిన ఓ చిన్నారి కోసం పోలీసులు, స్థానికులు కలిసి అటవీ ప్రాంతంలో భారీగా గాలించారు. ఇందుకోసం డ్రోన్లు, పోలీసు జాగిలాలను సైతం వాడారు. చివరికి ఆల్ టెర్రయిన్ వెహికల్(ఏటీవీ) చిన్నారి జాడను కనిపెట్టింది. అప్పటికే ఆ చిన్నారి ఒక పెంపుడు కుక్కను దిండుగా చేసుకుని నిద్రిస్తుండగా మరో శునకం జాగ్రత్తగా కాపలా కాస్తూ కనిపించింది. ఇది చాలా అద్భుతమైన విషయమని అందరూ అంటున్నారు. అమెరికాలో మిషిగన్‌లో బుధవారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఫెయిత్ హార్న్‌కు చెందిన థియా చేజ్ అనే రెండేళ్ల బాలిక బుధవారం రాత్రి 8 గంటలప్పుడు ఇంటి నుంచి కనిపించకుండాపోయింది. ఆమె వెంట రెండు కుక్కలు కూడా ఉన్నాయి. విషయం తెలిసిన పోలీసులు స్థానికులతో కలిసి పరిసర అటవీప్రాంతంలో భారీగా అన్వేషణ మొదలుపెట్టారు. ఆల్ టెర్రయిన్ వెహికిల్(ఏటీవీ), డ్రోన్లు, పోలీసు జాగిలాలతో కొన్ని గంటల పాటు గాలించారు. చివరికి వారి ఇంటి నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో థియా ఉన్న విషయాన్ని ఏటీవీ పసిగట్టింది. పోలీసులు వెళ్లే సరికి ఓ చోట వెంట ఉన్న ఒక శునకాన్ని దిండుగా చేసుకుని చిన్నారి నిద్రిస్తుండగా, మరో జాగిలం అప్రమత్తంగా కాపలా కాస్తూ ఉండటం కనిపించింది. ఈ దృశ్యం చూసి పోలీసులు ఆశ్చర్యపోయారు.


విజయం తర్వాత తుషార్ దేధా, సచిన్ బైస్లా, అపరాజిత తదితరుల అభివాదం


ఢిల్లీ వర్సిటీ ఎన్నికల్లో ఏబీవీపీ జయకేతనం

మూడు పదవులు కైవసం.. ఎన్ఎస్‌యూఐకి ఒక పదవి

న్యూఢిల్లీ: ఢిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ (డీయూఎస్‌యూ) ఎన్నికల్లో ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) సత్తా చాటింది. అధ్యక్ష పదవి సహా మూడు సెంట్రల్ ప్యానెల్ పదవులను గెలుచుకుంది. కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా(ఎన్ఎస్‌యూఐ) ఒక సెంట్రల్ ప్యానెల్ పదవిని చేజిక్కించుకుంది. నాలుగేళ్ల తర్వాత శుక్రవారం డీయూఎస్‌యూ ఎన్నికలు జరిగాయి. శనివారం ఫలితాలు వెలువడ్డాయి. ఏబీవీపీకి చెందిన తుషార్ దేధా అధ్యక్ష పదవి, అపరాజిత కార్యదర్శి పదవి, సచిన్ బైస్లా జాయింట్ సెక్రెటరీ పదవిని సొంతం చేసుకున్నారు. తుషార్ దేధా ఎన్ఎస్‌యూఐ అభ్యర్థి హితేశ్ గులియాపై 3,115 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఎన్ఎస్‌యూఐకి చెందిన అభీ దహియా ఉపాధ్యక్ష పదవికి ఎంపికయ్యారు. డీయూఎస్‌యూ ఎన్నికల్లో ఏబీవీపీ విజయం పట్ల కేంద్ర హోంమంత్రి అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. దేశ ప్రయోజనాలకే పెద్దపీట వేసే సిద్ధాంతం పట్ల యువత విశ్వాసాన్ని ఈ విజయం ప్రతిబింబిస్తోందని అన్నారు. ఏబీవీపీ కార్యకర్తలకు అమిత్ షాతోపాటు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అభినందనలు తెలియజేశారు. ఈ ఎన్నికల్లో వామపక్ష విద్యార్థి సంఘాలైన ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఏ కూడా పోటీలో నిలిచినప్పటికీ ఎలాంటి ప్రభావం చూపలేకపోయాయి.

లాంగ్ కోవిడ్‌తో అవయవాలకు ముప్పు

- దెబ్బతింటున్న ఊపిరితిత్తులు, మెదడు, మూత్రపిండాలు
- యూకే సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడి



లండన్: కోవిడ్–19 మహమ్మారి బారినపడి, ఆసుపత్రిలో చికిత్స తర్వాత ఆరోగ్యం మెరుగైన వారిలో కూడా అవయవాలు దెబ్బతింటున్నట్లు యునైటెడ్ కింగ్‌డమ్(యూకే)లో వివిధ యూనివర్సిటీల సైంటిస్టులు సంయుక్తంగా నిర్వహించిన తాజా అధ్యయనంలో వెల్లడయ్యింది. లాంగ్ కోవిడ్‌తో శరీరంలోని కొన్ని ప్రధాన అవయవాలు క్రమంగా పనిచేయడం ఆగిపోతున్నట్లు గుర్తించామని పరిశోధకులు చెప్పారు. కరోనా బాధితుల మ్యాగ్నెటిక్ రెసోనెన్స్ ఇమేజింగ్(ఎంఆర్ఐ) స్కానింగ్‌లతో ఈ విషయం కనిపెట్టినట్లు వెల్లడించారు. ముఖ్యంగా ఊపిరితిత్తులు, మెదడు, మూత్రపిండాలకు లాంగ్ కోవిడ్ ముప్పు మూడు రెట్లు అధికంగా పొంచి ఉందని అన్నారు. మనిషిపై దాడి చేసిన కరోనా వైరస్ తీవ్రతను బట్టి ముప్పు తీవ్ర కూడా పెరుగుతున్నట్లు తెలియజేశారు. ఈ అధ్యయనం వివరాలను 'లాన్సెట్ రెస్పిరేటరీ మెడిసిన్' పత్రికలో ప్రచురించారు. 259 మంది కరోనా బాధితులపై అధ్యయనం నిర్వహించారు. ఆసుపత్రుల నుంచి డిశ్చార్జి అయ్యాక 5 నెలల తర్వాత వారి ఎంఆర్ఐ స్కానింగ్ రిపోర్టులను క్షుణ్నంగా పరిశీలించారు. కరోనా సోకని వారితో పోలిస్తే వారి శరీరంలోని ప్రధాన అవయవాల్లో కొన్ని వ్యత్యాసాలను గుర్తించారు. అన్నింటికంటే ఊపిరితిత్తులే అధికంగా ప్రభావితం అవుతున్నట్లు తేల్చారు. గుండె, కాలేయం ఏమాత్రం దెబ్బతినడం లేదని గమనించారు. లాంగ్ కోవిడ్‌కు మరింత ప్రభావవంతమైన చికిత్సలను అభివృద్ధి చేయడానికి ఈ అధ్యయనం తోడ్పడుతుందని సైంటిస్టులు చెబుతున్నారు.



నిత్యాన్నదానానికి విరాళం
ఇంద్రకీలాద్రి: దుర్గమ్మ నిత్యాన్నదానానికి పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడుకు చెందిన ఇందుకూరి వెంకట రామరాజు కుటుంబం రూ. లక్ష విరాళాన్ని అందజేసింది.



దుర్గమ్మ పల్లకీ సేవలో..
ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్‌రావత్ ఐఏఎస్, కార్యదర్శి కేవీవీ సత్యనారాయణ ఆది దంపతుల పల్లకీ సేవలో పాల్గొన్నారు.



వినాయక.. సెలవిక
ఆరు రోజులపాటు భక్తుల పూజలందుకున్న గణనాథుడు శనివారం అట్టహాసంగా నిమజ్జనానికి తరలివెళ్లాడు. ఊరూవాడా ఉత్సవమై స్వామి విగ్రహాలను నిమజ్జనం చేశారు.

న్యూస్‌రీల్

టీటీడీ అన్నప్రసాద వితరణ



విజయవాడ కల్చరల్: శ్రీవారి అన్నప్రసాదం భక్తులకు చేరువ చేసే కార్యక్రమంలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి శనివారం భక్తులకు ప్రసాదాన్ని అందజేస్తోంది. ఈ కార్యక్రమానికి అటు భక్తుల నుంచి ఇటు దాతల నుంచి విశేష స్పందన కనిపిస్తోంది. శనివారం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని జగదీష్‌బాబు, సాయి కృష్ణ, లక్ష్మీనాగ జ్యోతి సహకారంతో 500 మందికి నిర్వహించారు. టీటీడీ కల్యాణ మండపంలో కొలువైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి తోమాల సేవను అష్టదళ పత్రాలతో పూజలు నిర్వహించారు. టీటీడీ విక్రయశాలలో గో ఆధారిత వస్తువులను విక్రయించారు.

గ్రామాల్లోనే నోటరీ సర్వీసులు



విజయవాడరూరల్: ప్రభుత్వం ప్రజల ముంగిటకే అన్ని రకాల సేవలను అందించాలనే ఉద్దేశంతో గ్రామ, వార్డు సచివాలయాల్లో నోటరీ సర్వీసులను ప్రవేశపెట్టినట్టు గ్రామ సచివాలయ, వార్డు సచివాలయ ఎన్టీఆర్ జిల్లా నోడల్ అధికారి కె.అనురాధ తెలిపారు. శనివారం విజయవాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లాలోని రిజిస్టర్డ్ నోటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.అనురాధ మాట్లాడుతూ ప్రతి మండల, మునిసిపాలిటీ పరిధిలోని అన్ని సచివాలయాలను కొన్ని క్లస్టర్లుగా విభజించి ఆయా క్లస్టర్ కేంద్రాలలోని సచివాలయాలకు ఒక్కొక్క నోటరీని కేటాయిస్తారని చెప్పారు. ఆయా నోటరీలు వారంలో 2 రోజులు మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు వారికి కేటాయించిన సచివాలయాలకు హాజరై సర్వీసులను అందించాలన్నారు. ఒక్కొక్క సర్వీసుకు నిర్ణీత ధరలను ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. జిల్లా రిజిస్ట్రార్ బసవరావు, తిరువూరు, నందిగామ డీఎల్‌డీఓ మణికుమార్, జిల్లా పరిధిలోని 35మంది నోటరీలు పాల్గొన్నారు.

కార్తికేయుని సేవలో ప్రముఖులు



మోపిదేవి: స్థానిక శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారిని రాజమండ్రి ఏసీబీ డీఎస్పీ మేక సుధాకర్ కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఉదయం ఆలయానికి వచ్చిన వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. తొలుత ఆలయ ప్రదక్షిణ చేసిన ఆయన నాగపుట్టలో పాలుపోసి మొక్కుబడి చెల్లించుకున్నారు. ఆలయ అర్చకుడు విరూప్ శర్మ స్వామివారికి అభిషేకం నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అధికారి అర్జునరావు స్వామివారి చిత్రపటం, లడ్డూప్రసాదం అందించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి ఎమ్మెల్యే కె. అచ్చెంనాయుడు కుటుంబ సమేతంగాను, మాజీ మంత్రి కొల్లి రవీంద్ర విడివిడిగా స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు జరిపించారు.

సాగర్ నీటిమట్టం
విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 524.80 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 11,858, ఎస్ఎల్‌బీసీకి 1,800 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 853.50 అడుగుల వద్ద ఉంది.



నగరమా.. ఊపిరిపీల్చుకో!

విజయవాడలో పెరిగిన గాలి నాణ్యత
- 2018తో పోల్చితే గణనీయంగా తగ్గిన దుమ్ముశాతం
- సత్ఫలితాలను ఇచ్చిన ప్రభుత్వ చర్యలు
- సెంట్రల్ పొల్యూషన్ బోర్డ్, వీఎంసీ సంయుక్తంగా కార్యాచరణ
- నిరంతరం గాలిలో వాయువుల పరిశీలనకు ప్రత్యేక ఏర్పాట్లు
- నగరంలోని నాలుగు ప్రాంతాల్లో కాలుష్య నిఘా కేంద్రాలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): విజయవాడలో గాలి నాణ్యత పెరిగింది. 2018తో పోల్చితే గణనీయంగా మెరుగుపడింది. గాలిలో దుమ్ము శాతం తగ్గింది. నగరంలోని గాలిలో దుమ్ము శాతం ఉండాల్సిన దానికంటే అధికంగా ఉండటంతో 2018లో సెంట్రల్ పొల్యూషన్ బోర్డు హెచ్చరించింది. పెరిగిన దుమ్ముశాతాన్ని తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దుమ్ముశాతం పెరగడానికి క్రమబద్ధీకరణ లేని ట్రాఫిక్, రోడ్లపై దుమ్ము, ధూళి ఎక్కువగా ఉండటం వంటి వాటిని ప్రధాన కారణాలుగా గుర్తించింది. వాటి నియంత్రణకు ప్రణాళిక ప్రకారం చర్యలు చేపట్టిన ప్రస్తుత ప్రభుత్వం సత్ఫలితాలు రాబట్టగలిగింది. కాలుష్య నియంత్రణ మండలి, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయడంతో ప్రస్తుతం సాధారణం కంటే తక్కువ దుమ్ముశాతం నమోదవుతోంది.

గాలిలో దుమ్మును ఇలా కొలుస్తారు..
గాలిలో దుమ్మును రెండు విధాలుగా కొలుస్తారు. పార్టికల్ పొల్యూషన్(పీఎం) 2.5 మైక్రాన్ రకం గాలిలో ఒక క్యూబిక్ మీటర్‌కు 60 మైక్రోగ్రామ్, పీఎం 10 మైక్రాన్ రకం 100 మైక్రోగ్రామ్ వరకూ ఉండవచ్చు. కానీ 2018లో పీఎం 10 రకం 110 మైక్రోగ్రామ్‌ని దాటిపోయింది. ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ఇప్పుడు పీఎం 2.5 మైక్రాన్ రకం దుమ్ము ఒక క్యూబిక్ మీటర్‌కు 42 మైక్రోగ్రామ్ ఉంది. పీఎం10 మైక్రాన్ రకం 70 మైక్రోగ్రామ్ ఉండటంతో పర్యావరణ వేత్తలు ఊపిరి పీల్చుకున్నారు.

ఎలా తగ్గించగలిగారంటే..
నగరంలో ఒకప్పుడు ఫ్లై ఓవర్‌లు లేక పోవడంతో ట్రాఫిక్ ఎక్కువగా ఉండేది. ప్రస్తుత ప్రభుత్వం కనకదుర్గ ఫ్లై ఓవర్‌తో పాటు, బెంజిసర్కిల్ వద్ద రెండు ఫ్లై ఓవర్‌ల నిర్మాణాలు పూర్తిచేశారు. దీంతో ట్రాఫిక్ ఎక్కువ సేపు నిలబడటం లేదు. అంతేకాకుండా నిరంతరం స్వీపింగ్ వాహనాలతో రోడ్లపై దుమ్ము లేకుండా క్లీనింగ్ చేస్తున్నారు. స్వచ్ఛ నగరం పేరుతో పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టడం, పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు పెంచడం చర్యలు చేపట్టడం వంటి అనేక చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. ఆటోనగర్‌లోనూ పటిష్టమైన చర్యలతో దుమ్మును తగ్గించగలిగారు.



కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ వద్ద ఏర్పాటు చేసిన మోనిటరింగ్ యూనిట్

ప్రత్యేక పర్యవేక్షణ..
కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో గాలిలోని వాయువులను నిరంతరం మోనిటరింగ్ చేస్తుంటారు. అందులో భాగంగా విజయవాడలోని కానూరు వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల, రాజీవ్‌గాంధీ పార్క్, భవానీపురంలలో కాలుష్యాన్ని నమోదు చేసేందుకు కంటిన్యూస్ యాంబియెంట్ ఎయిర్ క్వాలిటీ మోనిటరింగ్ స్టేషన్స్ (సీఏఏక్యూఎం)ను ఏర్పాటు చేసి, ప్రజలకు తెలిసేలా డిస్‌ప్లే బోర్డులు పెట్టారు. త్వరలో పాయకాపురంలో కూడా ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా గాలిలో దుమ్ముశాతం, ఓజోన్‌శాతం, కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్‌డయాక్సైడ్, అమ్మోనియం వంటి వాటిని కొలుస్తారు. అంతేకాదు వాటిని పొల్యూషన్ డ్యాష్ బోర్డుకు అనుసంధానం చేయడంతో ఎక్కడ నుంచైనా వాటి వివరాలు తెలుసుకునే అవకాశం ఉంది. అంతేకాకుండా మాన్యువల్ పద్ధతిలో గుర్తించిన హాట్‌స్పాట్స్‌లో నిరంతరం కాలుష్యాన్ని కొలుస్తుంటారు. విజయవాడ నగరంలో పోలీస్ కంట్రోల్ రూమ్, బెంజిసర్కిల్, రామవరప్పాడు రింగ్, గొల్లపూడి అయ్యప్ప టెంపుల్ వంటి ప్రాంతాలను హాట్‌స్పాట్స్‌గా గుర్తించారు.

ఇకపై రెవెన్యూ డివిజన్‌లలోనూ..
ఇప్పటి వరకూ నగరాలపైనే దృష్టి సారించిన కాలుష్య నియంత్రణ మండలి ఇక నుంచి రెవెన్యూ డివిజన్‌లలో కూడా కాలుష్య నివారణ చర్యలపై దృష్టి సారించింది. అందుకు సంబంధించి సీఏఏక్యూఎం కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే కంపెనీల నుంచి విడుదలవుతున్న కాలుష్యాన్ని కొలిచేందుకు చిమ్నీల వద్ద మోనిటరింగ్ యూనిట్‌లు ఏర్పాటు చేశారు.

నిరంతర పర్యవేక్షణ..



ఒకప్పుడు విజయవాడలో గాలిలో దుమ్ముశాతం పెరగడంతో సెంట్రల్ పొల్యూషన్ బోర్డు అప్రమత్తం చేసింది. దీంతో ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. ఫలితంగా దుమ్ముశాతాన్ని తగ్గించగలిగాం. గాలిలోని కాలుష్యాన్ని కొలిచేందుకు పలు ప్రాంతాల్లో నిరంతర మోనిటరింగ్ కోసం యూనిట్‌లు ఏర్పాటు చేశాం. వాటిని డ్యాష్‌బోర్డుకు అనుసంధానం చేయడంతో ఎక్కడ నుంచైనా తెలుసుకునే అవకాశం ఉంది. రెవెన్యూ డివిజన్‌లలో కూడా వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

– పి. శ్రీనివాసరావు, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్, కాలుష్య నియంత్రణ మండలి

వీఎంసీ ఫొటోగ్రఫీ కాంటెస్ట్



పటమట(విజయవాడతూర్పు): ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0లో భాగాంగా ఫొటోగ్రఫీ కాంటెస్ట్ నిర్వహిస్తున్నామని వీఎంసీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఈ మేరకు శనివారం దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్లో జరిగిన ఈ కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ విజయవాడను పరిశుభ్రంగా పచ్చగా ఉంచడంలో పౌరుల చురుకైన భాగస్వామ్యం ఉందని ఈ నేపథ్యంలోనే ఫొటోగ్రఫీ కాంటెస్ట్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

పోటీ ఇలా..
కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0లో భాగంగా ఏర్పాటు చేస్తున్న ఈ పోటీల్లో స్వచ్ఛ విజయవాడ, పరిశుభ్రమైన విజయవాడ, ప్లాస్టిక్ ప్రభావం, చెత్త ప్రభావం అంశాలుగా సందేశాత్మక వీడియోలు తీయాలన్నారు. 30 సెకండ్ల నిడివితో ఇన్‌స్టారీల్స్, 2నిమిషాల నిడివితో ఇన్‌స్టా పోస్ట్ చేయాలన్నారు. వాటిని విజయవాడ నగరపాలక సంస్థ వారికి పంపాలని కమిషనర్ పేర్కొన్నారు. వీటిల్లో ఉత్తమంగా నిలిచిన మొదటి మూడు రీస్‌కు అలాగే వీడియోలకు క్యాష్ బహుమతులుంటాయన్నారు. కార్యక్రమంలో చీఫ్ ఇంజినీర్ యం.ప్రభాకరరావు, ఎస్టేట్ ఆఫీసర్ టి. శ్రీనివాస్, ఎస్ఈ డి.నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన
పెనుగంచిప్రోలు: స్థానిక తిరుపతమ్మ ఆలయం వద్ద మునేరు అవతల అమ్మవారి మామిడి తోటల వద్ద సుమారు రూ.13 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను శనివారం దేవదాయ శాఖ చీఫ్ ఇంజినీర్ ఎస్.శ్రీనివాసరావు పరిశీలించారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు, ఈఈ వైకుంఠరావు, ఏఈ రాజు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

'వాహన మిత్ర'కు పకడ్బందీ ఏర్పాట్లు



స్టేడియం గ్రౌండ్‌లో ఏర్పాట్లపై చర్చిస్తున్న ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, కలెక్టర్ ఢిల్లీరావు, జేసీ సంపత్ కుమార్, మేయర్ భాగ్యలక్ష్మి, సబ్ కలెక్టర్ అదితి సింగ్, ఎమ్మెల్యే వెలంపల్లి తదితరులు

- ఈ నెల 29న విజయవాడలో సభ
- హాజరుకానున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్సీ తలశిల, కలెక్టర్ ఢిల్లీరావు

భవానీపురం(విజయవాడపశ్చిమ)/గాంధీనగర్ (విజయవాడసెంట్రల్): వైఎస్సార్ వాహన మిత్ర పథకం కింద ఈ నెల 29న ఐదో విడత సాయం లబ్ధిదారులకు అందించనున్నారు. విజయవాడ విద్యాధరపురంలోని స్టేడియం గ్రౌండ్‌లో జరగనున్న ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త, శాసనమండలి సభ్యుడు తలశిల రఘురామ్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు, ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి స్టేడియం గ్రౌండ్‌ను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్టేడియం గ్రౌండ్‌లో చేపట్టాల్సిన ఏర్పాట్లు, సభా వేదిక, రూట్ మ్యాప్ వంటి అంశాలపై పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ ఐదో విడత వైఎస్సార్ వాహన మిత్ర ఆర్థిక సహాయం విడుదల కార్యక్రమానికి సంబంధించి ఈ నెల 29న ముఖ్యమంత్రి పర్యటన ఖరారయ్యిందని తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనకు సమయం తక్కువగా ఉన్నందున అధికారులు యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 2019 నుంచి వైఎస్సార్ వాహన మిత్ర పథకం ద్వారా అర్హులైన ట్యాక్సీ, ఆటో డ్రైవర్లు, యజమానులకు ఏటా రూ.10వేలు ఆర్థిక సహాయం అందిస్తుందని చెప్పారు. ఏర్పాట్ల పరిశీలనలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, డీసీపీ విశాల్ గున్నీ, డీటీసీ పురేంద్ర, వీఎంసీ చీఫ్ ఇంజినీర్ ప్రభాకరరావు, కార్పొరేటర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆహార కల్తీపై నిఘా పెంచండి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ప్రజారోగ్యంపై ప్రభావం చూపే కల్తీ ఆహార ఉత్పత్తులపై నిఘా పెంచాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రతపై జిల్లా స్థాయి సలహా మండలి సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ ఆహార భద్రత, ప్రమాణాల చట్టం -2006ను ఉల్లంఘించి ఆహార కల్తీ పాల్పడే వారిపై, నిల్వ చేసిన ఆహారాన్ని అమ్మకాలు నిర్వహించే వ్యాపార సంస్థలపై దాడులు నిర్వహించి కేసు నమోదు చేయాలన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఆహార పదార్థాల నాణ్యత పరిశీలనకు జిల్లా అధికారులను బాధ్యులను చేసే విధంగా ప్రత్యేక కమిటీలు నియమించాలని ఆదేశించారు. ఆహార భద్రత పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం కావాలని కమిటీ సభ్యులకు సూచించారు.

- వంట నూనెలు, పప్పులు తదితర అపరాలను కల్తీలు నిర్వహించే వాణిజ్య సంస్థలపై పౌరసరఫరాల అధికారులు దాడులు నిర్వహించాలన్నారు.
- పాలు, నెయ్యి, వెన్న, మాంసం దుకాణాలను పశుసంవర్ధక శాఖ అధికారులు, మాంసం విక్రయాలు, హోటల్స్ తదితర సంస్థలపై నగర పాలక సంస్థ అధికారులు, విత్తనాలు, ఎరువులలో కల్తీలు నిర్వహించే వారిపై వ్యవసాయ శాఖ అధికారులు దాడులు చేయాలన్నారు.
- ఫాస్ట్ ఫుడ్ రెస్టారెంట్‌లలో కృత్రిమ రంగులు, టేస్టింగ్ సాల్ట్ వినియోగించే వారిపై వైద్య ఆరోగ్య శాఖ ఆకస్మిక దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలన్నారు.
- ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని మరింత పటిష్టపరిచేందుకు వివిధ విభాగాలలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరితగతిన భర్తీ చేసేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి. సంపత్ కుమార్, డీఎంఅండ్‌హెచ్‌ఓ ఎం. సుహాసిని, డీఈఓ సీవీ రేణుక, ఐసీడీఎస్ పీడీ జి. ఉమాదేవి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్. నాగమణమ్మ, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఎ. సుధాకర్, ఏసీపీ వెంకటేశ్వరరావు, సహాయ ఆహార నియంత్రణ అధికారి షేక్ గౌస్ మొహిద్దీన్ పాల్గొన్నారు.

భూగర్భ జలాల పెంపునకు కృషి
ప్రతి వర్షపు బొట్టును ఒడిసి పట్టుకోవడం ద్వారా భూగర్భ జలాల పెంపునకు సమష్టి కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. శనివారం కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ లెవల్ గ్రౌండ్ వాటర్ కో–ఆర్డినేషన్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు శాస్త్రవేత్తలు సుధీర్ కుమార్, ఎస్ఎస్ విఠల్ జిల్లాలో ప్రస్తుతం భూగర్భ జలాల పరిస్థితులు నిర్వహణ, వినియోగం, భవిష్యత్‌లో భూగర్భ జలాల పెంపునకు చేపట్టాల్సిన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ భూగర్భ జలాల సంభవం, కదలికలు తాత్కాలిక పరిస్థితులకు అనుగుణంగా మారుతుంటుందన్నారు. అందువలన సుస్థిరమైన అభివృద్ధి, నిర్వహణకు ప్రణాళికలను రూపొందించుకుని అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

- గ్రామీణ తాగునీటి సరఫరాలలో దాదాపు 80 శాతం భూగర్భ జలాలు ఉపయోగపడుతున్నాయన్నారు. భూగర్భ జలాల పెంపునకు మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, చెక్ డ్యామ్ సమర్థవంతంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో 443 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు ఉన్నాయన్నారు.
- పట్టణ ప్రాంతాలలో రూఫ్ టాప్ రెయిన్ హార్వెస్టింగ్ పద్ధతిని చేపట్టేలా ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేట్, కమర్షియల్, బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్లలో ఈ పద్ధతిని పాటించేలా నిబంధన చేయాల్సిన అవసరం ఉందన్నారు.
- వ్యవసాయ రంగంలో ఎరువులు, క్రిమి సంహారక మందుల వినియోగాన్ని తగ్గించేలా రైతులలో అవగాహన కల్పించాలన్నారు.

సమావేశంలో గ్రౌండ్ వాటర్ డెప్యూటీ డైరెక్టర్లు బి.నాగరాజ, కె. విజయకుమార్, బి. నాగేశ్వరరావు, డ్వామా పీడీ జె. సునీత పాల్గొన్నారు.

ప్రశాంతంగా సివిల్స్ మెయిన్స్ పరీక్ష

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): యూపీపీఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. శనివారం పేపర్–ఎ ఇండియన్ లాంగ్వేజ్ పరీక్షకు 158 మంది, పేపర్–బీ ఇంగ్లిష్ పరీక్షకు 158 మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు. ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ డిగ్రీ కళాశాలలోని పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే కేంద్రంలో 24వ తేదీ ఆదివారం నిర్వహించే పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షల నిర్వహణకు 26 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. విభిన్న ప్రతిభావంతులు పరీక్షలు రాసేందుకు పరీక్ష కేంద్రంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షల నిర్వహణకు ఇద్దరు కేంద్ర సూపర్ వైజర్లు, ఐదుగురు అసిస్టెంట్ సూపర్‌వైజర్లను నియమించామన్నారు. కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించామని, ముఖ్యంగా తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. కలెక్టర్ వెంట కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భాగ్యలక్ష్మి, తహసీల్దార్ వెన్నెల శ్రీను, ఎంపీడీఓ రామకృష్ణనాయక్ ఉన్నారు.

వృద్ధురాలి గల్లంతు

తోట్లవల్లూరు: బహిర్భూమికి వెళ్లిన వృద్ధురాలు ప్రమాదవశాత్తు కేఈబీ కాలువలో గల్లంతైన ఘటన మండలంలోని వల్లూరుపాలెంలో జరిగింది. ఎస్ఐ పి.విశ్వనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని కొత్త కాలనీకి చెందిన బెజవాడ లక్ష్మి (59) శనివారం ఉదయం 10 గంటల సమయంలో స్థానిక కేఈబీ కాలువ వద్దకు బహిర్భూమికి వెళ్లింది. ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ ఆమె నీటిలోకి జారి గల్లంతైంది. ఆమె కుమారుడు ఆంజనేయులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

భార్య గొంతు కోసి హతమార్చిన భర్త


రక్తపు మడుగులో మృతి చెంది ఉన్న రాజేశ్వరి

కృష్ణలంక(విజయవాడతూర్పు):అనుమానం పెనుభూతంగా మారి ఓ భర్త తన భార్య గొంతుకోసి దారుణంగా హతమార్చిన ఘటన కృష్ణలంకలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... కొణిదెన శ్రీనివాసరావు, రాజేశ్వరి (45) భార్యాభర్తలు. వీరికి ఇద్దరు కుమారులు శివరామకృష్ణ, అజయ్‌కృష్ణ ఉన్నారు. శివరామకృష్ణ సీఏ చదువుతుండగా అజయ్‌కృష్ణ మానసిక రోగి. వీరు కృష్ణలంక, 20వ డివిజన్, నిర్మల శిశుభవన్ పక్క రోడ్డులో యూపీహెచ్‌సీ సమీపంలో నివాసం ఉంటున్నారు. భార్యాభర్తలిద్దరూ ఒక పోర్షన్‌లో ఉంటుండగా పక్కనే ఉన్న మరో పోర్షన్‌లో ఇద్దరు కుమారులు, అత్త, బావమరిది కలిసి ఉంటున్నారు. శ్రీనివాసరావు నగరంలోని పొట్టి శ్రీరాములు కళాశాల బస్సు డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గత కొన్ని సంవత్సరాలుగా శ్రీనివాసరావు తన భార్య రాజేశ్వరిని అనుమానిస్తూ గొడవపడుతున్నాడు. ఈ క్రమంలో నిత్యం డ్యూటీ నుంచి సాయంత్రం ఇంటికి వచ్చి భార్యను అనుమానించడంతో పాటు డబ్బు విషయంలోనూ ఘర్షణకు దిగేవాడు. భార్యపై విపరీతమైన అనుమానం పెంచుకున్నాడు. ఇరుగుపొరుగు వారితో మాట్లాడినా ఆమెను అనుమానిస్తూ వేధించాడు. రోజు లాగే శుక్రవారం సాయంత్రం డ్యూటీ నుంచి ఇంటికి వచ్చాడు. రాత్రి 9 గంటల సమయంలో భార్యతో గొడవ పడ్డాడు. అది చూసిన పెద్ద కుమారుడు శివరామకృష్ణ రోజూ జరుగుతున్న గొడవే కదా అని రూమ్‌లోకి వెళ్లిపోయాడు. శనివారం తెల్లవారు జామున శ్రీనివాసరావు కత్తితో తన భార్య రాజేశ్వరి గొంతు కోశాడు. ఆ తర్వాత సంపు వద్దకు వెళ్లి స్నానం చేస్తుండగా బయటకు వచ్చిన పెద్ద కుమారుడు శివరామకృష్ణను చూసి కంగారుగా బట్టలు వేసుకుని ఇంట్లో నుంచి వచ్చి ద్విచక్ర వాహనంపై పారిపోయాడు. అనుమానం వచ్చి శివరామకృష్ణ ఇంట్లోకి వెళ్లి చూడగా మంచంపై తన తల్లి రాజేశ్వరి రక్తపు మడుగులో మృతి చెంది ఉండటాన్ని గమనించాడు. సంపు వద్దకు వెళ్లి చూడగా రక్తపు మరకలు అంటిన తన తండ్రి షర్టు, షార్ట్ ఉన్నాయి. భార్యను చంపిన వెంటనే శ్రీనివాసరావు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనుమానంతోనే తన తల్లిని తండ్రి గొంతు కోసి కిరాతకంగా హత్య చేశాడని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

అంగన్‌వాడీల ఆందోళనకు అనుమతి లేదు

డీసీపీ విశాల్‌గున్ని


మాట్లాడుతున్న డీసీపీ విశాల్‌గున్ని

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్):నగరంలో 144 సెక్షన్, పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నందున అంగన్‌వాడీ, మిడ్ డే మీల్స్ వర్కర్స్ ఆధ్వర్యంలో ఈ నెల 25న నగరంలో తలపెట్టిన ధర్నాకు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్, ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేవని డీసీపీ విశాల్‌గున్ని స్పష్టం చేశారు. ఈ మేరకు కమాండ్ కంట్రోల్‌లో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తమకు ముందస్తుగా వచ్చిన సమాచారం మేరకు కొంతమంది బయటి వ్యక్తులు ఈ ధర్నా కార్యక్రమంలో చేరి హింసకు పాల్పడే అవకాశం ఉందన్నారు. నగరంలో పోలీస్ సిబ్బంది, సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలు, వీడియోగ్రఫీ ద్వారా నిఘా పెట్టామని పేర్కొన్నారు. విజయవాడ వైపు వచ్చే వాహనాలన్నీ క్షుణ్ణంగా తనిఖీ చేస్తామన్నారు.

కార్ ర్యాలీకి అనుమతులు లేవు

హైదరాబాద్‌కు చెందిన ఐటీ ప్రొఫెషనల్స్ ఈ నెల 24న హైదరాబాద్ నుంచి విజయవాడ మీదుగా రాజమండ్రికి కారులో సంఘీభావ యాత్ర పేరుతో ర్యాలీ నిర్వహించనున్నట్లు కొన్ని సామాజిక మాధ్యమాల్లో వస్తున్న సమాచారంపై డీసీపీ స్పందించారు. ఈ ర్యాలీకి ప్రభుత్వం, పోలీసుల నుంచి ఎటువంటి అనుమతులు లేవని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఏపీపీఎస్సీ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించండి


అధికారులతో మాట్లాడుతున్న డీఆర్వో వెంకటరమణ

చిలకలపూడి(మచిలీపట్నం):ఏపీపీఎస్సీ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ తెలిపారు. వివిధ శాఖల అధికారులతో శనివారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. డీఆర్వో మాట్లాడుతూ ఈ నెల 25, 26, 27 తేదీలతో పాటు అక్టోబరు 3 నుంచి 6వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. 4,728 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు జరుగుతాయన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులను గంట ముందుగా అనుమతిస్తారని స్పష్టం చేశారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ గుర్తింపుకార్డును తీసుకురావాలని సూచించారు. సెల్‌ఫోన్లు, కాలిక్యులేటర్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తేవడానికి వీల్లేదని వెల్లడించారు. విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేయాలన్నారు. కలెక్టరేట్ కో–ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ సురేష్, ఆర్టీసీ డిపో మేనేజర్ టి.పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో సిబ్బంది నియామకానికి చర్యలు

కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ జమలపూర్ణమ్మ


గ్రంథాలయాన్ని తనిఖీ చేస్తున్న జమలపూర్ణమ్మ

పమిడిముక్కల: ఉమ్మడి జిల్లాలోని గ్రంథాలయాల్లో 100 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటి నియామకానికి చర్యలు తీసుకుంటున్నామని కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ జమలపూర్ణమ్మ తెలిపారు. అగినపర్రు శాఖా గ్రంథాలయాన్ని శనివారం ఆమె తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. రూమ్‌లను పరిశీలించి, పుస్తకాలకు చెదలు పట్టకుండా చూసుకోవాలని సూచించారు. గ్రంథాలయాన్ని పాఠకులు ఎక్కువమంది ఉపయోగించుకొనేలా చూడాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో 109 గ్రంథాలయాలు ఉన్నాయని, ఇందులో శాశ్వత ఉద్యోగులు 80 మంది, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు 68 మంది ఉన్నారని తెలిపారు. గ్రేడ్–1 లైబ్రరీలైన సత్యనారాయణపురం, ఠాగూర్ గ్రంథాలయంమచిలీపట్నం, మైలవరం, తిరువూరు, కంచికచర్ల, జగ్గయ్యపేట, నూజివీడు శాఖా గ్రంథాలయాలకు ప్రింటర్లు ఇస్తున్నామని పేర్కొన్నారు.

పోలవరం కాల్వలో దూకి యువతి ఆత్మహత్య

చిట్టినగర్(విజయవాడపశ్చిమ):పోలవరం కాల్వలో దూకి యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ మేరకు పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లికి చెందిన ముప్పిడి మేరీ, కొండయ్య భార్యాభర్తలు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. కొండయ్య పదేళ్ల కిందట మృతి చెందాడు. పెద్ద కుమార్తె లక్ష్మీ (19) ఇంటర్ చదువుతూ మధ్యలో మానిసింది. అప్పటి నుంచి వస్త్రలతలో పని చేస్తుంటుంది. శనివారం ఉదయం షాపునకు వెళుతున్నానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరి పోలవరం కాల్వ వద్దకు వచ్చి తల్లికి ఫోన్ చేసింది. తాను కాల్వలో దూకి చనిపోతున్నాని చెప్పడంతో ఆందోళన చెందిన తల్లి బంధువులు, పోలీసులకు సమాచారం అందించింది. ఘటనా స్థలానికి చేరుకునే సరికి కాల్వ ఒడ్డున లక్ష్మీ మృతదేహం నీటిపై తేలుతూ కనిపించింది. పోలీసులు కేసు నమోదు చేయడంతో పాటు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

క్లుప్తంగా

పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు



కృష్ణలంక(విజయవాడతూర్పు): స్థానిక 20వ డివిజన్‌లోని డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో 20, 21 డివిజన్లలోని పారిశుద్ధ్య కార్మికులకు శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి అక్టోబర్ 2 వరకు జరుగుతున్న స్వచ్ఛతా హై సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యాన పారిశుద్ధ్య కార్మికులకు వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్, సర్కిల్–3 జోనల్ కమిషనర్ కృష్ణ, శానిటరీ సూపర్‌వైజర్ సోమరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చవితి ఉత్సవాల్లో అన్నదానం



పటమట, (విజయవాడతూర్పు): పటమటలో ఎలక్ట్రిసిటీ కాలనీ ఎనిమిదో రోడ్డో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యాన వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం కాలనీలో అన్నదానం కార్యక్రమం జరిగింది. పటమట జేడీ నగర్, తోట వారి వీధి, పటమటలంక చేపల మార్కెట్ సమీపంలోని పుట్ట రోడ్డు ప్రాంతాల్లో కాలనీ కమిటీ, ఉత్సవ కమిటీ, ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఎన్ఏసీ కల్యాణ వేదిక చైర్మన్ నల్లూరు అఖిల్ ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమం జరిగింది. పటమట జేడీ నగర్ లో నల్లూరు కాశి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పటమటలంక చేపల మార్కెట్ సమీపంలో జరిగిన అన్నదానలో కార్పొరేటర్ చింతల సాంబయ్య, నల్లూరు అఖిల్ పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ రంగాన్ని కాపాడుకోవాలి



కృష్ణలంక(విజయవాడతూర్పు): ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాల నుంచి జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని కాపాడుకోవడం మనందరి కర్తవ్యమని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.ఉమామహేశ్వరరావు అన్నారు. గవర్నర్‌పేటలోని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యాన శనివారం ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ అద్భుతమైన ప్రభుత్వరంగ ఆర్థిక సంస్థ ఎల్ఐసీ అని పేర్కొన్నారు. ఎల్ఐసీ విజయాలను ప్రచారోద్యమం చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ట్రెజరర్ బి.ఎస్.రవి మాట్లాడుతూ ఇన్సూరెన్స్ రంగం ముందున్న సవాళ్లు అనే అంశాన్ని వివరించారు. సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి జి.తిరుపతయ్య, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఏలూరు జిల్లాలలోని ఎల్ఐసీ కార్యాలయాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థుల చేతుల్లో దేశ భవిత



లబ్బీపేట(విజయవాడతూర్పు): దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, దేశాభ్యున్నతికి మనం మారుతూ సమాజాన్ని మార్చాలని శ్రీహరికోటలోని ఇస్రో సిస్టమ్ రిలయబిలిటీ డెప్యూటీ డైరెక్టర్ పి.సునీల్ అన్నారు. నగరంలోని శారద విద్యాసంస్థల ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం లబ్బీపేటలోని ఎస్ఎస్ కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా జరిగాయి. సునీల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దృఢసంకల్పంతో ఉండాలని సూచించారు. ఉన్నత విద్యతో మహోన్నత పదవులను అధిరోహించాలని సూచించారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అందుబాటులో ఉన్న విద్యావనరులను ఉపయోగించుకోవాలన్నారు.
మానసిక ఒత్తిడికి గురవకుండా లక్ష్యాన్ని సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో శారద విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదాదేవి, చైర్మన్ డాక్టర్ రమేష్‌బాబు, అడ్వయిజర్ ఈఎస్ఆర్‌కే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు హోరెత్తాయి. సుమారు నాలుగు వేల మంది విద్యార్థులు వేడుకల్లో పాల్గొన్నారు.

సమయాన్ని వినియోగించుకుంటే ఉత్తమ ఫలితాలు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు, డీఈఓ రేణుక

గుణదల (విజయవాడ తూర్పు): విద్యార్థులు సమయాన్ని వినియోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక చెప్పారు. విద్యార్థులు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఆంధ్ర లయోల కళాశాల ఆవరణలో శనివారం నేషనల్ సైన్స్ సెమినార్ జిల్లా స్థాయి పోటీలు జరిగాయి. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభావంతులుగా ఎదగాలన్నారు. క్రమశిక్షణ, మంచి నడవడికతో ఉన్నత వ్యక్తులుగా ఎదగాలని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠ్యాంశాలను విశ్లేషణాత్మకంగా అవగతం చేసుకోవాలన్నారు. విద్యార్థులను శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దే బాధ్యత విద్యాసంస్థలపై ఉందన్నారు. ఆ దిశగా ప్రోత్సహించడానికి జిల్లా విద్యా శాఖ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా నేషనల్ సైన్స్ సెమినార్ – 2023 పేరుతో జిల్లా స్థాయి పోటీలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. పోషక విలువలున్న మిల్లెట్స్‌ద్వారా ఆరోగ్యానికి మేలు అంశంపై పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థుల ప్రయోగాలు, పేపర్ ప్రజంటేషన్ ద్వారా పోటీల్లో ఎగ్జిబిట్లను ప్రదర్శించారని అభినందించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ నెల 25వ తేదీ రాష్ట్ర స్థాయి పోటీలు జరగనున్నాయని ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి హుస్సేన్, లయోల కళాశాల అధ్యాపకురాలు శివకుమారి, డాక్టర్ బాల కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

రాధాకృష్ణుల భక్తితత్వం ముక్తిదాయకం


నాట్యాచారిణికి ప్రశంసాపత్రం అందజేస్తున్న నిడుమోలు రమా సత్యనారాయణ

విజయవాడ కల్చరల్: రాధాకృష్ణుల భక్తితత్వం ముక్తిదాయకమని మహానటి సావిత్రి సంక్షేమ సంఘం వ్యవస్థాపకురాలు పరచూరి విజయలక్ష్మి అన్నారు. మహానటి సావిత్రి సాహిత్య సాంస్కృతిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గాంధీనగర్ హనుమంతరాయ గ్రంథాలయంలో శనివారం రాధాకృష్ణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో రాధాకృష్ణుల పాత్ర విశిష్టమైనదని తెలిపారు. విశ్వమాత చారిటబుల్ సంస్థ వ్యవస్థాపకుడు నిడుమోలు రమాసత్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచానికి తొలి గురువును అందించిన ఘనత భారతీయులకే దక్కుతుందన్నారు. జ్యోతిష్య శాస్త్రవేత్త ప్రసూనా రామన్ భారతీయ పురాణాలు కృష్ణతత్వం అంశంగా ప్రసంగించారు. రాధాష్టమి సందర్భంగా ఇస్కాన్ టెంపుల్‌కు చెందిన బాల బాలికలు కృష్ణతత్వం వివరిస్తూ భక్తి గీతాలను, అపర్ణా ప్రసాద్ బృందం సంప్రదాయ కూచిపూడి నృత్యాలను, పోతన భాగవతంలోని పద్యాలను మధురంగా వినిపించారు. నిర్వాహకులు విద్యార్థులకు ప్రశంసా పత్రాలను జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమాలను కళాపీఠం సభ్యురాలు స్వాతి నిర్వహించారు. సంగీత విభావరిలో భాగంగా నగరానికి చెందిన పలువురు గాయనీ గాయకులు భక్తి గీతాలను ఆలపించారు.

జనరంజకంగా షార్ట్‌ఫిల్మ్ పోటీలు



మాట్లాడుతున్న టీఎస్ఎఫ్ఎ గౌరవాధ్యక్షుడు యడ్ల పార్థసారథి

కృష్ణలంక(విజయవాడతూర్పు): గవర్నర్‌పేటలోని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో తెలుగు షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ (టీఎస్ఎఫ్ఎ) ఆధ్వర్యాన 23, 24 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న తెలుగు షార్ట్ ఫిల్మ్ పోటీలు శనివారం జనరంజకంగా ప్రారంభమయ్యాయి. సామాజిక, అభ్యుదయ, ఇతివృత్తం ఉన్న అనేక చిత్రాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. సభలో టీఎస్ఎఫ్ఎ గౌరవాధ్యక్షుడు యడ్ల పార్థసారథి మాట్లాడుతూ అనేక మందికి ఈ పోటీల ద్వారా మంచి అవకాశం కలిగిందన్నారు. డాక్టర్ మాకినేని కిరణ్ మాట్లాడుతూ తెలుగు సినిమాకు విశేష కృషి చేసిన గానగంధర్వుడు ఎస్.పి.బాలసుబ్రమణ్యం వర్ధంతి సందర్భంగా షార్ట్‌ఫిల్మ్ పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. టిఎస్ఎఫ్ఎ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.కె.ఎస్.ఎస్.ప్రసాద్, డి.వి.రాజు మాట్లాడుతూ షార్ట్ ఫిల్మ్ పోటీలకు దాదాపు 70 చిత్రాలు వచ్చాయన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత


మాట్లాడుతున్న యూబీఐ రీజినల్ డెప్యూటీ మేనేజర్ దుర్గాప్రసాద్

కృష్ణలంక(విజయవాడతూర్పు): విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానంపై పట్టుసాధించాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డెప్యూటీ మేనేజర్ దుర్గాప్రసాద్ అన్నారు. గవర్నర్‌పేటలోని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో శనివారం కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఎం.బి.విజ్ఞాన కేంద్రం అనేక మంది పేద విద్యార్థులకు మంచి సహకారాన్ని అందిస్తోందని కొనియాడారు. తాను కూడా లైబ్రరీలో చదువుకుని మేనేజర్ స్థాయికి ఎదగగలిగానన్నారు. ఎం.బి.విజ్ఞాన కేంద్రం ఇన్‌చార్జి తులసీరావు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు అనేక శిక్షణలు ఇవ్వడం ద్వారా వారి అభ్యున్నతికి కేంద్రం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ ఆనందరావు, ఎం.బి.విజ్ఞాన కేంద్రం కంప్యూటర్ విభాగం బాధ్యులు క్రాంతి, రామరాజు, టీచర్ బాలు పాల్గొన్నారు.

యువత లక్ష్యం వైపు సాగాలి


వరప్రసాదరావును సత్కరిస్తున్న నిర్వాహకులు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): నదుల మాదిరిగా యువత లక్ష్యం వైపు సాగాలని ఏపీ భూగర్భ జలవనరుల శాఖ విశ్రాంత సంచాలకుడు అంగద వరప్రసాదరావు చెప్పారు. జల వనరుల పరిరక్షణను యువత బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ప్రపంచ నదుల దినోత్సవం సందర్భంగా సిద్ధార్థ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యాన కళాశాల ఆవరణలోని వెబినార్ హాలులో శనివారం మన నదుల గోస విందాం అనే అంశంపై సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ నదులు తమలోని వ్యర్థాలను తీరం వైపునకు తోసేసినట్లుగానే యువత తమలోని అభద్రతా భావం, ఆత్మన్యూనతను బయటకు పంపేసి అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నారు. కళాశాల డీన్ రాజేష్ సీ జంపాల మాట్లాడుతూ ప్రకృతిని ధ్వంసం చేయకుండా పర్యావరణ సమతుల్యతను పాటించడాన్ని ప్రతిఒక్కరూ అలవరచుకోవాలన్నారు. కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, కళాశాల రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం.మనోరంజని, గోళ్ల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు. సదస్సు అనంతరం వరప్రసాదరావును నిర్వాహకులకు సత్కరించారు.

మహిళలపై వివక్ష, సమానత్వంపై పోటీలు


పోటీల బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ ఆచంట సునీత, అరుణ్‌కుమార్ తదితరులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): సమాజంలో మహిళలపై వివక్ష, సమానత్వం వంటి అంశాలపై అక్టోబరు 12, 13 తేదీల్లో కళాశాల విద్యార్థులు పలు పోటీలను నిర్వహించనున్నట్లు కేవీఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచంట సునీత చెప్పారు. పోటీల పోస్టర్‌ను శనివారం విడుదల చేశారు. సునీత మాట్లాడుతూ సేఫ్ సంస్థ సహకారంతో మహిళాశక్తిని తెలియజేసే విధంగా ఈ పోటీల్లో విజయవాడ పరిసర ప్రాంత విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. లఘునాటకం, నృత్య రూపకం, నాటకం, ఫ్లాష్‌మాబ్, వీధి నాటకాలు, మిమిక్రీ, ఆత్మరక్షణ, వాద–సంవాదం వంటి పలు పోటీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కన్వీనర్ చుక్కపల్లి అరుణ్‌కుమార్, జోత్స్న, ఎ.సుమ, ఎం. శేషారత్నం, ఉషారాణి, ఎం.విజయలక్ష్మి, డాక్టర్ కేఎన్వీ చెంచులక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద మృతిపై కేసు నమోదు

పాయకాపురం(విజయవాడరూరల్): వాంబేకాలనీకి చెందిన కలిశెట్టి సుధాకర్(42) అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్టు నున్న పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు వెల్డర్‌గా పని చేస్తున్న సుధాకర్‌కు 2010లో అనూషతో వివాహమైంది. వారికి ఇద్దరు మగ పిల్లలు. మనస్పర్థల కారణంగా భార్యతో విడిపోయి వాంబేకాలనీలో ఎఫ్ బ్లాక్ –133లో ఉంటున్నాడు. అతని తల్లి రోజూ భోజనం తీసుకెళ్లేది. శనివారం భోజనం తీసుకెళ్లిన తల్లికి సుధాకర్ సీలింగ్ ఫ్యానుకు ఉరివేసుకొన్నాడు. స్థానికుల సహకారంతో అతన్ని కిందకు దింపి చూడగా అప్పటికే మృతి చెందాడు. మృతుని తమ్ముడు అనిల్‌కుమార్ ఫిర్యాదుతో పోలీసులు అనుమానాస్పద మృతి కేసుగా నమోదు చేశారు.

కృత్రిమ మేధస్సుతో వినూత్న మార్పులు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)ను ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రంగాల్లో అనేక మార్పులు రానున్నాయని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల డీన్ ప్రొఫెసర్ ఈదర శ్రీనివాసరెడ్డి చెప్పారు. రాఘవాచారి మీడియా అకాడమీ ఆధ్వర్యంలో డిప్లమో ఇన్ జర్నలిజం కోర్సు చేస్తున్న విద్యార్థులకు, వర్కింగ్ జర్నలిస్టులకు శనివారం ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రసంగ కార్యక్రమం జరిగింది. శ్రీనివాసరెడ్డి.. మాధ్యమాల అవసరాలు–కృత్రిమ మేధ (ఏ.ఐ) అనే అంశంపై మాట్లాడారు. చాట్ జీపీటీ, ఎడోబ్ పోడ్కాస్ట్, హ్యూమ్, క్యాన్‌వాస్, లెక్సికా ఆర్ట్, ప్యారట్, ఇండిజైన్, సెంటిషియా వంటి సాఫ్ట్‌వేర్ టూల్స్‌ను ఉపయోగించుకుని మీడియా రంగంలో సులభంగా విధులను నిర్వహించవచ్చని చెప్పారు. గూగుల్‌లో ఈ టూల్స్‌ను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. ఏ అంశంపైనా పూర్తి సమాచారం కోసం చాట్ జీపీటీని ఉపయోగించి తెల్సుకోవచ్చునన్నారు. అవసరమైన ఫొటోల కోసం లెక్సికా ఆర్ట్ అనే సాఫ్ట్‌వేర్ ద్వారా తీసుకోవచ్చునన్నారు. వాయిస్ రికార్డులోని మాటలను ఏ భాషలోకి అయినా మార్పిడి చేసుకుని టైపింగ్ చేసే టూల్స్ కూడా గూగుల్‌లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ టూల్స్ ఉపయోగించుకుంటే చాలా సులభంగా ఆన్‌లైన్ ఎడిషన్లను నిర్వహించవచ్చునని వివరించారు. ఈ టూల్స్‌పై ప్రత్యేక పుస్తకాన్ని కూడా రూపొందించానని శ్రీనివాసరెడ్డి చెప్పారు. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ టూల్స్ గురించి ప్రాక్టికల్‌గా తెలియజేయడానికి జర్నలిస్టులకు త్వరలో వర్క్‌షాప్‌ను నిర్వహించే ప్రయత్నం చేస్తామన్నారు. జర్నలిజం డిప్లమో కోర్సు చేస్తున్న వారితో పాటుగా వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

ముగిసిన జాతీయ ఫార్మకోవిజిలెన్స్ వారోత్సవాలు


వివిధ పోటీల విజేతలతో డాక్టర్ కంచర్ల సుధాకర్

లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాల ఫార్మకాలజీ విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించిన జాతీయ ఫార్మకోవిజిలెన్స్ వారోత్సవాలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా శనివారం జరిగిన ముగింపు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కంచర్ల సుధాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఫార్మకోవిజిలెన్స్ పరిజ్ఞానం అందరికీ తప్పనిసరి అన్నారు. మందులు వాడితే దుష్ఫలితాలు వస్తే ఏం చేయాలి, ఎవరిని సంప్రదించాలి అనే అంశాలపై అవగాహన ఉండాలన్నారు. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ వి.వెంకటరమణ, ప్రొఫెసర్ డాక్టర్ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

మధురానగర్(విజయవాడసెంట్రల్): గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని అసిస్టెంట్ సీడీపీఓ డి.జోత్స్న సూచించారు. స్థానిక 30వ డివిజన్ కేఎల్‌రావునగర్ అంగన్‌వాడీ సెంటర్‌లో శనివారం పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఆమె గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. పోషకాహారం తీసుకుంటే కలిగే ప్రయోజనాలు తెలియజేశారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వి.విజయ అంగన్‌వాడీ కేంద్రాల్లో లభించే సేవలను తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు లత, రమణమ్మ అతి తక్కువ ఖర్చుతోనే మంచి పోషకవిలువలతో ఆహారాన్ని ఎలా తయారు చేసుకోవచ్చో ప్రయోగాత్మకంగా పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు.

విద్యార్థుల మానసిక ఉల్లాసానికి కార్నివాల్స్


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సంస్థ డైరెక్టర్లు అన్నా నందకిషోర్, శ్రీలక్ష్మి

పటమట(విజయవాడతూర్పు): విద్యార్థుల మానసిక ఉల్లాసానికి, సృజనాత్మకతకు స్టూడెంట్ కార్నివాల్ వంటి కార్యక్రమాలు దోహదపడతాయని శ్రీమేధా విద్యా సంస్థల చైర్మన్ అన్నా నంద కిషోర్ అన్నారు. ఆటోనగర్ ఏటీఏ హాలులో శనివారం జరిగిన స్టూడెంట్ కార్నివాల్‌లో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆటపాటల్లో కూడా రాణించాలని, సీఏ వంటి కోర్సులు అభ్యసించే విద్యార్థులకు ఇవి ఆటవిడుపు కలిగిస్తాయని చెప్పారు. సీఏ, సీఎంఏ ఇంటర్‌లో ప్రతిభ కనబరచి ఆలిండియా ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అవార్డులను అందించారు. అనంతరం అధ్యాపక బృందానికి జ్ఞాపికలు అందించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ శ్రీలక్ష్మి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

280 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు

ఉయ్యూరు: పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద విద్యార్థులకు శనివారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 280 మంది విద్యార్థులను పరీక్షించి 13 మంది విద్యార్థులకు దృష్టి లోపాలు ఉన్నట్లు గుర్తించారు. ఆప్తాలమిక్ ఆఫీసర్ వివి రాజేష్ కుమార్ కంటి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020లో కంటి పరీక్షలు నిర్వహిస్తే ఎక్కువ మంది విద్యార్థుల్లో దృష్టి లోపాలు ఉన్నట్లు గుర్తించామన్నారు.

• నగరంలో జోరు వాన



పటమట/గుణదల(విజయవాడతూర్పు): నగరంలో శనివారం సాయంత్రం జోరువాన కురిసింది. ప్రధాన రోడ్లతోపాటు అంతర్గత రహదారుల్లో కూడా డ్రైనేజీల్లో నీరంతా రోడ్డుపైకి చేరి రాకపోకలకు అసౌకర్యం కలిగించాయి. మహాత్మాగాంధీరోడ్డు, కార్ల్ మార్క్స్‌రోడ్డు, అజిత్‌సింగ్‌నగర్, కృష్ణలంక, పటమట, నిర్మల కాన్వెంట్, లయోల కళాశాల రోడ్డు, మొగల్రాజపురం, విశాలాంధ్ర రోడ్డు, వన్‌టౌన్, బోడెమ్మ హోటల్ సెంటర్, కొత్తపేట, చిట్టినగర్, హనుమాన్‌పేట, సత్యనారాయణపురం, సింగ్‌నగర్, పటమట ప్రాంతాలు నీట మునిగాయి. ఆయా ప్రాంతాల్లో వీఎంసీ ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులు, సిబ్బంది నీరు నిల్వున్నచోట్ల ఎయిర్‌టెక్ యంత్రాలను ఏర్పాటు చేసి రోడ్డుపై నిలిచిన నీటిని తోడేశారు.

సింగ్‌నగర్ స్టేషన్‌లో సీపీ


సీఐ గురుప్రకాష్‌కు జీఎస్ఈ సర్టిఫికెట్‌ను అందిస్తున్న సీపీ టీకే రాణా, పక్కన ఏసీపీ రవికాంత్

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్‌ను ఎన్టీఆర్ జిల్లా కమిషనర్ టీకే రాణా శనివారం ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించి, కొన్ని కేసులను పరిష్కరించడానికి పోలీసు అధికారులకు సూచనలు చేశారు. దిశ యాప్‌ను వినియోగించేలా మహిళా పోలీసులు మరింత కృషి చేయాలన్నారు. పోలీసులు మెయింటెన్ చేసే రిసెప్షన్, జీడీ ఎంట్రీ తదితర రికార్డులను పరిశీలించారు. సైబర్ నేరాల విషయంలో ప్రభుత్వం చేస్తున్న సూచనలను పాటించాలని, శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యమివ్వాలని ఆదేశించారు. పోలీసులు అంకితభావంతో విధులను నిర్వర్తించాలన్నారు. లా అండ్ ఆర్డర్, నేరాల నివారణ వ్యూహాలపై సిబ్బందితో చర్చించారు. స్టేషన్ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసి, సీఐ గురుప్రకాష్‌కు జీఎస్ఈ(గుడ్‌సర్వీస్‌ఎంట్రీ) సర్టిఫికెట్‌ను అందజేశారు. నార్త్ జోన్ ఏసీపీ రవికాంత్ పాల్గొన్నారు.

చోరీ సొత్తు స్వాధీనం

ఇద్దరి అరెస్ట్

పటమట(విజయవాడతూర్పు): చోరీ చేసిన బంగారు ఆభరణాలను శుక్రవారం పటమట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గొలుసు దొంగతనాలు చేసే ఇద్దరిని అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వించిపేటకు చెందిన కుమరాపు వెంకట సాయి, రామకురి రవి కుమార్ వ్యసనాలకు బానిసై డబ్బు కోసం గొలుసు దొంగతనాలు చేస్తున్నారు. వీరి లక్ష్యం ఒంటరిగా వెళ్లే మహిళలు. అదీ వర్షం పడుతున్న సమయంలో మాత్రమే వీళ్లు గొలుసు దొంగతనాలు చేస్తారు. గత నెలలో పటమట పీఎస్ పరిధిలోని తంగెళ్లమూడి వారి వీధిలో, భవానీపురం ఏరియాల్లో మొత్తం 4 చైన్ స్నాచింగ్‌లు చేశారు. బాధితుల ఫిర్యాదులతో అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులను పోలీసులు విచారణ చేశారు. వారికి వచ్చిన సమాచారంతో పటమట సీఐ కాశీవిశ్వనాథ్ వన్‌టౌన్ శివాలయం వీధిలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేశారు. వారి నుంచి మొత్తం సుమారు రూ.4.50 లక్షల విలువైన 89 గ్రాముల బంగారు ఆభరణాలు (చోరీ సొత్తు)ను, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేశారు. దొంగలను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినందుకు సిటీ పోలీస్ కమిషనర్ టీకే రాణా కాశీవిశ్వనాథ్‌కు రివార్డును అందించారు.

చట్టాలపై అవగాహన పెంచుకోండి

నాలుగో అదనపు సీనియర్ సివిల్ జడ్జి రాజారామ్


సదస్సులో మాట్లాడుతున్న నాలుగో అదనపు సీనియర్ సివిల్ జడ్జి రాజారామ్

మధురానగర్(విజయవాడసెంట్రల్): విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని, మండల న్యాయసేవాధికార సంస్థ సేవలను వినియోగించుకోవాలని నాలుగో అదనపు సీనియర్ సివిల్ జడ్జి రాజారామ్ సూచించారు. ముత్యాలంపాడు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు నగరపాలక సంస్థ పాఠశాలలో శనివారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యాన న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ చట్టాలను ఎలా వినియోగించుకోవాలో తెలిపారు. న్యాయసేవాధికార సంస్థ ద్వారా ప్రజలు ఉచితంగా న్యాయవాదిని నియమించుకోవచ్చని, ప్రీ లిటిగేషన్ కేసుల ద్వారా న్యాయం పొందవచ్చన్నారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలను న్యాయమూర్తి నివృత్తి చేశారు. సమితి అధ్యక్షుడు ఇ.కృష్ణప్రసాద్, న్యాయవాది రాము తదితరులు పాల్గొన్నారు.

వైరల్ జ్వరాలపై అప్రమత్తం


శానిటరీ సిబ్బందితో గ్యాంగ్‌వర్క్ చేయిస్తున్న కార్పొరేటర్ షాహినాసుల్తానా

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడ సెంట్రల్): వైరల్ జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి వైద్య పరీక్షలు చేయించుకోవాలని 59వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ షాహినా సుల్తానా హఫీజుల్లా సూచించారు. ఎంకే బేక్ స్కూల్ పరిసర ప్రాంతాల్లోని 23,24,25 బ్లాక్‌లలో శనివారం ఆమె పర్యటించారు. పారిశుద్ధ్య నిర్వహణ మెరుగు పరచి పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ వందనంబాబు, సచివాలయ శానిటరీ సెక్రటరీలను ఆదేశించారు. ఆయా బ్లాక్‌లలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి గ్యాంగ్ వర్క్ ద్వారా డ్రెయినేజీ సమస్యలను పరిష్కరించారు. కాలువల్లో చెత్త వేయొద్దని, ఎప్పటికప్పుడు కాలువలు కదిలేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై కూడా ఉందని సూచించారు. మలేరియా విభాగం అధికారులతో మాట్లాడి యాంటీ లార్వా ఆపరేషన్ చేపట్టారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాల్లో ప్రభుత్వం అన్ని వసతులు కల్పించిందని ప్రజలు వీటిని వినియోగించుకోవాలని సూచించారు.

క్లుప్తంగా...

టీడీపీ రిలే దీక్షలో జై జగన్.. అంటూ నినాదాలు

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలో శనివారం టీడీపీ నేతలు చేపట్టిన నిరహార దీక్షలో జై జగన్ అంటూ నినాదాలు వినిపించాయి. చంద్రబాబు రిమాండ్‌లో ఉండటంతో ఆయన త్వరగా బయటకు రావాలని చిత్తూరులో ఆ పార్టీ నాయకులు రిలే దీక్షలు చేపట్టారు. ఇందులో జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ సతీమణి మోహనకుమారి ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ ప్రసంగం చివర్లో జై జగన్.. అంటూ నినదించారు. సామాజిక మాధ్యమాల్లో ఈ వీడియో పెద్ద ఎత్తున ట్రోల్ అవుతోంది. తాను పొరపాటున జై జగన్.. అన్నట్టు ఆమె మరో వీడియోను పోస్ట్ చేశారు.

రేపు పారిశుధ్య కార్మికులకు సత్కారం

సాక్షి, అమరావతి: పట్టణాలు, గ్రామాల పారిశుధ్య నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తున్న కార్మికుల సేవలు వెలకట్టలేనివని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ గంధం చంద్రుడు పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికులు సమాజానికి చేస్తోన్న సేవలను గౌరవించేందుకు వారిని సత్కరించనున్నట్లు శనివారం తెలిపారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, పురపాలక పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం (25న) సత్కరించనున్నట్లు వెల్లడించారు. తాడేపల్లిలోని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి కమిషనర్ కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో జిల్లాకు ఇద్దరు చొప్పున ఎంపిక చేసిన సఫాయి కార్మికులతో బాటు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ నుంచి లక్ష జనాభా పైబడిన 32 యూఎల్బీల నుంచి ఒక్కరి చొప్పున సన్మానించనున్నట్లు వివరించారు.

సెక్స్ వర్కర్ల బిడ్డల చదువుకు ప్రభుత్వ ప్రోత్సాహం

వర్క్‌షాప్‌లో రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ అప్పారావు



మాట్లాడుతున్న అప్పారావు

సాక్షి, అమరావతి: అందరు బాలల మాదిరిగానే సెక్స్ వర్కర్ల పిల్లలు కూడా ఎటువంటి వివక్షకు గురికాకుండా ఉన్నత విద్యను అభ్యసించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు స్పష్టం చేశారు. విజయవాడలోని హోటల్ స్వర్ణ ప్యాలెస్‌లో హెల్ప్ సంస్థ, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సంయుక్తంగా రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ సెక్స్ బాధితుల పిల్లలు కొందరు సెక్స్ వృత్తిలోకి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఈ పరిస్థితులను సమీక్షించేందుకు హెల్ప్ సంస్థ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సహకారంతో రెండవ తరం పిల్లలపై సర్వే చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ నివేదిక వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి సెక్స్ వర్కర్ల పిల్లలకు ప్రభుత్వ పథకాలు అన్నీ అందేలా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల కమిషన్ సభ్యులు ఆదిలక్ష్మి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సోషల్ వర్క్ డిపార్ట్ ఇన్‌చార్జి సరస్వతి అయ్యర్, హెల్ప్ సంస్థ కార్యదర్శి రామ్మోహన్ నిమ్మరాజు, విముక్తి అధ్యక్షులు అపూర్వ తదితరులు పాల్గొన్నారు.

• తెలంగాణ

ఎన్నికలకు సర్వం సిద్ధం

సాక్షి, హైదరాబాద్: ప్రకారం తెలంగాణ శాసనసభ ఎన్నికల నిర్వహణకు సర్వసన్నద్ధంగా ఉన్నామని, ఇందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) వికాస్‌రాజ్ తెలిపారు. గత మే 23 నుంచి ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రారంభించామని, మరో వారం రోజుల్లో తుది జాబితాను ప్రకటిస్తామని వెల్లడించారు. ఈవీఎంలన్నింటికీ ప్రాథమిక స్థాయి తనిఖీలతోపాటు అన్ని జిల్లాల్లో ఎన్నికల శిక్షణ కార్యక్రమాలను సైతం పూర్తి చేశామన్నారు. శాసనసభ ఎన్నికల కవరేజీ కోసం బీఆర్‌కేఆర్ భవన్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా కేంద్రాన్ని ఆయన శనివారం ప్రారంభించి విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించిన వెంటనే రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్వీకరించి పరిశీలిస్తారని, బ్యాలెట్ పత్రాల ముద్రణ తర్వాత ఈవీఎంలకు ద్వితీయస్థాయి తనిఖీలను నిర్వహిస్తారని చెప్పారు.

పాలమూరు బీజేపీ సభకు ప్రధాని మోదీ

సాక్షి, హైదరాబాద్: 'ఎన్నికల శంఖారావ సభ'తో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఎన్నికల ప్రచారానికి ఆ పార్టీ అగ్రనేత, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శ్రీకారం చుట్టనున్నారు. అక్టోబర్ 1 మధ్యాహ్నం 12 గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ ఐటీఐ గ్రౌండ్స్‌లో నిర్వహించే భారీ బహిరంగసభతో మోదీ ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నారు. రాష్ట్రంలో ఎన్నికల ఎజెండాను సెట్ చేసే విధంగా మోదీ సభ జరుగుతుందని బీజేపీ వారంటున్నారు. మళ్లీ వెంటనే అక్టోబర్ 3నే నిజామాబాద్‌కు మోదీ రానున్నట్టు పార్టీవర్గాల సమాచారం. ఈ సందర్భంగా అక్కడ రోడ్ షో లేదా బహిరంగసభ నిర్వహించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది.

'స్కిల్' స్కామ్ మీ బాబు నిర్వాకమే


- నకిలీ ఒప్పందంతో రూ.371 కోట్లు కొల్లగొట్టడం నిజం కాదా రామోజీ?
- ఆ ఒప్పందంతో సంబంధం లేదని సీమెన్స్ స్పష్టం చేయడం తెలీదా?
- ఏకంగా న్యాయస్థానంలో 164 సీఆర్‌పీసీ కింద వాంగ్మూలం
- స్కిల్ స్కామ్‌లో అవినీతిని నిగ్గు తేల్చిన ఈడీ
- నలుగురి అరెస్ట్.. డిజైన్‌టెక్ ఆస్తుల జప్తు
- పచ్చ ముఠా కుట్రను వెల్లడించిన సీమెన్స్ ప్రస్తుత ఎండీ మాథ్యూ థామస్
- ఆయన వాంగ్మూలాన్ని వక్రీకరిస్తూ కట్టుకథలు దుర్మార్గం కాదా?
- కుంభకోణాన్ని కప్పిపుచ్చేందుకు తలతిక్క ప్రశ్నలా?
- వాటికి దీటైన సమాధానాలు ఇచ్చిన ప్రభుత్వం

సాక్షి, అమరావతి: ఈనాడు రామోజీరావు ఎన్ని కట్టుకథలు చెబుతున్నా 'స్కిల్' కుంభకోణంలో చంద్రబాబు అవినీతి బండారాన్ని మాత్రం దాచలేకపోతున్నారు. అయ్యో.. అయ్యో మా చంద్రబాబు ఎలాంటి అవినీతి చేయలేదు.. అదిగో జీవో.. ఇదిగో సీమెన్స్ ఒప్పందం.. అంటూ రామోజీ రోజూ పేజీలకు పేజీలు అభూతకల్పనలు ప్రచురిస్తున్నా ఈ కుంభకోణంలో అవినీతి దాగడం లేదు. సీఐడీనే కాదు.. కేంద్ర ప్రభుత్వ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), జీఎస్టీ విభాగాలు కూడా టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీఎస్ఎస్‌డీసీ)లో అవినీతి బాగోతాన్ని ఆధారాలతోసహా బట్టబయలు చేశాయి. సీమెన్స్ కంపెనీకి తెలియకుండా చంద్రబాబు, ఆయన ముఠా ఏపీఎస్ఎస్‌డీసీ ప్రాజెక్ట్ పేరిట నిధులు కొల్లగొట్టారని ఆధారాలతోసహా వెలికి తీశాయి. మరోవైపు అసలు ఈ ప్రాజెక్ట్ గురించే తమకు తెలియదని సీమెన్స్ కంపెనీ పదే పదే స్పష్టం చేస్తున్నా, ఏకంగా న్యాయస్థానంలో వాంగ్మూలం ఇచ్చినా.. రామోజీరావు మాత్రం ససేమిరా అంటున్నారు. అదేమీ కుదరదు.. 'మా ఈనాడే న్యాయస్థానం.. నేనే న్యాయమూర్తి' అన్నట్లు తిమ్మిని బమ్మిని చేయాలని యత్నిస్తుండటం దిగజారుడు పాత్రికేయానికి నిదర్శనం. చంద్రబాబు కోసం జారేందుకు ఇక మెట్లే లేవు.. వదిలేసేందుకు ప్రమాణాలే లేవన్నట్టుగా ఈనాడు మరోసారి అవాస్తవ కథనాన్ని ప్రచురించి ప్రజల్ని మోసగించేందుకు యత్నించింది. అందుకే అసలు వాస్తవాలు మరోసారి..

ఒప్పందం గురించి మాకు తెలీదు: సీమెన్స్ చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఏపీఎస్ఎస్‌డీసీ ప్రాజెక్ట్ గురించి అసలు తమకు తెలియదని జర్మనీలోని సీమెన్స్ ప్రధాన కార్యాలయం విస్పష్టంగా ప్రకటించింది. ఈ మేరకు ఏపీఎస్ఎస్‌డీసీకి ఈ మెయిల్ ద్వారా తెలియజేయడంతోపాటు న్యాయస్థానంలో సెక్షన్ 164 కింద వాంగ్మూలం కూడా ఇచ్చింది. న్యాయస్థానంలో వాంగ్మూలం ఇవ్వడం కంటే స్పష్టమైన, సాధికారికమైన సాక్ష్యం మరొకటి ఉండదు. అయినా సరే చంద్రబాబు కుదుర్చుకున్న నకిలీ ప్రాజెక్ట్ సరైందేనని నమ్మించేందుకు ఈనాడు పత్రిక పడరాని పాట్లు పడుతోంది. ఏపీ సీఐడీతోపాటు కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ కూడా స్కిల్ స్కామ్‌పై విచారణ చేస్తోంది. షెల్ కంపెనీల ద్వారా నిధులు మళ్లించారని నిర్ధారించి, ఈ కుంభకోణంలో చంద్రబాబు ముఠా సభ్యులైన సీమెన్స్ ఇండియా ఎండీగా వ్యవహరించిన సుమన్ బోస్ (ఆయన అవినీతి వ్యవహారంపై విచారించి సీమెన్స్ కంపెనీ ఆయన్ను తొలగించింది), డిజైన్‌టెక్ కంపెనీ ఎండీ వికాస్ వినాయక్ కన్వేల్కర్‌లతోపాటు నలుగురిని అరెస్ట్ చేసింది. వారికి న్యాయస్థానం రిమాండ్ విధించింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా సీమెన్స్ ఇండియా కంపెనీ ప్రస్తుత ఎండీ మాథ్యూ థామస్ ఈడీకి వాంగ్మూలం ఇచ్చారు. ఆ వాంగ్మూలం ఆధారంగానే డిజైన్‌టెక్ కంపెనీకి చెందిన రూ.32.31 కోట్ల బ్యాంకు ఖాతాలను ఈడీ అటాచ్ చేసింది. అందుకోసం జారీ చేసిన 'ప్రొవిజనల్ ఆర్డర్ ఆఫ్ అటాచ్‌మెంట్'లో మాథ్యూ థామస్ వాంగ్మూలాన్ని ఈడీ సవివరంగా పేర్కొంది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని.. అప్పటి సీమెన్స్ ఇండియా ఎండీగా ఉన్న సుమన్ బోస్ కుమ్మక్కు అయ్యారని కూడా ఆయన స్పష్టం చేశారు. కానీ ఆయన చెప్పిన విషయాలను వెల్లడించకుండా.. చంద్రబాబుకు అనుకూలంగా వక్రీకరిస్తూ ఈనాడు ప్రజలను మోసగించేందుకు యత్నించింది. ఏపీఎస్ఎస్‌డీసీ ప్రాజెక్ట్ అంతా సవ్యంగానే సాగిందని అవాస్తవాన్ని ప్రచురించింది. టీడీపీ ప్రభుత్వం తమ కంపెనీ పేరిట కుదుర్చుకున్న ఒప్పందం నకిలీదని, తమకు అసలు ఆ ఒప్పందం గురించి తెలియదని మాథ్యూ థామస్ స్పష్టం చేశారు. కాదు.. కాదు.. అది అసలైన ఒప్పందమే అని నమ్మించేందుకు ఈనాడు తనకు అలవాటైన రీతిలో దిగజారుడు పాత్రికేయాన్ని మరోసారి ప్రదర్శించింది.

అది నకిలీ ఒప్పందం

ఓ హోల్‌సేలర్‌కు, డిస్ట్రిబ్యూటర్‌కు ఉన్న వ్యాపార లావాదేవీని ఏకంగా ఏపీఎస్ఎస్‌డీసీ ప్రాజెక్ట్ ఒప్పందంగా భ్రమింపజేసేందుకు ఈనాడు పడరాని పాట్లు పడింది. ప్రజాధనాన్ని కొల్లగొట్టేందుకు ఈ కుంభకోణం సూత్రధారి చంద్రబాబు పన్నిన పన్నాగంలో పాత్రధారైన సుమన్ బోస్ అందుకోసం తీసుకువచ్చిన డిస్ట్రిబ్యూటరే డిజైన్‌టెక్ కంపెనీ. అందుకే ఈ కేసులో సుమన్‌బోస్‌తోపాటు డిజైన్‌టెక్ ఎండీ వికాస్ వినాయక్ కన్వేల్కర్‌ను సీఐడీతోపాటు ఈడీ కూడా అరెస్ట్ చేసింది. ఈ కేసులో వారిద్దరినీ



అరెస్ట్ చేశారన్న వాస్తవాన్ని ఈనాడు తన వార్తా కథనంలో ఎక్కడా ప్రస్తావించ లేదు. అటువంటి సుమన్‌బోస్, వికాస్ కన్వేల్కర్ సృష్టించిన నకిలీ ఒప్పందాన్ని అసలైన ఒప్పందంగా నమ్మించేందుకు ఈనాడు కుయుక్తి పన్నడం విస్మయ పరుస్తోంది.

'గ్రాంట్ ఇన్ ఎయిడ్' విధానమే లేదు

అసలు గ్రాంట్ ఇన్ ఎయిడ్ (ఆర్థిక సహాయం) అన్న విధానమే సీమెన్స్ కంపెనీ ఏనాడూ అనుసరించలేదని కూడా మాథ్యూ థామస్ స్పష్టం చేశారు. ఐఐటీ, ఎన్ఐటీ వంటి సంస్థలకు కూడా గ్రాంట్ ఇన్‌ఎయిడ్ ఏనాడూ ఇవ్వలేదన్నారు. కానీ తమ కంపెనీకి తెలియకుండా సుమన్ బోస్ అప్పటి చంద్రబాబు ప్రభుత్వంతో కుమ్మక్కై, గ్రాంట్ ఇన్ ఎయిడ్ వస్తుందని నకిలీ ఒప్పందం సృష్టించారని చెప్పారు. అంటే టెండర్ల ప్రక్రియ లేకుండా ఏకపక్షంగా నిధులు కొల్లగొట్టేందుకే చంద్రబాబు ముఠా ఈ కుతంత్రానికి పాల్పడింది. ఇక ఈ ప్రాజెక్ట్ కింద బిల్లుల చెల్లింపునకు సమర్పించిన ఇన్వాయిస్‌లు కూడా తమ కంపెనీవి కావని, అవి నకిలీవని మాథ్యూ థామస్ స్పష్టం చేశారు. సీమెన్స్ కంపెనీ సహజంగా అనుసరించే పద్ధతుల్లో ఇన్వాయిస్‌లు లేవని, సాఫ్ట్‌వేర్ వారీగా, హార్డ్‌వేర్ వారీగా రేటు ఎంత.. ఎంత డిస్కౌంట్ ఇచ్చారు.. అనే విషయాలే లేవన్నారు. అంటే సీమెన్స్ కంపెనీ పేరిట సృష్టించినవి నకిలీ ఇన్వాయిస్‌లేనన్నది స్పష్టమైందన్నారు. ఆయన చెప్పిన అంశాలను ఈనాడు ప్రచురించకుండా చంద్రబాబు అవినీతికి ముసుగు వేసేలా వక్రీకరించి తన క్షుద్ర పాత్రికేయాన్ని ప్రదర్శించింది.

ఆ షెల్ కంపెనీలతో సీమెన్స్‌కు సంబంధం లేదు

నిధులు కొల్లగొట్టేందుకు 'నాలెడ్జ్ పోడియం సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్' అనే సంస్థను కూడా సుమన్ బోస్ తెరపైకి తెచ్చారని మాథ్యూ థామస్ చెప్పారు. సీమెన్స్ కంపెనీ ఏనాడు ఆ కంపెనీతో వ్యాపార కార్యకలాపాలు నిర్వహించలేదని తెలిపారు. కానీ ఆ కంపెనీని వెండార్‌గా చూపించారని.. ఆ కంపెనీ ద్వారా పరికరాలు సరఫరా చేసినట్టు రికార్డుల్లో నమోదు చేసి, సుమన్ బోస్ అక్రమాలకు పాల్పడ్డారని వివరించారు. ఆ విషయం సీమెన్స్ కంపెనీ అంతర్గత విచారణలో కూడా వెల్లడైందన్నారు. నాలెడ్జ్ పోడియం సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీతోపాటు టాలెంట్ ఎడ్జ్ అలైడ్ కంప్యూటర్స్ ఇంటర్నేషనల్ ఏసియా లిమిటెడ్, స్కిలర్ ఎంటర్‌ప్రైజస్, డిజైన్ టెక్ కంపెనీలకు చెందిన యాజమానులతో సుమన్‌బోస్ కుమ్మక్కయ్యారని తమ విచారణలో నిగ్గు తేలిందని మాథ్యూ థామస్ తన వాంగ్మూలంలో పేర్కొన్నారు. సుమన్‌బోస్, వికాస్ వినాయక్ కన్వేల్కర్, ముకుల్ చంద్ర అగర్వాల్ ఒక వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసుకుని ఈ అక్రమాలకు పాల్పడ్డారని తాము గుర్తించామన్నారు. నిధులు అక్రమంగా మళ్లింపులో సాధనంగా వ్యవహరించిన ఫిష్ హాస్పిటాలిటీ, యాక్సస్ స్మార్ట్ కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, యాక్స్ స్మార్ట్ హెల్త్ ప్రైవేట్ లిమిటెడ్, గోఫార్ అడ్వైర్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్, అప్‌టస్ హెల్త్‌కేర్ లిమిటెడ్, బెస్ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలతో సీమెన్స్ కంపెనీ ఏనాడూ ఎలాంటి లావాదేవీలను నిర్వహించలేదని మాథ్యూ థామస్ స్పష్టం చేశారు. సుమన్ బోస్ తన స్వార్థం కోసం అప్పటి టీడీపీ ప్రభుత్వంతో కుమ్మక్కయ్యారని విచారణలో ఆధారాలతో సహా నిర్ధారణ అయ్యిందన్నారు. కానీ ఈనాడు పత్రిక ఆ విషయాలను ఎక్కడా ప్రచురించకపోవడం రామోజీరావు కుట్రపూరిత వైఖరికి నిదర్శనం.

సీఐటీడీ మదింపే లేదు

ఏపీఎస్ఎస్‌డీసీ కుంభకోణంలో తమ అధినేత చంద్రబాబు అడ్డంగా దొరికిపోయి రిమాండ్ ఖైదీగా ఉండటంతో టీడీపీకి దిక్కుతోచడం లేదు. అందుకే కుంభకోణాన్ని కప్పిపుచ్చేందుకు ఆ పార్టీ నేతలు పడరాని పాట్లు పడుతున్నారు. సీఐటీడీ మదింపు నివేదిక ఇచ్చిందంటూ అవాస్తవాలు ప్రచారంలోకి తెస్తున్నారు. టీడీపీ నేతలు, పచ్చ మీడియా లేవనెత్తిన రెండు ప్రశ్నలకు ప్రభుత్వం దీటుగా సమాధానం ఇచ్చింది.

ప్రశ్న 1: ప్రతిష్టాత్మక కేంద్ర సంస్థ సీఐడీటీ కన్నా, ప్రైవేట్ సంస్థే ముద్దా.. సీఐడీటీ నివేదికను పరిగణనలోకి తీసుకోరా.. ఒక్కో క్లస్టర్‌కు రూ.559 కోట్లుగా సీఐటీడీ ఇచ్చిన నివేదికను ఎందుకు పట్టించుకోలేదు?

వాస్తవం : స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు కుంభకోణం కోసం చంద్రబాబు, ఆయన ముఠా సీఐటీడీ సంస్థను వాడుకున్నారు. వాస్తవంగా ఆ ప్రాజెక్ట్‌పై సీఐడీటీ ఎలాంటి మదింపు నివేదిక ఇవ్వనే లేదు. ఆ ప్రాజెక్ట్‌ను కనీసం పరిశీలించనూ లేదు. ఆ ప్రాజెక్ట్ పేరిట నిబంధనలకు విరుద్ధంగా రూ.371 కోట్లు మంజూరు చేసిన తర్వాత ఆ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబు ముఠా పన్నిన పన్నాగంతో సీఐడీటీ పేరిట మదింపు నివేదికను తెరపైకి తెచ్చారు. ఈ అంశంలో అసలు వాస్తవాలను సీఐటీడీ సంస్థే వెల్లడించింది. 'టీడీపీ ప్రభుత్వంలో ఏపీఎస్ఎస్‌డీసీ అధికారులు, డిజైన్ టెక్ ప్రతినిధులు 2015 డిసెంబర్ 18న ఓ ప్రాజెక్ట్ నివేదిక కాపీని తీసుకువచ్చి సీఐటీడీ సంస్థను పరిశీలించమని కోరారు. ఆ కాగితాలను చూసి తాము అంచనా నివేదిక ఇచ్చాం. తాము ఇచ్చింది మదింపు నివేదిక కాదు.. కేవలం పరిశీలన పత్రమే. అంతేగానీ అసలు ఆ ప్రాజెక్ట్ వాస్తవంగా ఉందా లేదా అన్నది మేము క్షేత్ర స్థాయిలో పరిశీలించలేదు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి సాఫ్ట్‌వేర్, పరికరాలు, మౌలిక వసతుల విలువను అంచనా వేసి నివేదిక ఇస్తే అది మదింపు నివేదిక అవుతుంది. కానీ మేము ఇటువంటి మదింపు నివేదిక ఇవ్వలేదు. మా పేరుతో ప్రచారంలో ఉన్న మదింపు నివేదికతో మాకు సంబంధం లేదు' అని తేల్చి చెప్పింది. కేవలం ప్రతిపాదనలు చూసి నివేదిక ఇవ్వడం అంటే 'డీపీఆర్' ఇవ్వడం లాంటిదే. ఇక వారి వద్దకు పత్రాలు తీసుకువచ్చే నాటికే అంటే 2015 డిసెంబర్ 18కే ఆ ప్రాజెక్ట్ వ్యయంలో ప్రభుత్వ వాటా 10 శాతం అంటే రూ.337 కోట్లను డిజైన్‌టెక్ కంపెనీకి ప్రభుత్వం చెల్లించేసిందని కూడా సీఐడీటీ తెలిపింది. కాబట్టి తమ నివేదిక ఆధారంగానే నిధులు చెల్లించారన్నది పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేసింది. మరి అది నిబంధనలకు విరుద్ధమే కదా రామోజీ?

ప్రశ్న 2: 2.13 లక్షల మంది సీమెన్స్ ప్రాజెక్టు ద్వారా శిక్షణ పొందారు.. 80 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి..

వాస్తవం : అసలు సీమెన్స్ కంపెని తమకు ఆ ఒప్పందమే తెలియదు.. ఆ ప్రాజెక్ట్ గురించే తెలీదు అని స్పష్టం చేసింది. ప్రాజెక్ట్ వ్యయంలో 90 శాతం నిధులను సమకూర్చే గ్రాంట్ ఇన్ ఎయిడ్ అనే విధానమే తమ వద్ద లేదని కూడా కుండబద్దలు కొట్టింది. తమ అంతర్గత విచారణలో కూడా ఆ అంశం నిర్ధారణ అయ్యిందని చెప్పింది. ఈ మేరకు న్యాయస్థానంలో సీఆర్‌పీసీ సెక్షన్ 164 కింద వాంగ్మూలం ఇచ్చింది. ఇలాంటి సీమెన్స్ కంపెనీ 90 శాతం నిధులు సమకూర్చేందుకు ఒప్పదం చేసుకున్నామని టీడీపీ చెబుతుండటం పూర్తిగా అవాస్తవం. ఆ ప్రాజెక్ట్ అన్నదే లేనప్పుడు.. 2 లక్షల మందికి ఎలా శిక్షణ ఇస్తారు? ఇలా చెప్పడం ప్రజలను మోసగించడమే. ఆ ప్రాజెక్ట్ కింద శిక్షణ పొందని విద్యార్థులను శిక్షణ పొందినట్టుగా.. బీటెక్ అర్హతతో విద్యార్థులు తాము చదువుకున్న ఇంజినీరింగ్ కాలేజీల్లో క్యాంపస్ రిక్రూట్‌మెంట్ కింద ఉద్యోగాలు పొందిన వారిని ఈ ప్రాజెక్ట్ కింద ఉద్యోగాలు వచ్చినట్టుగా నమ్మించేందుకు టీడీపీ కుట్ర పన్నుతోంది.

మద్యం విక్రయాలపై దుష్ప్రచారం

- ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్న రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి
- మద్యం విక్రయాల్లో అక్రమాలు అంటూ నరసాపురంలో ప్రచారం
- విశాఖ కేజీహెచ్‌లో మద్యం బాధితులు ఎక్కువగా ఉన్నారంటూ అబద్ధాలు
- ఆమె తీరుపై విస్మయం వ్యక్తం చేస్తున్న సొంత పార్టీ నేతలు
- మద్యం విక్రయాల్లో అక్రమాలు లేవంటూ బెవరేజస్ కార్పొరేషన్ స్పష్టీకరణ
- కేజీహెచ్‌లో ఆమె అబద్ధాలపై.. 'సాక్షి' పరిశీలనలో వెల్లడైన అసలు నిజాలు



సాక్షి, అమరావతి/మహారాణిపేట(విశాఖ దక్షిణ)/ఎంవీపీకాలనీ (విశాఖ తూర్పు): మద్యం విక్రయాల్లో చెల్లింపులు సక్రమంగా లేవంటూ ఒక చోట ప్రచారం.. మద్యం అమ్మకాల వల్లే ప్రజల ఆరోగ్యం చెడిపోతోందంటూ మరోచోట విమర్శలు.. ఇదీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తీరు. రాష్ట్ర ప్రభుత్వంపై దుష్ప్రచారమే లక్ష్యంగా ఆమె విమర్శల తీరు ఉందని ఆపార్టీ నేతలే విస్మయం వ్యక్తం చేస్తున్నారు. గురువారం నరసాపురంలో ఓ ప్రభుత్వం మద్యం దుకాణానికి వెళ్లి పురందేశ్వరి హడావుడి చేశారు. అక్కడ ఆమె చేసిన దుష్ప్రచారాన్ని రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ గట్టిగా తిప్పికొట్టింది. నరసాపురం మద్యం దుకాణంలో రూ. లక్ష మద్యం అమ్మకాలు జరిగినా కౌంటర్లో కేవలం రూ. 700 బిల్లు మాత్రమే చూపిస్తున్నారని ఆమె అసత్య ఆరోపణలు చేశారు. అయితే ఆ మద్యం దుకాణంలో గురువారం రూ. 2,60,330 విలువైన మద్యాన్ని విక్రయించి ఆమేరకు ఖజానాకు జమ చేసినట్టు బెవరేజెస్ కార్పొరేషన్ ఆధారాలతో సహా శనివారం ఓ ప్రకటనలో వెల్లడించింది. దీనికి



నరసాపురంలో మద్యం దుకాణంలో మద్యం అమ్మకాల చలానా

సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. పురందేశ్వరి నరసాపురంలోని ప్రభుత్వ మద్యం దుకాణానికి వెళ్లి అక్కడ ఉన్న సిబ్బందిని ఆ రోజు ఎంత విలువైన మద్యాన్ని విక్రయించారని ప్రశ్నించారు. అందుకు ఆ సిబ్బంది రూ. లక్షకు పైగా మద్యాన్ని విక్రయించినట్టు తెలిపారు. ఆ దుకాణంలో అప్పటికి డిజిటల్ చెల్లింపులు రూ. 700 మేరకు జరిగాయి. అదే విషయాన్ని సిబ్బంది చెప్పారు. ఆ విషయాన్ని పురందేశ్వరి వక్రీకరిస్తూ రూ. లక్షకుపైగా మద్యం అమ్మినప్పటికీ కేవలం రూ. 700 మాత్రమే రికార్డుల్లో చూపిస్తున్నారని నిరాధార ఆరోపణలు చేశారు. ఆ మద్యం దుకాణంలో నగదు, డిజిటల్ చెల్లింపులు కలిపి గురువారం మొత్తం రూ. 2,60,330 విలువైన మద్యం విక్రయానికి సంబంధించి శనివారం చలానా తీయడం ద్వారా రాష్ట్ర బెవరేజస్ కార్పొరేషన్ ఆ మొత్తాన్ని ఖజానాలో జమ చేసింది. ఆ చలానా కాపీని కూడా మీడియాకు విడుదల చేసింది. దాంతో పురందేశ్వరి ఆరోపణలు కేవలం దుష్ప్రచారమన్నది స్పష్టమైంది.

కేజీహెచ్‌లో అబద్ధాలు ఇలా..

శనివారం విశాఖలో పర్యటించిన పురందేశ్వరి.. కేజీహెచ్‌లో గ్యాస్ట్రోఎంటరాలజీ వార్డును సందర్శించి లివర్ వ్యాధికి చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న మద్యం తాగడం వల్ల లివర్ పాడైపోయిందా అంటూ వారిని ఆమె ప్రశ్నించారు. దీంతో అక్కడ ఉన్న రోగులతో పాటు వైద్యులు, వైద్య సిబ్బంది సైతం ఆమె తీరుపై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన పురందేశ్వరి.. మద్యం తాగడం వల్ల 39 మంది రోగుల ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందన్నారు. 52 మంది వార్డులో చికిత్స పొందుతున్నారని చెప్పారు. కాగా, పురందేశ్వరి వ్యాఖ్యల్లో వాస్తవ పరిస్థితుల్ని వైద్యుల సమక్షంలో 'సాక్షి' పరిశీలన చేయగా.. ప్రభుత్వంపై విషప్రచారం చేసేందుకు ఆమె మీడియాతో అబద్ధాలు మాట్లాడినట్లు స్పష్టమైంది. వార్డులో మొత్తం 52 పడకలున్నాయి. 36 మంది మాత్రమే చికిత్స పొందుతున్నారు. కానీ.. పురందేశ్వరి మాత్రం 52 మంది ఉన్నారని 39 మంది పరిస్థితి విషమంగా ఉందని అబద్ధం చెప్పారు. వార్డులో కేవలం 30 మంది మాత్రమే లివర్ సమస్యతో బాధపడుతున్నారని.. ఏ ఒక్కరి పరిస్థితి విషమంగా లేదని వైద్యులు స్పష్టం చేశారు. ఇందులో కొంతమంది ఆరోగ్యం కుదుట పడగా.. మరికొద్ది రోజుల్లో డిశ్చార్జ్ చేస్తున్నారు. దీన్ని కూడా పురందేశ్వరి దవక్రీకరించి మీడియా ముందు తప్పుడు ప్రచారం చేశారు. ఉన్న రోగుల్లో చాలా మంది ఆహార నియమాలు పాటించకపోవడం, మసాలా, జంక్ ఫుడ్ అతిగా తినడం వల్ల అడ్మిట్ అయ్యారనీ.. ఐదుగురు మాత్రమే మద్యం బాధితులు ఉన్నారని ఆస్పత్రి సిబ్బంది స్పష్టం చేశారు.

బీజేపీని నిందించడం సరికాదు

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టుపై కేంద్రంలోని బీజేపీని నిందించడం సరికాదని, ఆయన అరెస్టుతో కేంద్రానికి ఎలాంటి సంబంధం లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పేర్కొన్నారు. చంద్రబాబుపై నమోదైన కేసు రాష్ట్ర పరిధిలోని సీఐడీ విచారిస్తోందన్నారు. ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని విశాఖలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ప్రారంభ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ, జనసేన కూటమితో బీజేపీ పొత్తు వ్యవహారంపై కేంద్ర పెద్దలు నిర్ణయం తీసుకుంటారన్నారు. సీఎం జగన్ రాష్ట్రంలో కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలోని మద్యం విక్రయాల్లో పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతోందని ఈ దోపిడీపై సీబీఐ విచారణ కోరుతూ కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రికి లేఖ రాయనున్నట్లు తెలిపారు.

అవినీతిపరుడు బాబుకు అంత భజనెందుకు

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిపై మండిపడ్డ పోసాని
- కాల్పుల కేసులో బాలకృష్ణను కాపాడిందెవరో గుర్తులేదా?

సాక్షి, అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో అడ్డంగా దొరికిపోయి జైలులో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబును బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి వెనకేసుకురావడం విడ్డూరంగా ఉందని ఏపీఎఫ్‌డీసీ చైర్మన్ పోసాని కృష్ణమురళి విమర్శించారు. శనివారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. బీజేపీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టింది మొదలు పురందేశ్వరి వ్యవహరిస్తున్న తీరు, మాట్లాడుతున్న విధానం చూస్తుంటే ఆమె బీజేపీలో ఉన్నారో? లేక టీడీపీలో ఉన్నారో అర్థం కావడం లేదన్నారు. పార్టీ సిద్ధాంతాలు, విధానాలను పక్కన పెట్టి నిత్యం సీఎం వైఎస్ జగన్‌ను విమర్శించడం, చంద్రబాబు భజన చేయడం తప్ప మరొకటి లేదన్నారు. చంద్రబాబు ఎంత దుర్మార్గుడో? ఎంత అవినీతి పరుడో? మీ తండ్రి ఎన్టీఆర్, మీ భర్త దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ప్రధాని మోదీ ఏమన్నారో గుర్తులేదా అంటూ పురందేశ్వరిని ప్రశ్నించారు. ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి ఆయన స్థాపించిన టీడీపీని చేజిక్కించుకున్న చంద్రబాబు హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలు మీకు కన్పించలేదా? అని నిలదీశారు. మీ తండ్రి ఎన్టీఆర్ పెట్టిన మద్యపాన నిషేధాన్ని చంద్రబాబు ఎత్తివేసినప్పుడు ఎందుకు ప్రశ్నించలేదన్నారు. రాజకీయ పార్టీలు మారే మీకు సీఎం వైఎస్ జగన్‌ను విమర్శించే నైతిక అర్హత లేదన్నారు. చంద్రబాబు పాలనంతా స్కామ్‌ల మయమేనని, ఇన్నాళ్లకు ఆయన పాపం పండిందన్నారు. స్కిల్ స్కాంలో అడ్డంగా దొరికిన అవినీతిపరుడిని వెనకేసుకొస్తే అంతకంటే ఘోరం మరోటి ఉండదన్నారు. బాలకృష్ణ ఇంట్లో కాల్పుల ఘటన సమయంలో నాటి సీఎం వైఎస్సార్ కాళ్లమీద పడి రక్షించాలని వేడుకున్నది అందరికీ తెలిసిందేనన్నారు. ఈ విషయం గుర్తు లేదా? అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఓడిపోతే పురందేశ్వరి మళ్లీ కాంగ్రెస్‌లో చేరతారన్నారు. సీఎం జగన్ గొప్ప ధీశాలి అని, తన తండ్రిని అవమానించిన పార్టీకి గుడ్‌బై చెప్పి 151 స్థానాలతో చరిత్రను తిరగరాశారని పోసాని అన్నారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే తమకు పుట్టగతులుండవనే భయంతోనే పురందేశ్వరి నోటికొచ్చినట్టు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

టీడీపీ నేతలు తిట్టినా స్పందించరా?

తమ పార్టీ జాతీయ నేతలపై టీడీపీ నేతలు బహిరంగంగా చేస్తున్న విమర్శలను తిప్పికొట్టడం లేదు కానీ, టీడీపీకి అనుకూల ఆరాధన మాత్రం తమ పార్టీలో ఎక్కువైందని రాష్ట్ర బీజేపీ నేతల్లోని ఓ వర్గంలో అంతర్గత చర్చ సాగుతోంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా పురందేశ్వరి బాధ్యతలు చేపట్టాక ఈ తరహా సంస్కృతి ఎక్కువైందంటున్నారు. చంద్రబాబు అరెస్టు తర్వాత అయ్యన్నపాత్రుడు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తదితరులు బీజేపీ జాతీయ పెద్దలపై తీవ్ర విమర్శలు చేశారు. ఆ విమర్శలను బీజేపీ రాష్ట్ర నేతలెవరూ అధికారికంగా ఖండించలేదని కమలం పార్టీ నేతలు కొందరు గుర్తు చేస్తున్నారు. కానీ, పురందేశ్వరి తీరును పోసాని ప్రశ్నించగానే.. రాష్ట్ర పార్టీ కార్యాలయం అధికారికంగా ప్రెస్‌మీట్ పెట్టి పురందేశ్వరిని సమర్థించుకురావడాన్ని ఎలా అర్థం చేసుకోవాలో తెలియడం లేదని ఓ వర్గం నేతలంటున్నారు. పురందేశ్వరి రాష్ట్ర అధ్యక్షురాలయ్యాక.. పార్టీ కమిటీ నియామకాల్లో టీడీపీ నుంచి వచ్చిన వారికి ఎక్కువ మందికి చోటు కల్పించారని, వారికే కీలక బాధ్యతలు అప్పగించారని చెబుతున్నారు. అందువల్లే టీడీపీ విమర్శలను తిప్పికొట్టే పరిస్థితి పార్టీలో లేదంటున్నారు. వైఎస్సార్‌సీపీకి, టీడీపీకి సమదూరంగా ఉండి పార్టీని బలోపేతం చేసుకోవాలని తమ పార్టీ జాతీయ అగ్ర నాయకత్వం సూచించినా.. టీడీపీ అజెండాను బీజేపీ ద్వారా ముందుకు తీసుకెళ్లేందుకు కొందమంది ఉత్సాహంగా పనిచేస్తున్నారన్న అనుమానాలను ఆ వర్గం నేతలు వ్యక్తం చేస్తున్నారు.

సీఎం జగన్‌కు 'విశాఖ వందనం'

విజయదశమి నుంచి విశాఖ నుంచి సీఎం పాలన

- విశాఖకు తరలిరానున్న సీఎంకు ఘన స్వాగతం పలకాలని నాన్ పొలిటికల్ జేఏసీ నిర్ణయం
- న్యాయస్థానంలో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయాలని కూడా తీర్మానం

సాక్షి, విశాఖపట్నం: విజయదశమి నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశాఖ నుంచి పరిపాలించాలని తీసుకున్న నిర్ణయాన్ని నాన్ పొలిటికల్ జాయింట్ యాక్షన్ కమిటీ స్వాగతించింది. విశాఖకు తరలిరానున్న ముఖ్యమంత్రికి 'విశాఖ వందనం' పేరుతో భారీగా స్వాగతం పలకాలని జేఏసీ నిర్ణయించింది. మూడు రాజధానుల అంశంపై న్యాయస్థానంలో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయాలని జేఏసీ తీర్మానం చేసింది. సర్క్యూట్ హౌస్‌లో జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ లజపతిరాయ్ నేతృత్వంలో శనివారం జరిగిన సమీక్షలో వైఎస్సార్‌సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌తో సహా పలువురు జేఏసీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లజపతిరాయ్ మాట్లాడుతూ విశాఖకు పరిపాలన రాజధాని వస్తే.. వెనుకబడిన ప్రాంతమైన ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని చెప్పారు. పరిపాలన వికేంద్రీకరణతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమగ్ర అభివృద్ధి సాధిస్తాయన్నారు. తాను ఇటీవల కాలంలో సర్వే చేస్తే.. విశాఖను పరిపాలన రాజధానిగా చేయడానికి 98 శాతం వరకు మద్దతు పలికారని తెలిపారు.




మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ లజపతిరాయ్. చిత్రంలో వైవీ సుబ్బారెడ్డి, అమర్‌నాథ్ తదితరులు

స్పష్టమైన నిర్ణయంతో సీఎం జగన్

వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ మూడు రాజధానుల విషయంలో సీఎం వైఎస్ జగన్ నాలుగున్నరేళ్ల నుంచి స్పష్టమైన నిర్ణయంతో ఉన్నారని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వం అమరావతి పేరిట ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడి వృథా ఖర్చులు చేసిందన్నారు. పదేళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్నా.. చంద్రబాబు ఓటుకు కోట్లు కేసులో అడ్డంగా దొరికిపోయి అమరావతిలో రాజధాని నిర్మించాలనుకున్నారని, అదీ సాధ్యం కాకపోవడంతో ఇప్పటికీ రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోయిందని చెప్పారు. మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ విశాఖకు రాజధానిని తరలించే విషయంలో న్యాయపరమైన చిక్కులున్నా.. సీఎం రాష్ట్రంలో ఏ ప్రాంతం నుంచి అయినా పాలన సాగించవచ్చన్న భావనతో విశాఖ వైపు అడుగులేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో నాన్ పొలిటికల్ జేఏసీ సభ్యులు.. ప్రొఫెసర్ బాలమోహన్‌దాస్, ఏయూ విశ్రాంతి ప్రొఫెసర్ విజయకుమార్, నన్నయ్య యూనివర్సిటీ మాజీ వీసీ జార్జ్ విక్టర్, వ్యాపారవేత్త ముస్తఫా, ప్రొఫెసర్ ఎస్ఏడీ పాల్, డాక్టర్ ఎస్.రామారావు, ఏపీ హోటల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కార్తీక్, ఏపీ ఎన్జీవో ప్రతినిధి కె.ఈశ్వరరావు, ఏయూ ప్రిన్సిపాల్ శోభాశ్రీ, ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ ప్రతినిధి కృష్ణమోహన్, ప్రొఫెసర్ షారోన్‌రాజ్, విశాఖ మత్స్యకార సంఘాల అధ్యక్షుడు జానకీరామ్, ఏయూ విశ్రాంతి ప్రొఫెసర్ సూర్యనారాయణ, మేయర్ గొలగాని హరివెంకటకుమారి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, ఎమ్మెల్యేలు గొల్ల బాబూరావు, వాసుపల్లి గణేష్‌కుమార్, అన్నంరెడ్డి అదీప్‌రాజ్, నెడ్‌క్యాప్ చైర్మన్ కేకే రాజు, గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, కొయ్య ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మందులకు భారీగా వ్యయం



మందుల సరఫరాకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన ఖర్చు.. (రూ.కోట్లలో)

2019 నుంచి ఇప్పటివరకు రూ.2,230 కోట్లు వెచ్చించిన రాష్ట్ర ప్రభుత్వం

- ప్రభుత్వాస్పత్రుల్లో డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలు కలిగిన ఔషధాలు
- ఇప్పుడు మూడు నెలలకు సరిపడా మందులు ముందే పంపిణీ
- గత టీడీపీ ప్రభుత్వంతో పోలిస్తే రెట్టింపునకు పైగా ఖర్చు
- అప్పట్లో మందుల సరఫరాకు రూ.1,080 కోట్లే..
- టీడీపీ హయాంలో జ్వరం, దగ్గు, తలనొప్పి మందులూ లభించని దుస్థితి

సాక్షి,అమరావతి: వైద్య ఆరోగ్య రంగానికి పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రోగులకు సరఫరా చేసే మందుల విషయంలోనూ అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. ప్రభుత్వాస్పత్రుల్లో ప్రజలకు ఉచితంగా నాణ్యమైన మందులను అందుబాటులో ఉంచడంపై ప్రత్యేక దృష్టిసారించింది. సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు మందుల సరఫరాకే ఏకంగా రూ.2,230 కోట్లను ఖర్చుచేసింది. గ్రామాల్లోని డాక్టర్ వైఎస్సార్ విలేజ్ క్లినిక్ నుంచి బోధనాస్పత్రుల వరకూ అన్ని స్థాయిల్లో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ), గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టీస్ (జీఎంపీ) ప్రమాణాలుగల మందులను మాత్రమే అందుబాటులో ఉంచుతున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ప్రభుత్వాస్పత్రుల్లో మందులకు తీవ్ర కటకట ఉండేది. ఆ పరిస్థితులకు చెక్ పెడుతూ సరఫరా విధానంలో సమూల మార్పులు తీసుకురావడంతో పాటు, మందుల బడ్జెట్ కేటాయింపులను ప్రస్తుత ప్రభుత్వం పెంచింది. దీంతో ఆస్పత్రుల్లో గతంతో పోలిస్తే ఇప్పుడు పరిస్థితులు ఎంతో మెరుగుపడ్డాయి.

గ్రామ స్థాయిలోనే 105 రకాల మందులు..

ఇక గ్రామస్థాయిలోనే 105 రకాల మందులను విలేజ్ క్లినిక్స్‌లో అందుబాటులో ఉంచడం ద్వారా ప్రజలకు ఈ ప్రభుత్వం ఎంతో మేలు చేకూరుస్తోంది. గత టీడీపీ హయాంలో జ్వరం, దగ్గు, తలనొప్పి వస్తే డోలో, పారాసెటిమాల్ కూడా లభించని దుస్థితి గ్రామాల్లో ఉండేది. ఈ పరిస్థితులకు చెక్‌పెడుతూ ఏకంగా గ్రామాల్లో వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్ రూపంలో మినీసైజ్ ఆస్పత్రిని ఏర్పాటుచేశారు. వీటిలో 12 రకాల వైద్యసేవలు, 14 రకాల పరీక్షలు, ఏకంగా 105 రకాల మందులు ఉంటున్నాయి. దీంతో థైరాయిడ్, యాంటి థైరాయిడ్, రక్తంలో కొలెస్ట్రాల్ సాంద్రతను తగ్గించే మెడిసిన్, హృదయనాళ సంబంధిత సమస్యలకు వాడే మందులు, యాంటి టీబీ మెడిసిన్, యాంటి లెప్రసీ మెడిసిన్, యాంటి ఎపిలెప్సీ మెడిసిన్, ఇతర ఔషధాలు గ్రామస్థాయిలోనే ప్రజలకు అందుబాటులో ఉంటున్నాయి. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి రెండు వారాలకు ఒకసారి వైద్యులు వెళ్తున్నారు. మరోవైపు.. టెలీ మెడిసిన్ విధానంలో గైనిక్, పీడియాట్రిక్స్, జనరల్ ఫిజీషియన్ కన్సల్టేషన్లు ఇక్కడే లభిస్తున్నాయి. ఈ వైద్యుల ప్రిస్క్రిప్షన్ మేరకు విలేజ్ క్లినిక్స్‌లో పనిచేసే కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ఉచితంగా ప్రజలకు మందులు అందిస్తున్నారు.

రూ.200 కోట్ల నుంచి రూ.500కోట్లకు పెంపు..

గత టీడీపీ ప్రభుత్వంలో ప్రభుత్వాస్పత్రులకు మందుల సరఫరా కోసం ఏటా సుమారు రూ.200 కోట్లు మాత్రమే ఖర్చుచేసేవారు. ఆస్పత్రుల్లో రోగుల తాకిడికి సరిపడా మందుల బడ్జెట్ ఉండేది కాదు. కేవలం 229 రకాల మందులను మాత్రమే అరకొరగా సరఫరా చేసేవారు. దీంతో ఆస్పత్రుల్లో మందులకు తీవ్ర దుర్భర పరిస్థితులు ఉండేవి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజారోగ్యానికి పెద్దపీట వేసింది. ఈ క్రమంలో.. ఆస్పత్రుల్లో మందుల కోసం బడ్జెట్‌ను పెంచింది. ఏటా రూ.500 కోట్ల మేర బడ్జెట్‌ను కేవలం మందుల సరఫరాకే వెచ్చిస్తోంది. అంతేకాక.. మందుల సంఖ్యను 608కు పెంచింది. ఇలా 2019 నుంచి ఇప్పటివరకూ కేవలం మందుల సరఫరాకే రూ.2,230 కోట్ల మేర ఖర్చుచేశారు. దీన్నిబట్టి పరిశీలిస్తే గత టీడీపీ ప్రభుత్వం కంటే రెట్టింపునకు పైగా ఈ ప్రభుత్వం మందుల కోసం ఖర్చుచేసినట్లు స్పష్టమవుతోంది. విలేజ్ క్లినిక్స్‌లో 105, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 172, సీహెచ్‌సీ, ఏరియా ఆస్పత్రుల్లో 362, బోధనాస్పత్రుల్లో 608 రకాల మందులను ఏపీఎంఎస్ఐడీసీ ద్వారా సరఫరా చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13 సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ నుంచి పీహెచ్‌సీలు, విలేజ్ క్లినిక్స్‌కు మూడు నెలలకు సరిపడా మందులను ముందే పంపిణీ చేస్తున్నారు. ఇక మిగిలిన పెద్ద ఆస్పత్రులకు అక్కడి అవసరాలకు అనుగుణంగా నిరంతరం సరఫరా చేస్తున్నారు.

ప్రకృతి ఉత్పత్తులకు ప్రీమియం ధరలు

- కనీస మద్దతు ధరపై 10 నుంచి 15 శాతం అదనంగా చెల్లిస్తున్న మార్క్‌ఫెడ్
- 1,784 టన్నుల శనగలు, బెల్లం సేకరణ
- ఖరీఫ్ నుంచి మరో 8 ఉత్పత్తుల సరఫరా
- నంద్యాలలో రూ.5 కోట్లతో ప్రాసెసింగ్ ప్లాంట్



సాక్షి, అమరావతి: శ్రీవారి ప్రసాదం, అన్నప్రసాదం తయారీ నిమిత్తం టీటీడీకి ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించిన 10 రకాల ఉత్పత్తుల్ని సరఫరా చేసేందుకు మార్క్‌ఫెడ్ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే 1,784 టన్నుల శనగలు, బెల్లం సరఫరా చేయగా.. ఈ సీజన్ నుంచి బియ్యంతో పాటు కందులు, పెసలు, మినుములు, పసుపు, వేరుశనగ, ఆవాలు, కొత్తిమీర సరఫరా చేయబోతోంది.

15 శాతం ప్రీమియం ధర చెల్లింపు

ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించిన ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కంటే 10–15 శాతం అదనపు ధరతో రైతుల నుంచి సేకరించి సరఫరా చేయబోతున్నారు. మార్కెట్ ధర ఎమ్మెస్పీ కంటే తక్కువగా ఉన్నప్పుడు ఎమ్మెస్పీ కంటే 10 శాతం అదనంగా.. ఎమ్మెస్పీ కంటే మార్కెట్ ధర ఎక్కువగా ఉన్నప్పుడు మార్కెట్ ధర కంటే 15 శాతం అదనంగా ప్రీమియం ధర చెల్లించేలా ఏర్పాటు చేశారు. జిల్లాల వారీగా గుర్తించిన రైతుల వివరాలను సీఎం యాప్ ద్వారా ఎన్‌రోల్ చేసి ఆర్బీకేల్లో ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రీమియం ధర చెల్లించి పంట ఉత్పత్తులను సేకరిస్తున్నారు. శనగలు క్వింటాల్‌కు కనీస మద్దతు ధర 2021–22 సీజన్‌లో రూ.5,230 ఉండగా.. రైతుల నుంచి రూ.5,753 చొప్పున చెల్లించి సేకరించారు. 2022–23 సీజన్‌లో కనీస మద్దతు ధర రూ.5,335 కాగా, రైతులకు రూ.5,868 చొప్పున ప్రీమియం ధర చెల్లించి సేకరించారు. బెల్లం మార్కెట్ ధర క్వింటాల్ రూ.5,250 కాగా.. రైతుల నుంచి రూ.6,037 చొప్పున ప్రీమియం ధర చెల్లించి సేకరించారు.

రూ.5 కోట్లతో నంద్యాలలో దాల్ మిల్

ఆర్బీకేల ద్వారా సేకరించిన పంట ఉత్పత్తులను జిల్లా స్థాయిలో గుర్తించిన గోదాములు, కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేస్తారు. సాగు, కోత, నిల్వ సమయాల్లో ఆయా ఉత్పత్తుల నాణ్యతను నిర్ధారించుకునేందుకు మూడు దశల్లో నేషనల్ అక్రిడిటేషన్ బోర్డు లిమిటెడ్(ఎన్ఏబీఎల్) గుర్తింపు పొందిన థర్డ్ పార్టీ ల్యాబ్‌లో తనిఖీ చేస్తారు. నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా రసాయన అవశేషాలు లేని ఫైన్ క్వాలిటీ (ఎఫ్ఏక్యూ)ఉత్పత్తులని నిర్ధారించుకున్న తర్వాతే ప్రాసెస్ చేసి టీటీడీకి సరఫరా చేస్తారు. మరోవైపు రైతుల నుంచి సేకరించిన ఉత్పత్తులను సొంతంగా ప్రాసెస్ చేసి సరఫరా చేసేందుకు నంద్యాలలో రూ.5 కోట్ల అంచనాతో దాల్ మిల్లును ఏర్పాటు చేస్తున్నారు.

బియ్యం, పప్పులు కూడా సేకరిస్తాం

టీటీడీకి గడచిన రెండు సీజన్లలో శనగలు, బెల్లం సరఫరా చేశాం. ప్రస్తుత సీజన్ నుంచి శనగలు, బెల్లంతోపాటు సోనా మసూరి (స్లెండర్ వెరైటీ) ఆవిరి పట్టని పాత బియ్యం, కందులు, పెసలు, మినుములు, పసుపు, వేరుశనగ, ఆవాలు, కొత్తిమీర సరఫరా చేయబోతున్నాం.

– రాహుల్ పాండే,
ఎండీ, ఏపీ మార్క్‌ఫెడ్

8 సెకన్లలో 2 భవనాల కూల్చివేత!





గచ్చిబౌలి: మాదాపూర్‌లోని ఐటీ కారిడార్‌లో ఉన్న కె రహేజా మైండ్ స్పేస్‌లో 18 ఏళ్ల నాటి రెండు ఐదంతస్తుల భవనాలను నియంత్రిత పద్ధతిలో క్షణాల్లో కూల్చేశారు. శనివారం ఐటీ సంస్థలకు సెలవు కావడంతో ఉదయం 8:30 గంటల సమయంలో పేలుడు పదార్థాలను వినియోగించి, పక్కనున్న భవనాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా కేవలం 6–8 సెకన్లలో వాటిని నేలమట్టం చేశారు. ఇందుకోసం ఇంప్లోషన్ (ఉన్న చోటే కుప్పకూలేలా చేయడం) సాంకేతికతను వినియోగించారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఎడిఫిస్ ఇంజనీరింగ్, దక్షిణాఫ్రికాకు చెందిన జెట్ డెమోలిషన్ సంస్థలు ఈ కూల్చివేత పనులు చేపట్టాయి. కూల్చివేత వీడియోలు వైరల్‌గా మారాయి.

పర్యావరణహితంగా...

ఈ భవనాలను క్షణాల్లో నేలమట్టం చేసేందుకు పర్యావరణ అనుకూల విధానాన్ని అవలంబించారు. కూల్చివేత సమయంలో ఉత్పన్నమయ్యే అధిక శబ్దాన్ని తగ్గించడంతోపాటు పేలుడు పదార్థాలతో కూల్చిన సమయంలో వెలువడే ధూళి మేఘాలు ఎక్కువ దూరం వ్యాపించకుండా స్మోగ్ గన్‌లు, వాటర్ జెట్‌లను ఉపయోగించారు. చుట్టుపక్కల నిర్మాణాలు, భవనాలకు ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా జియో–టెక్స్‌టైల్ ఫ్యాబ్రిక్‌ను వినియోగించారు. ఇలాంటి వినూత్న ప్రయోగం రాష్ట్రంలో ఇదే మొదటిదని మైండ్‌స్పేస్ బిజినెస్ పార్క్స్ ప్రతినిధులు పేర్కొన్నారు.

నాలుగేళ్లలో కొత్త భవనం...

మైండ్‌స్పేస్‌లోని 7, 8 నంబర్ భవనాలను రహేజా గ్రూపు 18 ఏళ్ల క్రితం సెల్లార్, జీ ప్లస్ 5 అంతస్తుల్లో నిర్మించింది. అయితే వాటి స్థానంలో అత్యాధునిక సాంకేతికతతో పర్యావరణహితమైన భవనాన్ని నిర్మించాలని నిర్ణయించింది. భవనాలను కూల్చేందుకు టీఎస్ఐఐసీ, అగ్నిమాపక, పోలీసు విభాగాల నుంచి అనుమతి తీసుకున్నట్లు తెలిపింది. 2027లో 16 లక్షల చదరపు అడుగుల్లో కొత్త భవనం అందుబాటులోకి వస్తుందని పేర్కొంది.







జై బోలో గణేష్ మహారాజ్‌కీ...

గణనాథుల నిమజ్జనోత్సవాలు శనివారం సందడిగా సాగాయి. వినాయకచవితి పందిళ్ల నిర్వాహకులు మేళతాళాలు, కోలాట విన్యాసాలు, జానపద కళారూపాలతో నృత్యాలు చేసుకుంటూ విగ్రహాలను తీసుకొచ్చారు. జైబోలో గణేష్ మహారాజ్‌కీ జై అంటూ నినాదాలు చేస్తూ భక్తులు ఉత్సాహంగా ముందుకు సాగారు. వివిధ ప్రాంతాల నుంచి నిమజ్జనాల కోసం తరలివచ్చిన విగ్రహాలతో కృష్ణానది తీరం కోలాహలంగా మారింది.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

బాల బడి.. సొంత ఒడి

సరికొత్తగా అంగన్‌వాడీ కేంద్రాలు

- నూతన భవనాల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం
- నాడు–నేడు పథకం నిధులు మంజూరు
- కొత్త భవనాలతో పాటు అవసరమైన చోట ఆధునికీకరణ



పెనుగంచిప్రోలులో ఆధునికీకరించిన అంగన్‌వాడీ కేంద్రం

పెనుగంచిప్రోలు(జగ్గయ్యపేట): అంగన్‌వాడీ కేంద్రాల ఆధునికీరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పిల్లలు ఆహ్లాదకర వాతావరణంలో ఆటపాటలతో అక్షరాలు దిద్దేలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తోంది. అద్దె భవనాలతో అనేక సమస్యలతో కునారిల్లుతున్న కేంద్రాల సమస్యలను పరిష్కరిస్తోంది. ఈనేపథ్యంలో నూతన భవనాల నిర్మాణాలను చేపట్టింది. నాడు–నేడు పథకంలో వీటికి అనుమతులు ఇచ్చింది. జిల్లాలో ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభం కాగా, కొన్ని చివరి దశకు చేరాయి.

ఎన్టీఆర్ జిల్లాలో..

జిల్లా వ్యాప్తంగా 1,475 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 18,795 మంది గర్భిణులు, బాలింతలు ఉండగా, చిన్నారులు 89,716 మంది ఉన్నారు. వీరందరికీ పౌష్టికాహారంతో పాటు చిన్నారులకు ప్రాథమిక విద్యను అందిస్తున్నారు. అంతటి ప్రాధాన్యం సంతరించుకున్న కేంద్రాలను గత ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేశాయి. కేంద్రాల పరిస్థితి దారుణంగా ఉండేది. అద్దె భవనాల్లో కనీస వసతులు లేక చిన్నారులు, బాలింతలు, గర్భిణులు అనేక సమస్యలు ఎదుర్కొనేవారు. కనీసం మరుగుదొడ్లు కూడా లేని పరిస్థితి ఉంది. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఈ సమస్యలన్నిటికీ పరిష్కరించే దిశలో ప్రత్యేక దృష్టి సారించింది.

జిల్లాలో 83 నూతన భవనాలు..

జిల్లా వ్యాప్తంగా 1,475 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, వాటిలో 583 సొంత భవనాలు, 645 అద్దె భవనాలు కాగా అద్దె మినహాయింపు భవనాలు 247 ఉన్నాయి. శిథిలావస్థకు చేరిన, అధ్వానంగా ఉన్న కేంద్రాలను ఎంపిక చేసి


అనిగండ్లపాడులో శ్లాబ్ పూర్తి చేసుకున్న అంగన్‌వాడీ కేంద్రం

వాటిలో కొత్త భవనాల నిర్మాణాలు చేపట్టింది. జిల్లాలో 83 కొత్త భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయి. వీటిల్లో 20 భవనాలు స్లాబ్ దశకు చేరగా.. మిగిలినవి వివిధ దశల్లో ఉననాయి. అలాగే మొదటి విడత 26, రెండో విడత 34 కేంద్రాల భవనాలకు ఆధునికీకరణ పనులు జరుగుతున్నాయి.

పనుల పర్యవేక్షణకు ప్రత్యేక కమిటీ..

పనుల్లో పారదర్శకత ఉండేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి ఏడుగురితో కూడిన కమిటీని నియమించారు. కన్వీనర్‌గా అంగన్‌వాడీ సూపర్‌వైజర్, సభ్యులుగా అంగన్‌వాడీ టీచర్, గ్రామ, వార్డు మహిళా పోలీస్, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌తో పాటు చిన్నారుల తల్లులు ముగ్గురు ఉంటారు. కమిటీ పేరున బ్యాంక్ ఖాతా తెరిచి ఇద్దరికి చెక్ పవర్ ఇస్తారు. ప్రభుత్వం ఒక్కో భవన నిర్మాణానికి రూ.13.50 లక్షలు వెచ్చిస్తోంది. భవనాల అప్‌గ్రేడేషన్, ఆధునికీకరణకు గాను ఒక్కో కేంద్రానికి రూ.5.50 లక్షలు ఖర్చు చేయనున్నారు.

ఎన్టీఆర్ జిల్లాలో..	
నిర్మిస్తున్న కొత్త భవనాలు	: 83
ఆధునికీకరణ చేస్తున్న కేంద్రాలు	: 60

వివిధ దశల్లో పనులు



నాడు–నేడు పథకంలో భాగంగా కొత్తగా నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల పనులు వివిధ దశల్లో ఉన్నాయి. పనులు పూర్తి పారదర్శకంగా, నాణ్యంగా నిర్మాణాలు చేపట్టాం. కమిటీ సభ్యులు పనులు పర్యవేక్షిస్తారు. కేంద్రాల ఆధునికీకరణతో పాటు మంచి పోషకాహారాన్ని ప్రభుత్వం అందిస్తోంది.

– పి. లక్ష్మీభార్గవి, ఐసీడీఎస్ సీడీపీఓ



మనోహరం భరత నృత్యం



ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠం (అకాడమీ సాంస్కృతిక సంస్థ) ఆధ్వర్యంలో నెలవారీ కార్యక్రమంలో భాగంగా శనివారం పీబీ సిద్ధార్థ కళాశాలలో ముంబయికి చెందిన నృత్య కళాకారిణి ఐశ్వర్య హరీష్ భరత నృత్యం మనోహరంగా ప్రదర్శించారు. తెలుగు వారి వాగ్గేయకారుడు రామదాసు రచించిన కీర్తనలకు నృత్యంతో అభినయించారు. సవితా సుబ్రహ్మణ్యన్, శ్రీలక్ష్మీశివ, పూజా ప్రసాద్, శ్రావణ్, రాహుల్ ప్రసాద్ తదితరులు నృత్యాలు ప్రదర్శించారు. ఐశ్వర్య హరీష్ మాట్లాడుతూ నృత్య కళాకారిణి, పరిశోధకురాలు డాక్టర్ పద్మా సుబ్రహ్మణ్యం ప్రాచీన గ్రంథాల్లో నిక్షిప్తమై ఉన్న 108 నృత్య రీతులను సేకరించి భరత నృత్యం అనే పేరుతో శైలిని కనిపెట్టారని తెలిపారు. కార్యక్రమాన్ని సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు ప్రారంభించారు. కళాపీఠం అధ్యక్షుడు పాలడుగు లక్ష్మణరావు, సాంస్కృతిక కార్యక్రమాల కార్యదర్శి బీవీఎస్ ప్రకాష్, మాజీ మేయర్ జంధ్యాల శంకర్, విద్యావేత్త ఎంసీ దాస్ పాల్గొన్నారు. నృత్య కళాకారులను కళాపీఠం సభ్యులు సత్కరించారు.


– విజయవాడ కల్చరల్





భరతనృత్య ప్రదర్శన చేస్తున్న ఐశ్వర్య హరీష్ బృంద సభ్యులు







ఇళ్ల ధరలు కాదు... ఇళ్లే ఆకాశాన్ని అంటాయి!



'ఇళ్ల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి' అంటుంటారు.

ఈ ఆర్టిస్ట్ మాత్రం 'ధరలు కాదు ఇళ్లే ఆకాశంలో ఉంటే ఎలా ఉంటుంది!' అనుకొని మాయజాలాన్ని సృష్టించాడు. మహా పట్టణాలు భవంతులతో కిక్కిరిసిపోతున్నాయి. నిర్మాణాలతో నేల నిండిపోయింది. పైన ఆకాశం మాత్రం ఖాళీగా కనిపిస్తుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని స్క్రిప్ట్ రైటర్, డిజిటల్ క్రియేటర్ ప్రతీక్ అరోరా 'ఫ్లోటింగ్ బిల్డింగ్స్' ఏఐ ఆర్ట్ సిరీస్‌ను సృష్టించాడు.

వీటికి ముంబై మహానగరాన్ని నేపథ్యంగా తీసుకొని 'ముంబై సర్రియల్ ఎస్టేట్' అనే కాప్షన్ ఇచ్చాడు. 'మీరు సరదాకు ఇలా చేశారు గానీ ఆకాశం కూడా బిల్డింగ్‌లతో కిక్కిరిసిపోయే రోజు ఎంతో దూరంలో లేదు' అని భవిష్యవాణి చెప్పాడు ఒక నెటిజనుడు.

నమస్తే... కోహ్-నీ-చీ-వా... అనియో

హిందీ, బెంగాలీ, అస్సామీ, కొరియన్, జపనీస్, ఇంగ్లీష్... ఆరు భాషలు అనర్గళంగా మాట్లాడుతూ నెటిజనుల చేత 'వావ్' అనిపిస్తోంది కంటెంట్ క్రియేటర్ కృతి. జపాన్‌లో ఉంటున్న కృతి జపనీస్ కల్చర్‌పై ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోలు చేస్తుంటుంది. 'మల్టీలింగ్వల్ ఇండియన్ గర్ల్' కాప్షన్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో 14.1 మిలియన్‌లు అంటే కోటీ నలభై ఒక్క లక్షల వ్యూస్‌ను సొంతం చేసుకుంది. 'ఒక్క భాష నేర్చుకోవడానికే ఆపసోపాలు పడుతుంటాం. అలాంటిది చిన్న వయసులోనే కృతి ఆరు భాషలు అవలీలగా మాట్లాడడం అపూర్వంగా ఉంది' అంటూ నెటిజనులు స్పందించారు.

ఇద్దరు సౌత్ కొరియన్ కంటెంట్ క్రియేటర్‌లు బెంగాలీ బేషుగ్గా మాట్లాడుతున్న వీడియో ఒకటి ఇటీవల వైరల్ అయింది. ఆ ఇద్దరిలో ఒకరు హోటల్‌లో పనిచేస్తాడు. హోటల్‌కు వచ్చే బెంగాలీ గెస్ట్‌ల సహాయంతో ఆ భాష నేర్చుకున్నాడు.



జ్ఞాపకాల 'రే'ఖలు

సత్యజిత్ రే చిత్రాలు కాలాతీతమైనవి. ఆ జ్ఞాపకాలు ఏ కాలానికైనా అపురూపమైనవి. ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఆన్‌లైన్ యాక్షన్ హౌజ్ డెరివాజ్ అండ్ ఐవ్స్ సత్యజిత్ రే సినిమాలకు సంబంధించి రేర్ పోస్టర్లు, ఫోటోగ్రాఫిక్ స్టిల్స్, లాబీ కార్డ్స్, సినాప్సిస్ బుక్‌లెట్స్‌తో పాటు ఆయన రూపొందించిన కళారూపాలను వేలం వేసింది. ఈ వేలంలో పాల్గొనడానికి రే అభిమానులు, సినీ పండితులు, ఆర్ట్ కలెక్టర్‌లు ఆసక్తి చూపుతున్నారు. కాలం కంటే ముందు ఉన్న ఆలనాటి పోస్టర్ డిజైనింగ్, కాలిగ్రాఫిక్ క్వాలిటీని అర్థం చేసుకోవడానికి... స్థూలంగా చెప్పాలంటే ఐకానిక్ ఫిల్మ్‌మేకర్ అద్భుత ప్రయాణాన్ని అన్వేషించడానికి ఈ వేలం ఒక సాధనం అవుతుంది.

వైరల్

ఖాళీ ఫ్రిజ్జు ... కోటీశ్వరుడిని చేసింది!

ఖాళీ రిఫ్రిజిరేటర్‌ను చూస్తే ఏమొస్తుంది? అదృష్టం బాగుంటే అద్భుతమైన ఐడియా వస్తుంది. అపూర్వ మెహతా తన ఇంట్లో ఖాళీగా ఉన్న రిఫ్రిజిరేటర్‌ను చూడడంతో గ్రాసరీ డెలివరీ స్టార్టప్ 'ఇన్‌స్టాకార్ట్' ఐడియా వచ్చి 37 సంవత్సరాల వయసులోనే కోటీశ్వరుడిగా మారాడు. తన ఇన్‌స్పిరేషన్ గురించి అపూర్వ మెహతా లింక్డ్ ఇన్‌లో షేర్ చేశాడు.

అమెజాన్‌లో సప్లై చైన్ ఇంజనీర్‌గా పని చేస్తున్న మెహతాకు సొంతంగా వ్యాపారం ప్రారంభించాలనే కలలు ఉండేవి. అయితే ఒకటి రెండు వ్యాపారాలు స్టార్ట్ చేసి విఫలం అయ్యాడు. శాన్‌ఫ్రాన్సిస్కోలోని తన అపార్ట్‌మెంట్‌లో కూర్చున్న మెహతాకు ఎదురుగా ఖాళీ రెఫ్రిజిరేటర్ కనిపించింది. తాను తినడానికి అందులో ఏమీ లేవు. అలా ఖాళీ రిఫ్రిజిరేటర్‌ను చూస్తున్నప్పుడు 'ఇన్‌స్టాకార్ట్' స్టార్టప్‌కు ఐడియా పుట్టింది.



వన్స్‌మోర్ వంటలు

అహ్మదాబాద్‌లోని ఒక హెల్త్‌కేర్ కంపెనీలో మంచి జీతంతో పనిచేస్తున్న ధృవీ పాంచల్‌కు వంటలు చేయడం అంటే చాలా ఇష్టం. ఆ పాషన్ తనను ఎక్కడిదాకా తీసుకెళ్లిందంటే వీధి పక్కన ఫుడ్ స్టాల్ స్టార్ట్ చేసేంత వరకు! అలా అని ఆమె ఉద్యోగానికి రాజీనామా చేయలేదు. ఒకవైపు ఉద్యోగం చేస్తూనే సాయంత్రం ఆరు నుంచి రాత్రి పదకొండు వరకు ఫుడ్ స్టాల్ నడుపుతోంది.



సోషల్ మీడియాలో షేర్ చేసిన పాంచల్ వీడియో వైరల్ అయింది.

'చక్కగా ఉద్యోగం చేసుకోకుండా ఎందుకమ్మా ఈ కష్టం' అన్న వాళ్లు అతి కొద్ది మంది అయితే...

'ఈ వీడియో మమ్మల్ని ఎంతో ఇన్‌స్పైరింగ్ చేసింది' అన్నవాళ్లు ఎక్కువ.

కౌ క్లాత్ స్టోర్



ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో ఉన్న ఓ క్లాత్‌స్టోర్‌కు గత ఏడు సంవత్సరాలుగా చంద్రమణి డైలీ విజిటర్. అయితే చంద్రమణి అనేది మహిళ పేరు కాదు. ఒక ఆవు పేరు. చంద్రమణి రోజూ క్లాత్‌స్టోర్‌లోకి వచ్చి కాసేపు ఉండి పోతుంది. క్లాత్ స్టోర్ యజమాని పదమ్ డాక్లియా ఎప్పుడూ ఆవును విసుక్కోలేదు. పైగా భక్తి భావంతో పూజిస్తాడు. వస్త్ర దుకాణానికి వచ్చే కొనుగోలుదారులకు ఈ ఆవు స్పెషల్ ఎట్రాక్షన్‌గా మారింది. 'మహాలక్ష్మి క్లాత్ స్టోర్' అనే పేరు కాస్త 'కౌ క్లాత్ స్టోర్'గా మారింది.

బర్డ్ అంబులెన్స్

చండీగఢ్‌కు చెందిన మన్‌జీత్‌సింగ్ ఒక ప్రైవేట్ స్కూల్‌లో డ్రాయింగ్ టీచర్. పర్యావరణ కార్యకర్త. పక్షుల ప్రేమికుడు. ఏదో పనికోసం పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ పట్టణానికి వెళ్లిన సింగ్ అక్కడ ఒకచోట ఒక దృశ్యాన్ని చూశాడు. స్వీపర్ ఊడుస్తున్న చెత్తలో చనిపోయిన పావురం కనిపించింది. 'ఎలా చనిపోయింది?' అని అడిగాడు సింగ్. కరెంట్‌షాక్‌కు గురై చనిపోయినట్లు చెప్పింది ఆమె. 'ఇలా చాలా పావురాలు చనిపోతాయి' అని కూడా చెప్పింది. ఈ సంఘటనను సింగ్ మరిచిపోలేకపోయాడు. ఆ సమయంలో రెండు నిర్ణయాలు తీసుకున్నాడు. ఒకటి...వ్యాధులు వ్యాపించకుండా చనిపోయిన పక్షులను ఖననం చేయడం, రెండు...ప్రమాదం బారిన పడిన పక్షులకు చికిత్స అందించడం. దీని కోసం తన సైకిల్‌ను 'బర్డ్ అంబులెన్స్'గా మార్చి వీధులు తిరుగుతుంటాడు సింగ్. 'మీకు సమీపంలో పక్షులు ప్రమాదకరమైన పరిస్థితుల్లో పడి ఉంటే దయచేసి నాకు వెంటనే ఫోన్ చేయండి' అంటూ వీధుల్లో కరపత్రాలు పంచుతుంటాడు.

'ఖాళీ సమయంలో పెయింటింగ్స్ వేసి వాటి ద్వారా డబ్బులు సంపాదించుకోవచ్చు. కాని నాకు అది ఇష్టం లేదు. ఏ మాత్రం సమయం దొరికినా పక్షుల బాగు కోసం ఉపయోగిస్తాను' అంటున్నాడు మన్‌జీత్‌సింగ్.





సినిమా

ప్రోత్సాహం ఉంటేనే ఉత్సాహం ఉంటుంది

- దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల



● శ్రీకాంత్ అడ్డాల, మిర్యాల రవీందర్ రెడ్డి, వశిష్ఠ, విరాట్ కర్ణ, ప్రగతి శ్రీవాత్సవ

విరాట్ కర్ణ హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'పెదకాపు'. ఈ చిత్రంలో ప్రగతి శ్రీవాత్సవ హీరోయిన్. శ్రీకాంత్ అడ్డాల నటించి, దర్శకత్వం వహించారు. మిర్యాల రవీందర్ రెడ్డి నిర్మించిన ఈ సినిమా తొలి భాగం 'పెదకాపు 1' ఈ నెల 29న విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో అతిథిగా పాల్గొన్న 'బింబిసార' ఫేమ్ దర్శకుడు వశిష్ఠ మాట్లాడుతూ– ''శ్రీకాంత్ అడ్డాలగారి సినిమాలు సాధారణంగా ప్రశాంతంగా ఉంటాయి. కానీ ఆయన జానర్ మార్చి షాక్ ఇచ్చారు. ఈ సినిమా బ్లాక్‌బస్టర్ కావాలి'' అన్నారు. విరాట్ కర్ణ మాట్లాడుతూ– ''ఇంత పెద్ద సినిమాను నాతో తీసిన నా బావగారికి రుణపడి ఉంటాను. ఓ నటుడిగా తొలి సినిమాకు ఉండాల్సిన జ్ఞాపకాలన్నీ నాకు ఈ సినిమాతో ఉన్నాయి'' అన్నారు. శ్రీకాంత్ అడ్డాల మాట్లాడుతూ– ''కొత్త హీరోతో పెద్ద స్క్రిప్ట్ చేస్తున్నప్పుడు రవీందర్ లాంటి నిర్మాత తోడుగా ఉన్నప్పుడు...'ఓ డైరెక్టర్ రా.. అందరి తరఫున నిలబడి ఓ సినిమా చేసుకోగలిగాడు' అనే పేరు ఏదైతే ఉంటుందో దాన్ని ఎందుకు వదులుకోవాలి? అదే మనల్ని నడిపించేది. ఎప్పుడైనా ప్రోత్సాహం ఉంటేనే ఉత్సాహం ఉంటుంది. ఈ చాన్స్ ఇచ్చిన రవీందర్ రెడ్డికి థ్యాంక్స్. 'లైఫ్ ఆఫ్ పెదకాపు'గా ఈ సినిమా ప్రేక్షకులను అలరిస్తుంది'' అన్నారు. మిర్యాల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ– ''విరాట్ కోసమే 'పెదకాపు' కథ కుదరిందనుకుంటున్నాను. మనం అనుకున్నది సాధించాలంటే పోరాటం తప్ప మరొకటి లేదు. అదే ఈ చిత్రకథ. 'పెదకాపు 1' రిలీజ్ తర్వాత తెలుగు సినిమా వెట్రి మారన్‌గా శ్రీకాంత్ అడ్డాలని చెప్పుకుంటారు. ఒక మనిషి.. ఒక కుటుంబం.. ఒక ప్రాంతం.. ఒక సమూహం.. ఇలా ఏదైనా కావొచ్చు.. నా అనుకునేవారి కోసం కాపు కాచుకుని ఉండే ప్రతి కాపుకు ఈ సినిమా అంకితం'' అన్నారు. ''ఆర్టిస్ట్‌గానూ శ్రీకాంత్ అడ్డాలగారికి పేరు రావాలని, విరాట్ పెద్ద హీరో కావాలని కోరుకుంటున్నా'' అన్నారు రావు రమేష్. ''నేను శిక్షణ ఇచ్చిన వారిలో 245 మంది యాక్టర్స్ అయ్యారు. వీరిలో 156 మంది హీరోలుగా చేశారు. విరాట్ కర్ణ 156వ హీరో. విరాట్‌ను చూడగానే ప్రభాస్ గుర్తొచ్చారు'' అన్నారు సత్యానంద్. ఛోటా కె. నాయుడు, అనసూయ, బ్రిగిడ తదితరులు పాల్గొన్నారు.

గీతాంజలి...



● రష్మిక

'మీ గీతాంజలి' అంటూ 'యానిమల్'లో రష్మికా మందన్నా చేస్తున్న పాత్ర పేరు ప్రకటించి, శనివారం లుక్‌ని విడుదల చేసింది యూనిట్. రణ్‌బీర్ కపూర్, రష్మికా మందన్నా జంటగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'యానిమల్'. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. ఈ చిత్రం టీజర్ ఈ 28న రిలీజ్ కానుంది. భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా నిర్మించిన ఈ చిత్రం హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో డిసెంబర్ 1న రిలీజ్ కానుంది.

ప్రతీకార జ్వాలతో..



● సత్యనారాయణ, అంజలి, కోన వెంకట్, శివ

అంజలి టైటిల్ రోల్‌లో, శ్రీనివాస రెడ్డి కీలక పాత్రలో రాజ్‌కిరణ్ దర్శకత్వంలో రూపొందిన 'గీతాంజలి (2014)' మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సీక్వెల్‌గా 'గీతాంజలి మళ్లీ వచ్చింది'ని తెరకెక్కిస్తున్నారు. కోన వెంకట్ సమర్పణలో ఎంవీవీ సత్యనారాయణ, జీవీ నిర్మిస్తున్న ఈ సినిమా హైదరాబాద్‌లో ఆరంభమైంది. తొలి సీన్‌కి రామచంద్ర క్లాప్ ఇవ్వగా, స్క్రిప్ట్‌ని ఎంవీవీ సత్యనారాయణ, కోన వెంకట్ ఈ చిత్రదర్శకుడు శివ తుర్లపాటికి అందజేశారు. ప్రతీకార జ్వాలతో మళ్లీ వచ్చేస్తోంది గీతాంజలి అని ప్రకటించి, శనివారమే షూటింగ్ ఆరంభించినట్లు వెల్లడించారు మేకర్స్. ఈ చిత్రానికి సంగీతం: ప్రవీణ్ లక్కరాజు.

నా బంగారు బొమ్మ


'ఒక కలలా నువ్వలా నిజమయ్యావే నా బంగారు బొమ్మ' అంటూ 'జోరుగా హుషారుగా..' చిత్రంలోని 'యువరాణి' పాట సాగుతుంది. విరాజ్ అశ్విన్, పూజితా పొన్నాడ జంటగా అనుప్రసాద్ దర్శకత్వంలో నిరీష్ తిరువీధుల ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంలోని 'యువరాణి యువరాణి నువ్వు..' అంటూ సాగే పాట లిరికల్ వీడియోను హీరో శ్రీ విష్ణు రిలీజ్ చేసి, ''ఈ సినిమా ఓ జెన్యూన్ లవ్‌స్టోరీలా అనిపిస్తోంది'' అన్నారు. సంగీత దర్శకుడు ప్రణీత్ స్వరపరచిన 'యువరాణి' పాటను రామజోగయ్యశాస్త్రి రాయగా అమ్రాన్ మాలిక్, నవ్య సమీర పాడారు. ''త్వరలో రిలీజ్ డేట్ ప్రకటిస్తాం'' అన్నారు నిర్మాత.



● శ్రీ విష్ణు, విరాజ్ అశ్విన్

భయపడుతూనే నటించాను

- లారెన్స్



● పి. వాసు, కంగనా రనౌత్, లారెన్స్, మహిమా నంబియార్

''బిజీ షెడ్యూల్స్ కారణంగా 'చంద్రముఖి 2'ని రజనీకాంత్‌గారు చేయలేకపోతున్నారని వాసుగారు చెప్పడంతో ఈ చిత్రకథ విన్నాను. రజనీగారు చేసిన పాత్రలో ఆయన అంత గొప్పగా నటించగలనా? అని ఆలోచించలేదు. ఆ పాత్రకు న్యాయం చేస్తే చాలని భయపడుతూ నటించాను. రజనీగారు ఈ సినిమా బాగా రావాలని ఆశీర్వదించారు'' అన్నారు రాఘవా లారెన్స్. రజనీకాంత్, ప్రభు, నయనతార, జ్యోతిక ప్రధాన పాత్రల్లో పి. వాసు దర్శకత్వంలో రూపొందిన 'చంద్రముఖి'కి సీక్వెల్‌గా 'చంద్రముఖి 2' రూపొందింది. ఈ చిత్రానికి పి. వాసు దర్శకత్వం వహించగా, రాఘవా లారెన్స్, కంగనా రనౌత్, మహిమా నంబియార్ ప్రధాన పాత్రల్లో నటించారు. లైకా ప్రొడక్షన్స్‌పై సుభాస్కరన్ నిర్మించిన ఈ చిత్రం తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ నెల 28న విడుదల కానుంది. తెలుగులో తిరుపతి ప్రసాద్ ఈ సినిమాను విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కంగనా మాట్లాడుతూ– ''చంద్రముఖి'లో చంద్రముఖి ఆవహించిన జ్యోతిక గారిని చూశారు. కానీ 'చంద్రముఖి 2'లో రియల్ చంద్రముఖి పాత్రను చేశా'' అన్నారు. ''17 ఏళ్ల ముందు కోట నుంచి వెళ్లిపోయిన చంద్రముఖి ఎందుకు తిరిగొచ్చింది? అనేది ఈ సినిమా పాయింట్'' అన్నారు పి. వాసు.


హెల్త్



వరల్డ్ హార్ట్ డే

గుండెకు హాని చేసే ట్రైగ్లిజరైడ్స్ నియంత్రణ ఇలా!

ట్రైగ్లిజరైడ్స్ అన్నవి కొలెస్ట్రాల్‌లాగానే రక్తంలోని ఒక రకం కొవ్వులని చెప్పవచ్చు. ఇవి ఉండాల్సిన మోతాదు పెరిగితే ఆ కండిషన్‌ను 'హైపర్‌ట్రైగ్లిజరైడెమియా' అంటారు. వీటి మోతాదులు పెరగడం గుండె జబ్బులకు దారితీయవచ్చు.



ట్రైగ్లిజరైడ్స్ తగ్గించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు




రక్తంలో ట్రైగ్లిజరైడ్ మోతాదులు ఎక్కువగా ఉన్నప్పుడు కొన్ని ఆహార నియమాలు పాటించడం ద్వారా వాటిని తగ్గించుకోవచ్చు.

● రక్తంలో ట్రైగ్లిజరైడ్స్ ఉన్నప్పుడు జీవనశైలిలో మార్పులు తప్పనిసరిగా పాటించాలి. ● బరువు ఎక్కువగా ఉన్నవారు దాన్ని అదుపు చేసుకునేలా ఆహారంలో మార్పులు చేసుకోవాలి. అంటే తీసుకునే క్యాలరీల (క్యాలరీ ఇన్‌టేక్)ను తగ్గించుకోవాలి. ● ఆహారంలో కొవ్వుల్ని... అంటే శాచ్యురేటెడ్ ఫ్యాట్‌ను, కొలెస్ట్రాల్ మోతాదులను బాగా తగ్గించాలి. ఉదాహరణకు... నెయ్యి, వెన్న, మాంసాహారం (రొయ్యలు, చికెన్ స్కిన్), వేపుళ్లను బాగా తగ్గించాలి. ● తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలి. డ్రైఫ్రూట్స్‌లో పీచు ఎక్కువగా ఉంటుంది. అవి ట్రైగ్లిజరైడ్స్‌ను తగ్గించడంలో బాగా తోడ్పడతాయి. వాటితో పాటు వెజిటబుల్ సలాడ్స్, తేలిగ్గా ఉడికించిన కాయగూరలు తీసుకోవడమూ మంచిదే. ● స్వీట్స్, బేకరీ ఐటమ్స్ బాగా తగ్గించాలి. ● పొట్టు తీయని ధాన్యాలు (అంటే... దంపుడు బియ్యం, మొక్కజొన్న, పొట్టుతీయని రాగులు, గోధుమలు, ఓట్స్), పొట్టుతీయని పప్పుధాన్యాలు, మొలకెత్తిన గింజలు (స్ప్రౌట్స్) తీసుకోవాలి. ● ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు శారీరక శ్రమ / వాకింగ్ వంటి వ్యాయామాలు చేయాలి. ● కొవ్వులు ఎక్కువగా ఉండే రెడ్‌మీట్‌ను పూర్తిగా మానేయాలి. అయితే మాంసాహారాన్ని ఇష్టపడే వారు వారంలో మూడుసార్లు చేపలు తీసుకోవచ్చు. అది కూడా కేవలం ఉడికించి వండినవీ, గ్రిల్డ్ ఫిష్ మాత్రమే తీసుకోవాలి. డీప్ ఫ్రై చేసినవి తీసుకోకూడదు ● పొగతాగే అలవాటునూ, ఆల్కహాల్‌ను పూర్తిగా మానేయాలి.

మెడి టిప్స్

ప్రోస్టేట్ సమస్యల నివారణకు కొన్ని సూచనలు



పురుషుల్లో 50 ఏళ్లు దాటాక కొందరిలో ప్రోస్టేట్ గ్రంథి సైజు అమాంతం పెరిగిపోతుంది. దీంతోపాటు ఓ వయసు దాటాక బినైన్ ప్రోస్టేట్ హైపర్‌ప్లేసియా, ప్రోస్టేట్ క్యాన్సర్ వంటివీ వచ్చే ముప్పు (రిస్క్) పెరుగుతుంది. అకస్మాత్తుగా ప్రోస్టేట్ గ్రంథి పెరగడం వల్ల అది మూత్రనాళాన్ని నొక్కేయడంతో మూత్రం బయటకు వచ్చే దారిలేక బ్లాడర్‌లోనే ఉండిపోతుంది. దాంతో మూత్రం బయటకు వచ్చే దారిలేక కడుపు ఉబ్బుకుపోయి, ఎంత ప్రయత్నించినా బయటకు రాకపోవడంతో విలవిలలాడతారు. ఈ అనుభవం పురుషుల్లో ఆందోళన కలిగిస్తుంది.

బాధితుల్ని హాస్పిటల్‌కు తీసుకెళ్తే... మొదట ఓ పైపుతో మూత్రాన్ని ఖాళీ చేసి, ఆ వెంటనే పెరిగిన ప్రోస్టేట్‌కు అవసరమైన చికిత్స అందిస్తారు.

ప్రోస్టేట్ ఎన్‌లార్జ్‌మెంట్ లేదా బినైన్ ప్రోస్టేట్ హైపర్‌ప్లేసియా వంటి ప్రోస్టేట్ సమస్యల నివారణ పూర్తిగా మన చేతుల్లో లేని అంశమే అయినా... కొన్ని సూచనలు పాటించడం ద్వారా వీటిని చాలావరకు నివారించవచ్చు. అవి...

● మూత్రవిసర్జనను ఆపుకోకుండా వెంటనే బాత్‌రూమ్‌కు వెళ్లాలి ● కెఫిన్ ఎక్కువగా ఉండే కూల్‌డ్రింక్స్, కాఫీ వంటివి తీసుకోకపోవడం మంచిది. అలా వీలుకానప్పుడు పరిమితంగానే తీసుకోవాలి. ● నిద్రకు ఉపక్రమించబోయే ముందర 2 – 3 గంటల ముందు మాత్రమే నీళ్లు లేదా ద్రవాహారాలు తీసుకోవాలి. ● డాక్టర్ సలహా లేకుండా అలర్జీల కోసం / ఊపిరితిత్తుల్లోకి గాలి సాఫీగా ప్రవహించేలా చేసే డీ–కంజెస్టెంట్స్ లేదా యాంటీహిస్టమైన్ మందులు తీసుకోకూడదు. ఎందుకంటే ఇవి బినైన్ ప్రోస్టేటిక్ హైపర్‌ప్లేసియా ముప్పును పెంచే అవకాశం ఉంది.


● చాలా చల్లని వాతావరణంలో మనల్ని మనం వెచ్చగా ఉంచుకోవాలి (చలి వాతావరణం మూత్ర సమస్యలను మరింత పెంచుతుంది).

● చురుగ్గా ఉండాలి, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి ● శరీరకంగా, మానసికంగా ఒత్తిడికి లోనుకాకుండా చూసుకోవాలి. ఒత్తిడిని అధిగమించాలి. (ఒత్తిడి వల్ల మాటిమాటికీ మూత్రవిసర్జనకు వెళ్లాలనిపిస్తుంటుంది).

● కంటినిండా నిద్రపోవాలి .

ముఖ్యంగా... ● పీఎస్ఏ అనే చిన్న పరీక్ష ద్వారా ప్రోస్టేట్ ఎన్‌లార్జిమెంట్ నిరపాయకరమైనదా లేక మేలిగ్నెంటా అన్న విషయం తెలుస్తుంది. 50 ఏళ్లు దాటాక కనీసం నాలుగైదేళ్లకు ఒకసారైనా ఈ పరీక్ష చేయించుకోవాలి. అది ప్రాణరక్షణకు ఎంతగానో తోడ్పడుతుంది.

గుండె రక్షణ కోసం...



ప్రపంచంలోని ఏ దేశంలో లేనంతమంది గుండెజబ్బు బాధితులు మన దేశంలోనే ఉన్నారు. మన దేశంలో ఏటా కోటీ 79 లక్షలమంది గుండెజబ్బులతో చనిపోతున్నారు. కొన్ని జీవనశైలి మార్పుల ద్వారా గుండె జబ్బుల్ని చాలావరకు నివారించవచ్చు.

గుండెకు చేటు తెచ్చిపెట్టే ఆరు ముఖ్యమైన అంశాలు...

● అధిక రక్తపోటు (హై–బీపీ) :ఇది ఓ సైలెంట్ కిల్లర్. దాదాపు 75% గుండెపోట్లకు కారణం. స్థూలకాయులు తమ బరువులో 10 శాతం తగ్గించుకున్నా ఏ మందులూ లేకుండానే హైబీపీని చాలావరకు అదుపు చేయవచ్చు.

● మధుమేహం: డయాబెటిస్ ఉన్నవారు చాలావరకు గుండెజబ్బుల బారిన పడుతుంటారు. అందుకే 40 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరూ హెచ్‌బీఏ1సీ వంటి పరీక్షలను ఏడాదిలో కనీసం రెండుమూడుసార్లు చేయించుకోవాలి. ● ఒంట్లో కొవ్వులూ, కొలెస్ట్రాల్ : ఆహారంలో కొవ్వులతో చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) పెరిగి, గుండెకు చేటు తెచ్చిపెడుతుంది.

● దేహంలో దీర్ఘకాలిక ఇన్‌ఫ్లమేషన్ : చాలాకాలం పాటు ఒత్తిడికీ, ఇతర దీర్ఘకాలపు ఇన్ఫెక్షన్లకూ గురవుతూ ఉండటం, నిద్రలేమి, పొగతాగే అలవాట్లు రోగనిరోధక వ్యవస్థ దెబ్బతినేందుకు దోహదపడతాయి. దాంతో రక్తంలోకి విషపూరితమైన రసాయనాలు విడుదలై రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడతాయి.

గుండెను దృఢంగా ఉంచుకోడానికి చేయాల్సినవి... ● లిఫ్ట్‌కు బదులు మెట్లు వాడటం. ● ఒకేచోట కూర్చోకుండా నడక... సామర్థ్యం మేరకు పరుగు లేదా జాగింగ్. ● కార్లూ, బైకులకు బదులు సైకిల్ వాడటం. ● ఈత, తోటపని చేస్తూ ఉండటం. ● పొగతాగడం, నిద్రలేమికి దూరంగా ఉండటం... ఇవన్నీ దేహానికీ, దాంతోపాటు గుండెకూ ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి.



డా॥ ప్రదీప్ కె. రాచకొండ,
సీనియర్ కన్సల్టెంట్ కార్డియోథొరాసిక్ సర్జరీ.





ఉవ్వెత్తున ఎగసిన 'ఆసియా' ఉత్సవం

ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్... డిజిటల్ టార్చ్ రిలే టెక్నాలజీ... స్టేడియంలోనే ఉవ్వెత్తున ఎగసి ప్రేక్షకుల మీదికే దూసుకొచ్చినట్లు కనిపించిన అలలు... టపాకాయలు లేకుండానే అందరి చుట్టూ బాణాసంచా పేలినట్లుగా అనుభూతి... ఒక్కటేమిటి, ఇలా ప్రతీది అత్యుత్తమ స్థాయి సాంకేతిక నైపుణ్యంతో కూడిన ప్రదర్శన... అనూహ్య రీతిలో, గతంలో ఎన్నడూ చూడని స్థాయిలో అంతా అచ్చెరువొందేలా ఆసియా క్రీడల ప్రారంభోత్సవం జరిగింది... సాంకేతికతను గొప్పగా వాడుకోవడంలో తమ ఘనత ఏమిటో ప్రపంచానికి చైనా మళ్లీ చూపించింది... ఆటలో అగ్రస్థానానికి గురి పెట్టిన ఆ దేశం అసలు సమరానికి ముందే అందరితే ఔరా అనిపించే ఉత్సవాన్ని ప్రదర్శించింది.

ఘనంగా ప్రారంభమైన 19వ ఆసియా క్రీడలు | **అద్భుత ప్రదర్శనలతో ఆకట్టుకున్న వేడుక** | **నేటి నుంచి పతకాల వేట**

హాంగ్జౌ: క్రీడాభిమానులంతా ఎంతో ఆసక్తికరంగా ఎదురు చూసిన 19వ ఆసియా క్రీడలకు విజిల్ మోగింది. శనివారం జరిగిన వేడుకలతో అధికారికంగా పోటీలు ప్రారంభమయ్యాయి. చైనా దేశాధ్యక్షుడు జిన్‌పింగ్ ఈ కార్యక్రమానికి హాజరై పోటీల ప్రారంభపు ప్రకటన చేశారు. 45 దేశాల నుంచి దాదాపు 12 వేలకు పైగా అథ్లెట్లు ఈ ఆసియా క్రీడల్లో పాల్గొంటున్నారు. 80 వేల సామర్థ్యం గల ఒలింపిక్ స్పోర్ట్స్ సెంటర్ వేదికగా ఆరంభోత్సవం జరగ్గా... అదరగొట్టిన మెరుపు ప్రదర్శనలతో స్టేడియం దద్దరిల్లింది.

☛ ఆసియా క్రీడల ఆరంభోత్సవ వేడుకలకు 'టైడ్స్ సర్జింగ్ ఇన్ ఏషియా' అనే నేపథ్యాన్ని ఎంచుకున్నారు. పోటీల వేదిక అయిన హాంగ్జౌ నగరం గుండా కియాన్‌టాంగ్ నది ప్రవహిస్తుంది. ప్రపంచంలో అత్యంత ఎత్తయిన అలలు వచ్చే నదిగా కియాన్‌టాంగ్‌కు గుర్తింపు ఉంది. అందుకే ఆసియాలో ఉధృత అలలు అనే తరహా థీమ్‌ను క్రీడలకు కలిపారు. 13 వేర్వేరు అంశాలు ప్రదర్శించగా అన్నింటా ఏదో ఒక చోట నీటి నేపథ్యం కనిపిస్తూ ఉంటుంది.

☛ ఆసియా క్రీడల్లో నిర్వహిస్తున్న అన్ని రకాల క్రీడల గురించి ప్రత్యేక బ్యాంగ్‌ను ప్రదర్శించారు.

☛ ప్రాచీన చైనా నుంచి మొదలు ఆధునిక చైనా వరకు ఆ దేశ పురోగతి, ప్రస్థానం... ఇలా అన్ని అంశాలను కలుపుతూ చేసిన ప్రత్యేక ప్రదర్శన హైలైట్‌గా నిలిచింది. సంస్కృతి సాంప్రదాయాల గురించి చెబుతూనే కొత్త తరం సాంకేతికలో ఆ దేశం ముందంజ వేయడాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. పోటీల ప్రారంభోత్సవ రోజైన సెప్టెంబర్ 23కు చైనా సౌర వ్యవస్థలో ప్రత్యేక చోటు ఉంది. ఈ సీజన్ ఆ దేశంలో పంట సేకరణ (మన సంక్రాంతిలాంటిది) అతిథులను ఆహ్వానించే సమయం కూడా. అందుకే ఈ కార్యక్రమానికి 'ఆటమ్ గ్లో' అంటూ ప్రత్యేకంగా ప్రస్తావించారు.

☛ 1990, 2010లలో కూడా ఆసియా క్రీడలు నిర్వహించిన చైనా అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేస్తూ... ఈసారి క్రీడలు జరుగుతున్న హాంగ్జౌ సమీపంలోనే మూడు హెరిటేజ్ నగరాల విశేషాలు చెబుతూ 'మెమరీస్ ఆఫ్ జియాంగ్నాన్' పేరుతో క్రీడల మూడు మస్కట్‌లు చెన్‌చెన్, కాంగ్‌కాంగ్, లియాన్ లియాన్ సందడి చేశాయి.





☛ ప్రారంభోత్సవ వేడుకల మార్చ్‌పాస్ట్‌లో అన్నింటికంటే ముందుగా అఫ్గానిస్తాన్, చివరగా ఆతిథ్య చైనా వచ్చాయి. అఫ్గానిస్తాన్ నుంచి రెండు జట్లు బరిలో ఉన్నాయి. ఒకటి మహిళలు లేకుండా ఆ దేశం పంపిన అధికారిక జట్టు కాగా... మరొకటి విదేశాల్లో తలదాచుకొని శిక్షణ తీసుకుంటూ బరిలోకి దిగిన బృందం. ఇందులో 17 మంది మహిళా అథ్లెట్లు ఉన్నారు. మార్చ్‌పాస్ట్ సమయంలో బ్యాక్‌గ్రౌండ్‌లో 'అవర్ ఏషియా' పాటను వినిపించారు.

☛ భారత పురుషుల హాకీ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, ఒలింపిక్ మెడలిస్ట్ బాక్సర్ లవ్లీనా బొర్గొహైన్ మన దేశపు జాతీయ పతాకంతో టీమ్ మార్చ్‌పాస్ట్‌కు నాయకత్వం వహించారు.

☛ చైనాకు చెందిన ముగ్గురు స్టార్లు ప్లేయర్లు, ఒలింపిక్ పతక విజేతలు యి షివెన్, ఫ్యాన్ జెండాంగ్, వాంగ్ జ్యోతిని వెలిగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే వీరంతా ఒకవైపు నిలబడగా... డిజిటల్ పద్ధతిలోనే టార్చ్‌ను వెలిగించారు. టార్చ్‌తో అథ్లెట్ పరుగెడుతూ వెళుతున్న లేజర్ షో ప్రేక్షకులకు కొత్త తరహా అను భూతిని పంచింది. చివర్లో బాణాసంచాను కూడా ఇదే తరహాలో పేల్చి క్రీడల ఆరంభోత్సవానికి ఘనమైన ముగింపునిచ్చారు.











ఏషియాడ్‌లో నేటి భారతీయం

మెడల్ ఈవెంట్స్



షూటింగ్: మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్, వ్యక్తిగత విభాగం: రమిత, మెహులీ, ఆశి చౌక్సీ (ఉదయం గం. 6 నుంచి 9:15 వరకు).

రోయింగ్: పురుషుల లైట్‌వెయిట్ డబుల్ స్కల్స్ ఫైనల్ (అర్జున్ లాల్, అరవింద్ సింగ్; ఉదయం గం. 7:10కు); పురుషుల డబుల్ స్కల్స్ ఫైనల్ (సత్నామ్ సింగ్, పర్మిందర్ సింగ్; ఉదయం గం. 8 నుంచి). మహిళల ఫోర్ ఫైనల్ (అశ్వతి, మృణ్మయి, ప్రియా దేవి, రుక్మిణి; ఉదయం. గం. 8:20 నుంచి). పురుషుల పెయిర్ ఫైనల్: బాబూలాల్ యాదవ్, లేఖ్ రామ్ (ఉదయం గం. 8:40 నుంచి). పురుషుల ఎయిట్ ఫైనల్ (ఉదయం గం. 9:00కు).

మహిళల బాక్సింగ్ (54 కేజీలు తొలి రౌండ్): ప్రీతి × సిలీనా (జోర్డాన్; ఉదయం గం. 11:30 నుంచి). 51 కేజీలు: నిఖత్ × ఎన్గుయెన్ థి టామ్ (వియత్నాం; సాయంత్రం గం. 4:30 నుంచి)

మహిళల టి20 క్రికెట్ సెమీఫైనల్: భారత్ × బంగ్లాదేశ్ (ఉ. గం. 6:30 నుంచి).

ఫుట్‌బాల్ (లీగ్ దశ): పురుషుల విభాగం: భారత్ × మయన్మార్ (సాయంత్రం గం. 5 నుంచి); **మహిళల విభాగం:** భారత్ × థాయ్‌లాండ్ (మధ్యాహ్నం గం. 1:30 నుంచి).

హాకీ (లీగ్ దశ): పురుషుల విభాగం: భారత్ × ఉజ్బెకిస్తాన్ (ఉదయం గం. 8:45 నుంచి).

టేబుల్ టెన్నిస్ (ప్రిక్వార్టర్ ఫైనల్స్): **మహిళల విభాగం:** భారత్ × థాయ్‌లాండ్ (ఉదయం గం. 7:30 నుంచి). **పురుషుల విభాగం:** భారత్ × కజకిస్తాన్ (ఉ.గం. 9:30 నుంచి).

వాలీబాల్ (క్వార్టర్ ఫైనల్): భారత్ × జపాన్ (మధ్యాహ్నం గం. 12 నుంచి).

సిరీస్ విజయం లక్ష్యంగా...



- నేడు ఆసీస్‌తో భారత్ రెండో వన్డే
- అయ్యర్, అశ్విన్‌ల ప్రదర్శనపై దృష్టి
- గెలిస్తేనే సిరీస్‌లో నిలవనున్న ఆసీస్
- మధ్యాహ్నం గం. 1:30 నుంచి స్పోర్ట్స్–18 చానెల్, జియో సినిమా యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం

ఇండోర్: వన్డే ప్రపంచకప్‌కు ముందు జరుగుతున్న చివరి సిరీస్‌ను సొంతం చేసుకొని మెగా ఈవెంట్‌లో పూర్తి విశ్వాసంతో బరిలోకి దిగాలనే లక్ష్యంతో భారత్... తొలి మ్యాచ్‌లో జరిగిన లోపాలను సరిదిద్దుకోవాలనే పట్టుదలతో ఆస్ట్రేలియా... నేడు ఇక్కడి హోల్కర్ స్టేడియంలో జరిగే రెండో వన్డేలో తలపడనున్నాయి. రెండు జట్లలోని బ్యాటర్లు మెరిస్తే భారీ స్కోర్లకు పెట్టింది పేరైన హోల్కర్ స్టేడియంలో అభిమానులకు మరో పరుగుల విందు లభించడం ఖాయం. శనివారం ఇండోర్‌లో వర్షం కురిసినా ఆదివారం మ్యాచ్ సమయంలో ఒకట్రెండుసార్లు చిరుజల్లులు పడే అవకాశముందని స్థానిక వాతావరణ శాఖ తెలిపింది.

తొలి వన్డేలో రుతురాజ్ గైక్వాడ్, శుబ్‌మన్ గిల్, తాత్కాలిక కెప్టెన్ కేఎల్ రాహుల్, సూర్యకుమార్ యాదవ్ అర్ధ సెంచరీలు సాధించడం శుభపరిణామం. అయితే శ్రేయస్ అయ్యర్ తక్కువ స్కోరుకే వెనుదిరిగాడు. రెండో వన్డేలో అయ్యర్ భారీ స్కోరు సాధిస్తే అతను ప్రపంచకప్ మ్యాచ్‌ల్లో ఆడే అవకాశాలు మెరుగవుతాయి. మరోవైపు భారత సీనియర్ పేస్ బౌలర్ మొహమ్మద్ షమీ బంతితో చెలరేగాడు. తొలి వన్డే నుంచి విశ్రాంతి తీసుకున్న సిరాజ్‌ను ఆడిస్తే బుమ్రా ఈ మ్యాచ్‌లో ఆడకపోవచ్చు. ఆఫ్ స్పిన్నర్ అశ్విన్ ఆకట్టుకున్నా ఈ ఒక్క ప్రదర్శన అతనికి సరిపోదు. రెండో మ్యాచ్‌లోనూ ఈ తమిళనాడు స్పిన్నర్ రాణించాల్సి అవసరం ఉంది. ఎడంచేతి వాటం స్పిన్నర్ అక్షర్ పటేల్ చేతి వేలి గాయం నుంచి కోలుకోకపోతే అతని స్థానంలో అశ్విన్ ప్రపంచకప్ జట్టులోకి చివరి నిమిషంలో వచ్చే అవకాశముంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1–0తో ఆధిక్యంలో ఉన్న భారత్ రెండో మ్యాచ్‌లోనూ గెలిస్తే సిరీస్‌ను 2–0తో సొంతం చేసుకుంటుంది. ఈ ఏడాది ఆరంభంలో ఆసీస్ చేతిలో ఎదురైన సిరీస్ ఓటమికి బదులు తీర్చుకుంటుంది.

మరోవైపు ఆస్ట్రేలియా జట్టు సిరీస్‌లో నిలవాలంటే తప్పనిసరిగా గెలవాల్సిన పరిస్థితిలో నిలిచింది. తొలి మ్యాచ్‌లో డేవిడ్ వార్నర్, స్టీవ్ స్మిత్, కామెరూన్ గ్రీన్, లబుషేన్ రాణించినా క్రీజులో నిలదొక్కుకున్న తరుణంలో అవుటవ్వడం ఆసీస్‌ను దెబ్బ కొట్టింది. ఓపెనర్‌గా వచ్చిన ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్ బ్యాట్ నుంచి కూడా పరుగులు వస్తే ఆసీస్ స్కోరు 300 పరుగులు దాటే అవకాశముంటుంది. ఈ మైదానంలో ఈ ఏడాది జనవరి 24న భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య చివరిసారి వన్డే జరిగింది. రోహిత్ శర్మ, శుబ్‌మన్ గిల్ సెంచరీలతో కదంతొక్కడంతో భారత్ 9 వికెట్లకు 385 పరుగులు చేసింది. న్యూజిలాండ్ 295 పరుగులకు ఆలౌటైంది. బౌండరీల దూరం తక్కువగా ఉండటంతో ఈసారీ భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశముంది.

జట్ల వివరాలు (అంచనా)

భారత్: రుతురాజ్ గైక్వాడ్/ఇషాన్ కిషన్, శుబ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్, కేఎల్ రాహుల్ (కెప్టెన్), జడేజా, వాషింగ్టన్ సుందర్, అశ్విన్, శార్దుల్ ఠాకూర్, షమీ, సిరాజ్/బుమ్రా.

ఆస్ట్రేలియా: వార్నర్, మిచెల్ మార్ష్, స్మిత్, లబుషేన్, కామెరూన్ గ్రీన్, అలెక్స్ క్యారీ, జోస్ ఇన్‌గ్లిస్/ఆరోన్ హార్డీ, కమిన్స్ (కెప్టెన్), సీన్ అబాట్, ఆడమ్ జంపా, హాజల్‌వుడ్.

వారణాసిలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం

- శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్ర మోదీ
- హాజరైన భారత క్రికెట్ ప్రముఖులు

వారణాసి: భారత్‌లో మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం అందుబాటులోకి రానుంది. ఉత్తరప్రదేశ్‌లోని తన పార్లమెంట్ నియోజకవర్గం వారణాసిలో నూతన క్రికెట్ స్టేడియం నిర్మాణ పనులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ స్టేడియం నిర్మాణం కోసం 31 ఎకరాలను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రూ.121 కోట్లకు కొనుగోలు చేసింది. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఈ స్టేడియం నిర్మాణానికి రూ. 330 కోట్లు వెచ్చించనుంది. రింగ్‌రోడ్ సమీపంలోని రాజాతలాబ్ ప్రాంతంలో ఈ స్టేడియాన్ని ఏర్పాటు చేయనున్నారు. 2025 డిసెంబర్‌కల్లా ఈ స్టేడియం పూర్తవుతుంది. ఉత్తరప్రదేశ్‌లో ఇది మూడో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం కానుంది. ఇప్పటికే కాన్పూర్, లక్నోలలో ఒక్కో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఉంది. శనివారం జరిగిన శంకుస్థాపన కార్యక్రమానికి భారత క్రికెట్ ప్రముఖులందరూ హాజరయ్యారు. సునీల్ గావస్కర్, కపిల్ దేవ్, సచిన్ టెండూల్కర్, దిలీప్ వెంగ్‌సర్కార్, రవిశాస్త్రి, బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జై షా, ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి సచిన్ టెండూల్కర్ భారత జట్టు జెర్సీ అందజేశారు. రోజర్ బిన్నీ, జై షా భారత జట్టు క్రికెట్ సభ్యులు సంతకాలు చేసిన బ్యాట్‌ను ప్రధానికి ప్రదానం చేశారు.




ప్రధానికి భారత జట్టు జెర్సీ అందజేస్తున్న సచిన్



వెర్‌స్టాపెన్‌కు 'పోల్'

నేడు జపాన్ గ్రాండ్‌ప్రి



సుజుకా (జపాన్): ఈ ఏడాది ఫార్ములావన్ సీజన్‌లో ఎదురులేని రెడ్‌బుల్ జట్టు డ్రైవర్ మాక్స్ వెర్‌స్టాపెన్ తొమ్మిదోసారి పోల్ పొజిషన్ సాధించాడు. శనివారం జరిగిన జపాన్ గ్రాండ్‌ప్రి క్వాలిఫయింగ్ సెషన్‌లో వెర్‌స్టాపెన్ అందరికంటే వేగంగా ల్యాప్‌ను ఒక నిమిషం 28.877 సెకన్లలో ముగించాడు. తద్వారా నేడు జరిగే ప్రధాన రేసును వెర్‌స్టాపెన్ తొలి స్థానం నుంచి ప్రారంభిస్తాడు. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 15 రేసులు జరగ్గా, రెడ్‌బుల్ జట్టు డ్రైవర్లు వరుసగా 14 రేసుల్లో విజేతలుగా నిలిచారు. వెర్‌స్టాపెన్ 12 రేసుల్లో, పెరెజ్ రెండు రేసుల్లో గెలిచారు. గతవారం జరిగిన సింగపూర్ గ్రాండ్‌ప్రిలో ఫెరారీ డ్రైవర్ కార్లోస్ సెయింజ్ చాంపియన్‌గా నిలిచి రెడ్‌బుల్ జట్టు జైత్రయాత్రకు అడ్డుకట్ట వేశాడు.

ఆ ఇద్దరి ఆట ఆకట్టుకుంది

సునీల్ గావస్కర్

భారత స్టార్ ఆటగాళ్లకు తొలి రెండు మ్యాచ్‌లకు విశ్రాంతి ఇవ్వడంతో ఆస్ట్రేలియాతో తొలి వన్డేలో ఫలితం ఎలా ఉంటుందోనని నాతోపాటు పలువురు ఆందోళన చెందారు. కానీ టీమిండియా సులభంగా విజయం సాధించడంతో సంతోషపడ్డ వారిలో నేనూ ఉన్నాను. ఇక రెండో వన్డేలో ఆస్ట్రేలియా గెలిచి సిరీస్‌ను సమం చేస్తే...రాజ్‌కోట్‌లో జరిగే చివరిదైన మూడో వన్డే మ్యాచ్‌కు స్టార్ ఆటగాళ్లతో భారత్ పూర్తిస్థాయి బలగంతో బరిలోకి దిగుతుంది. రోహిత్, కోహ్లిలాంటి ఇద్దరు అనుభవజ్ఞులైన బ్యాటర్లు లేకపోయినా భారీ లక్ష్యాన్ని ఛేదించే సత్తా తమలో ఉందని తాజా గెలుపుతో కేఎల్ రాహుల్ బృందం నిరూపించింది. భారత భవిష్యత్‌కు ఢోకా లేదని చాటింది. టి20 తరహాలో కాకుండా నేర్పుగా ఆడి రుతురాజ్ గైక్వాడ్, సూర్యకుమార్ యాదవ్ అర్ధ సెంచరీలు సాధించడం ఆనందం కలిగించింది. గతంలో వారికి కొన్ని అవకాశాలు లభించినా టి20 తరహాలో దూకుడుగా ఆడి తమ వికెట్లను సమర్పించుకున్నారు. కానీ ఈసారి ఈ ఇద్దరూ సంయమనంతో ఆడి అలరించారు. శుబ్‌మన్ గిల్ తన అద్భుత ఫామ్‌ను కొనసాగించాడు. సొంత మైదానంలో తొలి అంతర్జాతీయ సెంచరీ సాధిస్తాడనుకున్న దశలో అవుటవ్వడం నిరాశ కలిగించింది. మొహమ్మద్ షమీ బంతితో నిప్పులు చెరగడం ఆకట్టుకుంది. దాంతో కోచ్, కెప్టెన్ తుది జాబితాలో ముగ్గురు పేసర్లను ఆడించే విషయాన్ని తీవ్రంగా ఆలోచిస్తారు. వికెట్లు తీసే బౌలర్లను ఆడిస్తే వారు ప్రత్యర్థి బ్యాటర్లు తొందరగా పరుగులు చేయకుండా నియంత్రిస్తారు. సమష్టి ఆటతీరుతో ఆకట్టుకోవడంతో సమీపంలో భారత క్రికెట్ మరిన్ని గొప్ప విజయాలు సాధిస్తుందనే నమ్మకం పెరిగింది.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



OC 32 years/5'10"/ఫెయిర్/CA 90K (pm). Good Looking గల వరుడికి Any OC, BC అందమైన తగిన వధువు కావలెను. సంప్రదించండి : 8688671906 [H-788685]

రెడ్డి/35y/5'9"/ M.Tech/ 2 లక్షలు నెలకు/ 10 Cr ప్రాపర్టీ కలిగిన వరుడికి వధువు కావలెను. డైరెక్ట్ Whatsapp: 8897213126, 8019468462 [H-189400]

రెడ్డి/30y/5'8"/ Fair/ Won Pharmacy/ 2 Lakhs నెలకు/ 20 Acres Land only One Son కి వధువు కావలెను. డైరెక్ట్ Whatsapp: 8897213126, 8019468462 [H-189400]

వైశ్య: సాఫ్ట్‌వేర్/ 5'6"/ 32y/ క్యాస్ట్ నోబార్ (CNB)/ హైదరాబాద్‌లో వెల్‌సెటిల్డ్ గల అందమైన (Handsome) వరుడికి తగిన వధువు కావలెను. అర్జెంట్ సం.ప్ర॥ 9121852866 [H-793353]

Company CEO: రెడ్డి,32, హైలీ Educated, 50Cr ప్రాపర్టీ, *రెడ్డి, 31, B.Tech, డివోర్స్, 60Cr ప్రాపర్టీ, *రెడ్డి, 40,Divorce, 30L సాలరీ, మంచి ఉన్నతస్థాయి వధువులు కావలెను. 9392023911 (Reddy Marriages) [HA-11778]

క్రిస్టియన్ మాల: B.Tech/ C.Govt సెక్షన్ ఇంజనీర్/ లేబర్ Dept (EPF)/ 80,000/- pm/ 6' ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9966760501 [H-14765]

SC హిందూ మాదిగ: B.Tech/ C.Govt ఇన్స్‌పెక్టర్/ ఎక్సైజ్ Dept/ 65,000/- pm/ 5'11" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9963410191 [H-14765]

క్రిస్టియన్ మాల: కట్నం ప్రసక్తి లేదు/ 28/ 5'8"/ B.Tech/ C Govt కస్టమ్స్ ఆఫీసర్/ 80,000/- pm అందమైన వరునికి వధువు కావలెను. 6309258463 [H-14765]

యాదవ: B.Tech(సివిల్)/C.Govt. Asst. మేనేజర్/ SBI/ 65,000/- pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. కట్నం ప్రసక్తి లేదు. Ph: 9515755529 [H-14765]

రజక: కట్నప్రసక్తి లేదు/C.A/ చార్టెడ్ అకౌంటెంట్ / 15 Lakhs. P.A/ 5'10" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618008271 [H-14765]

1 వ పెళ్లి/30, 1L.PM & 2వ పెళ్లి/36Y/కుల పట్టింపు లేదు/2L.PM, బాగా స్థిరపడిన వరునికి వధువు కావలెను. పిల్లలున్నా OK. సంప్ర: 7386429819, 8520829819 [HA-13700]

క్రిస్టియన్ మాల: M.Tech/ 39/5'7"/ Govt చీఫ్ డేటా ఆఫీసర్/ 70,000/- pm/ వెల్ సెటిల్డ్ వరుడికి వధువు కావలెను. Ph: 8790016395 [H-14767]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/Very Good Business/Hyd/ Bang/1990/5'10"/Very Handsome Boy/B.Tech/30L/M/25Cr * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/B.Tech/MS/SWE / 5L / M and 3L/M Rents/60Cr *1997/5'9" *B.Hills-Hyd.* Cont: K.C. Reddy - Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/Now in Hyd / B.Tech / MBA / USA/V.Handsome Boy/1995/5'10"/ 250K/ 70Cr *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/Very BIG Business/1995/ 5'8"/500Cr/Very Handsome Boy/BA/ * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/BIG Industrialist *1994/ 5'11" / B.Sc /UK / 250Cr Very Handsome Boy *Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ B.Tech / MS/ USA/1995/6'/ 130K/400Cr * Cont : K.C. Reddy-Mar-Bureau-Road-No-3, H.Hills-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/MBBS/MD/DM//1995/5'10"/ V.Handsome Boy/400Cr/ * Cont : K.C. Reddy-Mar-BureauHyd. Ph: 9849321309/ 9347807015

Reddy/Divorcee/B.Tech/MS/MBA / V.Big Industry / 1981/500Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/BE/BITS/MS/H1/USA/1992 /6'/330 K/30Cr/ * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd Ph: 9849321309/9347807015

Reddy/B.Tech / MS / USA/Citizen/ 1994/5'9"/120K/150Cr * Cont: K.C. Reddy-MarpBureau-B-Hills-HydPh: 9849321309/9347807015

వరుడు కావలెను

Reddy/Catholic/Beautiful/B.Tech/ Business- Hyd / 1993/5'3/500Cr *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ BBA/MBA/1995/5'5"/Most Beautiful / 70Cr. * Cont : K.C. Reddy Mar - Bureau - Hyd-Ph: 9849321309/9347807015

Reddy / BBA /PGM / Most Beautiful/1997/5'4"/150Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MBA/Most Beautiful /1994/ 5'6"/ 100Cr. *Cont: K.C. Reddy-Mar - Bureau - Hyd- Ph: 9849321309/9347807015

Reddy/ B.Arc/MS / USA/Most Beautiful/1996/5'8"/15Cr. *Cont: K.C. Reddy-Mar - Bureau - Hyd- Ph: 9849321309/9347807015

Reddy/ B.Tech/ MS/ Most Beautiful/1995/5'6"/6Cr *Cont: K.C. Reddy-Mar - Bureau - Hyd- Ph: 9849321309/9347807015

Reddy/Now in Hyd/B.Tech/ MS/USA/1996/5'7"/50Cr *Cont: K.C. Reddy-Mar - Bureau - Hyd- Ph: 9849321309/9347807015

Reddy /B.Tech / Most Beautiful/1999/5'8"/15Cr. *Cont: K.C. Reddy-Mar - Bureau - Hyd- Ph: 9849321309/9347807015

Reddy/ MBBS / MD/DM / Most Beautiful/1994/5'6"/100Cr *Cont: K.C. Reddy-Mar - Bureau - Hyd- Ph: 9849321309/9347807015

Reddy/Divorcee/ B.Tech/ Most Beautiful/1985/5'5"/400Cr *Cont: K.C. Reddy-Mar - Bureau - Hyd- Ph: 9849321309/9347807015

[D-827]

కులప్రసక్తి లేదు: BC-B/ డైవర్స్/ 34/5'7"/ B.Tech/ MNC/ Hyd/1.5 Lakh.pm/ వెల్‌సెటిల్డ్ వరుడికి Any డిగ్రీ సాంప్రదాయ వధువు కావలెను. Ph: 7036964474 [H-14767]

కుల, కట్నం ప్రసక్తి లేదు. సెంట్రల్ Govt. సొంత ఇల్లు 46 సం. వెల్‌సెటిల్డ్ వరుడికి మంచి గుణం, సంప్రదాయం గల వధువు కావలెను. డైరెక్ట్ 9573428169. [B-788021]

వడ్డెర/2వ వివాహం/45సం॥/5.7/కుల పట్టింపు లేదు/ సొంతవ్యాపారం నెలకు లక్ష రూ॥ఆదాయం, 12సం॥పాప 18సం॥ బాబు ఉన్నారు ఎటువంటి బాదరబందీ, పిల్లలులేని వారు జీవితభాగస్వామి కావలెను.(డైరెక్ట్) ✆ 9949699139 [G-781719]

★★

కుల పట్టింపు లేదు, M.B.A., 40, 5.8 ఎత్తు, సొంత బిజినెస్, పొలములు, కోట్ల ప్రాపర్టీస్ ఒంటరి వరునికి విడో, ఒంటరి, లేదు, డైవర్స్ 45 సం॥లలోపు 1, 2వ వధువు కావలెను.(నో బ్రోకర్స్). నం : 9290557696 [B-1210023]

నో క్యాస్ట్, మతం, కట్నం, చదువుతో పనిలేదు విడో / డైవర్స్, 39 సం.లోపు అమ్మాయి కావలెను. కొత్త దుర్గా నాగేంద్ర వర ప్రసాద్ BA, జర్నలిజం, NGO, రైటర్, ప్రవేట్ జాబ్. డైరెక్ట్, తెనాలి-2. 6301554541. [B-1193667]

కమ్మ: 33Y 5'6", A.P Govt (VSWS Dept) జాబ్ 30k PM సొంత ఇల్లు+పొలం గల వరునికి డిగ్రీ చదివిన వధువు కావలెను. నోబ్రోకర్స్, డైరెక్ట్ సంప్ర॥✆9133557586. [O-191660]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE, MS, 30, 6'2", SWE, 310 K, 100 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5'8", Sr SWE, 160 K, 30 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 11", Sr Cloud Engineer, 170 K, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS (USA), MBA (ISB), 30, 5' 11", 36 L P/A, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, MS (USA), 26, 5' 5", Hyderabad, Rich Family, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి CA, 29, 5' 5", 100 Crores, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 5' 4", SWE, 120 K, H1, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 5", Analyst, 95 K, 25 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



www.avinashreddy.com
అవినాష్ రెడ్డి మ్యారేజెస్
(రెడ్డిలకు మాత్రమే)
690, Road No.3, Banjara Hills, (TV 9 : Opp. Colony) Hyderabad
D.V. Koti Reddy
98480 11818, 93933 11818

రెడ్డి BE, MS, 28, 6'2", Engineer, 150 K, 15 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK, BE (BITS), 29, 5' 10", SWE, 150 K Pounds, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BBA, 29, 5'8", Developer, 70 Crores, Hyd, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి M.Tech (IIIT), MS, 30, 6'2", Sr Engineer, 10 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, BS, MA, 29, 5' 2", 230 K, 15 Crores, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBA, 29, 5' 4", 1.5 L P/M, 20 Crores, Hyd, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27, 5' 3", PG Doctor, 5 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, 32, 5' 4", SWE, 11 L P/A, 10 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER


క్రిస్టియన్ - శ్రీవైష్ణవులు (BC-D) ప్రభుత్వ ఉద్యోగి వయస్సు 46సం॥, 2వ, ఎత్తు 5'-6", టీచర్ వరునికి హౌస్ వైఫ్‌గా ఉండ తగిన క్రిస్టియన్ వధువు కావలెను. "నోబ్రోకర్స్" డైరెక్ట్ : 99632 13831 [R-6157]

2వ పెళ్లి/Govt. ఎంప్లాయ్/3,00,000/- (PM)/ 38years కుల పట్టింపు లేని, కోట్ల ప్రాపర్టీ కలిగి బాగా స్థిరపడిన కుల ప్రసక్తి లేని అందమైన వధువుకు వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా OK) సంప్ర : 9133715309 [H-788685]

రెడ్డి/కుల పట్టింపు లేదు/ 46yr/5'3"/MA/ Govt. స్కూల్ టీచర్ 95K (pm) డైవర్స్ (నో చిల్డ్రన్స్) వెల్ సెటిల్డ్ గల వధువుకి రెడ్డి, కాపు & కమ్మ గల వరుడు కావలెను. 7286031653 [H-788685]

వైశ్య/ 45y/5'5"/Own Super Market/ 1 లక్ష నెలకు/ 2 Cr ప్రాపర్టీ / Widow వధువుకి వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. మైత్రి మ్యారేజ్ బ్యూరో. Ph: 8019484384, 8019468462 [H-189400]

వరుడు కావలెను



No Caste Bar/1వ, 2వ 1కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు. వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం OK. త్వరగా చూసు కునే వారి కోసం మాత్రమే. Ph: 7794960803 [H-793451]

రెడ్డి/39y/5'4"/G. Employ/ Late Marriage/ 60K p/m / 3 Cr ప్రాపర్టీ కల్గిన వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. మైత్రి మ్యారేజ్ బ్యూరో CNB. Ph: 8019484384, 8019468462 [H-189400]

కమ్మ/ 40y/5'5"/G. Employ/ 50K p/m / Own House/ 10 Acres తోట/ సొంత ఇల్లు కల్గిన వధువుకు వరుడు కావలెను. మైత్రి మ్యారేజ్ బ్యూరో CNB. Ph: 8019484384, 8019468462 [H-189400]

రెడ్డి: విడో/60y/5'5"/V.Fair/Govt(H.M) రిటైర్డ్/ సొంత ఇల్లు & రెంట్స్/25 ఎకరాల కొబ్బరి తోట / 2L PM/ పిల్లలులేని ఒంటరి వధువుకు, వరుడు కావలెను. కుల, ఆస్తిప్రసక్తిలేదు. Ph: 7287079096 [H-793353]

FC: విడో/ 60y/ తెల్లని ఛాయ/ ప్రభుత్వ రిటైర్డ్/ 2 చిన్న ఇళ్ళు కల ఒంటరి వధువుకు కులప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 9550629225 [H-793353]

కుల ఆస్తిప్రసక్తిలేదు: /55y/ శెట్టిబలిజ/ Govt Employee/ సొంత ఇల్లు /వ్యవసాయ భూమి అన్ని విధాల స్థిరపడ్డ వధువుకు, FC/BC వరుడు కావలెను. ఇల్లరికం OK. Ph: 9542817551 [H-793353]

రెడ్డి: విడో/58y/5'4"/ V.Fair / పెన్షనర్ /సొంతఇల్లు / 5ఎకరాల పొలం/ సాంప్రదాయ కుటుంబానికి చెందిన వెల్‌సెటిల్డ్ వధువుకు, మంచి స్నేహస్వభావం కల వరుడు కావలెను. కులప్రసక్తిలేదు. Ph: 7702151499 [H-793353]

కుల, ఆస్తి పట్టింపు లేదు/జాబ్/బిజినెస్/ 5 కోట్లు ప్రాపర్టీ గల అందమైన వధువుకి 1వ, 2వ, వరుడు కావలెను. ఖచ్చితంగా వివాహ సంబంధం కుదుర్చబడును. ఇల్లరికం OK. Ph: 9704477206 [H-793451]

కాపు / కుల పట్టింపు లేదు/రెండవ పెళ్ళి/53yవిడో/ సొంత ఇల్లులు/రెంట్స్/పిల్లలు లేదు/సొంత ప్రాపర్టీ / ఎలాంటి బాదరబందీలేని వధువుకు వరుడు కావలెను. అర్జెంట్. ఇల్లరికం OK, నో బ్రోకర్స్. Ph: 7799083500, 7386660643 [H-793451]

రెండో పెళ్ళి/విడో/55y/గుంటూరు/Lecturer, Own House (రెంట్స్) కోట్ల ప్రాపర్టీ గల పిల్లలులేని ఏ బాదరబందీలేని ఏకైక వధువుకు వరుడు కావలెను. (పిల్లలున్నా OK) Ph: 8519803423 [H-793451]

ఆర్యవైశ్య/ 22y&24y&25y&26y&27y&29y&31y& 32y&34y&36y&38y&40y&42y&44y&46y&48y&49y &51y&52y&54y&55y&56y&58y&59y/జి.సుధాకర గుప్తా "మా సేవ" (Since 1998) : PH/WA: 9291503949 [H-793451]

కుల పట్టింపు లేదు/35years, 2వ పెళ్లి Govt. ఎంప్లాయ్, 2,50,000/- (pm), కోట్ల ప్రాపర్టీ కలిగి & బాగా స్థిరపడిన అందమైన వధువుకు వరుడు కావలెను (ఇల్లరికం & పిల్లలు ఉన్నా OK) సంప్ర : 7386550413 [H-788685]

వయసు: 37 yrs/ఎత్తు 5'8"/గవర్నమెంటు జాబ్, 1 Lakh జీతం కలిగిన అందమైన అమ్మాయికి వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. పిల్లలున్నా OK. Ph: 8019954482 [H-788685]

Widow : మహిళలు /46, 48, 51Years/ *డైవర్స్/45, Govt. జాబ్. *క్రిస్టియన్ 58. తగిన/పార్ట్‌నర్ కావాలి. Caste/ Age No.Bar. Confidential సర్వీస్‌తో Match చూడబడును. వాట్సప్ చేయండి మీ వివరాలను Ph: 6304826162 [HA-11778]

రెడ్డి: / విడో/ కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/ A:30, Qly: డిగ్రీ/బిజినెస్‌లు కలిగిన అందమైన వధువుకి 1st or 2nd మ్యారేజ్ వరుడు కావలెను.(ఇల్లరికం OK) Ph: 8143011223 [HA-11778]

బ్రాహ్మణ: 30yrs/ 5'4"/ ఆత్రేయసా గోత్రం/ B.Sc., B.Ed/ Pvt టీచర్ / రిక్రూట్‌మెంట్/ వెల్ సెటిల్ ఫ్యామిలీ /Pvt, Govt జాబ్ & పురోహితం అయిన Ok. Ph: 9110723130 [HA-11778]

SC మాల: B.Tech/ C.Govt.Asst. మేనేజర్/ కెనరాబ్యాంక్/60,000/- pm/5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [H-14765]

క్రిస్టియన్ మాదిగ: M.Sc/Agri/ Govt. AEO/ అగ్రికల్చర్ Dept / 45,000/- pm/5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9963410191 [H-14765]

ముదిరాజ్: B.Tech/ Govt. Asst ఇంజనీర్ /R&B/ 50,000/- pm/5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618007652 [H-14765]

SC హిందూమాల : ఏకైక కుమార్తె /B.Tech/ Govt ల్యాండ్ సర్వేయర్/రెవెన్యూ Dept/ 38,000/- pm/5'5" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9966760501 [H-14765]

వడ్డెర: /B.Tech/ C.Govt. ఎలక్ట్రికల్ ఇంజనీర్/ BHEL/ 55,000/- pm/ 5'5" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618008271 [H-14765]

1వ పెళ్లి/26, 1L.PM & 2వ పెళ్లి/32Y/కుల పట్టింపులేదు/2.5L.PM, బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను. పిల్లలున్నా OK. సంప్ర:8520829819, 7386429819 [HA-13699]

కాపు(మున్నూరు కాపు): డైవర్స్/ 24y/ B.Tech/SWE/ Hyd/ 9 Lakhs P/A/ KPHBలో Own ప్లాటు గల ఏకైక వధువుకు Business/ Job వరుడు కావలెను. Ph: 9848226983, 9640667754 [H-788549]

కాపునాయుడు: డైవర్స్/ 29y/M.Sc/ Group-2 ఆఫీసర్/60K P/M Own House/ Agri Lands గల పిల్లలులేని వధువుకు తగిన బిజినెస్/జాబ్ వరుడు కావలెను. Ph: 6309344166, 9640667754 [H-788549]

కులపట్టింపు లేదు: విడో/46y/Dept of Fishers/ Animal Husbandery 1.5L PM/ Own Villa/ 25ఎకరాల Lands. కోట్ల ప్రాపర్టీగల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9515330584 [H-788549]

రెడ్డి: డైవర్స్/31y/5'4"/ M.Tech/SWE. 27L P/A/ 4yrs Baby. రెడ్డి/ విడో /26y/V.Fair/B.Tech/ SWE/18L P/A పిల్లలు లేరు. కోట్ల ప్రాపర్టీగల వధువులకు వరులు కావలెను. Ph: 9553652167, 9640667754 [H-788549]

హిందూ మాల: 25/5'4"/B.Tech/ C.Govt. బ్యాంక్ డిప్యూటీ మేనేజర్/ SBI/60,000/- pm/ అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6309258463 [H-14767]

SC మాల & క్రిస్టియన్ B.Tech(EEE) C.Govt. డిప్యూటీ మేనేజర్ /SBI/ 65,000/- pm/5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9676995093 [H-14767]

SC మాదిగ & క్రిస్టియన్: B.Tech (సివిల్)/ Govt.A.E/55,000/- PM/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093 [H-14767]

క్రిస్టియన్ మాల: B.Tech(EEE)/ 30/5'4"/ Govt. మేనేజర్/ బ్యాంక్ ఆఫ్ ఇండియా/ 60,000/- pm/ అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8790016395 [H-14767]

క్రిస్టియన్ మాల : 2వ పెళ్ళి/ B.Tech (EEE) /32/ 5'4"/SWE/TCS/80,000/- PM పిల్లలు లేని అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8790016395. [H-14767]

SC మాల: ఏకైక కుమార్తె /B.Tech/ C.Govt. సీనియర్ ఆడిటర్ /60,000/- pm/ 5'4" ఎత్తు/ 27 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [H-14767]

బ్రాహ్మణ: 24/ 5'3"/B.Sc *27/5'4"/MBA *30/5'3"/B.Sc *32/5'2"/ఇంటర్ వధువులకు వరులు కావలెను. జాబ్/బిజినెస్/ పురోహితులకు త్వరగా కుదుర్చబడును. వాట్సప్: Ph: 7842635086. [H-14767]

★★

గౌడ్/30/5'6"/MBBS/ENT 1st year/*31/5'3"/ MBBS/MS/MCH/Surgical oncology *28/ 5'3"/BE Sr. Associate/15L/BLR *29/5'1"/ B.Tech/ BLR అమ్మాయిలకు తగిన వరులు కావలెను. సంప్ర : శుభమస్తు DSNR, Hyd. S.రాములు గౌడ్ Ph: 8790690309 [H-793355]

పద్మశాలి, క్రిస్టియన్, డైవర్స్ (BPT, MIAP) 30 yrs, 5'.1", Good Look, ఇన్‌కం, 35,000/-(PM), Property : 50 Lakhs, Girl. 5 Yrs, No Caste, No Brokers, VJA ✆ 94946 50753 [B-1210228]

వేదికలు



కావ్య మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ, లేట్ మ్యారేజెస్, డైవర్స్, విడోస్, విడోయర్స్, పెన్షనర్స్. అన్ని కులాలవారికి త్వరగా కుదుర్చబడును స్త్రీలకు ఫ్రీ. Ph: 7702526428 [H-788549]

ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-189422]

రెడ్డి: NRI, డాక్టర్స్, సాఫ్ట్‌వేర్, హై Profiles ఫస్ట్, సెకండ్ లేట్ పెళ్లి సంబంధాలు. మంచి సర్వీస్‌తో Match ని సెట్ చేసే మీ రెడ్డి Marriages. రిజిస్ట్రేషన్ కోసం Whatsapp Ph: 9392023911 చేయండి. [HA-11778]

ఫ్రీ రిజిస్ట్రేషన్ అన్ని కులములవారికి Govt/సాఫ్ట్‌వేర్/గెజిటెడ్/ MBBS/ PG/ NRI/Pvt/బిజినెస్/1వ/2వ/లేట్ AP, TS 15 సం॥ Exp. Ph: 8712384555 [H-30503]

గంగపుత్రుల పెళ్లి సంబంధాలకై బెస్త, గూండ్ల, అగ్నికుల క్షత్రియ, వాడబలిజ, జాలరి & ఇతరత్రా. శ్రీ గంగాభవాని గంగపుత్రుల వివాహ పరిచయాలు. అంబర్‌పేట్, Hyd. Ph: 9000541008 [H-189411]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/ Est: 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2nd లేట్/విడో సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకులు: స్వర్గీయ S.నారదాగౌడ్, Ph: 8790690309 [H-788919]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14769]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14769]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14769]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14769]

Kamma - Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14769]

కాపు, బలిజ, మున్నూరుకాపు, ఇంజనీర్స్, డాక్టర్స్, గ్రూప్స్, IM, IIT, బిట్స్, బిజినెస్, హైప్రొఫైల్స్, ప్రత్యేక శ్రద్ధతో చూడబడును. Since: 23yrs, శ్రీ ప్రియదర్శిని మ్యాట్రిమోని. Ph: 9346344474. [H-14767]

★★

Free Registration బ్రాహ్మణ మరియు అన్నికులాల SWE, Govt. Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp). [HA-500]

హిందూ, క్రైస్తవ, మాలల వివాహ పరిచయ వేదిక కళ్యాణ మాల 14-10-2023 శనివారం ఉ. 10 గం. నుండి 2 గం. వరకు సెయింట్ జాన్స్ లూథరన్ చర్చి, రామారావుపేట, కాకినాడ. ✆ 9440545049 [B-788195]

నేడు, రేపు వర్షాలు

- 30న అండమాన్ సముద్రంలో అల్పపీడనం
- ఆపై మరింత బలపడే అవకాశం



సాక్షి, విశాఖపట్నం:దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి కొమరిన్ ప్రాంతం వరకు తమిళనాడు మీదుగా ఉపరితల ద్రోణి కొనసాగుతోందని.. సముద్ర మట్టానికి 1.5 కి.మీ. ఎత్తులో ఇది విస్తరించి ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) శనివారం రాత్రి నివేదికలో తెలిపింది. అదేవిధంగా రాష్ట్రంపైకి నైరుతి, పశ్చిమ గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా ఆదివారం కోస్తాంధ్రలో అనేక చోట్ల, రాయలసీమలో కొన్నిచోట్ల, సోమవారం రాష్ట్రవ్యాప్తంగా కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. అదే సమయంలో ఆయా ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో పాటు పిడుగులు సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించింది. శనివారం కృష్ణా, విజయనగరం, అనకాపల్లి, ఏలూరు, కాకినాడ, ఎన్టీఆర్, సత్యసాయి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. హనుమాన్ జంక్షన్‌లో 7.7 సెం.మీ., నర్సీపట్నం 7.6, విజయనగరంలో 7.4, గన్నవరం విమానాశ్రయంలో 6.2, పెనుకొండలో 5.7, విజయవాడలో 5.5, ఉప్పలపాడులో 5.3, కనసానపల్లిలో 5.3 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదైంది.

29న ఉపరితల ఆవర్తనం

కాగా.. ఉత్తర అండమాన్ సముద్రం, పరిసర ప్రాంతాల్లో ఈ నెల 29వ తేదీన ఉపరితల ఆవర్తనం ఏర్పడనుంది. 30వ తేదీకి అది ఉత్తర అండమాన్, దానికి ఆనుకుని ఉన్న తూర్పు మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనంగా మారనుంది. ఆపై ఈ అల్పపీడనం బలపడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది.

పురాతన వంగడాలపై ఉద్యాన వర్సిటీ దృష్టి

సంప్రదాయ కూరగాయ వంగడాల పరిరక్షణకు చర్యలు

- శతాబ్దాల చరిత్ర కలిగిన అరుదైన 30కి పైగా వంగడాలపై పరిశోధనలు
- ఆంధ్రాకు మాత్రమే ప్రత్యేకమైన సంప్రదాయ పంటలు



అంతరించిపోతున్న అరుదైన కూరగాయల రకాలు

సాక్షి, అమరావతి: అంతరించిపోతున్న సంప్రదాయ కూరగాయ పంటల పరిరక్షణకు పశ్చిమ గోదావరి జిల్లా వెంకట్రామన్నగూడెంలోని వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం నడుం కట్టింది. పురాతన కాలం నాటి వంగడాలపై ఇప్పటికే పరిశోధనలు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే పరిమితమైన వీటికి శతాబ్దాల చరిత్ర ఉంది. తెలుగు వారి ఆహార అలవాట్లు, జీవనోపాధిలో కూడా ముఖ్య పాత్ర పోషించిన అనేక వంగడాలు నేడు కనుమరుగైపోతున్న జాబితాలో చేరాయి. అపారమైన పోషక విలువలు కలిగిన వంగడాలు ఒక్కొక్కటిగా అంతర్ధానమవుతుండటం ఆందోళన కల్గిస్తోంది. ఈ నేపథ్యంలోనే 30కి పైగా కూరగాయ వంగడాలను సంరక్షించి భవిష్యత్ తరాలకు అందించేలా ఉద్యాన వర్సిటీ కృషి చేస్తోంది.

అంతరించిపోతున్న అరుదైన రకాలివీ..

అంతరించిపోతున్న 10 రకాల కూరగాయల్లో 50కు పైగా వంగడాలు ఉన్నాయి. మిర్చిలో భౌగోళిక గుర్తింపు పొందిన గుంటూరు సన్నం రకం, నల్లపాడు లోకల్, దుర్గాడ మిర్చి (బారే మిర్చి), ఊసిమిలగి, లావంగ్, గోల్కొండ, సదాశివపేట, శివాలి, ముండు, వరంగల్ సాంబ, పచ్చమిరప, అనకాపల్లి పొట్టి మిరప, బొంగు మిరప, దేశవాళీ, లావాలు, రసగుల్లా వంటి మిరప రకాలు అంతరించిపోతున్న వంగడాల జాబితాలో ఉన్నాయి. వంకాయలో దొమ్మేరు, పెన్నాడ, రాయదుర్గం, నెల్లూరు, శ్రీకాకుళం లోకల్ రకాలతోపాటు మెట్ట వంగ, మోతుమాల వంకాయ, బాపట్ల రకాలు కూడా ఈ జాబితాలోనే ఉన్నాయి. కర్బూజలో సిద్ధవాతం రౌండ్, లాంగ్, పప్పాసా, బతీసా, కుంకుమ బతీసా, శరబత్ సిరంగి, పత్తిదోశ, అల్లంగీర్, బత్సపండు, శరబత్, శరబత్ అనార్, తెల్లకాయ, జమీన్ రకాలు కూడా అంతరించిపోతున్న జాబితాలో ఉన్నాయి. గుమ్మడి కాయలో బలరాం, జోగెంపేట లోకల్, కాకరకాయలో అనంతపురం, వైఎస్సార్ లోకల్, దోశకాయల్లో రంపచోడవరం పెద్ద సైజు, నక్క దోశకాయ, పండరి దోశ బుడంకాయలు, స్నాప్ మెలాన్‌లో కోటిపల్లి లంక లోకల్, గుమ్మడికాయలో బలరాం, జోగెంపేట లోకల్, చిక్కుడులో కనుపు, పాల చిక్కుడు రకాలు కూడా అంతరించిపోతున్న జాబితాలో ఉన్నాయి. వీటిలో ఒక్కో రకానికి అనేక ప్రత్యేకతలు ఉన్నాయి.


అంతరించిపోవడానికి కారణాలివే..

వాతావరణ మార్పులు, పెరుగుతున్న నగరీకరణ, మారుతున్న ఆహారపు అలవాట్లు సంప్రదాయ కూరగాయల సాగు, వినియోగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దీనికి తోడు ఏటా పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులు, తక్కువ ఉత్పాదకత, పరిమిత మార్కెటింగ్ సౌకర్యాలు, కొత్త వంగడాల నుంచి వస్తున్న పోటీతోపాటు వీటిలో ఉండే పోషక, ఔషధ విలువలు, తినడం వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన లేకపోవడంతో క్రమేపీ వాటి సాగు తగ్గిపోతోంది. ఇప్పటివరకు వీటి సాగు, ప్రాసెసింగ్, మార్కెటింగ్ వంటి వాటిపై తగిన పరిశోధనలు లేకపోవడంతో ఉత్పత్తి, వినియోగం తగ్గిపోతూ వచ్చింది. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ఈ జాబితాలో మరిన్ని వంగడాలు చేరే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

పరిరక్షణ లక్ష్యంగా అడుగులు

ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వీటిని అభివృద్ధి చేసేందుకు ఉద్యాన వర్సిటీ విస్తృత పరిశోధనలకు శ్రీకారం చుట్టింది. మరోవైపు సేంద్రియ పద్ధతుల్లో వీటి సాగుపై గిరిజన, మైదాన ప్రాంత రైతులకు శిక్షణ ఇవ్వడం, మార్కెట్లతో అనుసంధానిస్తూ సరఫరా గొలుసును బలోపేతం చేయడం, పంటకోత అనంతర నిర్వహణ, నిల్వ సామర్థ్యం మెరుగుపర్చడంపై శాస్త్రవేత్తలు దృష్టి సారించారు. రెస్టారెంట్లు, హోటళ్లు, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలలో వినియోగాన్ని ప్రోత్సహించేలా బ్రాండింగ్‌తో మార్కెట్‌లోకి తీసుకెళ్లాలని సంకల్పించారు. పెద్దఎత్తున ప్రభుత్వ సబ్సిడీలు అందించడం ద్వారా సాగును ప్రోత్సహించేలా చర్యలు తీసుకోనున్నారు.

అరుదైన వంగడాలకు పూర్వ వైభవం



అంతరించిపోతున్న అరుదైన వంగడాలను వారసత్వ సంపదగా భవిష్యత్ తరాలకు అందించాలన్నదే మా ఆలోచన. ఏపీలో వేల రకాల పురాతన వంగడాలు ఉన్నా కేవలం గుంటూరు సన్నం చిల్లి, బనగానపల్లె మామిడి, అరుకు వ్యాలీ అరబికా కాఫీకి మాత్రమే భౌగోళిక గుర్తింపు లభించింది. విదేశాల నుంచి పెద్దఎత్తున దిగుమతి అవుతున్న కూరగాయలకు అలవాటు పడిపోతున్న పట్టణ ప్రాంత వాసులకు వీటిలో ఉండే పోషక, ఔషధ విలువలు, ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తే కచ్చితంగా వీటికి పూర్వవైభవం వస్తుంది. ఆ దిశగా యూనివర్సిటీలో పరిశోధనలకు శ్రీకారం చుట్టాం.

– డాక్టర్ తోలేటి జానకిరామ్, వీసీ, వైఎస్సార్ ఉద్యాన వర్సిటీ

మావోయిస్టుల తలలకు వెల

• తెలంగాణ

చర్ల: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శనివారం పోలీసులు మావోయిస్టుల ఫొటోలతో కూడిన పోస్టర్లను వేయించారు. మావోయిస్టు పార్టీలోని తొమ్మిది మంది నేతల ఫొటోలు, వారి గురించి సమాచారం ఇచ్చినా.. పట్టించినా రూ.4 లక్షలు మొదలు రూ.20 లక్షల వరకు నగదు బహుమతి ఇస్తామని ప్రకటించారు. ఇందులో కొయ్యాడ సాంబయ్య అలియాస్ గోపన్న అలియాస్ ఆజాద్ (రూ.20లక్షలు), గజేందర్ అలియాస్ మధు(రూ.8 లక్షలు), కురసం మంగు అలియాస్ భద్రు (రూ.8 లక్షలు), కుంజీ వీరయ్య అలియాస్ లచ్చన్న (రూ.8 లక్షలు), పొట్టం సంకి అలియాస్ అరుణ (రూ.4 లక్షలు), మంగ్తు (రూ.4 లక్షలు), దీపక్ (రూ.4 లక్షలు), చిలక (రూ.4 లక్షలు), వెట్టి దేవ అలియాస్ బాలు (రూ.4 లక్షలు) గురించి చెప్పిన వారికి నగదు బహుమతిని ఇస్తామంటూ ప్రకటించారు. కాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం యామన్‌పల్లి సమీపంలో ఐదుగురు మావోయిస్టు పార్టీ సానుభూతిపరులు పట్టుబడినట్లు ఎస్పీ పుల్లా కరుణాకర్ శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు.

బాల్య వివాహాలను నివారిస్తున్నాం


మెప్మా డైరెక్టర్ విజయలక్ష్మి



మాస్టర్ ట్రైనర్ల శిక్షణ సదస్సులో మాట్లాడుతున్న మెప్మా ఎండీ విజయలక్ష్మి

సాక్షి, అమరావతి: పట్టణ ప్రాంతాల్లోని 25 లక్షల మంది స్వయం సహాయక పొదుపు సంఘాల మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం మెప్మా ఆధ్వర్యాన ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మెప్మా డైరెక్టర్ వి.విజయలక్ష్మి అన్నారు. ముఖ్యంగా మహిళలు, వారి కుటుంబ సభ్యులకు నీటి సంరక్షణ, వ్యక్తిగత ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత, ఘన వ్యర్థాల నిర్వహణ, రుతుక్రమ పరిశుభ్రత, బాల్యవివాహాల నివారణ గురించి అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. మున్సిపాలిటీకి ఇద్దరు చొప్పున 240మంది మాస్టర్ రిసోర్స్ పర్సన్ల(మాస్టర్ ట్రైనర్ల)ను ఎంపికచేసి వారికి మెప్మా ఆధ్వర్యాన యూనిసెఫ్ నిపుణులతో విజయవాడలో రెండు రోజులు నిర్వహించిన శిక్షణ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడంతోపాటు ఆరోగ్యం కూడా చాలా ప్రధానమని చెప్పారు. మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రాథమిక ఆరోగ్య సూత్రాలతోపాటు వాటర్, శానిటేషన్ అండ్ హైజీన్ (వాష్)పై ఇక్కడ శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు మున్సిపాలిటీల్లోని రిసోర్స్ పర్సన్లకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఆ తర్వాత ఆర్పీల ద్వారా పట్టణాల్లోని స్వయం సహాయక సంఘాల మహిళలు అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు.

మావోయిస్టు డిప్యూటీ కమాండర్ అరెస్టు



మావోయిస్టు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ తుహిన్‌సిన్హా

చింతూరు (అల్లూరి సీతారామరాజు జిల్లా): మావోయిస్టు పార్టీకి చెందిన ప్లాటూన్-8 డిప్యూటీ కమాండర్ మడకం ఉంగ అలియాస్ ఉంగాల్‌ను శనివారం అరెస్టు చేసినట్లు ఎస్పీ తుహిన్‌సిన్హా తెలిపారు. చింతూరు పోలీసుస్టేషన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు నష్టం చేకూర్చాలనే ఉద్దేశంతో మందుపాతర్లు అమరుస్తున్న క్రమంలో చింతూరు మండలం లంకపల్లి అటవీప్రాంతంలో అతను పోలీసులకు పట్టుబడినట్లు తెలిపారు. వార్షికోత్సవ వారోత్సవాలు జరుగుతున్న సమయంలో మావోయిస్టు పట్టుపడడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఉంగాల్‌కు అల్లూరి సీతారామరాజు జిల్లాతో పాటు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన సుమారు 37 ఘటనలతో ప్రమేయమున్నట్లు ఆయన వెల్లడించారు. అతని వద్ద నుంచి రెండు డిటోనేటర్లు, రెండు గ్రనేడ్లు, కార్డెక్స్ వైరు, ప్రెషర్‌కుక్కర్, ఇనుపముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. రంపచోడవరం ఓఎస్డీ కేవీ మహేశ్వరరెడ్డి, సీఆర్పీఎఫ్ కమాండెంట్ ధర్మప్రకాష్, సీఐ అప్పలనాయుడు, ఎస్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

సీఆర్డీఏలో అనధికార లేఅవుట్లపై చర్యలు

సాక్షి, అమరావతి: ఏపీ సీఆర్డీఏ పరిధిలో అనధికార లే అవుట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ వివేక్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇలాంటి లే అవుట్లలో ప్లాట్లు కొని ప్రజలు మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. సీఆర్డీఏ అనుమతితో వేసిన లే అవుట్లలో అన్ని అనుమతులతో పాటు రోడ్లు, డ్రైనేజీ, నీటి సరఫరా వంటి సదుపాయాలు ఉంటాయని పేర్కొన్నారు. అనధికార లే అవుట్లు, కట్టడాలపై 7095599838 (వాట్సాప్) లేదా 0866-2527154 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. సీఆర్డీఏ పరిధిలో అనుమతి పొందిన లే అవుట్ల సమాచారం కోసం సంస్థ వెబ్‌సైట్‌లో చూడాలని సూచించారు.

వైజాగ్ ఓపెన్ గోల్ఫ్ విజేత తంగరాజా



విజేతకు ట్రోఫీ అందిస్తున్న సీఎస్ జవహర్‌రెడ్డి

విశాఖ స్పోర్ట్స్: వైజాగ్ ఓపెన్ గోల్ఫ్–2023 టైటిల్‌ను ఎస్.తంగరాజా సాధించాడు. విశాఖలోని ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ కోర్స్‌లో ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఇండియాలో భాగంగా శనివారంతో ముగిసిన వైజాగ్ ఓపెన్ గోల్ఫ్‌లో శ్రీలంక గోల్ఫర్ తంగరాజా రూ.15 లక్షలతో పాటు ట్రోఫీని కైవసం చేసుకున్నాడు. చివరిదైనా నాలుగో రౌండ్‌లో ఒక్కసారిగా అండర్ 8 స్కోర్ 280 పాయింట్లతో నిలిచి ఒక్క పాయింట్ తేడాతో టైటిల్ అందుకున్నాడు. ఆద్యంతం పోటీపడిన అక్షయ్ శర్మ (చండీగఢ్) 281 పాయింట్లతో అండర్ 7 స్కోర్‌తో రన్నరప్‌గా నిలిచి రూ.10 లక్షల ప్రోత్సాహకాన్ని అందుకున్నాడు. 126 మందిలో 53 మంది గోల్ఫర్లు కటాఫ్‌తో మూడో రౌండ్‌కి చేరుకున్నారు. వీరంతా రూ.కోటి నగదు ప్రోత్సాహకాన్ని పంచుకున్నారు. పోటీల ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కెఎస్ జవహర్‌రెడ్డి హాజరై తొలి రెండు స్థానాల్లో నిలిచిన వారికి ట్రోఫీ, నగదు ప్రోత్సాహకాలను అందించారు.

ఈసెట్ ఫార్మసీ ప్రవేశాలకు తుది నోటిఫికేషన్

సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, అడ్మిషన్ల కన్వీనర్ నాగరాణి

సాక్షి, అమరావతి: ఏపీ ఈసెట్ ర్యాంకర్లకు ఫార్మసీ ప్రవేశాల నిమిత్తం తుది దశ కౌన్సెలింగ్ చేపట్టనున్నట్టు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, అడ్మిషన్ల కన్వీనర్ చదలవాడ నాగరాణి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. తాజా నోటిఫికేషన్‌ను అనుసరించి అభ్యర్థులు ఆది, సోమవారాల్లో (ఈ నెల 25, 26 తేదీలు) ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. ఈ నెల 27 వరకుఆన్‌లైన్‌లో ధ్రువపత్రాలు పరిశీలించి, ఆప్షన్ల ఎంపికకు అవకాశం కల్పించామని తెలిపారు. విద్యార్థులు 27న మాత్రమే ఆప్షన్లు మార్చుకునేందుకు అవకాశం ఉంటుందని, 28వ తేదీన రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. సీట్లు పొందిన విద్యార్థులు 29, 30 తేదీల్లో తమకు కేటాయించిన కళాశాలల్లో వ్యక్తిగతంగా రిపోర్టు చేయాలని నాగరాణి స్పష్టం చేశారు.

ఏపీలో 'ఇంగ్లిష్' విద్యావిధానం భేష్

సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి



ఖమ్మంగాంధీచౌక్: ఆంధ్రప్రదేశ్‌లో ఇంగ్లిష్ విద్యకు అక్కడి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని సినీనటుడు, దర్శక, నిర్మాత ఆర్. నారాయణమూర్తి అభినందించారు. శనివారం ఖమ్మం వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏపీలో ఇంగ్లిష్ మీడియం అమలును ప్రశంసించారు. ఇదే తరహా విధానాన్ని దేశవ్యాప్తంగా కూడా అమలు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. విద్య ద్వారా సామాజిక న్యాయం దక్కుతుందని, ఇంగ్లిష్ విద్య ఎంతో శక్తిమంతమైందని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ పేర్కొన్నారని తెలిపారు.

వేడుకగా వీఐటీ-ఏపీ స్నాతకోత్సవం

సాక్షి, అమరావతి: నిరంతర శ్రమ, అంకిత భావం విద్యార్థుల విజయానికి తోడ్పడతాయని మాజీ న్యాయమూర్తి, ఏపీ జ్యుడిషియల్ ప్రివ్యూ కమిటీ చైర్మన్ జస్టిస్ బి.శివశంకర్‌రావు అన్నారు. నేర్చుకునే వయసులో ఉన్న విద్యార్థులు సాధ్యమైనంత ఎక్కువ విజ్ఞానాన్ని సముపార్జించాలని సూచించారు. అమరావతిలో వీఐటీ విశ్వవిద్యాలయం మూడో వార్షికోత్సవం శనివారం క్యాంపస్‌లో జరిగింది. మైక్రోసాఫ్ట్ బెంగళూరు డైరెక్టర్ ఆశిష్‌శర్మ మాట్లాడుతూ.. కష్టపడి, అంకితభావంతో పనిచేసే విద్యార్థులు జీవితంలో అభివృద్ధి దిశగా సాగుతారని పేర్కొన్నారు. వీఐటీ ఫౌండర్, చాన్స్‌లర్ డాక్టర్ జి.విశ్వనాథన్ మాట్లాడుతూ.. వర్సిటీ అకడమిక్ ఎక్సలెన్స్‌ను పెంపొందించడం, భవిష్యత్ నాయకులను రూపొందించడంలో క్యాంపస్ అంకితభావంతో ఉందన్నారు. వీఐటీ వైస్ ప్రెసిడెంట్ శంకర్ విశ్వనాథన్, వైస్ చాన్స్‌లర్ డాక్టర్ ఎస్.వి.కోటారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు. వేడుకలో 1,611 మందికి డిగ్రీ పట్టాలను ప్రదానం చేశారు. 16 మందికి బంగారు పతకాలు అందజేశారు.

అమ్మ కడుపులోని బిడ్డ నుంచి ఆప్యాయంగా ఆశీర్వదించే అవ్వ దాకా ప్రతి ఒక్కరి అవసరాలను గుర్తిస్తూ సీఎం జగన్ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. మహిళలే కేంద్ర బిందువుగా వీటిని రూపొందించారు. నవరత్నాల పథకాల్లో 90 శాతానికి పైగా మహిళలే లబ్ధిదారులున్నారు. ప్రతి ఇంట్లో మహిళకు ప్రాధాన్యం, గౌరవం పెరగడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, సంక్షేమ పథకాలే కారణంగా నిలుస్తున్నాయి. మహిళల రక్షణ కోసం దిశ బిల్లు, దిశ యాప్, దిశ పోలీస్ స్టేషన్లు లాంటి పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. ఆడబిడ్డల సంక్షేమంతోపాటు మహిళా సాధికారత కోసం సీఎం జగన్ చేపట్టిన కార్యక్రమాలు దేశానికే దిక్సూచిగా నిలవడం మన రాష్ట్రానికి గర్వ కారణం.

మహిళలే కేంద్ర బిందువుగా సంక్షేమం



అక్క చెల్లెమ్మలకు అగ్రతాంబూలం

అన్నింటా అగ్రపీఠం వేసి గౌరవించిన సీఎం జగన్

- ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో మహిళకు మకుటం
- మహిళల సాధికారతే లక్ష్యంగా పథకాల అమలు..
- నామినేటెడ్ పదవులు, పనుల్లో ఏకంగా 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం

స్థానిక సంస్థల్లో అంతకు మించి అవకాశాలు కల్పించిన సీఎం

సాక్షి, అమరావతి: చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ దశాబ్దాలుగా ఉంది. దాదాపు 27 ఏళ్ల క్రితం పార్లమెంట్ గడప తొక్కిన బిల్లుకు ఎట్టకేలకు ప్రధాని మోదీ నాయకత్వంలో ఆమోదం లభించింది. అయితే ఎటువంటి ఉద్యమాలు, డిమాండ్లు లేకుండానే, ఎవరూ కోరకుండానే మహిళలకు ఏకంగా 50 శాతం రిజర్వేషన్లను అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలిచింది. మహిళలకు అందరికంటే ముందుగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మద్దతుగా నిలిచారు. సీఎం జగన్ దార్శనికతతో వేసిన అడుగులు అక్కచెల్లెమ్మలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో అగ్రతాంబూలం దక్కేలా చేశాయి.

ఆచరణలో అంతకుమించి...

అధికారం చేపట్టిన వెంటనే నామినేటెడ్ పదవులు, నామినేషన్ పనుల్లో మహిళలకు ఏకంగా 50 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా సీఎం జగన్ చట్టం చేశారు. ఇక ఆచరణలో నామినేటెడ్ పదవుల్లో 51 శాతానికిపైగా పదవులు ఇచ్చిన తొలి ప్రభుత్వం వైఎస్సార్‌సీపీనే. గ్రామాల్లో వార్డు మెంబర్, పట్టణాల్లో కౌన్సిలర్, కార్పొరేటర్ దగ్గరి నుంచి మంత్రి పదవుల దాకా మహిళలకు అగ్రపీఠం దక్కడం దేశంలోనే రికార్డు. తొలిసారిగా శాసన మండలి వైస్ చైర్మన్‌గా జకియా ఖానంను నియమించారు. రాష్ట్ర తొలి మహిళా చీఫ్ సెక్రటరీగా, ఆ తర్వాత రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నీలం సాహ్నికి అవకాశం కల్పించారు. విభజన అనంతరం మహిళా కమిషన్‌ను నియమించి మహిళల సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధిని చాటారు. మహిళకు తొలిసారిగా హోంమంత్రి పదవి ఇచ్చి నాడు వైఎస్సార్ రికార్డు సృష్టిస్తే.. తండ్రి కంటే రెండు అడుగులు ముందుకు వేస్తానని చెప్పిన మాటను సీఎం జగన్ నిరూపించుకున్నారు. తొలి మంత్రివర్గంలో హోంమంత్రిగా దళిత వర్గానికి చెందిన మేకతోటి సుచరితను, ఉప ముఖ్యమంత్రిగా గిరిజన మహిళ పాముల పుష్ప శ్రీవాణిని నియమించారు. మలి విడత విస్తరణలో హోంమంత్రిగా దళిత వర్గానికి చెందిన తానేటి వనితతోపాటు మరో ముగ్గురు మహిళలకు కీలక మంత్రి పదవులను అప్పగించారు. రాష్ట్రంలో 13 జెడ్పీ చైర్మన్ పదవుల్లో ఏడుగురు మహిళలే ఉన్నారు. 26 జెడ్పీ వైస్‌చైర్మన్ పదవుల్లో 15 మంది మహిళలున్నారు. 12 మేయర్ పోస్టులు, 24 డిప్యూటీ మేయర్ పదవులు కలిపి మొత్తంగా 36 పదవుల్లో 18 మంది మహిళలే ఎన్నికయ్యేలా చర్యలు తీసుకున్నారు. దాదాపు 2.60 లక్షల వలంటీర్ ఉద్యోగాల్లో 53 శాతం, 1.30 లక్షల సచివాలయాల ఉద్యోగాల్లో 51 శాతం మహిళలకే దక్కడం విశేషం.

దశాబ్దాల ప్రస్థానం..

దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ హయాంలో 1989లో స్థానిక సంస్థల్లో మహిళలకు మూడింట ఒక వంతు రిజర్వేషన్ల అమలుకు రాజ్యాంగ సవరణ ప్రతిపాదించారు. అనంతరం పీవీ నరసింహారావు హయాంలో 1992–93లో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు చట్టం రూపం వచ్చింది. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల బిల్లును హెచ్‌డీ దేవెగౌడ నేతృత్వంలో 1996లో లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఆ తర్వాత వాజ్‌పేయి, మన్మోహన్‌సింగ్ ప్రభుత్వాల హయాంలోనూ ప్రవేశపెట్టినప్పటికీ ఆమోదానికి నోచుకోలేదు. 2010లో రాజ్యసభ ఆమోదం పొందినా లోక్‌సభలో పెండింగ్‌లోనే ఉండిపోయింది.

మన విద్యార్థులు యూఎన్‌ఓకు వెళ్లడం

రాష్ట్రానికే గర్వకారణం

టెన్త్‌లో టాపర్స్‌నే పంపించాం

- విద్యార్థులను ప్రోత్సహించండి.. నిరుత్సాహపరచొద్దు
- డిసెంబర్ 21న 8వ తరగతి విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌ల పంపిణీ
- 8, 9, 10 తరగతుల మ్యాథ్స్, సైన్స్ పాఠ్య పుస్తకాల మార్పుపై ఆలోచన
- టీచర్ పోస్టుల భర్తీపై త్వరలోనే నిర్ణయం
- సీపీఎస్‌తో ఆర్థిక భారం పెరుగుతుంది.. కేంద్రమూ ఒప్పుకోవడంలేదు
- అందుకే జీపీఎస్ తెచ్చాం.. ఉద్యోగులు సహకరించాలి
- రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

సాక్షి, అమరావతి: పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలతో టాపర్స్‌గా నిలిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులనే ఐక్యరాజ్య సమితికి పంపించామని, ఇది రాష్ట్రానికే గర్వకారణమని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. ఆయన శనివారం క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని పత్రికలు, మీడియా ఉద్దేశపూర్వకంగా వీరిపై తప్పుడు కథనాలు ఇస్తున్నాయని, విద్యార్థులను ప్రోత్సహించడం మానేసి నిరుత్సాహపరిస్తే వారితో పాటు తల్లిదండ్రుల మనోభావాలు కూడా దెబ్బతింటాయని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో చేపట్టిన విప్లవాత్మక సంస్కరణలతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడ్డాయని, మన విద్యార్థులను ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. అధునాతన వసతులు, డిజిటల్ విద్యా బోధనపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. డిసెంబర్ 21న 8వ తరగతి విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌ల పంపిణీ చేస్తామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం 8, 9, 10 తరగతుల మేథమెటిక్స్, సైన్స్ పాఠ్యాంశాల మార్పుపై ఆలోచన చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అవసరమైన మేరకు టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నామని, సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్‌కు అనుగుణంగా నియామకాలు చేపడతామని అన్నారు. టీచర్ పోస్టుల భర్తీపై కూడా త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సీపీఎస్ విధానంతో ప్రభుత్వంపై ఆర్థిక భారం పెరుగుతున్నందున కేంద్రం కూడా ఒప్పుకోవడంలేదని, అందుకే జీపీఎస్‌ను తీసుకొచ్చామని చెప్పారు. ఉద్యోగులు దీనిపై సహృదయంతో ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి కోరారు.

జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలి

పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్

సాక్షి, అమరావతి : రాష్ట్రంలోని ప్రతి పాఠశాల నుంచి ప్రతిభ గల ఇద్దరు విద్యార్థులు లేదా అంతకంటే ఎక్కువ మందిని గుర్తించి జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఎస్.సురేష్‌కుమార్ సూచించారు. సమగ్ర శిక్ష రాష్ట్ర కార్యాలయంలో శనివారం అండర్ 14, 17, 19 ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల స్కూల్ గేమ్స్ కార్యదర్శులతో వర్క్‌షాప్ నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ పాఠశాలలకు క్రీడా సామగ్రి అందిస్తున్నామని, ప్రతి నెలా నిర్వహించే స్కూల్ కాంప్లెక్స్‌లో క్రీడా సామగ్రి వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్య పాఠశాలలు 'ఫిట్ ఇండియా' యాప్ లో రిజిస్ట్రేషన్ చేసి, దానికి సంబంధించి క్విజ్, ఖేలో ఇండియా, ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ కార్యక్రమాల్లో పాల్గొనాలని చెప్పారు. ఇప్పటి దాకా 12 జిల్లాల్లోని పాఠశాలలకు క్రీడా సామగ్రి అందించామని, మిగిలిన జిల్లాలకు అక్టోబర్ 16లోగా అందిస్తామని సమగ్ర శిక్ష ఏఎస్పీడీ కేవీ శ్రీనివాసులురెడ్డి చెప్పారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షురాలు పార్వతి, రాష్ట్ర కార్యదర్శి భానుమూర్తిరాజు పాల్గొన్నారు. అనంతరం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీలతో కార్యవర్గ సమావేశం పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ఐబీపీఎస్‌లో రాష్ట్రానికి

అత్యధిక సీట్లు కేటాయించండి

- కేంద్రానికి విజయసాయిరెడ్డి లేఖ
- ఈ స్కీం కింద దేశంలోనే అత్యధికంగా 5 వేల ఉద్యోగాలిచ్చిన పల్సస్ గ్రూపు
- ఇందులో 4 వేల మంది మహిళలే



కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖరన్‌కు వినతి పత్రం అందచేస్తున్న పల్సస్ గ్రూపు సీఈవో గేదెల శ్రీనుబాబు

సాక్షి, అమరావతి: ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో ఐటీ ఆధారిత సేవలను విస్తరించడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇండియన్ బిజినెస్ ప్రమోషన్ స్కీమ్ (ఐబీపీఎస్)లో రాష్ట్రానికి అత్యధిక సీట్లు కేటాయించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి కేంద్రాన్ని కోరారు. గ్రామీణ భారతదేశంలో మహిళలకు ఉపాధిని పెంపొందించడంలో ఐబీపీఎస్ కీలకపాత్ర పోషిస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో దేశంలోనే అత్యధికంగా ఏపీలో మహిళలకు ఉపాధి లభించిందని తెలిపారు. ఈమేరకు ఆయన కేంద్ర ఐటీ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖరన్‌కు లేఖ రాశారు. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా (ఎస్టీపీఐ) సంయుక్తంగా నిర్వహించే ఈ పథకంలో కంపెనీలకు వయబిలిటీ గ్యాప్ ఫండ్ కింద కేంద్రం నిధులను సమకూరుస్తుంది. ఐబీపీఎస్ ద్వారా విశాఖపట్నం కేంద్రంగా ఉన్న పల్సస్ గ్రూపు 5,000 మందికి ఉపాధి కల్పించి, దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. వీరిలో 4,000 మంది మహిళలే. రెండో విడత పథకం కింద రూ.41 కోట్లు పల్సస్ గ్రూపునకు ఎస్టీపీఐ విడుదల చేసింది. ఏపీలో ఐబీపీఎస్ సీట్లు పెంచాలని కోరుతూ పల్సస్ గ్రూప్ సీఈవో గేదెల శ్రీనుబాబు కూడా కేంద్ర మంత్రి చంద్రశేఖరన్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఐబీపీఎస్‌తో ఉపాధి కల్పన, తద్వారా ఆర్థిక వృద్ధిలో భాగస్వామ్యాన్ని అందించగలగడం తమకు దక్కిన గౌరవమని శ్రీనుబాబు చెప్పారు. దేశవ్యాప్త డిజిటల్ విప్లవాన్ని అందిపుచ్చుకోవడంలో తమకున్న సాటిలేని నిబద్ధతకు ఇది నిదర్శనమని అన్నారు. పల్సస్ గ్రూప్ పదిహేనేళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో 25 వేలకు పైగా ఉద్యోగాలను సృష్టించిందని, వాటిలో ఎక్కువ భాగం మహిళలకు అందించిందని వివరించారు.

గ్రామీణ పేదలకు 'ఉన్నతి'

ఉపాధి హామీ కూలీల కుటుంబాల్లోని యువతకు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ

- శిక్షణ సమయంలో 100 రోజుల పాటు రోజుకు రూ. 272 చొప్పున స్టైఫండ్
- రాష్ట్రంలో 4.75 లక్షల పేద కుటుంబాలు ప్రాథమికంగా గుర్తింపు
- మొదటి దశలో 25 వేల మందికి శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ



సాక్షి, అమరావతి:గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం పనులపై ఎక్కువగా ఆధారపడే పేద కుటుంబాల్లో యువతకు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 'ఉన్నతి' పేరుతో వివిధ రకాల ఉపాధి, వృత్తి కోర్సుల్లో శిక్షణ ఇచ్చి శాశ్వత జీవనోపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు ద్విచక్ర వాహనాలు, ఏసీ మెషిన్లు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ రిపేర్ అండ్ సర్వీసింగ్, ఇంటర్నెట్ సేవలకు సంబంధించి టెక్నికల్ సర్వీస్ తదితర 192 రకాల ఉపాధి, వృత్తి విద్య కోర్సుల్లో పేద కుటుంబాల్లోని దాదాపు 25 వేల మంది యువతకు శిక్షణ ఇవ్వాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ లక్ష్యంగా నిర్దేశించుకుంది. నిబంధనల ప్రకారం.. ఉపాధి హామీ పథకం కింద ఒక్కొక్క కుటుంబానికి ఏడాదికి గరిష్టంగా వంద రోజులపాటు పనులు కల్పిస్తున్నారు. ఉదాహరణకు ఒక కుటుంబంలో ముగ్గురు పనిచేసే వ్యక్తులు ఉండి.. ఆ ముగ్గురు ఉపాధి హామీ పథకం కింద పనులు చేసుకోవాలనుకుంటే.. ఒక్కొక్కరికి గరిష్టంగా 33 పని దినాల చొప్పున కేటాయిస్తున్నారు. ఉపాధి కూలీల కుటుంబాలు గరిష్ఠ వంద రోజుల పరిమితి వినియోగించుకున్న అనంతరం కూడా ఆ కుటుంబం ఏ పనిలేక ఇబ్బంది పడే పరిస్థితి రాకుండా.. ఉన్నతి పథకం కింద శిక్షణ ఇస్తారు. ఏడాదిలో వంద రోజుల పనులు పూర్తి చేసుకున్న కుటుంబాలను గుర్తించి ఆయా కుటుంబాల్లో యువతకు శిక్షణ కార్యక్రమాలు అందజేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ఎస్సీ, ఎస్టీ కుటుంబాల్లో గరిష్ఠంగా 18–45 ఏళ్ల మధ్య, ఇతర సామాజిక వర్గాల్లో 18–35 ఏళ్ల మధ్య వయసు గలవారు ఈ శిక్షణ కార్యక్రమాలకు అర్హులుగా నిర్ధారించారు.

ఉచిత శిక్షణతోపాటు రోజూ కూలి జమ

శిక్షణ కార్యక్రమాలను పూర్తి ఉచితంగా అందజేయడంతో పాటు శిక్షణకు హాజరయ్యే యువతకు రోజు వారీ కూలి డబ్బులను స్టైఫండ్ రూపంలో ప్రభుత్వం అందజేస్తుంది. గరిష్టంగా వంద రోజులు పాటు స్టైఫండ్ అందజేస్తారు. సంబంధిత యువత శిక్షణ కాలంలో కనీసం 75 శాతం హాజరు ఉండాలనే నిబంధన కచ్చితంగా పాటించాల్సి ఉంటుంది. గరిష్టంగా వంద రోజుల పాటు ఉపాధి హామీ పనులకు వెళ్లిన కుటుంబాల్లో యువత ఉన్న కుటుంబాలు 4,75,327 ఉన్నట్టు అధికారులు గుర్తించారు. ఎస్ఈఈడీఏపీ (సీడాప్), ఆర్ఎస్ఈటీఐ, కేవీకే సంస్థల ద్వారా ప్రభుత్వం శిక్షణ ఇప్పించేందుకు నిర్ణయించారు. ఆయా సంస్థలు క్షేత్రస్థాయిలో పనిచేసే ఉపాధి హామీ పథకం సిబ్బంది సాయంతో సంబంధిత కుటుంబాలను ప్రత్యక్షంగా సందర్శించి శిక్షణ పొందేందుకు ఆసక్తి గల యువత పేర్లను నమోదు చేసుకుంటారు. ఆ తర్వాత అర్హులైన వారికి శిక్షణ అందజేస్తారు.

మార్పు మొదలైంది

- ఉన్నత ప్రమాణాల దిశగా కాలేజీలు
- అన్ని కాలేజీలకు న్యాక్ గుర్తింపు తప్పనిసరి చేసిన సీఎం
- ఈ నాలుగేళ్లలో గణనీయమైన ప్రగతి
- 2019లో 43 కాలేజీలకే న్యాక్ గుర్తింపు
- ఇప్పుడు 209 కళాశాలలకి గుర్తింపు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఉన్నత విద్యా రంగంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ముఖ్యంగా రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీలకు నేషనల్ అసెస్‌మెంటు అండ్ అక్రిడిటేషన్ (న్యాక్), నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్‌బీఏ) గుర్తింపు ఉండాల్సిందేనని సీఎం వైఎస్ జగన్ లక్ష్యాన్ని నిర్దేశించారు. మూడేళ్లలో న్యాక్, ఎన్‌బీఏల్లో రెండింటిలో ఏ గ్రేడ్‌లో నిలిచేలా ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీలను తీర్చిదిద్దాలని ఆదేశించారు. గడువులోపల న్యాక్, ఎన్‌బీఏ గుర్తింపు సాధించలేని కాలేజీలకు అడ్మిషన్లు నిలిపివేయాలని, గుర్తింపు రద్దు వంటి చర్యలు తీసుకోవాలని ఉన్నత విద్యా మండలిని ఆదేశించారు. ఈ గుర్తింపు సాధన కోసం ఉన్నత విద్యా మండలిలో క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ ఏర్పాటు చేయించి కాలేజీలకు సహకారం అందించారు. ఈ చర్యల ఫలితంగా గత నాలుగేళ్లలో కాలేజీలలో గుణాత్మకమైన మార్పు వచ్చింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాక ముందు న్యాక్ అక్రిడిటేషన్ సాధించే కాలేజీల సంఖ్య నామమాత్రంగానే ఉండేది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక సీఎం వైఎస్ జగన్ చేపట్టిన చర్యలతో ఏటేటా వాటి సంఖ్య పెరిగింది. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీలు 1323 వరకు ఉన్నాయి. 2019లో అక్రిడిటేషన్ సాధించిన కాలేజీలు 43 మాత్రమే. ఆ తరువాత రెండేళ్ల పాటు కరోనా కారణంగా కాలేజీలలో ప్రత్యక్ష బోధన అరకొరగా సాగింది. కరోనా అనంతరం న్యాక్ గుర్తింపు సాధించకుంటే అడ్మిషన్లు నిలిచిపోతాయని హెచ్చరించడంతో అన్ని కాలేజీలు ప్రమాణాల మెరుగుదలపై దృష్టి సారించాయి. ముఖ్యంగా పలు కాలేజీలకు వనరులు, ప్రమాణాలూ ఉన్నా న్యాక్ గుర్తింపు ప్రక్రియలో వెనుకబడ్డాయి. ఇటువంటి కాలేజీలకు క్వాలిటీ అస్యూరెన్సు సెల్ ద్వారా మార్గదర్శనం చేసి, న్యాక్ గుర్తింపునకు దరఖాస్తు చేయించారు. చిన్న లోపాలతో గతంలో న్యాక్ గుర్తింపు రాకుండా పోయిన అనేక కాలేజీలు గత రెండేళ్లలో గుర్తింపును పొందేలా ప్రభుత్వం తోడ్పాటునందించింది. 2023 నాటికి మొత్తం 209 కాలేజీలకు న్యాక్ అక్రిడిటేషన్ లభించింది. ఈ ఒక్క ఏడాదిలోనే 81 కాలేజీలకు న్యాక్ అక్రిడిటేషన్ రాగా అందులో 7 ఏ ప్లస్ ప్లస్‌లో నిలిచాయి.

న్యాక్ గుర్తింపు పొందిన కాలేజీల సంఖ్య

న్యాక్ అక్రిడిటేషన్ గ్రేడ్	2023	2022	2021	2020	2019
ఏ ప్లస్ ప్లస్	7	0	1	0	0
ఏ ప్లస్	23	17	6	1	5
ఏ	32	17	10	6	11
బీ ప్లస్ ప్లస్	9	3	6	3	8
బీ ప్లస్	5	3	5	2	6
బీ	4	0	3	1	7
సీ ప్లస్ ప్లస్	0	0	0	0	0
సీ	1	1	0	0	6
మొత్తం	81	41	31	13	43

• తెలంగాణ

మూడేళ్ల క్రితం డ్రగ్స్ తీసుకున్నా!

- రామ్‌చంద్ నా పేరు ఎందుకు చెప్పాడో తెలీదు
- తెలంగాణ నార్కోటిక్ బ్యూరో విచారణలో నటుడు నవదీప్ వెల్లడి



హైదరాబాద్: తాను మూడేళ్ల క్రితం డ్రగ్స్ తీసుకున్నానని.. ఇటీవల కాలంలో ఎప్పుడూ వాటి జోలికి పోలేదని సినీ నటుడు నవదీప్ స్టేట్ నార్కోటిక్ బ్యూరో అధికారులకు తెలిపాడు. నవదీప్ శనివారం ఉదయం 11 గంటలకు నార్కోటిక్స్ కార్యాలయానికి విచారణ నిమిత్తం హాజరయ్యాడు. ఏసీపీ కె.నర్సింగరావుతో కలసి టీఎస్ఎన్ఏబీ (వెస్ట్) ఎస్పీ సునీతారెడ్డి నవదీప్‌ను దాదాపు 7 గంటలపాటు ప్రశ్నించారు. విచారణ అనంతరం నవదీప్ మీడియాతో మాట్లాడుతూ.. నార్కోటిక్ బ్యూరో అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పానన్నాడు. మళ్లీ ఎప్పుడు పిలిచినా తాను వచ్చేందుకు సిద్ధమని తెలియజేశాడు. ఈ వ్యవహారంలో రామ్‌చంద్ అనే వ్యక్తిని పోలీసులు విచారించగా తన పేరు చెప్పాడని.. అతడిచ్చిన వాంగ్మూలం మేరకు నార్కోటిక్ పోలీసులు తనను ప్రశ్నించారని నవదీప్ వివరించాడు. తాను మూడేళ్ల క్రితం డ్రగ్స్ తీసుకున్నానే తప్ప ఇటీవల కాలంలో తీసుకోలేదన్నాడు. 15 ఏళ్లుగా పరిచయమున్న రామ్‌చంద్ ఏ కారణంతో తన పేరు చెప్పాడో తెలియదన్నాడు. డ్రగ్ పెడ్లర్లు వెంకట రమణారెడ్డి, బాలాజీలతో ఉన్న సంబంధం ఏమిటో చెప్పాలంటూ నార్కోటిక్ పోలీసులు ప్రశ్నించగా.. 2017 నాటి డ్రగ్స్ కేసు విషయం, ఆనాటి పెడ్లర్ల ద్వారా వారు పరిచయమయ్యారని అతను చెప్పినట్టు తెలిసింది. 2017లో ఎక్సైజ్ అధికారులు విచారణకు పిలిచినప్పుడు వారు అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానాలు చెప్పానని నవదీప్ ఈ సందర్భంగా గుర్తు చేశాడు.

ఆ 81 మందిపై ఆరా...

నటుడు నవదీప్ మొబైల్‌ను స్వాధీనం చేసుకున్న నార్కోటిక్ బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. ప్రధానంగా 81 కాంటాక్ట్స్‌పై పోలీసులు దృష్టి సారించారు. అందులో డ్రగ్ పెడ్లర్లు, వినియోగదారుల పేర్లు ఉన్నట్టు నార్కోటిక్ పోలీసులు అభిప్రాయానికి వచ్చారు. దీంతో వారి గురించి ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. నవదీప్‌కు చెందిన ఎస్‌బీఐ ఖాతాను పరిశీలిస్తున్న పోలీసులు.. ఎవరెవరితో లావాదేవీలు జరిగాయనే కోణంలో విచారిస్తున్నారు. అదేవిధంగా అతని మొబైల్‌లోని స్నాప్‌చాట్, వాట్సాప్, టెలిగ్రామ్ చాట్‌లను పరిశీలిస్తున్నారు. డ్రగ్స్ కొనుగోలు, విక్రయాలు, అతను ఎవరెవరితో కలసి డ్రగ్స్ తీసుకున్నాడనే విషయాలన్నీ స్నాప్‌చాట్, టెలిగ్రామ్‌ల చాటింగ్‌లో ఉన్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో మరోసారి ఈ నెలాఖరు లేదా అక్టోబర్ మొదటి వారంలో నవదీప్‌ను విచారణ నిమిత్తం పిలిచే అవకాశాలు ఉన్నట్టు సమాచారం.

చిట్టి బుర్రలు.. ఆధునిక ఆలోచనలు

- సాంకేతిక పరిజ్ఞానంతో రోబోల తయారీ
- అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజన విద్యార్థుల ప్రతిభ



తయారుచేసిన రోబోలను ప్రదర్శించిన రాజవొమ్మంగి ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థులు

రాజవొమ్మంగి (అల్లూరి సీతారామరాజు): చిట్టి బుర్రల్లో ఆధునిక ఆలోచనలు మొలకెత్తాయి. స్పీడ్‌గా వెళ్తున్న ట్రైన్‌కు ట్రాక్‌పై ఏదైనా అడ్డంకి ఏర్పడితే ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి సడన్‌గా ఆగిపోయే ఇంటిలిజెంట్ ట్రైన్ ఇంజన్.. చిన్న బటన్ సహాయంతో నడిచేలా దివ్యాంగుల కోసం రూపొందించిన స్మార్ట్ వీల్ చైర్.. మనిషికి అవసరమైన వివిధ పనులు చేసి పెట్టే ఎనిమిది రకాల రోబోలు ఆవిష్కృతమయ్యాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభకు అద్దంపడుతున్నాయి. పలువురి అభినందనలు అందుకున్నాయి. కాగా, ఇటీవల ఈ పాఠశాలలో ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో నిర్వహించిన రోబోటిక్ వర్క్‌షాప్‌లో మూడు రోజుల పాటు 7, 8, 9, పది తరగతుల విద్యార్థులు శిక్షణ పొందారు. అనంతరం వారు రూపొందించిన వివిధ రకాల రోబోలను శనివారం ప్రదర్శించారు. వీటిలో స్మార్ట్ వీల్ చైర్, స్మార్ట్ షాపింగ్ ట్రాలీ, కెమెరాతో పనిచేసే స్పై రోబో, సెర్వింగ్ (ఆహార పదార్థాలు వడ్డించే) రోబో, అగ్రికల్చర్‌కు సంబంధించి హార్వెస్టింగ్ రోబో, ఇంటిలిజెంట్ ట్రైన్ ఇంజన్ తదితర ఎనిమిది రకాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. బ్యాటరీలు, మోటార్లు, సెన్సార్లకు మేధాశక్తి జోడించి విద్యార్థులు వీటిని తయారు చేశారు. విద్యార్థులకు పార్థు, వీరబాబు, పాఠశాల ఫిజికల్ సైన్స్ టీచర్ ప్రసాద్ శిక్షణ ఇచ్చారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794.